Volume – VIII
Book No. 3

25 th August, 1988
Thursday
(3, Bladra, 1910 S. E.)

THE ANDHRA PRADESH

Legislative Assembly Debates

OFFICIAL REPORT

CONTENTS

		Pages
1.	సభా కార్యక్రమము.	341
2.	ప్రశ్నలు - వాటిగూర్చి సమాధానములు.	342
3.	సభా కార్యక్రమము.	373
4.	సంతాప ప్రకటిపాదన : శాసన సభ మాజీ సభ్యులు శ్రీ ఎన్. శంకరరెడ్డిగారి మృతిపట్ల సంతాపము.	375
5.	రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు :	
	(1) శాసన సభ్యుడు శ్రీ గుమ్మడి నర్సయ్యను పోలీసులు అరెస్టు చేయుట, విడుదల చేయుట గురించి.	375
	(2) మహబూబ్‌నగర్ జిల్లా, గద్వాల్ తాలూకా, రాజ్ మండలంలో సంఘ విద్రోహ శక్తులు హరిజనులపై దాడిచేయుట గురించి	387
6.	సమాచారం నిమిత్తం కోరిన అంశం : కాయలసీమలోని నిత్య కరువు పీడిత ప్రాంతాలకు వేద్యానికి, త్రాగడానికి నీటి సరఫరా గురించి.	395
7.	ప్రభుత్వ బిల్లులు :	
	(1) 1988, ఆంధ్ర ప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) సవరింపు బిల్లు. (ప్రవేశపెట్టబడినది)	404
	(2) 1987, ఆంధ్ర ప్రదేశ్ కాష్టర్ ఆడిట్ బిల్లు, (1987 సం.వు 44 నెం. ఎల్. ఎ. బిల్లు) (కొనసాగింపునకై ప్రవేశ పెట్టబడినది)	

[Contiaud on 3rd cover]

Printed by the Director of Printing, Government of Andhra Pradesh, Hyderabad, at Mohan Press, Nellore on behalf of M/s. Nellore Printers, Association, Nellore.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధానాధికారులు

సభాపతి	:	శ్రీ జి. నారాయణరావు
ఉప సభాపతి	:	శ్రీ ఏ.వి. సూర్యనారాయణ రాజు
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ బషీరుద్దీన్ బాబుఖాన్
		శ్రీ ఏ. మహిపాల్ రెడ్డి
		శ్రీ కె. విజేానంద
		శ్రీ కె. ఎర్రన్నాయుడు
		శ్రీ శివరాపు షేట్కార్
		శ్రీ డి. చిన్నమల్లయ్య
కార్యదర్శి	:	శ్రీ ఇ, సదాశివరెడ్డి
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ ఏ. వి. జి. కృష్ణమూర్తి
		శ్రీ సి. వెంకటేశన్
ఉప కార్యదర్శులు	:	శ్రీ పి, సత్యనారాయణశాస్త్రి
		శ్రీ పి. వి. కె. ఎల్. ఎన్. ఎ. రాఘవశర్మ
		శ్రీ కె. ఆర్. గోపాల్
సహాయ కార్యదర్శులు	:	శ్రీ టి. మురళీధరరావు
		శ్రీ వి. వి. భాస్కరరావు
		శ్రీ యస్. సూర్యనారాయణమూర్తి
		శ్రీ వి. కె. రామారావు
		శ్రీమతి ఎస్. జి. సుమిత్రాదా ి
		శ్రీ ఎ. ఈశ్వరశాస్త్రి
		శ్రీ ఎ. పద్మనాధన్
		శ్రీ జి. సూర్యనారాయణరెడ్డి
		శ్రీమతి ఎం, వి. ఎస్, జయలక్ష్మి
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ ఎం, హెచ్. కేశవరావు

ఆంధ్రప్రదేశ శాసన సభ చర్చలు

అధికార నివేదిక

(పదకొండవ సమావేశము ఇరవై మూడవ రోజు)

గురువారము, 25 ఆగస్టు, 1988

(సభ ఉదయం 8-30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

సభాకార్యక్రమము

శ్రీ యం. బాగారెడ్డి (జహీరాబాద్) :— అధ్యక్ష, మొన్న 22వ తేదీన ముఖ్యమంత్రిగారు, తమరు దయదలచి ఒక సమావేశం ఏర్పాటుచేయడం జరిగింది.

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయము)

ఆ సమావేశం తరువాత ఇరిగేషన్ మంత్రిగారు ఒక ప్రకటన చేయడం జరిగింది. కాని ఆ ప్రకటన చాలా చేగ్గా ఉంది. దానిలో ఒక క్లైంలేదు, డేట్‌లేదు. ఇయర్ లేదు. రాయలసీమ సభ్యులు నిరాహారదీక్ష చేయబట్టి వారం రోజులు అయిపోయింది. రెండోవారంలో అడుగుపెడుతున్నారు. కాని ఇరిగేషన్ మంత్రిగారి స్టేట్‌మెంట్‌చూస్తే విర్లక్ష్యంగా, ఏ మాత్రం సింపతీలేకుండా, ఈ ప్రాబ్లం సాల్వ్‌చేయాలనే ధోరణి కనిపించడంలేదు. కాబట్టి ఈ ధోరణికి వ్యతిరేకంగా మా పార్టీ ప్రొటెస్ట్ చేస్తున్నది. ఈరోజు శాసన సభా కార్యక్రమాలను బాయ్‌కాట్ చేసి నిరాహారదీక్ష చేస్తున్న శాసన సభ్యులతో పాటు మేముకూడా ఒకరోజు నిరాహార దీక్ష చేయాలని మా పార్టీ నిర్ణయించుకొన్నది. ప్రభుత్వంయొక్క నిరంకుశత్వానికి, నిర్లక్ష్యానికి ప్రొటెస్ట్‌చేస్తూ వెళ్లిపోతున్నాం.

(కాంగ్రెసు-(ఐ) సభ్యులు వాకౌట్ చేశారు)

మిస్టర్ స్పీకర్ : బాగారెడ్డిగారు నేను చెప్పేది విన్నా వినకపోయినా పర్వాలేదు వినాలి. రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని, దానిని ఉల్లంఘించమని పదవంతా ప్రమాణం చేశాం. కాని ఇప్పుడు చేసే కార్యక్రమాలు రాజ్యాంగానికి వ్యతిరేకం. ప్రొవైజ్ చేయడమే తప్పుదోవగా కనబడుతున్నది. Everyday Assemly Proceeding are

tried t be stalled or pressure is being brought on the Assembly ఇది ఎంతవరకు సమంజసమో ఆలోచించండి. We are all under Oath రాజ్యాంగం పద్ధతిలో మనం నిర్వహించాలి. నిరాహారదీక్షలు, ఆమరణ నిరాహార దీక్షలు ఇవన్నీ not known to this Assembly and the Constitution. వాటిని దీనిని కూడా ఆలోచించండి It is a very serious matter because Assembly Proceedings cannot be impeded or stopped under any circumstances మనం ప్రజలచే ఎన్నుకోబడ్డాం మీరుచెప్పే దానిలో ఎంత నిజాయితీ వున్నా, ఎంత సత్తావున్నా ప్రెషరైజేషన్ అన్న టాక్టిక్స్‌ను మాత్రం ఉపయోగించి సభను నిర్వహించలేము. హవుస్‌ను ఎడ్జార్న్ చేసుకొందాం, ఎందుకు ఈ కాన్‌స్టెంట్ టెన్షన్. ప్రజా సమస్యలు ఉన్నాయి, బడ్జెట్ డిమాండ్స్ ఉన్నాయి, బిల్స్ వున్నాయి-వీటన్నిటి గురించి చర్చించాల్సి వున్నా మనం ఏమీ చేయలేకపోతున్నాం అంటే చాలా బరాబాటంలో ఉన్నాం. That is why after question hour we will just see what happens.

శ్రీ ఎన్ రాఘవరెడ్డి (నర్సాపేట) :— ఇప్పటికే చాలా డిమాండ్స్ చర్చలకు రాకుండా పోయాయి. ఇప్పటికైనా విలువైన సభా సమయాన్ని అదా చేసుకొందాం.

ప్రశ్నలు—వాగ్రూప సమాధానములు

మునగాల, నడిగూడెం మండలాలలో త్రాగునీటి కొరత

221—

*9680—సర్వశ్రీ ఎ. లక్ష్మీనారాయణ, (మిర్యాలగూడ) ఎన్. రాఘవరెడ్డి, పి. వెంకటపతి (నడిగూడెం), ఏం. రాజకిషన్‌రావు (ఖమ్మం) :— పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) నల్గొండ జిల్లా, మునగాల, నడిగూడెం మండలాలలోని ఆయకట్టు రాని గ్రామాలలో తీవ్రమైన త్రాగునీటి కొరత యున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, స్వల్పకాలిక, దీర్ఘకాలిక చర్యలుగా, సదరు ప్రాంతంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించుటకు తీసికొన్న చర్య ఏమి ?

(అ) వేసవి కాలంలో నడిగూడెం మండలంలోని, నడిగూడెం, చింది వారి పురము, కేరిపాలు, శ్రీపురం గ్రామాలలో ప్రస్తుతమున్న బోరు బావులు ఎండిపోయి నందున నీటి ఎద్దడి ఏర్పడింది. మునగాల మండలంలో ఆయకట్టు ప్రాంతం క్రిందికి రాని మొత్తం 8 గ్రామాలలో బావులు, బోరు బావులు, వున్నందున అక్కడ నీటి ఎద్దడి లేదు.

(ఆ) స్వల్పకాలిక చర్యగా, వేసవికాలంలో నీటి కొరతను ఎదుర్కొనడానికి "అనావృష్టి" కార్యక్రమం క్రింది విధుల నుండీగావి, గ్రామీణ నీటి పరఫరా కార్య

క్రమం క్రింది నిధుల నుండి గాని బోరు బావులను వేయడం జరిగింది. దీర్ఘకాలిక చర్యగా, 1988-89, 1989-90 సంవత్సరాలకు ముమ్మర గ్రామీణ నీటిసరఫరా గ్రాంట్ల క్రింద రక్షిత నీటిసరఫరా పథకాలను చేపట్టేందుకు ప్రతిపాదనలను భారత ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది.

శ్రీ ఎ. లక్ష్మీనారాయణ : అధ్యక్ష, నడిగూడెం, మునగాల ప్రాంతాలు కరువు ప్రాంతాలుగా ప్రకటించబడినవి. నాగార్జునసాగర్ ఎడమ కాలువ నడిగూడెం నుంచి పోతుంది. ఆ కాలువలోకు 100 అడుగుల పుంచే అక్కడి గ్రామాలలోని బావులలోకు 70 అడుగులు వున్నందున బావులలోని నీరు జలదారా కాలువలోకి రావడం జరుగుతోంది. అందువల్ల బావులలో నీరు వుండడంలేదు. కాబట్టి నాగార్జునసాగర్‌కు కెనాల్ నుంచి ఒక లిఫ్ట్ నడిగూడెం ఊరిలో వున్న చెరువులోకి పెడితే అక్కడి బావులలో నీరు పైకిరావడా నికి అవకాశంవుంటుంది. ఆ పనిచేస్తారా? ఇక అదేకాకుండా 1986లో ముఖ్యమంత్రి గారు కరువు ప్రాంతాలకు వచ్చినప్పుడు మంచినీటి ఇబ్బందులను గమనించి వెంటనే సిరిపురం మొదలైన గ్రామాలకు నీటి సరఫరాకు ఒక లిఫ్ట్ స్కీమ్‌కు ప్రారంభోత్సవం చేశారు. కాని దాని విషయంలో ఇప్పటివరకూ ఎలాంటి ప్రాథమిక చర్యలు తీసుకో లేదు. దానిని తక్షణం ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటారా?

శ్రీ కరణం రామచంద్రరావు : నడిగూడెం, మునగాల మండలాలలో పేర్కొన బడిన గ్రామాల పార్షియల్లీ ఎఫెక్టెడ్ గ్రామాల క్రింద వున్నాయి. ఈ సంవత్సరం అవసరమున్నచోట్ల ఏ. ఆర్. డబ్ల్యు. యస్. నిధులలోంచి నడిగూడెం మండలంలో రెండు స్కీమ్స్ తీసుకొనడానికి ప్రతిపాదనలు పంపించడం జరిగింది. జిల్లా పరిషత్ ఫండ్స్ నుంచి కూడా 5 స్కీమ్స్ తీసుకొనడానికి ప్రతిపాదనలు ఉన్నాయి. అక్కడ బోరు బావులు, గొట్టపు బావులు తీసుకోవాలనే ఉద్దేశం వుంది. కాబట్టి వెంటనే లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము తీసుకోవాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదు. అయితే అత్యంత అవసరమను కొంటే గౌరవ సభ్యుల సూచనను పరిశీలిస్తాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : అధ్యక్ష, అసలు సమస్య ఏమిటి అంటే నాగార్జునసాగర్ ఎడమ కాలువ డీవ్‌కట్ సుమారు 100 అడుగుల లోతుగా వుండడంవల్ల ఆ గ్రామాలలోని నీరు కాలువలోకి పోతోంది, దానివల్ల బోర్లు పనిచేయడంలేదు. బావులు పనిచేయడం లేదు; వ్యవసాయమే లేకుండాపోయే పరిస్థితి వచ్చింది. అందువల్ల అట్లాంటి గ్రామా లకు కాలువ నుంచి మంచినీరు ఇచ్చే ఏర్పాటుచేయండి. ఎ. ఆర్. డబ్ల్యు. ఎస్. గానీ, తదితర పోర్సెస్‌గానీ పెత్తకవసరంలేదు. కాలువలో నీరు వుంది. గ్రామాలమంచే కాలువలోకి నీరు పోతోంది కాబట్టి ఆ కాలువనీటినే గ్రామాలకు వస్లయిచేసి మంచినీరు ఇప్పించేందుకు అభ్యంతరం ఏమిటి?

శ్రీ కరణం రామచంద్రరావు : ఏమీ అభ్యంతరంలేదు. ఏ. ఆర్. డబ్ల్యు. ఎస్. విధుల్లోంచి కెనాల్‌ను సోర్స్‌గా తీసుకొని వారికి నీరు ఇవ్వడానికి ఏర్పాటుచేస్తాము.

ఆంధ్రప్రదేశ్ గిడ్డంగుల సంస్థలో నష్టాలు

222—

*10077. టి. సర్వశ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల), మహమ్మద్ రజబ్ అలీ (సుజాతనగర్), డి. చినమల్లయ్య (ఇందుర్తి) సి. విఠల్‌రెడ్డి (నర్సాపూర్), జి. యాదగిరిరెడ్డి (రామన్నపేట), యు. నారాయణరావు (మునుగోడు), ఎం. బి. చౌహాన్ (దేవరకొండ). :— వ్యవసాయ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ 1986-87 తరువాత నష్టాలలో పడమునున్న విషయం వాస్తవమేనా;

(ఆ) నష్టాల దృష్ట్యా దీనిని ఎత్తివేయాలని రాష్ట్ర ప్రభుత్వం యోచించుచున్నదా;

(ఇ) గిరాకి దారులను దోపిడి చేసి లాభాలను పొందుతూ ప్రయివేటు గిడ్డంగుల వ్యాపారం అభివృద్ధి చెందుతున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఈ) తిరిగి రాష్ట్రగిడ్డంగుల సంస్థను సమర్థవంత మొనరించటానికి, ప్రయివేటు గిడ్డంగుల వ్యాపారాన్ని చట్టం ద్వారా నిషేధించడానికి ఏవేని ప్రతిపాదన ఉన్నదా ?

వ్యవసాయ శాఖ మంత్రి : శ్రీ వసంత నాగేశ్వరరావు :—

(అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

(ఇ) ఎరువులను విల్వ చేయడానికి ఏర్పాటైన ప్రయివేటు గిడ్డంగులు లాభాలను గడించాలనే ఉద్దేశంతో మన రాష్ట్రంలో ఇవి ఆవిర్భవించాయి.

(ఈ) రాష్ట్రంలో ఎరువుల కోసం ప్రయివేటు గిడ్డంగులు అవిర్భవించడాన్ని ప్రభుత్వం జాగ్రత్తగా గమనిస్తుంది. రైతుల ప్రయోజనాన్ని కాపాడడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఉద్దేశిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన "ఎరువుల నియంత్రణ ఉత్తరువు" క్రింద ఎరువుల తయారీ సంస్థలు లైసెన్సులను తీసుకుంటున్నాయి, వాటి నిల్వ, పంపిణీ బాధ్యతలను ప్రయివేటు వ్యక్తులకు అప్పగిస్తున్నాయి. ఎట్టి పరిస్థితులలోను ఎవరినిగాని, ప్రత్యేకించి రైతులను దోపిడి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు పార్టీలను అనుమతించదు.

శ్రీ ది. చిన్నమల్లయ్య : అధ్యక్ష, మంత్రిగారు (లేదండీ) అన్నారు. గా ఇప్పటి వరకు ఎరువుల సరఫరా ప్రైవేట్ వాళ్ల చేతులలో వున్నందున ష్టాలనురైతాంగం అనుభవిస్తున్నమాట ప్రభుత్వం కాదనలేదు. అలాంటప్పుడు ల్ విండోలద్వారా అవకాశం కల్పిస్తామన్నారు. ఆ అవకాశం కల్పించి రైతాంగా చౌకధరలలో ఈ ఎరువులను సరఫరా చేసే ఏర్పాట్లు చేపట్ట గలరా? ఇదివరకు విండోలలో ఆహార గిడ్డంగులు లేవు. రైతాంగానికి గిట్టుబాటు ధరలు రావడం కొబట్టి ప్రతి 5 లక్షలు మించిన సింగిల్ విండోలకు ప్రత్యేకించి గిడ్డంగులు కి అవకాశం కలిగించి రైతాంగం పంట నిల్వ చేసుకొని తద్వారా ధర వచ్చి ు విక్రయించుకొనే అవకాశం కలిగించడానికి ప్రభుత్వం ఏమయినా అలో ా?

శ్రీ ఎసంత నాగేశ్వరరావు:- అధ్యక్ష, వారు చేసిన ప్రశ్న ఆంధ్రప్రదేశ్ గిడ్డంగుల సంస్థకు నష్టాలు వస్తున్నాయి కాబట్టి దానిని మూసి వేయాలనుకొంటు , మూసివేస్తే ఎలా అని అడిగారు. నష్టాలు లేవు. పై పెచ్చు గత సంవత్స 1 కోటి 60 లక్షల రూపాయల లాభం వచ్చింది. డివిడెండుకూడా 23 లక్షల ాయలు పెంచడం జరిగింది ఈనాడు పబ్లిక్ అండర్ టేకింగ్‌లో లాభాలు వచ్చే ో ఇది ఒకటి. ఇకపోతే వేరే గిడ్డంగులలో రైతులు వారియొక్క అగ్రికల్చర్ హ్యాజ్ అమ్ముకొనే దానికిపెట్టుకొని రుణ సౌకర్యం తీసుకొనే అవకాశం వున్నదా అడిగారు. అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ క్రింద ఆ అవకాశం వున్నది. అలా ం ప్లెడ్జ్‌లోన్ మొదటి మూడు నెలలు ఇంటరెస్ట్ లేకుండా ఇవ్వాలని ఈ సంవ ం 4 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో అలాట్ చేసుకున్నాము. అది వేరే, ఇది వేరే. వేర్‌హౌసింగ్ కార్పొరేషన్‌కు సంబంధించిన విషయం. వేరేది మార్కెట్‌కమిటీకి బధించినది ఇవి వేరే సింగల్ విండోస్‌లో గిడ్డంగులు పెట్టుకొనే అవకాశం బటివే పెట్టుకొన్నాము.

శ్రీ సిహెచ్. విరభద్రెడ్డి:- గిడ్డంగుల గురించి లాభాలు వచ్చినాయని చెప్పారు. భాలు వచ్చిన దానిని ఆలా కొనసాగించినట్లయితే ఇంకా లాభాలు వచ్చే అవకాశాలు న్నాయి. కాని ఇప్పుడు రసాయనికి ఎరువులు ఇవ్వని ప్రైవేట్ వాళ్లకు దఖలు ారు దాని ఉద్దేశమేమి రైతులకు విపరీతంగా ధరలను పెంచి బ్లాక్ మార్కెట్లలో ళ్లకు అమ్ముతున్నారు. కేంద్ర ప్రభుత్వము ఏమో సడలించినట్లు చెప్పారు. మేము ోదేది లాభం వస్తున్నప్పుడు దానిని మూసివేసే పరిస్థితి ఎందుకు? రసాయనికి ఎరు ులు కూడా స్వయంగా స్టేట్ గవర్నమెంట్ మాత్రమే చేపట్టి ప్రైవేట్ వాళ్లను నిర్మూ ించేపని చేపట్టినట్లి . తే మనకు వెంటనేలాభాలువస్తాయి. రైతుకు సక్రమమైన ధరలకు

దొరుకుతా ఉ. కాబట్టి మళ్లీ గిడ్డంగుల పునరుద్ధరణ చేసేందుకు ప్రభుత్వం పునరాలోచన చేస్తుందా?

శ్రీ వసంత నాగేశ్వరరావు:- అసలు గిడ్డంగులు మూసివేసే ప్రసక్తే ఉత్పన్నం కాలేదు. పునరాలోచన చేయవలసిన పరిస్థితి లేదు. వారు అడిగిన ప్రశ్నలో రెండు భాగాలు వున్నాయి. క్రేడ్ లేకపోతే ఈ గోడౌన్ ఫెసిలిటీస్‌కు సంబంధించి ఆంధ్ర ప్రదేశ్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్‌కు సుమారు 5 లక్షల మెట్రిక్ టన్నులు నిల్వచేసుకొనే అవకాశం వున్నది. ఆంధ్రప్రదేశ్‌లో 75 గోడౌన్‌లు వున్నవి. అవి బాగానే పని చేస్తున్నవి. ప్రోగ్రెస్‌లోనే వున్నవి. డివిడెండ్ బాగానే పెంచబడుతున్నది. వారు చెప్పినది ప్రైవేట్ రేటు. అది చేరే సబ్జక్టు

శ్రీ ఎం. బి. చౌహాన్:- కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఎరువుల నియంత్రణ వుత్తర్వు క్రిందఎరువుల తయారీసంస్థలు తీసుకొంటున్నాయి. వాటినిల్వ, పంపిణీ బాధ్యతలను ప్రవేట్ వ్యక్తులకు అప్పగిస్తున్నారు, కేంద్రం వారని అన్నారు, ఈవిధంగా ప్రైవేట్ వారికి యివ్వడం వల్ల వారు ఈరాష్ట్రంలో గిడ్డంగులలో స్టాక్ చేసికొని రైతాంగాన్ని దోపిడీ చేస్తున్నారుగదా: దానికి కేంద్రం నుంచేమో వారు లైసెన్సులు తీసుకువస్తూ వుంటే రాష్ట్రి రైతాంగాన్ని ఈ ప్రైవేట్ గిడ్డగులలో స్టాక్ చేసి అమ్ముకొనే వారు దోపిడీ చేస్తున్న దానిని వివారించడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకొంటున్నదిఃా

శ్రీ వసంత నాగేశ్వరరావు:- రైతుల దగ్గర పండనివి కాని, రైతులకు సరఫరా చేయవలసినవి కానీ లేకపోతే ఎక్కువ మోతాదులో వున్న పంటను దాచుకోడానికి వేర్‌హౌసింగ్ యాక్ట్ 1956వ సంవత్సరంలో వచ్చింది. దాని ద్వారా సెంట్రల్ వేర్‌హౌసింగ్, స్టేట్ వేర్‌హౌసింగ్ వున్నది. వేర్ హౌసింగ్‌కు సంబంధించి మనం మన పబ్లిక్ డిస్ట్రిబూషన్ సిస్టమ్ అలాగే ఏరువుల సంస్థలు. లేకపోతే జనుముకు సంబంధించి, కాటన్‌కు సంబంధించి మొదలగునవి వేర్ హౌసింగ్ కార్పొరేషన్‌లో పెట్టుకొంటాము. ఎరువుల కంపెనీ వాళ్లు ప్రైవేట్ వాళ్లు మవదగ్గర సైంటిఫిక్‌గాసిస్టమాటిక్‌గా దానికి ముందులు కొడుతారు. ఈ రాష్ట్రంలో మనమే గాకుండా ఇంకా ప్రైవేట్ గోడౌన్స్ వున్నాయి. ఎరువులో, వస్తువులలో వేర్ హౌసింగ్ కార్పొరేషన్‌లో పెట్టుకోవడం కోసం ఏర్పాటు చేసిన గోడౌన్స్ ఇవి. ఈ గోడౌన్స్‌లో ప్రైవేట్ వాళ్లను పెట్టుకోడానికి అనుమతించ కూడనటువంటి చట్టం ఏరకంగాను లేదు. స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్‌లో పెట్టుకొంచే క్రిమికీటకాలు రాకుండా ధాన్యం శుభ్రంగా వానకు తడవకుండా. ఎండకు ఎండకుండా జాగ్రత్తగా చూస్తాము. ఇది వ్యాపార సంస్థ ఆ విధమైన సౌకార్యాలు కల్పించి తద్వారా రైతులకు మేలు చేస్తున్నాము. రాష్ట్రంలో వున్న రైతుల ప్రయోజనాలను కాపాడుతున్నాము

శ్రీ ఎం. వి. చౌహాన్ :- మంత్రిగారు (సి) లో ఇచ్చిన జవాబులోనే వుంది. ఎరువులను విల్వ చేయడానికి ఏర్పాటు ఆ ఏన ప్రైవేట్ గిడ్డంగులు లాభాలను గడించాలనే ముద్దేశ్యంతో మన రాష్ట్రంలో ఇవి అభివృద్ధించాయన్నారు. అంటే అవి అభివృద్ధించడం లాభాలు గడించడానికే అని మంత్రిగారు ఒప్పుకొన్నారు.

శ్రీ పసంత నాగేశ్వరరావు :- ప్రయివేటు వాళ్లు గోడౌన్స్ కట్టుకొంటే ఎవ్వరన దానికి మాకు హక్కు లేదు. ప్రభుత్వ గోడౌన్స్ చాలకుంటే అవసరం అయితే ప్రయివేట్ గోడౌన్స్‌ను అద్దెకు తీసుకొంటాము. కానీ ప్రభుత్వ గోడౌన్‌లలో పెట్టుకొంటే పైనటి ఫిక్స్‌గా సరుకులకు రక్షణ కల్పిస్తామని చెబుతాము. అ రకంగా వ్యాపారం చేస్తున్నాము.

శ్రీ ఎ. మహిపాల్‌రెడ్డి :- (ఆర్మూరు) తమ సమాధానంలో 1986-87వ సంవత్సరం తరువాత నష్టాలు రాలేదన్నారు. ఇప్పుడు ఇప్పుడు లాభాలు ఏమయినా తగ్గిపోయాయి. గతంలో ఒకసారి ప్రభుత్వం మండల్ స్థాయిలో రాష్ట్రీ గిడ్డంగుల సంస్థద్వారా గిడ్డంగులు నిర్మించి రైతాంగల వండించిన పంటను ఆ గిడ్డంగులలో దాచుకోడానికి అవకాశం కల్పిస్తామని ప్రకటించి వున్నారు, అది ఏమయినా అమలు అమలు చేస్తున్నారా ?

శ్రీ పసంత నాగేశ్వరావు :- స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్‌కు సంబంధించి 1985-86, 1986-87వ సంవత్సరాలలోని లాభాలతో పోల్చుకొంటే 1987-88వ సంవత్సరంలో కొంచెము తగ్గినట్లే కనపడుతున్నది. ఇంకా పూర్తిగా వివరాలు రాలేదు. 1987-88 వ సంవత్సరంలో 96 వేల మెట్రిక్ టన్నులు పక్కే గోడౌన్స్ తయారు చేస్తున్నాము. 1988-89 వ సంవత్సరంలో 57 వేల మెట్రిక్ టన్నులు పక్కే గోడౌన్స్‌మొదలు పెడుతున్నాము. రెండవ దశలో 18 వేల మెట్రిక్ టన్నులు పక్కే గోడౌన్స్ కట్టించాలని వేర్ హౌసింగ్ కార్పొరేషన్ నిర్ణయం తీసుకొంది. దానికి గవర్నమెంట్ అప్రూవల్ యివ్వవలసిన పరిస్థితి వున్నది. దానిని మేము చేస్తాము. ఇకపోతే మార్కెట్ కమిటీల ద్వారా ఆక్కడున్న రూరల్ గోడౌన్స్ స్కీమ్స్ అది వేరే కార్యక్రమం. స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్‌కు సంబంధించి చాలా ప్రోగ్రెస్‌లో నడుస్తున్నాయి, వారు అడిగినట్లు కొంచెము లాభాలు తగ్గిన మాట వాస్తవం.

శ్రీ జి. యాదగిరి రెడ్డి :- అధ్యక్ష, ఈ ప్రశ్న రైతుల ఇబ్బంది చూసి స్వయం అనుభవం ద్వారా వ్రాయడం జరిగింది. మా జిల్లాలో చాలా మార్కెట్లలో రైతులు ప్రవేట్ గోడౌన్‌లలో విల్వచేసుకొని దోపిడీకి గురి అవుతున్నారు, అలాంటి మార్కెట్ ప్రాంతాలలో ప్రభుత్వ గోడౌన్స్ లేని దగ్గర ఆగోడౌన్స్‌ను నిర్మిస్తారా ? మా జిల్లాలో నవాప్రాగ్ స్కీముద్వారా ఈ సంవత్సరం ఎరువులు, విత్తనాలు సప్లయి చేశారు. భువనగిరిలో ప్రభుత్వ గోడౌన్ వుంది. అక్కడి మంచి ఎరువులు, విత్తనాలు తెచ్చుకోవాలంటే రైతులు ట్రాన్స్‌పోర్ట్ చార్జీలతో యిబ్బంది పడుతున్నారు. కాబట్టి మండల్

కేంద్రానికి సప్లయి చేయండి. అక్కడ ప్రభుత్వ గోదాములు లేవు. వాటిని యివ్వమని అధికారులు చెప్పారు. అందువలన మండల్ కేంద్రంలో ప్రభుత్వ గిడ్డంగులు నిర్మాణం చేయడం వలన రైతులకు ఎంతో వుపయోగకరంగా వుంటుంది. అది ప్రభుత్వం వెంటనే చేపట్టడానికి ఏ మయినా ఆలోచిస్తున్నదా?

ఉ॥ 8-50 శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఇది వేర్ హవుసింగ్ కార్పొరేషన్. దాని ఆక్టివిటీస్, దాని డ్యూటీస్ వేరే. విత్తనాలు, సరఫరాలు కార్యక్రమాలు ఇవి ప్రభుత్వానివి. ఇవి మార్కెటింగ్ కమిటీలు లేకపోలే సింగిల్ విండో అని వేరే కార్యక్రమం ద్వారా జరుగుతూ ఉన్నాయి.

శ్రీమతి ఇ. సీతారామమ్మ (కూచినపూడి) :— ఈ గిడ్డంగులు మంత్రిగారు చెప్పినట్లుగా చాలా ఆహారధాన్యాలను స్టోర్ చేయడం జరుగుతూ ఉంది. ఈ విత్తనాలు ప్రభుత్వం ద్వారా రైతులకు పంపిణీ చేస్తున్నారు. ఆ విత్తనాలు నగానికి నగం మొలుస్తున్నాయి. రసాయనిక ఎరువులు నగానికి నగం పని చేస్తున్నాయి. దీనికి ఏమైనా మంత్రిగారు సలహా ఇస్తారా? పైపేటు గిడ్డంగులు కొన్ని సంస్థలు స్టోరేజ్ చేయడానికి అద్దెకు ఇవ్వడానికి కట్టిపెట్టారు. వాటిని గవర్నమెంట్ టేకప్ చేస్తుందా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— గౌరవ సభ్యురాలు అడిగిన ప్రశ్న సరఫరాలకు సంబంధించినది. ఇది స్టోరేజ్ చేసుకొనే దానికి గోడౌన్స్‌కి ఒక కార్పొరేషన్ ఉంది. దీని గురించి సభ్యులు ప్రశ్న వేశారు. ప్రైవేటు వ్యక్తులు గోడౌన్స్ నిర్మించారు, వాటిని అద్దెకు తీసుకుంటారా అని అడిగారు. లక్ష తొంభై రెండువేల మెట్రిన్ టన్స్ పట్టే గోడౌన్స్ అద్దెకు తీసుకున్నాము. మా అవసరాలను బట్టి బిజినెస్ చేస్తూ ఉంటాము. మాకు పట్టే ఒత్తిడిని బట్టి అద్దెకు తీసుకుంటాము.

శ్రీ పిహెచ్. రామచంద్రరావు (కాళ్లకేవ) :— గిడ్డంగులు సాంకేతిక విధానములో ఆహారధాన్యాలను నిల్వచేయడానికి రాష్ట్రాలలో ఉన్నాయి. ట్రైబల్ స్టాఫ్ ఉన్నారు. పైటిపిక్‌గా నిల్వ చేయడానికి పద్ధతులు ఉన్నాయి. అయితే ఈ సంస్థను కాదని ప్రభుత్వ అధీనములో ఉన్న సివిల్ సప్లయిస్ శాఖ ఆహార ధాన్యాలను వారు చేరే నిల్వ చేస్తున్నారు. అట్లా కాకుండా ఈ గిడ్డంగుల ద్వారా వారు కూడా నిల్వ చేసే ప్రతిపాదన ఏమైనా ఉందా అని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— సభ్యుల సూచన సబబైన సూచన. సివిల్ సప్లయిస్ డిపార్ట్‌మెంట్ వారికి వేర్ హవుసింగ్ కార్పొరేషన్ ఉండిగింది. మనవి ఉండగా ఇంకొక్కరి ద్వగ్గర పెట్టడం కాకుండా ఘనదగ్గరే పెట్టుంథని ఉండిగింది. ఆ రకంగా కొన్ని జిల్లాల్లో పెడుతున్నారు. పెట్టని జిల్లాల్లో ఘన ద్వగ్గర స్టోర్ చేయమని ఆలోచన జరుగుతూఉంది.

శ్రీ కె. అప్పలనాయుడు (ఉత్తరపల్లి) :— కోపరేటివ్ సంస్థల ద్వారా సింగిల్ విండో పీక్‌అప్ చేపట్టినప్పటికి లక్ష్యిత ఇబ్బందులవల్ల గోడౌన్స్‌ల ఇబ్బందులవల్ల సహకార సంఘాల ద్వా వ్యాపారం చేయడంలేదు. ఈ కారణంగా పైర్‌పేటు వర్తకుల దగ్గరకు వెళ్లి రైతుల అధిక ధరలకు ఏరువులు కొనుక్కోవడం జరుగుతూ ఉంది. దీనికిగాను పైర్‌పేటు వర్తకులు అధిక ధరలకు అమ్మకుండా అదుపుచేసే దానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఒసంత నాగేశ్వరరావు :— ఇది పేరే హవుసింగ్ కార్పొరేషన్‌కి సంబంధించిన క్వశ్చన్.

శ్రీ సి. నర్సిరెడ్డి (మఖ్తల్) :— స్టేట్ పేర్ హవుసింగ్ కార్పొరేషన్ బాగా లాభాలు సంపాదించిందని మంత్రిగారు చాలా సంతోషపడుతున్నారు. కాని స్టేట్ పేరే హవుసింగ్ కార్పొరేషన్ ఏ మేరకు రైతులకు కాని, ఇతరులకు కాని సహాయాన్ని అందించింది. మరి ఎంత మందికి ఏ విధంగా అందించింది అన్నది ఏమైనా చెపుతారా?

శ్రీ ఒసంత నాగేశ్వరరావు — మా స్టేట్ పేరే హవుసింగ్ కార్పొరేషన్‌లో పెడితే తరుగుదల ఉండదు, పురుగులు పట్టవు, ఎండకు ఎండదు, వానకు తడవదు అని...

శ్రీ సి. నర్సిరెడ్డి .— ఈ సహాయాన్ని ఏంతమందికి ఏ పద్ధతులలో అందించారు?

శ్రీ ఒసంత నాగేశ్వరరావు :— మా దగ్గర పౌర సరఫరాల సంస్థ. ఏరువుల సంస్థలు, భారత జనుము సంస్థ, భారత ప్రవృత్తి సంస్థ, తెలుగు అకాడమీ, హవుసింగ్ కార్పొరేషన్ వారు పెట్టారు. అలా రైతులు పెట్టినట్లయితే ఈ వ్యాపార సంస్థలు, పెద్ద సంస్థల రేట్లు కాకుండా రైతుల కోసం మేము 10 శాతం తగిస్తాము వారు తమ అగ్రికల్చరల్ బ్రోడ్యూస్ పెట్టుకుంటే. ఎస్ సి. ఏస్. టి. రైతులు అయితే 50 శాతం తగ్గిస్తామని చెపుతున్నాము. రైతులు పెడుతున్నారు. అయితే ఎన్ని పేల మంది అన్న అన్నారు ఇప్పుడు లేదు, తరువాత ఇస్తాను.

శ్రీ సి నర్సిరెడ్డి — అసలు ఇవ్వలేదు వారు పెట్టుకున్నారు కాని వాస్తవంగా రైతులకు 10 శాతం తగ్గిస్తామని చెప్పారు కాని ఆ సహాయం అందించడం లేదు.

శ్రీ ఒసంత నాగేశ్వరరావు .— అట్లా స్టేట్ పేర్ హవుసింగ్ కార్పొరేషన్‌వారు రైతులు పండించినవి పెట్టుకొనే దానికి ముందుకు వచ్చినప్పుడు లేదనేటటువంటి అవకాశం లేదు.

శ్రీ వి. రామయ్య (విడుమోలు) :— స్టేట్ పేర్ హవుసింగ్ కార్పొరేషన్‌కు సంబంధించి మంత్రిగారు చెప్పుతున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రాలలో

మార్కెట్ యార్డ్స్ ద్వారా అది చేసుకోవచ్చు. దీనికి సంబంధించిన ప్రశ్న రాకపోయినా ఈ మండల ఏరియాస్‌లో రెండు మూడు మండలాలకు ఒక కేంద్రంలో ఏ గిడ్డంగులు ఏర్పాటు చేయకపోతే ఈ రైతాంగము పెట్టుకోవాలి?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఇప్పుడు స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా సాధ్యం కాకపోయినా మార్కెట్ కమిటీస్ ద్వారా రూరల్ గోడౌన్ స్కీము ఒకటి ఉంది. ఆ రకంగా కూడా ఏర్పాటు చేస్తాము.

శ్రీ వి. రామయ్య :— లేవు. ఎక్కడ ఉన్నాయి. సక్రమంగా ఎక్కడ ఉన్నాయి? ఎక్కడా పెట్టడం లేదు.

శ్రీ వి. వెంకటపతి :— ఈ గిడ్డంగులు ఏర్పాటు చేసిన ఉద్దేశం రైతుల ప్రయోజనం కోసమేనా? దాని ఆశయం ఏమిటి? రైతులు తమ సరుకులు చెడిపోకుండా రక్షించుకొని మార్కెట్లో ధర వచ్చే దానికి ఉపయోగపడేది నాకు తెలిసినంతవరకు దాని ఆశయం. ఈ ఆశయాన్ని నెరవేర్చుతున్నదా? ఏంత శాతం గిడ్డంగులు ఈ రైతుల కోసం కేటాయించారు? ఇవి లాభాలు సంపాదించడం కోసం - నష్టాలు అడిగారు కనుక అడిగిన దానికి చెప్పాను అంటే ఇది వ్యాపార సంస్థా, లేక రైతులు తమ వ్యవసాయోత్పత్తులకు మార్కెట్లో ధర సంపాదించుకోడానికి వారికి సహాయపడే దానికి ఏర్పాటు చేసిన సంస్థా ఇది? రెండవది, నర్సిరెడ్డిగారు అడిగినట్లుగా ఇది రైతులకు ఎంతమందికి ఏ మేరకు ఉపయోగపడింది? అసలు రైతులకు ఈ గోడౌన్స్ ఉన్నాయని తెలుసా? వారి దగ్గరకు పోయి ఇది ఉందని మీ సంస్థ ఎప్పుడయినా ప్రచారం చేసిందా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఈ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ అగ్రికిల్చరల్ ప్రొడ్యూస్, ఇతర వస్తువులు కూడా నిల్వ, భద్రత చేసుకోడానికి ఉద్దేశించి పెట్టినవి.

శ్రీ వి. వెంకటపతి :— అది తప్ప ఇంక ఏదైనా చెప్పగలరు. రైతులకు ఎంతవరకు ఉపయోగపడింది అని అడిగిన దానికి చెప్పకపోతిరి, నాకు చెప్పకపోతిరి.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— రైతులకు సంబంధించి వ్యవసాయోత్పత్తులు, విత్తనాలు, వారు పండించినవి పెట్టుకొనే దానికి ఉంది. దాని కోసం మేము అవసరం అయితే చాలా రాయితీలు ఇవ్వడానికి ప్రయత్నం చేశాము. మీరు స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్‌లో పెట్టుకొండని రైతులకు కరపత్రాలు పంచడం జరిగింది. అయితే ఎన్ని వేల మంది రైతులు పెట్టుకున్నారు అన్న వివరాలు తరువాత ఇస్తాను.

శ్రీ వి. వెంకటపతి :— పెట్టుకోలేదన్న వంగతి మీకు తెలుసు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— పెట్టుకొనడానికి అవకాశాలు ఉన్నాయి.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :— తమరు ఈ సమస్యపైన చాలా టైమ్ ఇచ్చారు. వాని వెంకటపతిగారు అడిగినట్లుగా అసలు రైతులు వారు పండించిన పంటలను వాపాడుకొనే దానికి, వాస్తు గిట్టుబాటు ధర రాబట్టుకొనే దానికి అక్కడ అవకాశం ఇచ్చారా అని చెప్పమని నర్సిరెడ్డిగారు అడిగిన దానికి చెప్పకుండా కాలయాపన చేసి తమని విసిగించారు, మమ్ములను విసిగించారు. మేము అడిగిన ప్రశ్నకు 1986-87 తరువాత నష్టంలేదు అన్నారు.

శ్రీ ఏసంత నాగేశ్వరరావు :— నష్టాలు లేవు కాని లాభాలలో కొద్దిగా తగ్గుతూ రావచ్చు.

శ్రీ డి. చిన్న మల్లయ్య :— గిరాకిదారులను దోపిడీ చేసి ప్రయివేటు గిడ్డంగులు లాభాలు సంపాదిస్తున్నాయా అని అడిగాము.

శ్రీ ఏసంత నాగేశ్వరరావు .— దోపిడీ చేస్తున్నాయి, మా దగ్గర పెట్టుకుంటే బొద్దింకలు, పురుగులు ఉండవు, గంగరగోళం ఉండదు, సైంటిఫిక్ ఎక్విప్‌మెంట్ ఉంది, పేర్ హవుసింగ్ కార్పొరేషన్‌లో పెట్టుకోండని ప్రచారం చేస్తున్నాము. వైశ్యేటు వారి దగ్గర సైంటిఫిక్ ఎక్విప్‌మెంట్ లేదని కూడా మేము చెపుతున్నాము.

Mr. SPEAKER :— Question No. 223 postponed at the request of the Member.

చలన చిత్రాలకు సబ్సిడీ పథకాలు

224.—

*9498 - సర్వశ్రీ ఎం. కాశిరెడ్డి (కనిగిరి) జి. నాగిరెడ్డి (ధర్మవరం) ఎన్. వేణుగోపాలాచారి (నిర్మల్) :- ఆంతరంగికశాఖ మంత్రి తరయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :-

(అ) ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించబడిన చలన చిత్రాలకు సబ్సిడీ పథకాన్ని నిలిపివేసిన విషయం వాస్తవమేనా ;

(అ) అయినచో, దానిని పునరుద్ధరించుటకు ఏదేని ప్రతిపాదన ఉన్నదా ?

హోంశాఖమంత్రి (డా॥ కే. శివప్రసాదరావు) :-

(అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

9.00 శ్రీమతి వై. సీతాదేవి ; (ముదినేపల్లి) రాయితీ ఇచ్చినట్లుగా మా దృష్టికి వచ్చింది. 1970 వ సంవత్సరం కంటే ముందు వాటికి ఒక రకంగా, క్రొత్త వాటికి ఒక రకంగా ఇచ్చారు. ఆ రేట్ల వివరాలు చెబుతారా ?

డా. కె. శివప్రసాదరావు :- మొదట్లో 1985-86లో సబ్సిడీ పథకం ప్రారంభమయి. ఒక్కొక్క పిక్చర్‌కు రు. 50 వేల చొప్పున మొదలు పెట్టబడింది. తరువాత 1 లక్ష, తరువాత 2 లక్షల రూపాయలకు పెంచడం జరిగింది. ఇటీవల ఇన్‌సెంటివ్ ప్రోగ్రాం క్రింద రు. 3 లక్షలకు పెంచడంజరిగింది.

డా. ఎస్. వేణుగోపాలాచారి:- సబ్సిడీ ఇవ్వడంలో గ్రామాలలో. మునిసిపాలిటీలలో వేరియేషన్ చూపుతున్నారా? ఏ బేసిస్‌మీద సబ్సిడీ ఫిక్స్ చేస్తున్నారు? సబ్సిడీ విషయంలో ఇబ్బందులు పెడుతున్నట్లు తెలిసింది. వాస్తవమా?

డా. కె. శివప్రసాదరావు :- సినిమా హాలు నిర్మాణం విషయంలో కొంచెం. సెమీ పర్మనెంట్ థియేటర్స్‌కు మండల హెడ్‌క్వార్టర్స్‌కి సినిమా హాలు లేకపోతే రు. 50 వేలు నుండి రు. 80 వేల వరకూ కన్‌సెషన్ ఇస్తున్నాము.

శ్రీమతి వై. సీతాదేవి :- ఎవరైనా డాక్యుమెంటరీ ఫిల్మ్ తీస్తే రాయితీ ఇస్తారా? అటువంటి ప్రతిపాదన ఉందా?

డా. కె. శివప్రసాదరావు :- లేదు.

మిస్టర్ స్పీకర్ :- తరువాత ప్రశ్న 225 నెం. (9473) వాయిదా వేయబడింది.

విద్యుచ్ఛక్తి చౌర్యం

226—

*9801 - సర్వశ్రీ ఎ. మాధవరెడ్డి (భోన్గిర్) జి. నాగిరెడ్డి. యం. కాశిరెడ్డి. యన్. ఆర్. జయదేవ్ నాయుడు (చంద్రగిరి)—విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) 1987-88 లో ఎంత విలువ కలిగిన విద్యుచ్ఛక్తి చౌర్యం జరిగింది. ఎ. పి. ఎస్. ఇ. బి. నిఘా భద్రతా విభాగం ఎన్ని కేసులను కనుగొన్నది;

(ఆ) 1988 మే, జూన్‌లో మహబూబ్ నగర్ జిల్లాలో 61 లక్షల రూపాయల విలువ కలిగిన విద్యుచ్ఛక్తి చౌర్యం, హిందూపూర్‌లో ఒక కోటి రూపాయల విలువ కలిగిన విద్యుచ్ఛక్తి చౌర్యం జరిగిన విషయం వాస్తవమేనా;

(ఇ) అయినచో, దానితో సంబంధమున్న అధికారులు, ఆన్ధికారులు ఎవరు; ఆ విషయంలో తీసికొన్న చర్యఏమి; ఆ విషయంలో తీసికొన్న చర్యఏమి?

విద్యుచ్ఛక్తి శాఖమంత్రి శ్రీ ఎన్. రాజారెడ్డి :

(అ) 1987 - సంవత్సరంలో రూ. 15.37 లక్షల విద్యుత్. వివిధ విద్యుత్తును దొంగతనముగా వినియోగించుకోవడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి నిఘా అధికారులు 606 కేసులను కనుగొన్నారు.

(ఇ) ఈ రెండు విద్యుత్ దొంగతనం కేసులలో సంస్థల యజమానులు, నిర్వాహకులే బాధ్యులు. శాఖీయ అధికారులు ఎవరూ ఇందుకు బాధ్యులు కారు.

శ్రీ ఎ. మోధుసూదన్‌రెడ్డి : మహబూబ్‌నగర్ జిల్లాలో, హిందూపూర్‌లో రు. కోటి 50 లక్షలు విద్యుత్ దొంగతనం జరిగితే, ఇండస్ట్రీస్‌కి సంబంధించిన ఆ అధికారుల మీద ఏ చర్య తీసుకున్నారు? రాష్ట్రం మొత్తంమీద ఎంతో మంది ఇండస్ట్రియలిస్టులు ఏ. టి. వైర్స్ కట్‌చేసి మీటర్స్ నడవకుండా చేయడంవల్ల సంవత్సరానికి కొన్ని కోట్ల రూపాయలు ప్రభుత్వానికి నష్టం ఏస్తున్న విషయం వాస్తవమా?

శ్రీ ఎస్. రాజారెడ్డి : ఈ రెండు కేసులలో మొదటిది పై జన్ కెమికల్స్ ప్రయివేట్ లిమిటెడ్ అని ఉండేది. ఇటీవల దానిని వరియప్ప స్టీల్స్ లిమిటెడ్‌గా మార్చుకొని, మూడ్డిపం డిమాండ్‌ను పెంచుకున్నారు. సెప్టెంబరు, 1987 లో రిలీజ్ అయింది. 5.12.1987 న మీటర్‌ను సెల్ట్ చేసి చేశారు, ఈ డిటెక్షన్ 3.6.1988 న జరిగింది. అంటే నాలుగయిదు మాసాలలోనే జరిగినట్లు. డిటెక్షన్ ఆఫ్ పిల్ఫరేజ్ ఆఫ్ ఎనర్జీకి సంబంధించిన డి. ఇ. గారు మీటరును సెల్ట్ చేసినప్పుడు కొద్దిగా అవకతవకలు ఉన్నట్లు కనుగొనడం జరిగింది. ఎం. ఆర్. డి. వారిని ఇన్‌స్పెక్ట్ చేయాలని కోరారు. 1.6.1988 న ఇన్‌స్పెక్ట్ చేసి కొద్దిగా లోపం ఉన్నట్లు కనుగొని, 3.6.88 నాడు విజిలెన్స్ వారికి కంప్లయింట్ చేయగా, రు. 50 లక్షల 93 వేల 750 వరకూ వారు దొంగతనంగా వాడుకున్నట్లు నమోదయింది. కేసు రిజిస్టర్ అయింది. ప్రాసిక్యూషన్ నడుస్తున్నది. వారు హైకోర్టులో రిట్ చేయడం వల్ల రు. 2 లక్షల నగదు చెల్లించి, రు. 3 లక్షల బ్యాంకు గ్యారంటీ చెల్లించి, తిరిగి రీ-కనెక్షన్ ఇవ్వాలనికోరారు. శాంతి ప్లాస్టిక్స్ వారి మీటరుకూడా 12.2.1988న సెల్ట్‌చేశారు. నాలుగు మాసాల క్రితమే ఆ ఫర్మ్ ఎస్టాబ్లిష్‌అయింది. డిటెక్షన్ ఆఫ్ పిల్ఫరేజ్ గురించి 10.6.1988న పేపర్‌లో వార్త ఏస్తే ఎ, ఓ. ఇ. గారు, చూసి, వెంటనే చర్య తీసుకున్నారు. విజిలెన్స్ వారు వెంటనే డిటెక్ట్ చేయడంవల్ల దొంగతనంగా రు. 1 కోటి 13 లక్షల 47 వేల 440 విలువ గల కరెంటును తీసుకున్నట్లు తెలిసింది. వారు హైకోర్టుకు పోవడం వల్ల రీ-కనెక్షన్ ఇవ్వడం జరిగింది. రు. 5 లక్షలు నగదు చెల్లించారు. రు 10 లక్షలకు బ్యాంకు గ్యారంటీఇచ్చారు. ఈ రెండు కేసులుకూడా రీసెంట్‌గా జరిగాయి.

శ్రీ ఎ. మోధుసూదన్‌రెడ్డి : రు. 1 కోటి 85 లక్షల విలువగల కరెంటు మీటర్లు నడవకుండా చేసి విద్యుత్ బోర్డుకు డబ్బు ఎగవేస్తున్నట్లు తెలిపారు, అధికారులకు సంబంధం లేదని అన్నారు. ప్రతి నెలా రీడింగ్ తీసుకోవాలి కదా? డి. ఇ., ఎ. డి. ఇ. ఎస్. ఐ. ఎవరో ఒకరు ఉంటారు. వారికి తప్పకుండా తెలిసే ఉంటుంది. వారెవరు? వారిపై ఏ చర్య తీసుకున్నారు? రాష్ట్రంలో ఎన్నో ఫ్యాక్టరీలలో మీటర్లు నడవకుండా చేసి విద్యుత్ దొంగతనం చేస్తూ, ఎంతో డబ్బు ప్రభుత్వానికి కట్టకుండా పోవడంతో నష్టం వస్తున్నది. వివరంగా చెప్పాలి. ఒక వ్యవసాయదారుడు వానికి కరెంటు పెట్టుకుంటే రు. 10 వేల

నుండి రు. 20 వేల వరకూ పీడించి తీసుకుంటారు. ఇటువంటివి ఉద్యోగుల మీద ఎందుకు చర్య తీసుకోవడం లేదు ?

శ్రీ ఎన్. రాజారెడ్డి :- 606 కేసులలో 8 రోజు చెప్పినది రు. 15 37 లక్షలకు సంబంధించినది కొంతం దొంగతనంగా కరెంటు వీసుకున్నదానికి సంబంధించినది మాత్రమే. మొత్తం డిటెక్ట్ చేయబడిన థెఫ్ట్ ప్రాక్టీస్ కేసులు 806 ఉన్నాయి. 1987-88 మార్చి వరకు ఉన్న వాటిలో ఎసెస్‌మెంట్ చేయబడిన డబ్బు రు 149 లక్షలు. దీనిలో రు 70 లక్షలు రేవైజ్ చేశాము. మిగతాది చేయాలి; చేయడం లేదు. లైన్ లాస్ క్రింద ఆల్ ఇండియా ఎవరేజ్ కంటే మనమే తక్కువగా ఉన్నాము. ఈ మధ్య కరెంటు సప్లయి విషయంలో కోత విధించిడం వల్ల ఇండస్ట్రీ యలిస్టులు ఈ దొంగతనాలకు పాల్పడినట్లు అర్థం అవుతున్నది. కోర్ తీసి పరు వాత సాధారణంగా ఇటువంటి కేసులు జరగవు

శ్రీ ఎ. మాధవరెడ్డి సంబంధిత అధికారులమీద ఎందుకు చర్య తీసుకోలేదు ?

ఉ॥ 9-10 శ్రీ ఎన్. రాజారెడ్డి : వారికి కనెక్షన్ ఇచ్చి మూడు నాలుగు మాసాలు అయింది. మొదటి రెండు మాసాలలో కన్‌సంప్షన్ ఎక్కువే అయింది మూడవ మానంలోనే తక్కువ అయింది. తక్కువ అయితే డి. ఇ. గారు రిపోర్ట్ చేస్తూ వ్రాశారు. గత రెండుమాసాలకన్నా ఇప్పుడు కన్‌జెంప్షన్ తక్కువ అయింది. కాబట్టి దీనిలో అనుమానం ఉందని మాకు వ్రాయడం జరిగింది, మాకు ఈ విధంగా రెప్రిజెంటేషన్ను పెట్టడం వల్ల ఈ విధంగా ఏర్పాటయిందని వాళ్ల సమాచారం ఇస్తున్నారు. అయినా విజిలెన్సు వాళ్లు చెప్పడం వల్లనే డిటెక్ట్ చేయడం జరిగింది, ఈ కేసును వారు ...

మిస్టర్ స్పీకర్. సింపుల్ క్వశ్చన్ ఇంత పెద్ద దోపిడీ జరుగుతున్నది. సంబంధిత అధికారులకు తెలియకుండా జరుగుతుందా అన్నది స్పష్టం అవుతోంది. కాబట్టి ఇమీడియట్ ఎంక్వయిర్ ఇన్ టు ది ఎంప్లైర్ మేటర్. నేను అధికారులను దూషించడం లేదు. ఇంత పెద్ద చోరీ జరుగుతుంటే అదీ పట్టపగలు జరుగుతుంటే ఫ్యాక్టరీ నడుస్తున్నది కాబట్టి ఎవరు బాధ్యులు ?

You do not shoulder the responsibility? Immediately you enquire into the matter.

శ్రీ ఎన్. రాజారెడ్డి : అధ్యక్ష, పి. ఇ., అసెస్‌మెంట్ ఎంక్వయిరీ ఆఫీసర్‌ని వేసాము. ఎంక్వయిరీ చేస్తున్నారు. తరువాత విజిలెన్సు డి. ఐ. జి గారుకూడా ప్రత్యేకంగా ...

మిస్టర్ స్పీకర్ : ఎండ్ ఆఫ్ ది సెషన్ లోపల మాకు ఇన్ఫర్మేషన్ రావాలి.

శ్రీ ఎన్. రాజారెడ్డి : అలాగే సర్

శ్రీ ఎం. బాలకృష్ణారావు : (గన్నవరం) పెద్ద పారిశ్రామిక పేత్తలతో ఇది జరుగుతోంది. గ్రామాలలో అక్కడక్కడున్నటువంటి అమాయకులైన రైతాంగాన్ని కూడా మీటర్ వైర్‌మెన్ కట్ చేసి మళ్లీ వాళ్ల భారం అంతా అమాయకులైన రైతాంగం మీద వేస్తున్నారు. వైర్‌మెన్లు, లైన్‌మెన్లు కుమ్మక్కై చేసేవని. విజిలెన్స్ స్క్వాడ్ ఉన్నా కూడా ఎటువంటి యాక్షన్ తీసుకోవడం లేదు. సరయిన పద్ధతిలో మంత్రిగారు నడిపిస్తారా?

శ్రీమతి వై. సీతాదేవి : డిమాండ్ ఉన్నదాని ప్రకారంగా నుంట్లి ఎ.త కట్టాలో ఖచ్చితంగా తెయిస్తుంది. ఇండస్ట్రీలో ఎంత యూజ్ చేస్తారన్నది ఖచ్చితంగా లైన్‌మెన్‌కి గాని, వైర్‌మెన్‌కిగాని వాళ్ల కన్సరన్డ్ డి. ఇ. లకు గానీ తెయిను, అదే విధంగా చాలా చోట్ల అగ్రికల్చరల్ కనెక్షన్స్ ఉన్నచోట వారుకూడా ఇట్లాగే ఖచ్చితంగా ఇంత ఎమౌంటు కడతారని తెలుసు. చెకింగ్ లేదు. సరయిన రెయిడ్స్ లేవు. ఎక్కడి కక్కడ ఫిల్ఫరేజ్ జరుగుతోంది. మేము వారి దృష్టికి తీసుకువచ్చిన ఇన్సిడెంట్స్‌పై కూడా ఏమీ చర్య తీసుకోలేదు. అగ్రికల్చరల్, ఇండస్ట్రియల్ కన్వర్షన్ చేయాలన్నా చేయకుండా వాళ్లే లైన్‌పైన వేసి ఎలక్ట్రిసిటీ డ్రా చేస్తున్నప్పటికికూడా, మేము వారి దృష్టికి తీసుకువెళ్లినా ఇంతవరకూ పట్టుకోవడం జరుగలేదు, దాని మీద ఖచ్చితంగా విజిలెన్స్.

MR. SPEAKER : Do not try to convert it into a debate discussion. I hope you would try to formulate your question properly. On the spot, you ask questions. Kindly do not misunderstand me.

శ్రీ ఎన్. రాజారెడ్డి : అధ్యక్ష, స్పెసిఫిక్ కేషెస్ ఉంటే దానిలో తప్పకుండా విజిలెన్స్ ద్వారా ఎంక్వయిరీ చేయించి చర్య తీసుకొంటాము.

శ్రీ ఏ. నరేంద్ర (హిమాయత్ నగర్) : ఇక్కడ కేవలం, మహబూబ్‌నగర్, హిందూపూర్‌లో కాకుండా రాష్ట్రంలో అన్ని చోట్లా ఈ చౌర్యం జరుగుతున్న మాట వాస్తవం. ఈ నగరంలో అనేకమయిన ఇండస్ట్రియల్ ఏరియాలున్నాయి. ఇండస్ట్రియల్ ఏరియాలో దాదాపు 40, 45 ఇండస్ట్రీస్ కరెంట్ ఇష్టుకపోయినా దొంగతనంతో నడుపుతున్న మాట మీ దృష్టికి వచ్చిందా? వచ్చినట్లయితే దాని వివరాలు ఏమిటి? పాత పట్టణం ఉంది. 100 కి 90 మంది ఈ రోజు ఇల్లీగల్ కనెక్షన్లతో ఉన్నారు. వాస్తవాలు తెలుసుకొని మినిట్సు పళముందు పెడతారా?

శ్రీ ఎన్. రాజారెడ్డి : ఈ విధంగా ఏదయినా ఉంటే వారు చెబితే తప్పకుండా టేబుల్‌మీద పెడతాను.

శ్రీ ఏ. నరేంద్ర : మేము ఇప్పుడు సభద్వారా చెబుతున్నాము. నగరంలో ఎంక్వయిరీ చేయించండి. నగరంలో అన్ని చోట్ల ఇల్లీగల్ కనెక్షన్లున్నాయి. కొన్ని

మీటర్లు రన్ కావు. జీరో మీదే ఉంటుంది. అధికారులు ఎవరిమీదా చర్య తీసుకోరు, దొంగతనంగా కరెంటు అంతా పోతుంది.

మిస్టర్ స్పీకర్ : సమగ్రంగా విచారణ జరిపించండి.

శ్రీ ఎన్, రాజారెడ్డి : సమగ్రంగా విచారణ జరిపిస్తాను,

శ్రీ కె. ఎర్రన్నాయుడు: (హరిశ్చంద్రాపురం) అధ్యక్షి, ఎక్కువగా రాష్ట్రంలో ఫిల్ఛరేజ్ జరిగి విద్యుచ్ఛక్తి బోర్డుకు నష్టాలు వస్తున్న మాట వాస్తవమా ? ఎవరైనా ఫిల్ఛరేజ్ చేసినప్పుడు లోకల్‌గా ఏ. ఇ, ప్రాసిక్యూషన్ చేయడానికి ఏమయినా అధికారాలున్నాయా ? మా దృష్టిలో జిల్లాలో ఉండే డివిజనల్ ఇంజనీర్‌తో బాటు అసిస్టెంట్ ఇంజనీర్‌కు ఈ ఫిల్ఛరేజ్ మీద కేసెస్ బుక్ చేయడానికి అధికారాలు లేవు కాబట్టి మొత్తం డివిజన్‌లో ఒకాయనే కంట్రోల్ చేయడం కష్టం కాబట్టి ఎవరైనా మండలి స్థాయిలో తాలూకా అధికారులకు ఏమయినా ఫిల్ఛరేజ్ చేస్తే చక్కవ దూరంలో ఉంటారు కనుక వీళ్ళు రెయిడ్ చేయడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి విద్యుచ్ఛక్తి బోర్డు వాళ్లకు అధికారాలు ఇవ్వడానికి ఏమయినా ఆలోచిస్తుందా ?

శ్రీ ఎన్. రాజారెడ్డి : పరిశీలిస్తాము.

మిస్టర్ స్పీకర్ : వారు అన్నదానికి పవర్స్ ఉన్నాయి. లేవని కాదు. Those powers are under the Act itself. కాబట్టి దానిని సద్వినియోగం చేసుకోవాలి. పవర్స్‌ను యూజ్ చేయాలి కాబట్టి డైరెక్షన్స్ ఇవ్వండి. ఎక్కడ జరుగుతుంది, ఏం చెయ్యాలో, పరిశీలన కాదు. యాక్షన్ దొంగతనం జరుగుతుంటే పరిశీలించడం ఏమిటి ?

శ్రీ ఎన్. రాజారెడ్డి : తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : అధ్యక్షి, మరొక అంశం ఉంది, మంత్రిగారు గమనించవలసిన విషయం. గ్రామాలలో లైన్సు వేస్తున్నారు. లైను ఇంటిమీద పెరకూ పోతుంది. ఇంటికి కావాలని అప్లయి చేస్తే మొత్తం ఎస్టిమేట్ కాస్ట్ ఇస్తే ఇస్తాము లేకపోతే లేదు అంటారు. మీరు మాట్లాడకుండా ఊరుకోవడం వల్ల వారు డైరెక్టు కనెక్షన్సు పెట్టుకొని నడుపుకోవడానికి అవకాశం కలుగుతోంది. ఆ మీటర్సు ఇచ్చే పని చేసినట్లయితే ఇటు ఫిల్ఛరేజ్ అరికట్టినట్లు ఉంటుంది, వాళ్ళు కోరిన వెంటనే ఇచ్చినట్లూ ఉంటుంది గనుక ప్రభుత్వం ఆ విధంగా ఏ ఏ గ్రామాలలో అయితే లైన్సు వెయబడి ఉన్నాయో వాళ్లకు వెంటనే కనెక్షన్సు ఇవ్వడానికి ఆదేశాలు ఇస్తారా ? ఇళ్లకు కనెక్షన్ గురించి అప్లయి చేసిన వాళ్లకు ఎస్టిమేట్ కాస్ట్ పెట్టుకోవాలన్న పరిబంధన ఎత్తి వేస్తారా ?

శ్రీ ఎన్. రాజారెడ్డి : ఎక్కడయితే లైన్లు వేసినవిఉన్నాయో అటువంటి చోట్ల ఇమీడియట్‌గా కనెక్షన్లు ఇవ్వడానికి ఏ మాత్రం వెనుక ముందు చేయడం లేదు,

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : లేదు, లేదు, బోర్డు ఇన్‌స్ట్రక్షన్స్ అడగండి.

మిస్టర్ స్పీకర్ : ఇమీడియట్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వండి.

శ్రీ ఎన్, రాజారెడ్డి : ఇన్‌స్ట్రక్షన్లు ఇస్తామండి.

ఆంధ్రప్రదేశ చేనేత సమాఖ్య పేరుతో బూటకపు సంస్థ

227—

*9819-సర్వశ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి), ఏ. నరేంద్ర :— చిన్నతరహా పరిశ్రమలు, జౌళి పరిశ్రమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) సి. పి. రామచంద్రన్ అనువ్యక్తి నిధులను వసూలుచేసి హైదరాబాదు, అశోక్‌నగర్‌లో 1-1-298/ఎలో "ఆం. ప్ర. చేనేత సమాఖ్య" పేరుతో ఒక బూటకపు సంస్థను నడుపుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను, ప్రయివేటు వ్యక్తులను మోసగించుచున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అ ఐనచో, అతనిపై యింతవరకు తీసికొన్న చర్యయేమి ?

చిన్నతరహా, జౌళి పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ కె. రామచంద్రరాజు)

సమాధానం

(అ) శ్రీ సి. పి. రామచంద్రన్ అనే వ్యక్తి హైదరాబాదు, అశోకనగరులో "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సమాఖ్య" అనే పేరుతో ఒక సంస్థను రిజిస్టరు చేయించుకున్నారు. అది ప్రభుత్వ ప్రతిపాదిత సమాఖ్య అనే భ్రమ కలుగజేస్తున్నది.

(ఆ) ఈ సమాఖ్య పని చేస్తున్న తీరును గురించి సి. బి. సి. ఐ. డి వారు దర్యాప్తు జరిపారు. అవసరమైన తదుపరి చర్యను ప్రారంభించడం జరిగింది.

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు :— అధ్యక్షా ఈ ప్రశ్నకు మంత్రిగారితో జవాబు ఇప్పించడంలో దయచేసి మీరు మా రెసూ్యకి రావలసినదిగా మిమ్ములను ప్రార్థిస్తున్నాను దీని మీద మేము చాలా హోంవర్క్ చేసి ఒక సంవత్సరం నుంచి చాలా బాధపడుతున్నాము, మంత్రిగారు ఒప్పుకొన్నారు స్పష్టంగా, ఏమిటంటే- ఇది ఒక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చేనేత సమాఖ్య అన్న పేరుతో ఒక సంస్థను రిజిస్టర్ చేయించుకొన్నారన్నారు. ఆంధ్ర ప్రదేశ్ పేరు ఉంది కాబట్టి డిసెప్టివ్‌గా ఉండి as if it belongs to the State of Andhra Pradesh, he is moving everywhere. He has not spared even our Legislature. దానివల్ల మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్న సంస్థల వాళ్లందరూ కూడా ఈ సంస్థతో ఆర్డర్స్ ప్లేస్ చేసుకొన్నారు. అక్కడ సి. బి. సి, ఐ. డి దర్యాప్తు చేసామని మంత్రిగారు చెబుతున్నారు. సి. బి. సి. ఐ. డి వారు కూడా మోసపోయి వారికి సంబంధించిన ఆర్డర్సు వీరు కూడా ప్లేస్ చేసారు.

మిస్టర్ స్పీకర్ :— బహుశా ఇది ఒరకు కూడా ఇది ఒచ్చిందేమో?

శ్రీ పి. హెచ్. విద్యాసాగరరావు :— రాలేదు సర్. అందుకో మాడా ఆతనేమయినా డిసెప్టివ్ చేస్తే చేసి ఉండవచ్చు. ఆ మహాశయుడు.

He is still running. Even as on to-day he is running. ఆ ఎరే ఇప్పుడు ఈ పి. బి. సి. ఐ. డి కూడా వారికి తెలియకుండా ఆర్డర్స్ ప్లేస్ చేసాము ఆయనతో.

మిస్టర్ స్పీకర్ :— ఇది డిమాండ్స్‌లో ఎప్పుడో చెప్పడం జరిగింది. I remember to ha-ve heard this.

నాకు గుర్తు ఉంది.

శ్రీ బి. బాల్‌రెడ్డి (కారవాన్) :— చెప్పినా యాక్షన్ తీసుకోలేదు.

మిస్టర్ స్పీకర్ :— నాకు గుర్తు ఉంది. ఇదిఒరకు ఒకసారి వచ్చింది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— సారీ సర్. నాకు తెలియదు. ఎక్స్‌ఛైర్ కమీషనర్‌గారితో కూడా నేను రిప్రజెంట్ చేసాను. మీ సంస్థ మాదిరిగా ఉంది అంటే, మా సంస్థకాదు, నాకన్నా పెద్దవాళ్లు, ఐ. ఏ. ఎస్. ఆఫీసర్లు డీల్ చేస్తున్నారు, దీనిని నేనెలా కంట్రోల్ చేయాలని కమీషనర్‌గారు అన్నారు. ఇండస్ట్రీస్ కమీషనర్‌గారితో కూడా చెప్పాను. ఇదివరకున్న చీఫ్ సెక్రటరీ శ్రావణ్‌కుమార్ గారికి ఉత్తరం వ్రాసాను. ఆయన కూడా 5, 6 నెలల తరువాత యాక్షన్ తీసుకొంటామని జవాబు ఇవ్వడం జరిగింది. సెంట్రల్ గవర్నమెంటు, స్టేట్ గవర్నమెంటు కార్యక్రమాలు తీసుకొంటామని ఒక బ్రోచర్ కుట్టించారు. ఆ బ్రోచర్‌లో ప్రపంచంలో ఉన్నంత ఎందినీ రీహాబిలిటేట్ చేయగలుగుతామని, ఐ. ఏ, ఎస్. ఆఫీసర్స్‌ను, రిటైర్డ్, చీఫ్ మినిస్టర్స్, మినిష్టర్లు, ఎం. ఎల్. ఏ. లను ప్రపంచంలో అందర్నీ కూడా నేను కార్యక్రమాలలో తీసుకొంటానని ప్రతిపాదన పెట్టారు. సెంట్రల్ గవర్నమెంటు తనను నమర్థిస్తుంది. కోట్లి కొద్దీ రూపాయలు ప్రభుత్వ ధనాన్ని, ప్రజల ధనాన్ని కాజేసి-he is still running the business.

MR. SPEAKER :— Immediately, what has to be done?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— ఇమీడియేట్లీ మీరు ఏమి వారికి సలహా ఇవ్వండి. హోండిపార్టుమెంటు వారు కూడా కన్‌ఫ్యూజన్‌లో ఉన్నారు. వారికి సలహా ఇచ్చి లందులో ఉన్న అందరిపి అరెస్టు చేసి, assets సీజ్ చేయకపోతే కొన్ని కోట్లి రూపాయలు కోల్పోవలసి వస్తుంది. ప్రభుత్వాన్ని సేవ్ చేసిన వాళ్లవుతారు.

శ్రీ కె. రామచంద్రరాజు :— అధ్యక్షా, ఈ కేసు కమీషనర్‌గారి దృష్టికి వచ్చింది. వెంటనే సి.బి.సి.ఐ.డి.కి రిఫర్ చేయడం జరిగింది. అది కూడా ఇన్వెస్టిగేషన్ చేసి వీరుకు అనుగుణంగా లేనటువంటి వ్యాపారం చేస్తున్నది. సేల్స్‌టాక్స్

కట్టడం లేదని, సేల్స్‌టాక్స్ డిపార్టుమెంటును ఇమీడియేట్‌గా దీని మీద యాక్షన్ తీసుకోమని తెలియజేయడం జరిగింది. ఇతను పేరు ఆ రకంగా ఏ. పి. టెక్స్‌టైల్ సమూళ్య అని పెట్టడం, ఇటువంటి పేర్లు రిజిస్టర్ చేసారు కాబట్టి, ఇటువంటివి పరిశీలించి, ఇక ముందు రిజిస్టర్ చేయడానికి వీలు లేదని రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారికి కూడా తెలియజేయడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ :— రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారికి ఇటువంటి పేర్లు - రాజ్ భవన్, ఆంధ్ర ప్రదేశ్, గవర్నమెంటు గానీ ఇలా ఎచ్చేవి పేర్లు ఉపయోగించ వద్దని వాళ్లకు డైరెక్షన్స్ ఇన్నాయి. Under the Patent Act they can refuse registration under these names.

శ్రీ కె. రామచంద్రరాజు :— సి.బి.సి.ఐ.డి దర్యాప్తు ద్వారా Cheating యాక్ట్ క్రింద చాలా తక్కువ జరిమానా రు. 500 లు వేసారు. అది కూడా ఆ రకంగా యాక్షన్ తీసుకోవాలన్న ఉద్దేశంతో సి.బి.సి.ఐ.డి. తిరిగి ఒక....

మిస్టర్ స్పీకర్ :— చీట్ చేయడం జరిగింది.

శ్రీ కె. రామచంద్రరాజు :— మరలా సి. బి. సి. ఐ. డి. కి రిఫర్ చేయడం జరిగింది. దాని మీద ఇన్వెస్టిగేషన్ చేస్తారని.

9.20 శ్రీ పి.హెచ్. విద్యాసాగరరావు :— ఈ ప్రభుత్వంతో ఆతను కొల్యూడ్ అయిపో ఎ కొన్ని లక్షల రూపాయలు ముట్టినాయి కాబట్టి ప్రభుత్వంలో వున్న కొంత మంది అధికారులు చర్యలు తీసుకోడానికి వెనుకంజ వేస్తున్నారని స్పష్టంగా మనవిచేస్తున్నాను. శ్రావణ్‌కుమార్ గారికి లెటర్ వ్రాసినప్పుడు ఆయన కూడా కన్‌ఫ్యూజ్ అయ్యారు. కాబట్టి అసెంబ్లీని చీట్ చేసిన ఘనకీర్తి వారికి ప్రభుత్వం కల్పించింది. అతను వాడుకొనే కారు కూడా గవర్నమెంట్ కారు మాదిరి డిసెప్టివ్‌గా వున్నది. కారుకు ఆ ప్లాగ్ పెట్టడం, నంబర్‌ప్లేట్ మార్చడం ఇంత చీట్ చేస్తూవుంటే ఏ విధంగా తలెత్తుకొని వుండమంటారు? ఎందుకు హెజిటేట్ చేస్తున్నారు? ఆయనను అరెస్ట్ చేయండి. అంతేగాకుండా ఉదయం పేపర్‌లో స్పష్టంగా వచ్చినందువలన ప్రైవేట్ వ్యక్తులంతా ఆతని దగ్గరకుపోయి మా డబ్బులు మాకు తిరిగి ఇచ్చివెయ్యి, పేపర్‌లో స్పష్టంగా వచ్చింది. ఇది బోగస్ సొసైటీ అని అడిగితే నా ఏసెట్స్ అంతా సీజ్ చేసినారు కాబట్టి నేను యివ్వలేనని చెబుతున్నారు. ఆతను ఈ విధంగా ప్రజలను మోసము చేసి కోట్ల కొద్ది రూపాయలు అశోక్‌నగర్ బ్యాంక్‌లో డిపాజిట్ చేసుకొని బ్రహ్మాండంగా కారు మీద తిరుగుతూ వుంటే మనందరం తలవంచుకొని కూర్చోవలసిన పరిస్థితి ఏర్పడితే ఎలా? ప్రభుత్వం ఏమి చేస్తున్నది? ఐ. పి. సి. లేదా పి. ఆర్. పి. లేదా అంటే వాళ్ల సేల్స్‌టాక్స్ గురించి మాట్లాడుతున్నారు. అంటే కరెప్షన్ మీద సేల్స్ టాక్సా? ఇది ఎలా వుందంటే ముఖ్యమంత్రిగారు ఈనాడు మొత్తం భారతదేశం అంతా తిరుగుతున్నారు కాబట్టి....

MR. SPEAKER :— Mr. Vidyasagara Rao, we are very serious about it. So, you suggest something...

SRI CH. VIDYASAGAR RAO :— The Minister has already prepared the answer suitable to that culprit. Definitely, some people are in collusion with him. When there is a prima facie case...

MR. SPEAKER :— Already the matter is seized with the C. B., C. I. D.

SRI CH. VIDYASAGARA RAO :— We will show you how to deal with the situation.

MR. SPEAKER :— Take the advice of Sri Vidyasagara Rao and immediately act upon it.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— తక్షణమే కేసు పెట్టించాలి.

శ్రీ పిహెచ్. విద్యాసాగరరావు :— కోట్ల రూపాయలు ఎటుపోవాలి సార్.

MR. SPEAKER :— What are you suggesting ?

శ్రీ పిహెచ్. విద్యాసాగరరావు :— మాకు అప్పజెప్పండి. మేము చూస్తాము.

MR. SPEAKER :— You take the advice of Sri Vidyasagara Rao and act upon it immediately. మీరు, నరేంద్రగారు, బాల్‌రెడ్డిగారు కలిసి ఏమి చర్య తీసుకోవలయునో మీ సలహా చెప్పండి.

శ్రీ పిహెచ్. విద్యాసాగరరావు :— ఆల్‌రెడీ సలహా యిచ్చాము.

శ్రీ కె. రామచంద్రరాజు :— సభ్యులయొక్క ఆవేదనను అర్థం చేసుకొన్నాము. ఇమీడియట్‌గా అతని మీద చర్య తీసుకోడానికి అన్ని రకాలైన.....

మిస్టర్ స్పీకర్ :— నేను డేట్ నిర్ణయిస్తూ వుంటే మీరు హూర్తిగా వినకుంటే ఎలా ? Immediately within two days some sort of report must come to the Assembly as to what is happening. I want immediate action to be taken and the Legal Department and the Home Department heads put to-gether-let them come to conclusions.

శ్రీ ఎ. నరేంద్ర :— తమరి ఆదేశానుసారం ఇప్పుడు వేస్తారేమో కాని వారి రిప్లయి ఒకసారి చూడండి, 'ఈ సమాఖ్య ప్రభుత్వ ప్రతిపాదిత సమాఖ్య అనే భ్రమ కలగజేస్తున్నదంటే సరిగ్గా మోసం అనేది వున్నదని స్పష్టంగా మంత్రిగారు ఒప్పుకొన్నారు గదా ?

మిస్టర్ స్పీకర్ :, ఒప్పుకొన్నారు కాబట్టి

శ్రీ ఏ. నరేంద్ర :- సమాఖ్య పని చేస్తున్న తీరును గురించి పి. బి, ఫి, ఐ, డి, దర్యాప్తు జరిపారన్నారు. దానిలోనే రెండవది అవసరమైన తదువరి చర్యలు ప్రారంభించడం కూడా జరిగిందన్నారు. ఏమి ప్రారంభించడం జరిగింది ? ఇంతవరకు ఏమి

జరగలేదు ? ఇంకా కొనసాగుతూనే వున్నది. కోట్ల రూపాయలు ఇప్పటికే ఆయన ప్రజల నుండి వసూలు చేసినాడు, గవర్నమెంట్ రికగ్నైజ్డ్ అని వ్రాసుకున్నాడు, మరి ఇంత పచ్చిగా మోసం చేస్తూవుంటే దాని మీద యాక్షన్ తీసుకోకుంటే ఎలా ?

శ్రీ కె, రామచంద్రజుారా :- సేల్స్‌టాక్స్ ,డిపార్ట్‌మెంట్ వారు రికార్డ్స్ అన్నీ సీల్ చేయడం జరిగింది, పేరు రిజిస్ట్రేషన్ విషయంలో ఏరకంగా అతన్ని ప్రాసిక్యూట్ చేయాలనే వుద్దేశ్యంలో సి, బి సి. ఐ, డి, కి రెఫర్ చేయడం జరిగింది.

శ్రీ ఏ. నరేంద్ర :- గవర్నమెంట్ తరపునుంచి ఈ బోగస్ సంస్థకు ఎన్ని కోట్ల రూపాయలు ఇచ్చినారు ?

మిస్టర్ స్పీకర్ :- 'ఎంత' అనే సమాచారం మీ దగ్గర వున్నదా ?

శ్రీ కె, రామచంద్రారాజు : సమాచారం లేదు,

మిస్టర్ స్పీకర్ :- మాకు రెండు రోజులలో తెలపాలి,

శ్రీ వి. భాల్‌రెడ్డి :- ఈ రామచందర్ మన రాష్ట్రంలోనే కాదు, అంతర్ రాష్ట్రాలలో కూడా ఈ విధంగా పటుకుబడి వుపయోగించి సామాన్య ప్రజలను, చేనేత కార్మికులను ఇబ్బంది పెడుతున్నాడు. నా నియోజకవర్గంలో వున్న 200 మంది చేనేత కార్మికుల బ్యాంకు లోన్ తీసుకొంటూ వుంటే ఆ బ్యాంక్ మేనేజర్స్‌తోకూడా ఇతను కుమ్మక్కయిపోయి లోన్స్ చేనేత కార్మికులు ఇవ్వకుండా డైరెక్టగా అతనే తీసుకొంటున్నాడు, 500 రూపాయల వస్తువుకు 5 వేల రూపాయల కొటేషన్స్ పాస్ చేయించి ఇలా ప్రజలను మోసం చేస్తూ వుంటే అది మా దృష్టికి వస్తే వనాల శ్రీరాములుగారు నేను, మా విధాన సభ నాయకుడు విద్యాసాగరరావు, నరేంద్రగారు బ్యాంకుకు వెళ్లి అన్యాయం జరిగకుండా చూసాము, ఈ విషయం ప్రభుత్వ దృష్టికి కూడా తెచ్చాము, ఇంతవరకు అరనిమీద ఎలాంటి చర్య తీసుకోలేదు, సి,బి, సి. ఐ, డి. అంటున్నారు లక్షల మందిని మోసం చేస్తున్నారు, అంతర్ రాష్ట్రం అంటే కేరళలో, మద్రాసులో కర్ణాటకలోకూడా మోసం చేస్తున్నారు, ఈ రోజు ఉదయం పేపర్లో వచ్చింది, ముషీరాబాద్‌లో బాలాజీ థియేటర్ ప్రక్కన బోర్డ్‌కూడా ఉన్నది. ఈ వ్యక్తికి వెనుక ఐ.ఏ.ఎస్. ఆఫీసర్ల పటుకుబడి వున్నది, బ్యాంక్ మేనేజర్స్ పటుకుబడి కూడా వున్నది, మాతో ఆ వ్యక్తి మాట్లాడు సందర్భంలో సి. బి, పి, ఐ. డి, లో వున్న ఐ. పి, ఎస్., ఐ, ఎ. ఎస్, ఆఫీసర్లంతా నా స్నేహితులే, నేను ఏది చెప్పినా చేస్తూ వుంటారనే విషయం చెప్పారు, ఈ విధంగా ఆఫీసర్లే అతనికి సపోర్ట్ ఇస్తే మరి సి,బి.పి. ఐ. డి. ఎంక్వయిరీలో ఏమి తేలుతుంది ? ఒకదిక్కేమో జాతీయస్థాయిలో వున్న డబ్బును దుర్వినియోగపరుస్తున్నాడు, బ్యాంకులో వున్న డబ్బును పేద ప్రజలకు ఇప్పిస్తామని అదికూడా దుర్వినియోగపరుస్తున్నాడు, యారన్ వస్తే అదికూడా తీసుకొని బ్లాక్ మార్కెట్‌లో

అమ్మితున్నారు, ఇన్ని రకాలుగా మోసం చేసున్న ఆ వ్యక్తిపైన తీసుకోవలసిన క్రిమినల్ చర్య లేదా ? ఎందుకు తీసుకోలేక పోతున్నారు,

మిస్టర్ స్పీకర్ :- ఎంత మంది అక్కడ గవర్నమెంట్ తరపునుంచి ఆర్డర్స్ ప్లేస్ చేయడం జరిగింది ? సాధ్యమయినంత తొందరలో రెండురోజుల లోపల తాకపోతే మూడురోజు టైమ్ తీసుకొని ఇన్‌ఫర్మేషన్ ఇవ్వాలి,

శ్రీ పి.హెచ్. విద్యాసాగరరావు :- మీరు ఏ. సి. బి. సి. ఐ. డి, కి రెఫర్ చేస్తున్నారో ఆ సి. బి. సి. ఐ, డి. అధికారులు కూడా ఇతని భ్రమలో పడి వాళ్లకు కావలసిన కొంత సమాచారాన్ని పేపర్ ప్రెంటింగ్‌కు ఆయనకే ప్లేస్ చేసినారు. They are also parties to it. Let him place all those details before the House.

MR. SPEAKER : Let the details be place before the House.

లెవీ ఎగవేయుటకు మిల్లు సామర్థ్యాన్ని తప్పుగా చూపుట

228—

*9889-సర్వశ్రీ పి, ఎంద్రశేఖర్,(మహబూబ్‌నగర్) జి. నాగిరెడ్డి, కె.వెంకట రావు, (పుల్లేశ్వరం) పి, వెంకటరత్నం (తిరువూరు) శ్రీమతి వై. సీతాదేవి: -ముఖ్య మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా ;

(అ) సాధారణంగా కరీంనగర్ జిల్లాలోని, ప్రత్యేకంగా జమ్మికుంట, హుజూరాబాద్ ప్రాంతాలలోని, మిల్లర్లు తమ తమ మిల్లుల సామర్థ్యాలను తప్పుగాచూపి లెవి అధికారులను మోసగించి ఆ విధంగా వారినుండి రావలసియున్న లెవీని తప్పించుకొనుచున్న విషయం దృష్టికి వచ్చిందా ;

(ఆ) ఇటీవల నిఘా అధికారులు జమ్మికుంట మిల్లుపై దాడిచేసి తూకపు పుస్తకాలను, మిల్లు ఆవర్జా మరియు రోజువారి పుస్తకాలతో పోల్చిచూచి మిల్లు సామర్థ్యపు తప్పుడు లెక్కలను పట్టుకొన్నారా ;

(ఇ) అయినచో, అట్టి ఇతర మిల్లర్లను పట్టుకొనుటకు ప్రభుత్వం పూనుకుంటుండా ?

ముఖ్యమంత్రిగారి తరపున పౌరసరఫరాల శాఖమంత్రి (శ్రీ ఎం, గోపాల కృష్ణ) :—

(అ) కరీంనగర్ జిల్లాలోని నాలుగు రైసు మిల్లుల సామర్థ్యాన్ని కలెక్టరు తగ్గించారు. నాగనూర్‌లోని కల్పనా పార్ బాయిల్డ్ రైసుమిల్లు తప్ప మిగతా మూడు రైసు మిల్లులవారు అంచే రాంనగర్‌లోని శ్రీ లక్ష్మీ మోడరన్ రైస్‌మిల్లు, జమ్మికుంటలోని మెస్సర్సు ఎం. కాశయ్య అండ్ సన్స్ రైసు మిల్లు, మెస్సర్సు కె. బి, రాజలింగం

రైస్ మిల్లువారు నిర్దిష్ట లక్షలలో వరుసగా 100, 108, 103, శాతాల మేరకు అందజేశారు, అయిరే కల్పనా రైస్ మిల్లువారు మాత్రం 84 శాతం మేరకు అంద జేశారు.

(ఆ) నిఘా విభాగం అధికారులు జమ్మికుంటలోని మెస్సర్సు మక్కా వాశ్యా అండ్ సన్స్ మిల్లును రనిఖీ చేయగా, లెక్క-ప్రకారం 19 కిలో గ్రాములు మాత్రమే తక్కువ ఉన్నట్లు కనుగొన్నారు.

(ఇ) నిఘా విభాగం అధికారులు రైసు మిల్లుల మీద గట్టి నిఘావేసి ఉంచు తున్నారు. ఏదైనా మిల్లులో దొంగచాటు వ్యాపారం జరుగుతున్నట్లు తమ సొంత సిబ్బంది ద్వారాగాని, ప్రజల ఫిర్యాదుల ద్వారాగాని వారి దృష్టికి వచ్చినపుడు సకాలంలో చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీమతి వై. సీతాదేవి :- రైసుమిల్లుల సామర్థ్యాన్ని కలెక్టర్సు తగ్గించారని సమాధానం చెప్పడం జరిగింది, కలెక్టర్సు తగ్గించడానికి ప్రభుత్వం నుంచి ఏమయినా డైరెక్షన్స్ యివ్వడం జరిగిందా? అలా అయితే చాలా చోట్ల లెవీ ఇవ్వలేక మూతపడిన మిల్స్ అన్నిటికి కూడా ఏదయినా సామర్థ్యాన్ని తగ్గించే ప్రతిపాదన వున్నదా? ఏదీ గాకుండానే చాలా చోట్ల 100 శాతం, 103 శాతం, 108 శాతం లెవీ కట్టారని చెబు తున్నారు, అన్నిచోట్ల లెవీ ఇవ్వలేక మిల్లులు మూతపడుతూ వుంటే ఇది ఎలా సంభవం? లెవీ చాలా తక్కువగా ఇచ్చి వుండాలి. అందుకనే ఇది పాజిబులిటీ వచ్చి వుంటుంది. మరి అదే విధంగా మిల్ కెపాసిటీని బట్టి లెవీ విధించే విషయం పరిశీలి స్తారా? అదే విధంగా ఈ జిల్లాల్లో మిల్లు కెపాసిటీని బట్టి రాబోయే సంవత్సరంలో ఎదయినా ప్రతిపాదనలు తయారు చేశారా?

శ్రీ ఎం. గోపాలకృష్ణ :- కెపాసిటి తగ్గించడం అనేది మిల్ మెషినరీ మార్చి నప్పుడు, తగ్గించడం అవసరమని, న్యాయమని కలెక్టరు రికమెండ్ చేస్తే కమీషనరు తగ్గించడం జరుగుతుంది. అంతేగాని తగ్గించాలనే నిర్ణయం ప్రభుత్వం తీసుకోలేదని మనవిచేస్తున్నాను.

శ్రీ వి. రంగారావు (బందరు) :- లెవీ విధించడంలో, ప్రభుత్వానికి ఇవ్వవలసిన కోటా ఇవ్వాలనడంలో భేదాభిప్రాయం లేదు. కాని మిల్లులో ఎంత కెపాసిటీ తయారవు తుంది ఎంత పర్సెంటేజ్ ఇవ్వాలి అనేది చూడకుండా చిన్న చిన్న మిల్లుల వాలివికూడా ఎక్కువ కోటా ఇవ్వాలనడంవల్ల వారు బాధపడుతున్నారు, దాని గురించి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ ఎమ్. గోపాలకృష్ణ :- లెవీ టార్గెట్ ఫిక్స్ చేయడం ఆక్కడి స్థానిక పరి స్థితుల బట్టి ప్రొడక్షన్ బట్టి మిల్లింగ్ కెపాసిటిని బట్టి, మిల్లరు ఆర్థిక పరిస్థితి బట్టి కలెక్టర్ నిర్ణయించడం జరుగుతుంది, ఎక్కడైనా అన్యాయం జరిగిందని ప్రభుత్వదృష్టికి తీసుకు వస్తే సరిచేయడానికి ఆభ్యంతరంలేదు.

శ్రీ కె. వెంకటరావు :- జిల్లాలో ఉత్పత్తి అయ్యే ధాన్యం బట్టి టార్గెట్ ఫిక్స్ చేస్తున్నారా లేక మిల్ కెపాసిటీనిబట్టి ఫిక్స్ చేస్తున్నారా? మిల్స్ కెపాసిటీని బట్టి కాక ఎక్కువ ఫిక్స్ చేసినట్లుగా ఆరోపణలు వున్నాయి, అది విచారిస్తారా?

శ్రీ ఎమ్. గోపాలకృష్ణ :- గత నాలుగు సంవత్సరాలలో వారు ఇచ్చిన బియ్యం బట్టి నిర్ణయించడం జరుగుతుంది. అంగీకారం ప్రకారం 88 సంవత్సరం 30 లక్షల టన్నులు ఇవ్వవలసి వుండగా 24 లక్షల టన్నులు మాత్రమే ఇచ్చి మిగిలించి ఇవ్వ లేదు. వారిపై వత్తిడి తెచ్చి ఏమూడు చేయటానికి కృషి చేస్తాము.

శ్రీ కె. వెంకటరావు :- గత సంవత్సరం టార్గెట్ ఎలా ఫిక్స్ చేశారు? ఈ సంవత్సరం ఎంత ఫిక్స్ చేశారు? మీరు అలా టార్గెట్ మారుస్తున్నందుకుల్ల రెండు రూపాయలకు కె. జి. బియ్యం రావడం లేదు.

శ్రీ ఎమ్. గోపాలకృష్ణ :- అవసరాన్నిబట్టి టార్గెట్ ప్రతి సంవత్సరం మారు తుంటుంది. ఎక్కడైనా ఒక మిల్లులో పొరబాటు జరిగితే కరెక్టరు తప్పు చేశారని చెబితే సవరించటానికి అభ్యంతరం లేదు.

శ్రీ నాయని నరశింహారెడ్డి (ముషీరాబాద్) :- రెండురూపాయల బియ్యం విధిగా ఇచ్చి తీరాలనే ప్రభుత్వ వత్తిడివల్ల అలా ఇవ్వలేని పరిస్థితుల్లో కొన్ని రైస్ మిల్స్ మూత పడ్డాయనే ఆరోపణ వుండి. అది నిజమా?

శ్రీ ఎమ్. గోపాలకృష్ణ :- రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే ధాన్యం కంటే ఎక్కువ రైస్ మిల్స్ వుండడం వల్ల కొన్ని మిల్స్ మూతపడినా మాట వాస్తవమే. క్రేడింగ్ మిల్స్ 2 కోట్ల 66 లక్షల టన్నులు మిల్లింగ్ చేసే కెపాసిటీ వుండగా నాన్ క్రేడింగ్ మిల్స్‌కు 7 కోట్ల టన్నులు ధాన్యం మిల్లింగ్ చేసే పరిస్థితి వుంది, అంత పెద్ద ఎత్తున మిల్స్ వుండడంవల్ల కొన్ని మిల్స్ మూతపడ్డాయి.

శ్రీ ఏ. నరేంద్ర :- ప్రతి రైస్ మిల్లు రెండు రూపాయల కిలో బియ్యం ఇంత కోటా సప్లయి చేయాలని ప్రభుత్వం ఆర్డర్ ఇచ్చింది. వారు అలా సప్లయి చేయలేక మూసివేస్తున్నారన్న విషయం నిజమా?

శ్రీ ఎమ్. గోపాలకృష్ణ :- రాష్ట్ర అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రతి సంవ త్సరం సెప్టెంబరులో మిల్లర్స్‌లో క్యాబినెట్ సబ్‌కమిటీ ఒక సమావేశం ఏర్పాటు చేసు కొని వారితో సంప్రదించి టార్గెట్ ఫిక్స్ చేయడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ :- హౌ మచ్?

శ్రీ ఎమ్. గోపాలకృష్ణ :- 1985-86 లో 30 లక్షల టన్నులు, 1986-87 లో 25 లక్షల టన్నులు, 1987-88 లో 30 లక్షల 72 వేల టన్నులు టార్గెట్‌గా ఫిక్స్ చేయడం జరిగింది.

శ్రీ ఎ. నరేంద్ర :- రాష్ట్రంలో ఎన్ని మిల్స్ వున్నాయి? ఏవి ఎంత ఇవ్వాలి, ఆ వివరాలు సభ ముందు పెట్టించండి.

మిస్టర్ స్పీకర్ :- ఆ వివరాలు సభముందు పెట్టండి.

శ్రీ సి. నర్సిరెడ్డి :- మార్కెట్ ప్రకారం ప్రొక్యూర్ చేయకుండా తక్కువ రేటుకు ఇవ్వాలని మిల్లర్స్‌ను బలవంత పెడుతున్నారు.

MR. SPEAKER : If it is illegal act you can challenge in the Court of Law.

SRI C. NARSIREDDY : It can be challenged in the Court of Law, but here it can be clarified by the Minister. దీనికి రూల్స్, చట్టం ఏమీ లేవు, తక్కువ ధరకు ఇచ్చి తీరాలి అని బౌట్ ఆఫ్ ది వే చెబుతున్నారు.

MR. SPEAKER : In every year during the month of September all the detalls are called for and a Sub-Committee would negotiate with them and with their consent these things are levied.

శ్రీ సి. నర్సిరెడ్డి :- ఓపెన్ మార్కెట్‌లో ఏ రేటు వుంది. మీరు ఏ రేటుకు కొంటున్నారు ?

MR. SPEAKER : I have asked him to place all the details in the House

శ్రీ సి. నర్సిరెడ్డి : అధ్యక్ష, మీరే సమాధానం చెబితే ఎలా ? మంత్రిగారిచేత సమాధానం చెప్పించండి.

MR. SPEAKER . The Minister has already explained . అన్ని వివరాలు టేబుల్ మీద పెడతామంటే, ఇంకా అనుమానం ఎందుకు ?

శ్రీ ఎం. గోపాలకృష్ణ :- ఈ లెవీ టార్గెట్ అనేది-ప్రొక్యూర్‌మెంట్ పాలసీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పరిధిలో ఉంది. వారి డైరెక్షన్స్ ప్రకారం పాలసీ ఫిక్స్ చేయడం జరుగుతుంది. వారి డైరెక్షన్స్ ప్రకారంగా ఒక భాగం కేంద్ర ప్రభుత్వానికి, ఒక భాగం రాష్ట్ర ప్రభుత్వానికి, అర్ధ భాగం నెగోషియేషన్స్ మీద ఇవ్వడానికి, అర భాగం లోకల్ మార్కెట్‌లో అమ్ముకోవడానికి మరొక అర భాగం ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసుకోవడానికి ఉంది. ఆప్రకారం చేస్తున్నాము. ప్రతి సంవత్సరమూ సపోర్టు ప్రైస్‌మీద రు. 9 నుండి 10 వరకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చి కొనడం జరుగుతున్నది. ఏ రకమైన వత్తిడిలూహూడా లేవు.

శ్రీ సి. నర్సిరెడ్డి :- కాదు లెవీ పాలసీ సెంట్రల్ గవర్నమెంటు వారు నిర్ధారణ చేసిన ప్రకారం తీసుకుంటారనడంలో మాకు అభ్యంతరం లేదు. కాని రాష్ట్రప్రభుత్వం

కొంత భాగం నెగోషియేట్ చేసి అన్నారు. దానిలోనే ఉంది. రైతులను ఎత్తిడి చేసి తక్కువకు కొనడంవల్ల రైతు నష్ట పోతున్నాడు. రైతుకు నష్టం రాకుండా రైట్టుగా వారి నుండే కొనమనండి, వారు ఎత్తిడి చేయడంలో మిల్లర్లు తక్కువరు అమ్మడం, వారు రైతులకు తక్కువ రేటు ఇవ్వడంతో మిల్లర్లకు నష్టం రాదు కానీ రైతులు నష్ట పోతున్నారు. ఆ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

శ్రీ ఎం. గోపాలకృష్ణ :- ఎటువంటి ఎత్తిడి లేదు.

శ్రీ ఎం. ఓంకార్ :-(నర్సంపేట) కొందరు మిల్లర్సు వెలిబుచ్చినఅభిప్రాయాల ప్రకారం నాకు తెలిసిది ధర గురించి ఫిర్యాదు లేదు కాని ఆడిన ధాన్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రెండు వంతులు లెవీ క్రింద ఇవ్వడానికి ఒక భాగం బయట అమ్ము కోవడానికి పర్మిట్ చేయాలి కానీ రెండు వంతులు చెల్లించినప్పటికి ఆ ఒక వంతు అమ్ముకునేందుకు పర్మిట్ ఇవ్వకుండా ఆపుతున్నారని అన్నాడు. పర్మిట్ ఇస్తే సరిపో తుంది. అన్నాడు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్ :— ఇప్పటికే గంట దాటి పది నిముషాలయింది. మరొక ప్రశ్న తీసుకుంటున్నాను.

శ్రీ ఏ. నరేంద్ర :— అధ్యక్ష, ఇది చాలా ప్రధానమైన ప్రశ్న. పోస్ట్‌పోన్ చేయండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అర గంట చర్చకు ఇస్తారా?

మిస్టర్ స్పీకర్ :—ఆల్‌రైట్ ఇస్తాము.

రాయలసీమ కాగితపు మిల్లునుండి న్యూస్ ప్రింటు కొనుగోలు

229—

*9656 వర్యశ్రీ ఎస్. వేణుగోపాలాచారి, కె. ఎర్రన్నాయుడు, పి. సుబ్బయ్య (పలమనేరు), కె. సత్యనారాయణ (ఇబ్రహీంపట్నం), ఎన్. సత్యనారాయణ (సికింద్రా బాద్), కె. హరీశ్వరరెడ్డి (పర్గి), చంద్రశేఖర్ (వికారాబాద్) :— ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) రాయలసీమ కాగితపు మిల్లు నుండి 85 టన్నుల న్యూస్ ప్రింటును కొనుగోలు చేయుటలో కొన్ని అవకతవకలున్నట్లు, చెల్లించిన రేటు మార్కెటు రేటుకన్న 70 శాతం ఎక్కువగానున్నట్లు నిఘా అమలు శాఖ వెల్లడిచేసిందా;

(అ) 'ఆంధ్రప్రదేశ్'లో 1962 నుండి పనిచేయుచున్న 82 మంది ఉద్యోగులు యిప్పుడు ఖాళీగా నున్నారా;

(ఇ) అయినచో, అందుపై తీసుకొన్న చర్య ఏమి ?

ముఖ్యమంత్రి తరపున సమాచార శాఖ మంత్రి (శ్రీ పీరభద్రరావు)

(అ) లేదండీ.

(ఆ) ''ఆంధ్రప్రదేశ్'' పత్రిక ముద్రించడం కోసం వివిధ పదవులలో పని చేసేందుకు నియమించిన 82 మంది ఉద్యోగుల సేవలను, హైదరాబాదు ప్రభుత్వ కేంద్ర ముద్రణాలయంలోని ముద్రణ విభాగంలో ఇతర పనులకు పూర్తిగా వినియోగించుకోవడం జరుగుతున్నది.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

మిస్టర్ స్పీకర్ :— ఉర ప్రశ్నలకు సమయం తక్కువగా వున్నందున ఈ ప్రశ్నను వాయిదా వేస్తున్నాను.

29-7-88 నుండి వాయిదా వేయబడిన ప్రశ్న

ఆప్కో-లో నిధుల స్వాహా

46—

*8888 -సర్వశ్రీ పి. విఠల్‌రెడ్డి, వి. నారాయణరావు, ఆర్. చెంగారెడ్డి (నగరి) మహమ్మద్ జాని (గుంటూరు-1), ఎం. వి. మైసూరారెడ్డి (కమలాపురం) :— చిన్న తరహా పరిశ్రమలు, జౌళి పరిశ్రమల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

(అ) ఆప్కో అధ్యక్షుడు మరియు అధికారులు దాదాపు 50 లక్షల రూపాయలను స్వాహా చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో ఈ విషయంలో తీసికొన్న చర్యఏమి ?

శ్రీ కె. రామచంద్రరాజు :—

(అ) (అ) ప్రాథమిక విచారణ నివేదిక ననుసరించి డిసెంబరు, 1986 నుండి మార్చి 1987 కాలంలో కర్నూలు జిల్లాలో రూ. 28.98 లక్షల సబ్సిడీతో 77,100 జనతా సెట్ల మేరకు లిఖిత పూర్వకమైన లావాదేవీలు మాత్రమే జరిగినట్లు తెలిపింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత పనివారల సహకార సంఘం (ఆప్కో) అప్పటి చైర్మెను పదవీకాలం 21-7-1987 తేదీతో ముగిసింది. ఆ పదవీకాలాన్ని తదుపరి పొడిగించలేదు.

కర్నూలు జిల్లాలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత పనివారల సహకార సంఘం లోని 5 గురు అధికారులు, 28 మంది సేల్స్ ఉద్యోగులను సస్పెన్షనులో వుంచడం జరిగింది. దర్యాప్తు నిమిత్తం ప్రభుత్వం ఈ విషయాన్ని నేరపరిశోధన శాఖలోని, నేర విభాగానికి అప్పగించడం జరిగింది.

అవకతవకలు జరిగినట్లు ఆరోపించబడిన 27 చేనేత పనివారల సహకార సంఘాల విషయంలో శాసనపరమైన తనిఖీ పూర్తి అయింది. తదుపరి అవసరమైన చర్య నిమిత్తం పై తనిఖీ నివేదికలను కూడా నేర పరిశోధనశాఖ, నేర విభాగానికి అందజేయడం జరిగింది.

శ్రీ పిహెచ్. విఠల్‌రెడ్డి :— ప్రాధమిక విచారణలో కర్నూలు జిల్లాలో మాత్రమే 27 సొసైటీలలో రు. 28 లక్షలు అపహరించబడినట్లు చెప్పారు. ఇది రాష్ట్రానికి సంబంధించి కాదు. కేవలం కర్నూలు జిల్లా వరకే. మాజీ చైర్మన్ రంగనాయకులు కోట్లాది రూపాయలు కాజేశారని, వెంటనే ప్రాపిక్యూషన్ చేయడం జరుగుతుందని, ఆప్కో అధికారులు 30 మందిని సస్పెండ్ చేశారని ముఖ్యమంత్రిగారు 26-8-1986 నాడు ఒక ప్రకటన చేశారు. కర్నూలు జిల్లాలో మాత్రమే 27 సొసైటీలలో రు. 28 లక్షలు కాజేశారు. కానీ ఆంధ్రప్రదేశ్ అంతటా కోట్లాది రూపాయలు కాజేసినట్లు ముఖ్యమంత్రిగారు ప్రకటన చేశారు కనుక వెంటనే దీనిపై ఒక హౌస్ కమిటీని వేసి విచారించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా? అందుకు అంగీకరిస్తారా?

శ్రీ కె. రామచంద్రరాజు :— ప్రభుత్వ దృష్టికి రాగానే ఒక విజిలెన్స్ ఆఫీసరుతో ప్రెలిమినరీ ఎంక్వయిరీ చేయించడం జరిగింది. దానిలో రు. 28 లక్షలు దుర్వినియోగం జరిగింది 27 సొసైటీలకు సంబంధించి అంతే సంబంధితులందరిని సస్పెండ్ చేశాము. 27 సొసైటీలలో కూడా ఇతర ఆప్కో డిపోలలో కూడా ఎంక్వయిరీ చేయించాము. ఆ రిపోర్టు రాగానే ఆ మేరకు వెంటనే చర్య తీసుకోమని సి.ఐ.డి.కి చెప్పాము. వారు అందరిని ఎంక్వయిరీ చేసి తగిన చర్య తీసుకోవాలని కూడా ఆదేశాలు ఇచ్చాము.

శ్రీ పిహెచ్. విఠల్‌రెడ్డి :— కర్నూలు జిల్లా వరకే విచారణ చేయించారు. అదీ 27 సొసైటీలకు మాత్రమే. రాష్ట్రంలో వేలాది సొసైటీలున్నాయి. ముఖ్యమంత్రి గారు కూడా ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. కోట్లాది రూపాయలు అపహరించబడినట్లు వెంటనే ప్రాసిక్యూట్ చేస్తాము రంగనాయకులపైన అన్నారు కానీ ఇంతవరకూ చేయలేదు. వెంటనే విచారణ చేయవలసిన అవసరం ఉంది కనుక మంత్రిగారు హౌస్ కమిటీ వేసి కోట్లాది రూపాయలు ధనం సబ్సిడీలుగా చేనేత కార్మికుల వారికి సంబంధించినది కాజేసిన అధికారులపైన, రంగనాయకులపైన వ్యతిరేకంగా చర్యలు తీసుకోవడానికి అంగీకరిస్తారా?

మిస్టర్ స్పీకర్ :— ఇది పరకే ఒక హవుస్ కమిటీ ఉంది. ఎంక్వయిరీ జరుగుతోంది. మాధవరెడ్డిగారు దానికి చైర్మన్‌గా ఉన్నారు.

శ్రీ పి.హెచ్. రాజేశ్వరరావు :— చేనేత పరిశ్రమకు సంబంధించిన సమస్యల పైన వేశారు కానీ ప్రత్యేకమైన దుర్వినియోగం గురించి టర్మ్స్‌లో లేదు.

శ్రీ ఎ. నరేంద్ర :— రంగనాయకుడు స్వాహా చేసిన దానిపై రాలేదు. దాని మీద ప్రత్యేకంగా వేయాలి.

శ్రీ ఎ. మాధవరెడ్డి :— రిబేటు విషయంలో, సొసైటీలలో జరుగుతున్న అవక తవకల విషయంలో, ఎమాల్గమేషన్ విషయంలో హవుస్ కమిటీ వేశారు. అది కాదు.

మిస్టర్ స్పీకర్ :— ఇది కూడా ఆ కమిటికి రెఫర్ చేస్తే?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— చేయండి.

మిస్టర్ :— ఈ సమస్య కూడా హవుస్ కమిటీకి రెఫర్ చేస్తున్నాను.

శ్రీ పి.హెచ్. విఠల్‌రెడ్డి :— కోట్లాది రూపాయలు దుర్వినియోగం జరిగింది. ఆ హవుస్ కమిటీకి రెఫర్ చేస్తే కాదు. కనుక ప్రత్యేకించి అవినీతికి సంబంధించిన ఈ విషయంపై హవుస్ కమిటీ వేయడానికి దయతో అంగీకరించాలి. ఆ రెఫర్‌చేస్తే జరగదు. అదివేరు. ఇదివేరు.

(ఇంటరప్షన్)

శ్రీ కె. రామచంద్రరాజు :— డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరీ జరుగుతోంది. వారి మీద చర్య తీసుకునేందుకు సి.బి.సి.ఐ.డికి ఇచ్చాము ఈ కేసును. రంగనాయకులు కానీ ఎవరిని కానీ రక్షించే పద్ధతి లేదు.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ :— తమరు చెప్పినట్లుగా, మంత్రిగారు కూడా హవుస్ కమిటీకి రెఫర్ చేసినట్లు చెబితే సరిపోతుంది. వారు చెప్పలేదు.

మిస్టర్ స్పీకర్ :— హవుస్ కమిటీకి ఈ పాయింట్స్ కూడా కవర్ చేసేందుకు గాను రెఫర్ చేస్తున్నాము.

9-50 శ్రీ జి. యాదగిరిరెడ్డి :— ఇదివరకటి హౌసు కమిటీకి రిఫర్ చేస్తే న్యాయం జరుగదు.

మిస్టర్ స్పీకర్ :— న్యాయం జరుగదని చెప్పుడం పొరపాటు. హౌసుకమిటీ వల్ల న్యాయం జరుగకపోతే దేనివల్ల న్యాయం జరుగుతుంది.

శ్రీ పి.హెచ్. విఠల్‌రెడ్డి :— నేను ఆట్లాగ అనడం లేదు.

మిస్టర్ స్పీకర్ :— యాదగిరి రెడ్డిగారు అంటున్నారు. ఆయన మీ వెనకాలే ఉన్నారు.

శ్రీ జి. యాదగిరిరెడ్డి :— శ్రీ రంగనాయనాకుఁగారిమీద 50 లక్షల యాపాయలు తేలింది. ఆయనను ప్రాసిక్యూషను చేస్తామని అన్నారు, ఇంటఁటికు ఆయన నుంచి డబ్బు పేమెంటు అయిందా? పోయిన బడ్జెటులో కూడా ఈ విషయం చర్చకు వచ్చింది. దానిని గురించి హౌసు కమిటీకి రెఫర్ చేయాలి.

మిస్టర్ స్పీకర్ :— సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ కావాలా, హౌసు కమిటీ కావాలా చెప్పండి.

శ్రీ జి. యాదగిరిరెడ్డి : హౌసు కమిటి చేయండి.

మిస్టర్ స్పీకర్ :— నేను దానికోసం చెబుతూ ఉంటే మీరు వినడం లేదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— ఇదివరకటి హౌసు కమిటీ చేతినించా పని ఉంది. వారు వేరే బాధ్యతలలో ఉన్నారు. అందువల్ల వేరే హౌసు కమిటీ చేయండి.

MR. SPEAKER :— I will direct them.

శ్రీ సిహెచ్, రాజేశ్వరరావు :— వేరే హౌసు కమిటీ చేయండి.

MR. SPEAKER .— Fresh House Committee will be appointed on this.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :— హౌసు కమిటీ చేయండి.

మిస్టర్ స్పీకర్ :— చేస్తున్నాము.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :— అధ్యక్ష, మీరు చేస్తున్నారా?

మిస్టర్ స్పీకర్ :— ఎస్. నేను చేయాలి కదా. హౌసు కమిటీ మంత్రిగారు చేయరు.

స్వల్ప వ్యవధి ప్రశ్న-వాగ్రూప సమాధానములు

జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సర్వీసుల ప్రాంతీయీకరణ

280—ఎ :

స్వల్పవ్యవధి ప్రశ్న నెం. 10080-ఎస్. సర్వశ్రీ పి. వెంకటపతి, ఎన్. రాఘవ రెడ్డి, బి. వెంకటేశ్వరరావు, (మధిర), జె. వెంకయ్య (అల్లూరు).

గౌరవనీయులైన విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :—

(అ) రాష్ట్రంలోని గ్రంథాలయ సంస్థ కార్యదర్శుల శ్రేణులను ప్రాంతీయీకరణ (ప్రొవిన్షియలైజేషన్) కానించి, దాని ఉద్యోగుల సర్వీసులను ప్రాంతీయీకరణ చేయలేదా :

(ఆ) ఉద్యోగులందరి సర్వీసులను ప్రాంతీయీకరణ చేయుటకు చర్య తీసుకోబడునా ?

విద్యాశాఖ మంత్రి (శ్రీ పి. ఇంద్రారెడ్డి) :— అధ్యక్ష, (ఆ) అవునండి.

(ఆ) రెండు మాసాల క్రితం ఈ ప్రతిపాదన క్యాబినెట్ సమావేశంలో రావడం జరిగింది. దీనిని డిటెయిల్డుగా చర్చించడం కోసం ఫర్దర్ సమాచారం కోసం ఈ ప్రతిపాదనను తాత్కాలికంగా క్యాబినెట్ రిజక్టు చేయడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— కార్యదర్శు లందరినీ ప్రొవిన్షియలైజు చేసి ఈ ఉద్యోగులను చేయకపోవడానికి కారణ ఏమిటి ? ఎందుకు రిజక్టు చేసారు ? ఇన్నాళ్ల నుంచి పని చేస్తున్న వారిని ప్రొవిన్షియలైజ్ చేయడానికి ఎందుకు వెనుకంజ వేస్తున్నారు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— ప్రభుత్వోద్యోగస్థులతో సరిసమానంగా గ్రంధాలయ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రాంతీయకరణ చేసే విషయం గురించి ప్రభుత్వానికి ఉద్యోగ సంఘాలవారు విజ్ఞప్తి చేసారు. దానిని సానుభూతితో పరిశీలించడం జరుగుతుంది. పచ్చే క్యాబినెట్ సమావేశంలో పెట్టాలి. క్యాబినెట్‌లో చర్చించాము కనుక మళ్లీ క్యాబినెట్ సమావేశానికి తీసుకొని వెళ్లాలి. దీనిని పరిశీలించాంని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను,

శ్రీ పి. వెంకటపతి :— మంత్రిగారు జూన్ 16న పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ వీరందరినీ ప్రొవిన్షియలైజు చేయడం జరుగుతుందని ప్రకటించిన మాట నిజమా ? ఆ మరుసటి రోజున అంటే 17వ తేదీన ఇంకొక ఫంక్షను సందర్భంలో కూడా వీరిని ప్రొవిన్షియలైజు చేస్తామని చెప్పినమాట వాస్తవమా ? బాధ్యత కలిగిన మంత్రిగారు ఆ విధంగా బహిరంగ ప్రకటన చేసిన తరువాత మరల సానుభూతితో పరిశీలిస్తామని చెప్పడం సమంజసంగా లేదు. ఒకవేళ క్యాబినెట్ ముందు ఉంటే క్యాబినెట్ నిర్ణయించిన తరువాతనే ప్రకటన చేయవలసి ఉంటుంది. క్యాబినెట్ మినిస్టరు గారు అటువంటి ప్రకటన చేసి ఉండకూడదు. చేసి ఉంటే దానిని అమలు చేయడానికి ఏమి చర్యలు తీసుకొంటున్నారు ? కాని ప్రస్తుతం అటువంటి ప్రతిపాదన లేదని చెప్పడం ఏమిటి ? రీజినల్ లైబ్రరీస్‌లో ఉన్నటువంటి, సెంట్రల్ లైబ్రరీస్‌లో ఉన్నటువంటి నేమ్ కేటగిరీని ప్రొవిన్షియలైజు చేసి మిగిలిన వారిని చేయకపోవడం డిస్క్రిమినేషను కాదా ? అందువల్ల ఆ రకమైన అన్యాయాన్ని సరిదిద్దడానికి ఏమి చర్య తీసుకుంటారు ? పోనీ నెక్స్టు క్యాబినెట్ సమావేశంలో ఈ పని చేయబోతున్నామని హామీ ఇస్తారా ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— ఇంతకు ముందే చెప్పాను. దీని విషయంలో బాధ్యత కలిగిన మంత్రి ప్రాంతీయకరణ చేస్తామని ప్రకటన చేసారని గౌరవ సభ్యులు అన్నారు. సానుభూతితో పరిశీలించడం జరుగుతుందని చెప్పడం జరిగింది కాని పూర్తిగా ప్రాంతీయకరణ చేస్తామని చెప్పలేదు. పత్రికలలో వచ్చినటువంటి వార్తల ప్రకారం సభ్యులు

చెబుతున్నారు. క్యాబినెట్ సమావేశంలో దీనిని చర్చించడం కోసం ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది. మళ్లీ క్యాబినెట్ సమావేశానికి తీసుకొని వెళ్లి దాని విషయంలో వెంటనే ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. తేదీ చెప్పలేను, సంబంధిత మంత్రిగా నేను చూస్తాను. క్యాబినెట్‌ది సమిష్టి బాధ్యత, క్యాబినెట్ చర్చించాలి. క్యాబినెట్‌కు తీసుకొని వెళతాను.

శ్రీ పి. వెంకటపతి :— మీరు ప్రభుత్వ ప్రతినిధి. అనుకూలమైన నిర్ణయం తీసుకుంటారా?

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— మంత్రిగారు సానుభూతిగా పరిశ్కరిస్తాము, ప్రొవిన్షియలైజు చేస్తాము అని విశ్వాస పూర్వకంగా చెప్పారు. ప్రొవిన్షియలైజు చేయడంవల్ల ప్రభుత్వం మీద అదనంగా ఏమాత్రం భారంపడే పరిస్థితి లేదు, నామ మాత్రమే తప్ప. రెగ్యులరైజు చేయడంవల్ల వారికి సంతృప్తి ఉంటుంది. భవిష్యత్తులో వారికి కొన్ని గ్యారంటీస్, సెక్యూరిటీస్ ఉంటాయి కనుక క్యాబినెట్‌లో పెట్టి తప్పకుండా ఆమోదింప జేస్తామని చెప్పండి. సమిష్టి బాధ్యత నిర్వహించకముందు మీరు అన్నారు కనుక సమన్యగా తయారైంది. ఇప్పటికైనా క్యాబినెట్‌లో దీనిని సానుకూలమైన నిర్ణయం చేస్తామని ఈ శాసనసభకు హామీ ఇస్తారా?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— నేను ఇంతకుముందే చెప్పాను. గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలి. గ్రంధాలయ సంస్థలలో పని చేస్తున్నటువంటి ఉద్యోగస్థులు స్థానిక సంస్థలతో, ప్రభుత్వోద్యోగస్థులతో సరిసమానంగా జీతభత్యాలు పొందడం జరుగుతున్నది. వెన్నను, తదిరతమైనవి వారికి అదనంగా రాయితీలు కావాలి. ఇంకొకసారి క్యాబినెట్‌కు తీసుకొని వెళ్లడం జరుగుతుంది. క్యాబినెట్‌లో చర్చించి సానుభూతితో నిర్ణయం తీసుకొనడం జరుగుతుందని చెప్పాను. కాని ప్రభుత్వ విధాన నిర్ణయం నేను ఎలాగ తీసుకుంటామ. క్యాబినెట్ సమిష్టి బాధ్యత, దానిలో మేము చర్చిస్తాము. దాని విషయంలో పరిశీలిస్తాము తప్ప అనుకూల, ప్రతికూల నిర్ణయం తీసుకుంటామని నేను చెప్పదలచ్చుకోలేదు.

శ్రీ వి. వెంకటేశ్వరరావు — పౌర గ్రంధాలయ శాఖోద్యోగులు-రాష్ట్ర కేంద్ర గ్రంధాలయ ఉద్యోగస్థులు, ఇతర ప్రాంతీయ గ్రంధాలయ ఉద్యోగస్థులందరి సర్వీసులను ప్రొవిన్షియలైజు చేస్తూ కేవలం జిల్లా కేంద్ర గ్రంధాలయ ఉద్యోగులను ప్రొవిన్షియలైజు చేయడానికి ఎంత ఆదనపు భారం పడుతుంది? మూడు కేటగిరీలకు సంబంధించిన వారిని ప్రొవిన్షియలైజు చేస్తారు. కేవలం జిల్లా గ్రంధాలయ ఉద్యోగులను మాత్రం మీరు ప్రొవిన్షియలైజు చేయడానికి ఇష్టపడడం లేదు. సానుభూతితో ఆలోచించండి. సభకు స్పష్టమైన హామీ ఇవ్వండి. జిల్లా గ్రంధాలయ ఉద్యోగస్థులు చేస్తున్నవి ఏమిటి? దీనిని సానుభూతితో ఆలోచించి ఎప్పటిలాగా ప్రొవిన్షియలైజు చేయడానికి నిర్ణయం తీసుకుంటారు? ఈ విధంగా పక్షపాతం చూపించడం సరైనది కాదు. మంత్రిగారు వారైన సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— న్యాయమైన కోర్కెలను న్యాయంగా పరిశీలించి సానుభూతిగా ప్రభుత్వపరంగా నిర్ణయం తీసుకొనడం జరుగుతుంది. త్వరితగతిలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ కె. ఆదెన్న (సంతనూతలపాడు) :— ఈ జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులను ప్రాంతీయకరణ చేయవంపెల్ల ప్రభుత్వానికి ఏమైనా అదనపు భారం పడుతుందా? ఈ ప్రాంతీయకరణ కోసం ఆందోళన చేస్తున్న విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— ప్రొవిన్షియలైజు చేస్తే కొంత అదనపు భారం పడుతుంది. వారితో నేను స్వయంగా చర్చించడం జరిగింది. వారికి మిగిలిపోయిన కోర్కెలను న్యాయంగా పరిశీలించి ప్రభుత్వం నిర్ణయం తీసుకొంటుందని చెప్పడం జరిగింది. దీని విషయంలో ఆర్థిక భారం మీద పడుతుందని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :— స్వల్పకాలిక ప్రశ్నలకు సమాధానములు ముగిసినవి.

సభా కార్యక్రమము

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (కోవూరు) :— నేను ఎడ్జర్న్‌మెంటు మోషను యిచ్చాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు :— దానివి దిజ్ ఎలా చేశారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— డిస్‌ఎలో చేసినందుకు నేను నిరసనగా వాకౌట్ చేస్తున్నాను. ఎందుకు వాకౌట్ చేస్తున్నానో మీకు తెలియపరచి వాకౌట్ చేస్తాను. రాయలసీమ సమస్యల విషయంలో రాయచోటిలో రాయలసీమ ఆందోళన భాగంగా ఒక గిరిజన కుర్రవానిని, పట్నాయక్ అనే అతనిని తెలుగుదేశం యం. పి. శ్రీ పాలకొండ రాయుడుగారు చెప్పుతో కొట్టారు శ్రీ యన్. టి. ఆర్. డౌన్ డౌన్ అన్నందుకు. దీనికి నేను ఎడ్జర్న్‌మెంట్ మోషను యిచ్చాను. దాని మీద మీరు ఏమీ చర్య తీసుకోలేదు. దీనికి దిక్కులేదు. దానికి నిరసనగా నేను సభ నుంచి వాకౌట్ చేస్తున్నాను.

(శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి వాకౌట్ చేశారు)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— ఈ హౌస్‌లో వాకౌట్ చేయడానికి ఎందుకు చేస్తున్నారో కారణం చెప్పడానికి మీరు పర్మిషను యిచ్చారా? దీనిమీద రూలింగు యివ్వాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— వాకౌట్ చేయడానికి కారణము చెప్పడానికి పర్మిషను ఏమిటి....

శ్రీ యన్. రాఘవరెడ్డి :— అది సాంప్రదాయం.

(ఇంటరప్షన్)

శ్రీ కె. ఎర్నంన్నాయుడు :— జీరో అవర్ లేదు. రూల్సు ప్రకారం జీరో అవర్ లేదు. కనుక వారు వాకౌట్ చేస్తూ నధ్యులు చెప్పినటువంటి మాటలు రికార్డుం నుంచి తొలగించండి. జీరో అవర్ లేదు కనుక.....

(ఇంటరప్షన్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :.... నేను ఎగ్జామిన్ చేసి ఎక్స్‌పంజ్ చేస్తాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :— అధ్యక్ష, నిన్నటి రోజున అంటే 24వ తేదీన భద్రాచలం మండలంలో చింతూరు గ్రామానికి చెందిన పులి రామయ్య అనే కోయ వ్యక్తిని, ప్రాథమిక సహకార సంఘ అధ్యక్షులు, డి. సి. యం. డైరక్టరు మా పార్టీ కార్యకర్త అయిన ఆయనను పీపుల్స్‌వార్ గ్రూపుకు చెందినటువంటి నక్సలైట్లు కాళ్లు నరికి చంపివేశారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— రేపు వస్తుంది....

శ్రీ బి. జార్‌రెడ్డి :— తెలంగాణా విషయంపై 25వ తేదీన గాని, 26వ తేదీన గాని చర్చకు అనుమతిస్తామని స్పీకరుగారు చెప్పినారు, దీని గురించి రూలు 304 క్రింద నోటీసు యివ్వడం జరిగింది. ఈ శాసన సభలో చర్చించడానికి అవకాశం యివ్వండి. స్పీకరుగారు ఎడ్మిట్ చేశాము; ఈ రోజు వస్తుందని చెప్పారు. 25వ తేదీన చర్చకు వస్తుందని హామీ యిచ్చారు.... కాని

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— నేను స్పీకరుగారితో డిస్‌కస్ చేసి చెబుతాను.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలి :— అధ్యక్ష, ఇల్లెందు బొగ్గు గనుల ప్రాంతములో ఒక వారము రోజుల లోపల రెండు మర్డర్లు జరగడం —నిన్న ఒక మర్డరు జరిగింది. నేను రూలు 304 క్రింద నోటీసు యిచ్చాను. 15 రోజులైనా ఆ విషయం చర్చకు రాకపోవడం చాలా శోచనీయం. రేపు పోయి, 15 రోజులైనది. మీరు ఈ విషయం మీద రేపుగాని, ఎల్లుండిగాని చర్చకు అనుమతించండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు :— దీని గురించి స్పీకరు గారితో డిస్‌కస్ చేసి....

శ్రీ మహమ్మద్ రజాబ్ అలి :— స్పీకరు గారితో చెప్పడం జరిగింది. వారు ఎడ్మిట్ చేసుకున్నారు. పోస్టు చేయడంలో ఆలస్యం అవుతున్నది.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు :— ఆలస్యము కాకుండా ఎగ్జామిన్ చేసి —ఏదో రోజున పోస్టు చేస్తాము.

(1) శాసన సభ్యుడు గుమ్మడి నర్సయ్యను పోలీసులు అరెస్టు చేయుట, విడుదల చేయుట గురించి.

(2) మహబూబ్‌నగర్ జిల్లా, గద్వాల్ తాలూకా, ఈజ్ మండలంలో సంఘ [illegible] దాడి చేయుట గురించి.

శ్రీ టి. భద్రయ్య (పాలకొండ) :— వంశధార ప్రాజెక్టు గురించి రూలు 304 క్రింద నోటీసు యిచ్చాను. ఎడ్మిట్ అయినది. యింకా చర్చకు రాలేదు దీనిని కూడా చర్చకు రేపుగాని ఎల్లుండిగాని వచ్చేటట్లు చూడండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— టైములోగా పూర్తి చేయడానికి చూద్దాం....

సంతాప ప్రతిపాదన

శాసనసభ మాజీ సభ్యులు శ్రీ ఎన్. శంకరరెడ్డిగారి మృతిపట్ల సంతాపము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— "ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ ఎన్. శంకరరెడ్డిగారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నది."

శ్రీ యన్. శంకరరెడ్డిగారు మంత్రిగా పనిచేశారు. టంగుటూరి ప్రకాశం పంతులుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వారు మంత్రిగా పనిచేశారు. వారు ప్రముఖ కాంగ్రెసు వాదులు. కొద్ది రోజులుగా అస్వస్థులుగా ఉండి 19వ తేదీన కన్నుమూసారు. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ మనం రెండు నిముషాలు మౌనం పాటించుదాం.

(గౌ॥ సభ్యులు రెండు నిముషములపాటు లేచి నిలబడి మౌనము పాటించినారు.)

రూలు 304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన విషయములు :

(1) శాసనసభ్యుడు శ్రీ గుమ్మడి నర్సయ్యను పోలీసులు అరెస్టు చేయుట, విడుదల చేయుట గురించి.

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఎల్లెందు) :— అధ్యక్ష, నా అరెస్టు గురించి వివరంగా చెప్పవలసివుంది. నేను శాసనసభ్యుణిగా ఎన్నికైన దగ్గరనుంచి నా క్వార్టరుమీద పోలీసులు ఏదో ఒక సాకుతో దాడులు చేయడం, మమ్మల్ని అవస్థలపాలు చేసేందుకు ప్రయత్నాలు మొదటినుంచి జరుగుతున్నాయి. నేను యం. యల్. పార్టీ తరపున నుంచి గెలవడం, పేద కుటుంబములో నేను పుట్టడం. నేను గిరిజనుడనై పుట్టడం దీనికి ఒక

రూలు - 304 కింద ప్రాముఖ్యతదృష్టికి తీసుకుపెచ్చిన విషయములు :

(1) శాసనసభ్యుడు శ్రీ గుమ్మడి నరసయ్యను పోలీసులు అరెస్టు విడుదల చేయుట గురించి

(2) మహబూబ్‌నగర్‌జిల్లా గద్వాల్ తాలూకా, ఈజ్ మండలంలో సంఘ విద్రోహ శక్తులు హరిజనులపై దాడి చేయుట గురించి

కారణం అనుకుంటాను. మా ఏరియాలో ఇద్దరు సర్పంచులను అరెస్టు చేసిన రోజులుగా ఆ గ్రామ పంచాయతీ ప్రజలు నా దగ్గరకు అరెస్టు చేసినవారిని విడుదల చేయలేదు, అని చెబితే నేను కలెక్టరుగారివి. ఎస్. పి. గారిని కలవడానికి వెళ్ళిన కలవక పోవడం జరిగింది. అరెస్టు చేసిన సర్పంచులను విడుదల చేయాలని కోరుతూ ఆ గ్రామ పంచాయతి ప్రజలు బైటాయింపు రోడ్లమీద చేశారు.... 13వ తేదీన నన్ను అరెస్టు చేసి నాతో పంచాయతీ ప్రజలను అరెస్టు చేయడం జరిగింది. 13వ రాత్రి, 14వ తేదీ వరకు ఇన్లెందు పోలీసు స్టేషనులో ఉంచడం జరిగింది. నా వెంట వున్న ప్రజలు మంచినీరు కావాలని అడిగితే అసభ్యకరమైన పదజాలంతో సి. ఐ. లిట్టడం జరిగింది. 14వ తేదీన ఉదయం 10 గంటలకు మమ్మల్ని కొత్తగూడెం ఫస్టు క్లాసు మెజిస్ట్రేటు ముందు హాజరు పరచడం జరిగింది. మమ్మల్ని అక్కడ కోర్టులోనే ఉంచారు. మూత్రము కూడా పోవాలంటే అనుమతించలేదు. అన్నము తెస్తే తినడానికి గాని, చేయి కడుక్కోవడానికి అనుమతించని పరిస్థితి ఎర్పడింది మీరు నా విషయంలో శ్రద్ధగా విని న్యాయం చేకూర్చండి. మమ్మలను గూర్చి ఎవరూ పట్టించుకోవడం లేదు. 13వ తేదీన అరెస్టు చేసిన సందర్భములో మా ఎత్లెందుల వూరిలో, నా నియోజక వర్గంలో నలుమూలల నుండి వేలాది మంది బయటకు వెళ్ళి మా ఎం ఎల్. ఏ ను విడుదల చేయాలని బస్సులను ఆపు చేయడం జరిగింది. వాళ్లకు సమాధానం చెప్పే బదులు, విపరీతంగా లారి చార్జి చేసి, గ్రామ ప్రజల మీద దాల్పులు జరిపారు, నేను ఆ సమయంలో పోలీసు స్టేషన్‌లో వున్నాను. మా వూరికి పోయి మా యింటికి పోవలసిన అవసరం ఎందుకు వచ్చింది అధ్యక్ష: మా వూరిలో ఒక మునలాయనను పట్టుకొని, ఎం. ఎల్. ఏ. ని ఇల్లు ఎక్కడ వుందిరా, వాడి ఇల్లు ఎక్కడ వుందిరా అని అసభ్యంగా మాట్లాడుతూ, నా భార్య ఇల్లో లేని సమయం చూసి, వాడి భార్య ఎక్కడకు పోయిందిరా, అవి ఎక్కడకు పోయిందిరా అని అసభ్య పదజాలంతో ఆనిఛంగా అక్కడ ప్రవర్తించడం జరిగింది. ఇన్లెందు ఆఫీసులో మా తమ్ముడు కాంతయ్యను అరెస్టుచేశారు. మా ఇంటి ప్రక్కన వున్న గొల్లవాళ్ల అబ్బాయని 14వ తేదీన అరెస్టు చేసి, పరచివెట్టబడ్డ, లాకప్‌లో వున్నాడు. నేను లాకప్‌లో వుంటే నా ఇంటికి పోయే అవసరం ఏమి వచ్చింది అధ్యక్ష: నా ఎడల, నా భార్య ఎడల అసభ్యకరంగా

(1) శాసనసభ్యుడు శ్రీ గుమ్మడి నర్సయ్యను పోలీసులు అరెస్టు చేయుట, విడుదల చేయుట గురించి

(2) మహబూబ్‌నగర్ జిల్లా గద్వాల్ తాలూకా రుజ్ మండలంలో సంఘ విద్రోహ శక్తులు హరిజనులపై దాడి చేయుట గురించి

మాట్లాడపలసిన అవసరం ఎందుకు ఏర్పడిందో అర్థం కావడం లేదు. (గౌరవ సభ్యుడు కళ్ల నీళ్ళు పెట్టుకున్నారు.) నేను శాసన సభ్యుడుగా ఎన్నికయినప్పటి నుండి నన్ను ఇలాగే వేధిస్తున్నారు. రౌడీలను విడుదల చేయమని నేను అడగడం లేదు. గ్రామ సర్పంచిని విడుదల చేయండని అంటే అది తప్పా అధ్యక్షా ? నన్ను ఈ విధంగా వేధించడం ఇదేమిటి అధ్యక్షా ? దీన్ని గురించే నేను ఎస్. పి. గారికి, కలెక్టరు గారికి చెబుతూ అక్కడున్న సి. ఐ. గారికి డి. ఎస్, పి. గారికి ఏమి చెప్పామంటే, మా వాళ్లను ఎందుకు తీసుకొని వచ్చారని అంటే, సమాధానము లేకుండా, 'మేము అరెస్టు చేస్తాము, పై నుండి ఆర్డర్సు ఏవ్చాఁ' అని అంటున్నారు, వారాల తరబడి నేరస్తులను వుంచుకొంటున్నారు. అరెస్టు చేస్తే ఎన్ని గంటలు, ఎన్ని రోజులు వుంచుకోవారో తమరు ఒకసారి నాకు మనవి చేస్తే, అప్పుడు నాది తప్పయితే, మా వాళ్లను ఎవరిని అరెస్టు చేసినాగాని, వాళ్లను వురి వేసినా, చంపినా గాని నేను అక్కడకు పోరుందా వుంటాను, అది చెప్పండి అధ్యక్షా, ఎర్ర వెంకన్న (నర్ల సముద్రం) సర్పంచ్, జాన్లచ్చుమయ్య, (బోది సర్పంచ్) పీక నర్సయ్య, (రాంపేరు సర్పంచ్) వీళ్ళను దఫాలు దఫాలుగా తీసుకొని వచ్చి, వారం రోజులుంచుకున్నారు, మేము రోజూ వెళ్ళి సి, ఐ సి. డి. ఎస్. పి. ని కలుసుతం, వారు సమాధానం యివ్వకపోతే ఎస్. పి. గారి దగ్గరకు, కలెక్టరుగారి దగ్గరకు వెళ్ళడం జరిగింది. సర్పంచులను అరెస్టు చేసిన సందర్భంలో నేను రోడ్డుమీద బైటాయించడం ఇదే కారణం అయింది అధ్యక్షా ? ఎఫ్ ఐ ఆర్ చెప్పకున్నా, దిక్కులేదు, మమ్మలను గురించి ఆలోచన చేసే వారే లేరు. కారణాలు ఏమంటే ఏమీ లేవు. 14వ తేదీన అరెస్టు చేసిన సర్పంచులను విడుదల చేయమని డిమాండ్ చేస్తే 13న నన్ను అరెస్టు చేశారు. నూతిపాడులో వున్న ప్రజలను అరెస్టు చేశారు, మంత్రిగారు సమాధానములో 18వ తేదీన అరెస్టు చేశాము. వెంటనే జుడిషియల్ కస్టడీకి పంపామని అన్నారు అది తప్పు. 11న అరెస్టుచేసి, 16న కోర్టుకు పంపారు, సర్పంచులను అట్లాగే వుంచుకొంటున్నారు.

(1) శాసనసభ్యుడు శ్రీ గుమ్మడి నర్సయ్యను పోలీసులు అరెస్టు చేయుట, విడుదల చేయుట గురించి

(2) మహబూబ్‌నగర్ జిల్లా గద్వాల్ తాలూకా, ఈజ్ మండలంలో సంఘ విద్రోహ శక్తులు హరిజనులపై దాడిచేయుటగురించి

ఒంకొక విషయం గుర్తించుకోవలెనని కోరుతున్నాను. రజబరీ గారు చెప్పినట్లుగా, అక్కడ మర్డరు జరిగిన విషయం వాస్తవమే. అందులో మర్డరు కేసుకే మాకు సంబంధముంది. బాజావుగా ఒప్పుకుంటున్నాము, మాకు వాళ్ళకు ఘర్షణలు జరిగాయి, కానీ భాగ్యనగర్ తాండాలో జరిగిన దానికి మాకు ఎలాటి సంబంధం లేదు. పోలీసుకు బాగా తెలుసు, మా సర్పంచిని ఇల్లెందుల నుండి 14న కొత్తగూడెం తరలించారు, అప్పుడు డి. ఎస్. పి, ఏమిన్నారంటే మీకు మర్డరుకు సంబంధం లేదు. కానీ మీ మీద మర్డరు కేసు పెడుతున్నాము రా. ఎందుకు పెడుకు పెడుతున్నామంటే వారు ఎం. ఎల్. పార్టీ తరఫున నిలవడమే మీరు చేసిన పాపం మీరు చేసిన పాపానికి మీరే అనుభవించాలి అని చెప్పి. మా సర్పంచులను దబాయించి, కొత్తగూడెం పోలీస్టేషన్ దగ్గరకు తీసుకొని వచ్చారు. రైతుకూలి సంఘం జాయింట్ సెక్రెటరీని పిలిచి, మీ వాళ్ళకు సంబంధము లేదు కానీ నేను మర్డరు కేసు పెడుతున్నాము ఏమి చేసుకుంటావో చేసుకోండి అని దబాయించి, ఎక్కడ చెప్పుకుంటారో చెప్పుకోండి. తనను కూడా పంపారు, మరి ఈ విధంగా జరుగుతున్నప్పుడు మేము రోడ్డుమీద బైటాయించాలా లేకపోతే ఎక్కడ బైటాయించాలో తమరే చెప్పండి అధ్యక్ష. ఎం. ఎల్. పార్టీకి పోటీ చేయకూడదని అంటే పోటీ చేయకుండా వుండేవాళ్ళం. ఇప్పుడయినా కుదరదని అంటే మేమందరం రాజీనామా చేస్తాము. మేము కూలీ నాలీ చేసుకొని బ్రతికే వాళ్ళము, ఇప్పుడయినా కూలి పనిచేయడానికి రెడీగా వున్నాము, మీరు మాకు రక్షణ కల్పించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాము.

శ్రీ పి. నర్సిరెడ్డి :— అధ్యక్ష, గుమ్మడి నరసయ్యగారు చెప్పినట్లుగా, అక్కడ లోకల్‌గా వుండే గొడవలకు సంబంధించి, నరసయ్యగారు అక్కడ మండల్ ప్రెసిడెంటు, సర్పంచ్, ఇంకా కొంత మంది కార్యకర్తలు 13న నిరసన తెలపడం జరిగింది. నిరసన తెలిపిన తరువాత, గుమ్మడి నరసయ్య ఎం. ఎల్. ఎ. గారిని, ఎం. పి. పి. ప్రెసిడెంటు గారిని, సర్పంచ్‌లను, ఇతర కార్యకర్తలను చాలామందిని దాదాపు వందకు పైన వున్న వారిని, అరెస్టుచేసి, తీసికొనిపోయారు. తరువాత, 14న రాత్రి వరకు పోలీసు స్టేషనులో

తీసుకు వచ్చిన విషయములు :

(1) శాసన సభ్యుడు గుమ్మడి నర్సయ్యను పోలీసులు అరెస్టు చేయుట, విడుదల చేయుట గురించి.

(2) మహబూబ్‌నగర్ జిల్లా, గద్వాల్ రాలూకా, రూజ్ మండలంలో సంఘ విద్రోహ శక్తులు హరిజనులపై దాడి చేయుట గురించి.

అంతమందిని ఒకే గదిలో, ఎం. ఎల్. ఎ.తో సహా లాకప్‌లో వుంచారు. మూత్రానికి కూడా పోడానికి వెళ్ల నీయకుండా, తిండి, నీరు కూడా ఇవ్వకుండా బాధించడం జరిగింది. ఒక శాసన సభ్యుడిని ఇంత అమానుషంగా ఆయనపట్ల ప్రవర్తించడం చాలా విచారకర మైన విషయం.

వాళ్లను 24 గంటలలో మేజిస్ట్రేట్ ముందు వెళ్లేవిదులు, 18వ తేది 3 గంటలకు అరెస్టుచేస్తే, 14వ రాత్రి 9-10 గంటల మధ్య మేజిస్ట్రేట్ దగ్గరకు తీసుకొనిపోయి ప్రొడ్యూస్ చేశారు. ఇది చాలాచి చేసే చర్యగా, పగలు పోతే మేజిస్ట్రేట్ వదలి వెడుతున్నారని రాత్రికి 9-10 గంటలకు ఆయన ఇంటికి అందులో సంబంధములేని మేజిస్ట్రేట్ దగ్గరకు తీసుకొని పోయి ప్రొడ్యూస్ చేయగా అతను మరల వేరే మేజిస్ట్రేట్ దగ్గరకు తీసుకొనివెళ్లి ప్రొడ్యూస్ చేయమని 16న ఆర్డర్సు వేశారు. 16న ప్రొడ్యూస్ చేశారు. ఆ మేజిస్ట్రేట్ పర్సనల్ బాండుపైన విడుదల చేశారు, ఒక శాసన సభ్యునికి చూపవలసిన తీరుతెన్నులు చూస్తే ఈ విధంగా అమానుషంగా దుష్ప్రవర్తనతో ప్రవర్తించడం చాలా విచారకరం. 16వ తేదీన గుమ్మడి నరసయ్య అరెస్టు గురించి పత్రికల్లో వచ్చింది. దాన్ని పురస్కరించుకొని ఇక్కడ నేను అడిగితే, అదేరోజు పోలీసులు అరెస్టు చేసి వదలిపెట్టినట్లు చెప్పడం జరిగింది, అంటే శాసన సభ్యులంటే పోలీసులకు ఎంత నిర్లక్ష్యముందో తెలుస్తున్నది. ఈ విధమైన ప్రవర్తన వుండడం న్యాయం కాదు. మంచిది కాదు. విచారణ జరిపి, ఇందులో లోటుపాట్లు జరిగాయో, జరిగితే అందుకు బాధ్యులెవరో వారిపట్ల కఠినమైన శిక్ష విధించవలసిన అవసరం వుంది. వెంటనే పై అధికారులతో, కనీసం రాష్ట్రస్థాయిలో వున్న అధికారులతో శాసన సభ్యులకు సంబంధించిన విషయం కాబట్టి, ఎంక్వయిరీ తప్పకుండా చేయించవలసిన అవసరం ఎంతయినా వుంది. లోపల విషయాలు ఏమి వున్నాయో తెలియదు గానీ, ఏది ఏమైనప్పటికి, శాసన సభ్యునికి యివ్వవలసిన గౌరవము యివ్వకుండా అమానుషంగా ప్రవర్తించడం సహించరానిది. తమరు, మంత్రిగారు వారిని తగు విధంగా ఆదరిస్తారని ఆశిస్తున్నాను.

 రూల్-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయములు :

(1) శాసన సభ్యుడు గుమ్మడి నర్సయ్యను పోలీసులు అరెస్టు చేయుట, విడుదల చేయుట గురించి.

(2) మహబూబ్‌నగర్ జిల్లా, గద్వాల్ తాలూకా, రుజ్ మండలంలో సంఘ విద్రోహ శక్తులు హరిజనులపై దాడి చేయుట గురించి.

(శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— అధ్యక్ష, తోటి శాసన సభ్యుడు గుమ్మడి నర్సయ్యగారి అరెస్టు గురించి వచ్చింది. అది కమ్యూనిస్టు పార్టీ, మార్క్సిస్టు లెనినిస్టు పార్టీకి చెందినటువంటి కొన్ని ఆర్గనైజేషన్లు ఈ రాష్ట్రంలో అల్లకల్లోలాన్ని సృష్టిస్తున్న సమస్య మనందరికి తెలుసు అధ్యక్ష, ఎన్నో సందర్భాలలో చర్చించుకున్నాము. ఈ రాష్ట్రంలో ఉంది. మరి అటువంటి హింసాయుత రాజకీయాన్ని అన్ని పార్టీల వారంద రము కూడా నిర్ద్వందంగా ఖండించినాము. ఖండిస్తున్నాము కూడా. తరువాత అంత కన్నా గట్టిగా ఎదుర్కోవలసిన అవసరం ఈనాడు రాష్ట్రంలో ఉంది. దాని మన దేశంలో కమ్యూనిస్టు పార్టీ మూవ్‌మెంటు గత ఎన్నో సంవత్సరాల నుంచి, మేము పుట్టినప్పటి నుంచి కూడా వున్నది. దాంట్లో మార్పులు చేర్పులు వస్తున్నాయి. ఈనాడు హింసా విధానాన్ని ఖండించినప్పటికి తోటి శాసన సభ్యుని పార్టీ కానివ్వండి లేక శాసన సభ్యుడు కానివ్వండి ప్రజాస్వామ్యాన్ని నమ్ముకుని, ఈ ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా ఈ దేశ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో అతను శాసన సభ్యుడుగా ఎన్నికైనాడు, ఎన్నికలో పాల్గొన్నాడు. శాసన సభలో ఉన్నాడు. కాబట్టి కేసులం ఏదో పార్టీ పెనుక ఉంది ఆహా ఏదో ఉందని గిరిజనులందరిని అరెస్టు చేయవం. ఎం. ఎల్. ఏను అరెస్టు చేయడం తరువాత రాంగుఫుల్ కన్‌ఫైన్‌మెంటు ఈ కేసుకో చేసినారు. అటువంటి పరిస్థితిలో చట్టములో ఉన్నటువంటి కనీస ప్రమాణాలు ఒక వ్యక్తిని అరెస్టు చేసిన 24 గంటలలోనే ప్రొడ్యూస్ చేయాలని ఉన్నది. ప్రతి పోలీసు స్టేషను ముందు చక్కగా బోర్డు పెట్టినారు. మైత్రితో ఉంటాము అని. మరి ఇటువంటి రెచ్చగొట్టే చర్యలు తీసుకుంటున్నారు. కొన్ని కేసులలో ప్రభుత్వానికి కూడా ఇబ్బంది ఉంటుంది లా అండ్ ఆర్డరు మెయింటెయిన్ చేయడంలో, అటువంటిది నేను కాదనను. ఏది ఏమైనప్పటికి ఒక శాసన సభ్యుడివి అరెస్టు చేసినప్పుడు 24 గంటలలోపల మేజి స్ట్రేటు ముందు ప్రొడ్యూసు చేయడంలో ఫెయిల్ అయిపోయారు. టార్చరు చేయడం అనేది ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉండదానికి వీలులేదు. చాల మంది హరిజనులు గిరి జనులు ఈనాడు దోపిడీకి గురి అయ్యే పరిస్థితిలో వారికి నమ్మకం కలుగజేయవలసిన అవసరం ఉన్నది. ప్రభుత్వం వెంటనే గుమ్మడి నరసయ్యగారికి చేసిన రాంగుఫుల్ కన్‌ఫైన్‌మెంటు మీద ఎంక్వయిరీ చేసి సంబంధిత అధికారులమీద తప్పకుండా చర్య తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను,

(1) శాసన సభ్యుడు గుమ్మడి నర్సయ్యను పోలీసులు అరెస్టు చేయుట, విడుదల చేయుట గురించి.

(2) మహబూబ్‌నగర్ జిల్లా, గద్వాల్ తాలూకా, రూజ్ మండలంలో సంఘ విద్రోహ శక్తులు హరిజనులపై దాడి చేయుట గురించి.

డా. కె. శివప్రసాదరావు :— అధ్యక్ష, గౌరవ శాసన సభ్యులు గుమ్మడి నర్సయ్యగారికి జరిగినటువంటి అసౌకర్యానికి వ్యక్తిగతంగా నేను విచారాన్ని తెలియజేస్తున్నాను. ఫుల్ ఫుంక్షన్ ప్రజాస్వామ్య విలువలు కాపాడేదానికి, వారిని గౌరవించేదానికి పూర్తిగా కట్టుబడి ఉంటామనిచెప్పి మనవిచేస్తున్నాను. దీనికోసం వారు ఏమీ రాజీనామా చేస్తామని చెప్పులసిన అవసరం లేదు. పూర్తిగా వారిపట్ల గౌరవ భావం ఉందనిచెప్పి మీ ద్వారా మనవిచేస్తున్నాను. అయితే విచారకరం ఏమిటంటే ఏ పార్టీ అయినప్పటికి ఏ వర్గం అ నప్పటికి హత్యా రాజకీయాలను ప్రోత్సహించడం అనేది మంచిది కాదు. అలాంటి పరిస్థితిలో పూరి చట్టాన్ని కాపాడులసినటువంటి శాంతి భద్రతలను కాపాడ వలసినటువంటి పోలీసు తమ బాధ్యతను నిర్వహించింది అని చెప్పి మనవి చేస్తున్నాను. వివరాలలోకి వెడితే నేను మనవిచేస్తాను.

ఎల్లందు సబ్ డివిజనులో, పి. సి. ఐ, (ఎం. ఎల్.) (పి. వి.) సి. పి. ఐ. అనేవి రెండు బలమైన ప్రధాన రాజకీయ పార్టీలు, ఆ ప్రాంతం మీద ఆధిపత్యం కోసం ఈ రెండు పార్టీల మధ్య వైషమ్యం కొనసాగుతూ వస్తున్నది.

భాగ్యనగరు తాండాలో పంచాయతీ ఎన్నికలు జరిగాక, అక్కడ ఆధిపత్యం సంపాదించాలనే ఉద్దేశంతో, పైలా వాసుదేవరావు వర్గంవారు. అదే పార్టీకి చెందిన, ఉపరికాయలపల్లి, పాలేపల్లి సర్పంచులు కలసి భాగ్యనగర్ తాండాలో సి పి. ఐ. కార్యకర్తలను చెదిరించడం జరిగింది. అయితే పోలంపల్లి బొగ్గు గనుల్లో పనిచేసే సి.పి.ఐ.కి చెందిన గుగులోతు చినలాలు అనే అతనికి భాగ్యనగరు తాండామీద మంచి పట్టుఉంటున్న దృష్ట్యా, పి. వి. వర్గంవారి ప్రయోజనాలు కాపాడడం జరగలేదు. 9 ఆగస్టు 88 రాత్రి చినలాలు రెండవ షిఫ్టు ముగించుకొని మోపెడ్ మీద తిరిగి వస్తుండగా పి. వి. వర్గీయులు అతనిని హత్య చేశారు. పి వి. వర్గానికి చెందిన బాహ్య బృందాలు, అజ్ఞాత బృందాలు, ఉపరికాయలపల్లి, పాలేపల్లి సర్పంచులు కలసి సమావేశం జరిపి కుట్ర పన్నిన తరువాత సదరు హత్య జరిగినట్లు దర్యాప్తులో తెలిసింది. నిందితులు ఇంకా పరారీలో ఉన్నారు దీనికి పరారీలో ఉన్నటువంటి వారిని నిన్న మొన్న నలుగురిని అరెస్టు చేయడం జరిగింది. ఉపరికాయలపల్లి పాలేపల్లి సర్పంచులను, 19 మంది సర్పంచులను కుట్ర జరిపారనే

రూలు - 304 కింద ప్రభుత్వదృష్టికి తీసుకువచ్చిన విషయములు :

(1) శాసనసభ్యుడు శ్రీ గుమ్మడి నరసయ్యను పోలీసులు అరెస్టు విడుదల చేయుట గురించి

(2) మహబూబ్‌నగర్‌జిల్లా గద్వాల్ తాలూకా, రాజక్ మండలంలో సంభవించిన విద్రోహ శక్తులు హరిజనులపై దాడి చేయుట గురించి

ఉద్దేశంతో 13-8-1988వ తేదీన అరెస్టు చేసి జుడిషియల్ కస్టడీకి పంపడం జరిగింది. వీరిని అరెస్టు చేసినందుకు నిరసనగా, పి. వి. ఫ్రంటుకి చెందిన ఓరుగల్లు జిల్లా శాసన సభ్యుడు గౌరవనీయులు గుమ్మడి నర్సయ్యగారు, ఎల్లందు మండల ప్రజా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ దొడ్డా సుబ్బయ్య, సి. పి. ఐ. (ఎం. ఎల్) గ్రూపునకి చెందిన ఇతర ప్రధాన కార్యకర్తల నాయకత్వంలో, పి. ఎ. కర్ఫ్యూలో, 11-8-1988, 12-8-1988 తేదీలలో ఎల్లందు నవ్ దివినులోని ఎల్లందు, బేతులపల్లి, ఎం.వి.పాలెంలలో పాటు ఇతర ప్రాంతాలలో రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యుడు శ్రీ గుమ్మడి నర్సయ్య, ఎల్లందు మండల ప్రజా పరిషత్తు అధ్యక్షుడు ప్రధాన కార్యకర్తలను 13-8-1988 తేదీ మధ్యాహ్నం 3.30 గంటలకు తహసీల్దారు ఆఫీసులోకి రీసీవ్ చేసుకోవడం జరిగింది. వారు చెప్పే కొన్ని విషయాలు ఉన్నాయి, వాటిని ఆ విధంగా వ్రాసి తీసుకోదలచినట్లు అయితే, వారు వ్యక్తిగత బాండు వ్రాసిపై విడుదల చేయవచ్చునని శాసన సభ్యుడికి, మండల ప్రజా పరిషత్తు అధ్యక్షుడికి ఎల్లందు సర్కిలు ఇన్‌స్పెక్టరు చెప్పడం జరిగింది. వారి చెప్పులపై విడుదల చేయడానికి వారిద్దరు అంగీకరించలేదు.

ఎల్లందులోని జ్యుడిషియల్ మొదటి పరిగతి మేజిస్ట్రేటు అదనపు బాధ్యతను నిర్వహిస్తున్న కొత్తగూడెంలోని జ్యుడిషియల్ మొదటి తరగతి మేజిస్ట్రేటు సమక్షంలో ఇతరులతో పాటు గౌరవ శాసన సభ్యుడిని, మండల ప్రజా పరిషత్తు అధ్యక్షుడిని 14-8-1988వ తేదీన హాజరు పరచడం జరిగింది. అంతే సి. పి. ఐ - ఎం. ఎల్. పి. పి. వర్గానికి చెందిన కార్యకర్తల వల్ల ఏర్పడిన శాంతి భద్రతలు సమస్యను పరిష్కరించడంలో పోలీసు బలగమంతా నిమగ్నమై ఉన్నందున, శాసన సభ్యుడిని, తదితరులను ఇదివరకే హాజరు పరచడానికి వీలు కాలేదు. 13వ తేదీని అరెస్టు చేసినప్పటికి కూడా 14వ తేదీని మళ్లీ జరిగినటువంటి రాస్తా రోకో కార్యక్రమాల వల్ల పోలీసులు అందరు మరా శాంతి భద్రతలు కాపాడవలసిన అవసరం రావడం వల్ల 13వ తేదీ సాయంత్రం నుంచి 14వ తేదీ సాయంత్రం వరకు కూడా వారిని కొత్తగూడెం తీసుకుపోవడానికి వీలుకాలేదని మీ ద్వారా మనవి చేస్తున్నాను అధ్యక్ష. తరువాత పరిస్థితి అదుపులోకి రాగానే, శాసన సభ్యుడిని, తదితరులను ఏ మాత్రం ఆలస్యం లేకుండా కొత్తగూడెం మేజిస్ట్రేటు కోర్టుకు పంపడమయింది. వారి ఖమ్మంలోని నక్సలైటు కేసులను చూస్తే స్పెషల్ జ్యుడిషియల్

(1) శాసన సభ్యుడు గుమ్మడి నర్సయ్యను పోలీసులు అరెస్టు చేయుట, విడుదల చేయుట గురించి.

(2) మహబూబ్‌నగర్ జిల్లా, గద్వాల్ తాలూకా, శాంత్ మండలంలో సంఘ విద్రోహ శక్తులు హరిజనులపై దాడి చేయుట గురించి.

మొదటి తరగతి మేజిస్ట్రేటు సమక్షంలో 15-8-1988 తేదీ సెలవు అయినందున 16-8-1988 నేదీన హాజరు పరచవలసిందిగా కొత్తగూడెం మేజిస్ట్రేటు ఉత్తర్వులు చేశారు. ఇప్పుడొని నర్సలైటు కేసులు చూసే జ్యూడియల్ మొదటి తరగతి మేజిస్ట్రేటు, శాసన సభ్యుడిని వ్యక్తిగత హాజీ పై విడుదల చేయడం జరిగింది. ఇతరులను హాజీ మాంచుపై విడుదల చేయవలసిందిగా ఉత్తరువు చేయడం జరిగింది. అధ్యక్షా, మీకు మనవి చేస్తున్నాను. ఆలస్యము జరిగినమాట వాస్తవం. 13వ తేదీని అరెస్టు చేస్తే 16వ నేదీని మాత్రమే వారిని విడుదల చేయడం జరిగింది. వ్యక్తిగతమైన మాండుల మీద విడుదల చేస్తామని చెప్పి సి. ఐ. గారు చెప్పినప్పటికి కూడా గౌరవ సభ్యులు విచారించినప్పుడల్లా 14వ నేదీ వారిని కోర్టుకి పంపించడం జరిగింది. 14వ తేదీని ఓటింగు పెట్టించవలసినటువంటి అవసరం ఉంది. అంటే అక్కడ ఉన్నటువంటి పరిస్థితులు సాయంత్రం ఒకరు కూడా పోలీసులు అందరు కూడా చేరే కార్యక్రమాలు పెట్టడంవల్ల 14వ నేదీ సాయంత్రం ఒకరు తీసుకుపోవడానికి వీలుకాలేదు. సాయంత్రం తీసుకువెళ్లిన తరువాత అక్కడ ప్రత్యేకమైనటువంటి నక్సలైటు కేసులను విచారించేటటువంటి కోర్టు ఖమ్మంలో ఉండడంవల్ల నెక్స్‌లైటు పెర్మిట్ గుడేకి వారిని పంపించవలసిందిగా అక్కడ జడ్జిగారు ఆదేశించడం వల్ల 15వ నేదీ సెలవు కావడంవల్ల 16వ నేదీ మాత్రమే పంపించడానికి వీలు అయింది. అందువల్ల ఈ ఆలస్యము జరిగిందని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అయితే గౌరవ సభ్యులను లాకప్‌లో ఉంచడం జరగలేదు. పోలీసు స్టేషను పరిధిలో ఉంచడం మాత్రమే జరిగింది. ఆ సందర్భంలో కూడా వారికి ఏ మాత్రము కూడా మూత్రానికి పంపించలేదు, మంచినీళ్లు కావాలన్న ఇవ్వలేదు అన్నమాట వాస్తవం కాదు. అక్కడ అందరినీ కూడా కస్టడీలో మాత్రము ఉంచడం జరిగింది. వారిని వెళ్లమని చెప్పినప్పటికి కూడా వారు నిరాకరించడం మూలంగా వారిని ఉంచడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఇప్పుడు స్పష్టంగా తెలిసింది. భాగ్యనగరు దాంట్లో ఒక ఎస్. ఐ. కి సంబంధించిన ఒక నాయకుడుని హత్య చేసినట్టు ఆ ఉదంతంలో పాలేరుల్లి, ఉసిరికాయలపల్లి నర్సింహులకు కుట్రలో పాత్ర ఉన్నది అని స్పష్టంగా తెలిసిన తరువాత వారిని అరెస్టు చేయడం జరిగింది. ఆ అరెస్టుకి నిరసనగా మరి కొందరు నాయకులందరు కూడా రాస్తారోకో కార్యక్రమాన్ని రవాణా

(1) శాసనసభ్యుడు శ్రీ గుమ్మడి నర్సయ్యను పోలీసులు అరెస్టు చేయుట. విడుదల చేయుట గురించి

(2) మహబూబ్‌నగర్ జిల్లా గద్వాల్ తాలూకా, రాజ్ మండలంలో సంఘ విద్రోహ శక్తులు హరిజనులపై దాడిచేయుటగురించి

సౌకర్యాలను విమగ్నం చేయడానికి ప్రయత్నం చేయడంవల్ల పోలీసు తప్పనిసరి పరిస్థితులలో వారందరిని కూడా అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఆ సందర్భంలో కాల్పులు జరపడం కొంతమంది పోలీసులకు రాళ్లు తగలడంవల్లి పైరు ఓపెన్ చేయవలసిన పరిస్థితి వచ్చింది. అయితే ఎవరూ కూడా గాయపడలేదు. పోలీసులు కష్టపడి పనిచేయడం వల్లనే శాంతి భద్రతలను కాపాడగలిగారని మీ ద్వారా వారికి నేను మనవి చేస్తున్నాను.

శ్రీ గుమ్మడి నరసయ్య :— మమ్మల్ని ఎవరూ పెర్సనల్ బాండుమీద వదిలి పెడతామని అని అనలేదు. మా వెంబడి ఉన్నవారు పంచిస్తీళ్లు అడిగిగారే కూడా దుర్భాషలు ఆడారు. మేము 111 మంది. అందులో 27 మంది ఆడవారు, ఇంకా చిన్నపిల్లలు పిల్లల తల్లులు ఉన్నారు. వారు తెచ్చిన అన్నము తినడానికి చేతులు కదుల్కోడానికి కూడా సీళ్లు ఇవ్వలేదు. 11వ తారీకునే అరెస్టు చేయడం జరిగింది. 13 వరకు జూడిషియల్ కస్టడీకి పంపలేదని ఆందోళన చేయడం జరిగింది. మర్డరుకు సంబంధించి కుట్ర చేశారు అన్నారు. దానిలో సర్పంచులకు సంబంధం లేదు. మా పార్టీకి సంబంధించి లేకుండా వ్యక్తిగత కక్షలతో జరిగింది అని పోలీసు వాళ్లు స్టేటుమెంటు కూడా ఇచ్చారు. మర్డరుకి సంబంధించి సి. ఐ. గారు పేర్లు ప్రకటించారు. మరి సర్పంచులను అరెస్టు చేయవలసిన అవసరం ఎందుకు వచ్చింది? అదే సమయంలో నేరస్తులు తొరగిపోయారు, ఈ విషయంలో నాకు న్యాయం జరుగలేదు.

10-30 డా॥ కె శివప్రసాదరావు :— గౌరవ సభ్యులకు విచారణ జరగడంలో ఏదైనా అనుమానం ఉంటే మరల సి. ఐ. డి. చేత విచారణ జరపడానికి అభ్యంతరం ఏమీ లేదు. అక్కడ భాగ్యనగర్ తాండా సి. పి. ఐ. నాయకుని హత్యలో యీ పాలేపల్లి, ఉసిరికాయలపల్లి సర్పంచులకు హత్యలో పాత్ర ఉందనడానికి పూర్తిగా ఆధారాలు ఉన్నాయి కాబట్టి వారిని అరెస్టు చేయడం జరిగింది. అయినా దీనిమీద సి. ఐ. డి. ఎంక్వయిరీ జరిపి సమగ్రమైన విచారణ జరిపిస్తాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :— అక్కడ హత్యా రాజకీయాల గురించి నేను చెప్పడం లేదు. హత్య చేసినవారిని కుట్ర చేసిన వారిని అరెస్టుచేసి చట్టరీత్యా యాక్షన్స్ తీసుకుంటాంజే చెప్పేది ఏమీ లేదు. కాని యిక్కడ ఒక కెజిల్టేటర్‌ను 6 నెలల మురుదు

(1) శాసనసభ్యుడు శ్రీ గుమ్మడి నర్సయ్యను పోలీసులు అరెస్టు చేయుట, విడుదల చేయుట గురించి

(2) మహబూబ్‌నగర్ జిల్లా గద్వాల్ తాలూకా రూజ్ మండలంలో సంఘ విద్రోహ శక్తులు హరిజనులపై దాడి చేయుట గురించి

అరెస్టు చేసి లాకప్‌లో 100 మందితో సహా ఉంచవలసి వచ్చింది; లెజిస్లేటర్‌ను జుడిషియల్ కస్టడీకి పంపించలేదు అని అడగడం తప్పు కాదుకదా; లాకప్‌లో రెజిస్లేటర్‌ను తీసుకపోవడం మంచిది కాదుకదా; అంతే కాకుండా అసెంబ్లీ వెలుపల రెజిస్లేటర్‌ను నిర్బంధిస్తే 24 గంటల లోపల ఆ విషయాన్ని యిక్కడ అసెంబ్లీ స్పీకరుగారికి తెలపాలి. అది కూడా చేయ లేదు. అంటే పోలీసువారు యీ శాసన సభను ఎంత నిర్లక్ష్యం చేస్తున్నారో తెలుస్తున్నది. సక్రమమైన విధంగా శాసన సభ్యునికి ఉండే ప్రివిలేజెస్ అమలు జరపడంలేదు. సక్రమంగా పోలీసు ఆఫీసర్లు ప్రవర్తించడంలేదు. ఇదంతా అక్కడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చేసారని అంటున్నారు కాబట్టి మంత్రిగారు హైదరాబాదు నుంచి ఒక ఆఫీసరును పంపించి ఎంక్వయిరీ చేయించాలి. ఇది మామూలు రిక్వెస్ట్, మా డిమాండు దీనిని కాదంటే శాసన సభ్యులపై జరిగే అన్యాయానికి మంత్రిగారు కూడా సహకరించినట్లు బలపరచినట్లుగా ఉంటుంది. కాబట్టి మంత్రిగారు తప్పకుండా ఎంక్వయిరీ చేయించి తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

డా॥ కె. భక్తప్రసాదరావు :— శాసన సభ్యులపట్ల యీ ప్రభుత్వానికి గౌరవం ఉంది. స్పీకర్‌గారికి మెసేజ్ పంపించారు. అది ఆలస్యంగా అందిందని అంటున్నారు. ఎందుకు ఆట్లాగ జరిగింది విచారణ చేస్తాను. లెజిస్లేటర్‌ను అరెస్టుచేసినట్లు స్పీకరు గారికి ఖమ్మం ఎస్. పి. రేడియో మెసేజ్ పంపించారు. ఇక గౌరవ సభ్యులను ఆగౌరవం చేస్తారన్నదానికి ఆ సర్కిల్ ఇన్‌స్పెక్టరు ఎం. ఎల్. ఏను వ్యక్తిగత పూచీ మీద విడుదల చేస్తామన్నారు. అందువల్ల వారు బాధ్యతగానే చేసారు. కాని లోటి కార్యకర్తలు అందరూ కూడా అక్కడో ఉండగా ఎం. ఎల్. ఏ. ఒక్కరూ వెళ్లడం ఎందుకని భావించారేమో గాని ఎం. ఎల్. ఏ. గారు వ్యక్తిగత పూచీమీద విడుదల కావడానికి అంగీకరించలేదు. అందువల్ల యిందులో ప్రభుత్వ బాధ్యత ఏమీ లేదు. అయినప్పటికీ సమగ్రమైన విచారణ దీనిమీద చేయిస్తాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :— నేను యీ సభలో అడిగిన తరువాత స్పీకరుగారు అరెస్టు చేసినట్లు యిక్కడ తెలిపారు. అసలు అసెంబ్లీకి అరెస్టు అయిన 24 గంటలలోపల

(1) శాసనసభ్యుడు శ్రీ గుమ్మడి. నర్సయ్యను పోలీసులు అరెస్టు చేయుట, విడుదల చేయుట గురించి

(2) మహబూబ్‌నగర్ జిల్లా గద్వాల్ తాలూకా, ఈజ్ మండలంలో సంఘ విద్రోహ శక్తులు హరిజనులపై దాడిచేయుటగురించి

చేస్తోందో, వారిపై ఎందుకు కఠినమైన చర్య తీసుకోవడం లేదో మంత్రిగారు వివరించాలని కోరుతున్నాను.

శ్రీమతి యం. ఇందిర (షాద్‌నగర్) :— అధ్యక్ష, మహబూబ్‌నగర్ జిల్లా ఐజ మండలంలోని ఉప్పల్ గ్రామంలో 21-8-1988 నాడు ఘోరమైన అత్యాచారం జరిగింది. ఉప్పల గ్రామంలో సుమారు 200 హరిజన కుటుంబాలు వున్నాయి. రాలుప దగ్గర కొన్ని కుటుంబాలు, హైస్కూల్ దగ్గర కొన్ని కుటుంబాలు - ఇట్లా వేరువేరుగా చోట్ల ఈ 200 కుటుంబాలవారు వుంటున్నారు. 21వ తేదీనాడు హరిజనులు ఐజ మండలంలోని ఆ గ్రామంలో గల టీ కొట్టుకు టీ త్రాగడానికి వెళ్ళినప్పుడు వారిపై అక్కడ వున్న అనేకమంది అగ్రవర్ణాలవారు దాడి చేయడం జరిగింది. అక్కడ అనేక మంది ఆడపిల్లలు, చిన్న పిల్లలు వున్నప్పటికి చిన్న పిల్లలనేదికూడా చూడకుండా నిర్దాక్షిణ్యంగా వారిని కొట్టడం జరిగింది. రాని ఇంతవరకూ ప్రభుత్వం వారిపై కఠినమైన చర్య తీసుకోలేదని నేను సభాదృష్టికి తెస్తున్నాను. మనకు స్వాతంత్ర్యం వచ్చి 42 సంవత్సరాలు అయినా ఈ వాటికి హరిజనులపై అత్యాచారాలు కొనసాగుతున్నాయి. ఈ హోటలుకు హరిజనులను రానివ్వని అనేక సంఘటనలు మా దృష్టికి వచ్చాయి. కాబట్టి ఎక్కడైనా హరిజనులపై అఘాయిత్యాలు జరిగినప్పుడు అందుకు బాధ్యులైన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తే హరిజనులకు న్యాయం జరుగుతుంచని మనవి చేస్తున్నాను. గాయపడిన వారిలో చాలా మంది కర్నూలు ఆసుపత్రిలోనూ, గద్వాల ఆసుపత్రిలోనో అడ్మిట్ కావడం జరిగింది. వారికి సరైన ట్రీట్‌మెంట్ చేసే ఆదేశాలు ప్రభుత్వంవారు ఇవ్వించాలని కోరుతున్నాను. చాలా రోజులుగా అగ్రహారంలోని హరిజనులు, అగ్రవర్ణాలవారి మధ్య గల కక్షల కారణంగానే ఇటీవల ఈ అఘాయిత్యం జరిగింది. కాబట్టి హోం మినిస్టరుగారిని కోరేది ఏమిటంటే హరిజనులకు తప్పకుండా న్యాయం చేయాలి. హరిజనులపై దౌర్జన్యం చేసిన వారికి కఠినంగా శిక్ష పడేట్లు చూడాలి. ఈ విధంగా హరిజనులకు కనీసం ప్రాథమిక హక్కుకూడా లేకుండా చేసి వారిపై దౌర్జన్యం చేసిన వారిని శిక్షించాలి. వారిని నామ మాత్రంగా అరెస్టు చేసి వెంటనే వదలిపెట్టడం జరిగింది. వారిని అలాగే వదలిపెడితే ఇంకా అనేక అఘాయి

(2) మహబూబ్‌నగర్ జిల్లా గద్వాల్ తాలూకా ఈజ్ మండలంలో సంఘ విద్రోహ శక్తులు హరిజనులపై దాడి చేయుట గురించి

త్యాలు చేసే అవకాశం వుంది కాబట్టి వారిపై వెంటనే చర్య తీసుకొని హరిజనులకు న్యాయం చేకూర్చాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. రాజయ్య :— అధ్యక్ష, పెద్దలు రాఘవరెడ్డిగారు చెప్పినట్లు ఈ నాగరిక సమాజంలో హరిజనులు హోటలకు టీ త్రాగడానికి వెడితే వారు అంటరానివారు కాబట్టి హోటల్‌లోకి రాకూడదని వారిపై దౌర్జన్యం చేయడం చాలా విచారకరమైన విషయం. వారిపై దురుసుగా ప్రవర్తించిన వారిపై ప్రభుత్వం ఇన్ని రోజులైనా ఎలాంటి చర్య తీసుకోక పోవడం చాలా విచారకరమైన విషయం. ఇప్పటికైనా వారిని అన్‌టచబులిటీ అక్టు క్రింద అరెస్టు చేసి తగిన చర్య తీసుకొని ఇకముందు ఇలాంటి ఘటనలు సంభవించకుండా చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను,

డాక్టర్. కె శివప్రసాద్‌రావు —అధ్యక్ష, గౌరవ సభ్యులు ఉప్పల గ్రామంలో హరిజనులపై అగ్రవర్ణాలవారి దాడిని గురించి తెలియ జేశారు. ఏ మారుమూల గ్రామంలోనైనా ధనికులుగాని. అగ్రవర్ణాలవారుగాని హరిజనులపై దాడి చేసినా, కనీసం వారిని నిందించినా, దూషించినా కూడా వారిపై కేసులు పేట్టి అలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. మహబూబ్‌నగర్ జిల్లా ఐజ మండలంలోని ఉప్పల గ్రామంలో గతంలో అగ్రవర్ణాలవారు సర్పంచుగా ఉండేవారు. అయితే మొన్న జరిగిన పంచాయతీ ఎన్నికల సందర్భంలో ఆ సర్పంచు పదవిని హరిజనులకు రిజర్వు చేయడం వల్ల ఇద్దరు షెడ్యూల్డ్ కాస్ట్ అభ్యర్థులు పోటీచేశారు. గ్రామంలో కక్షలు, కార్పణ్యాలు పెరిగిపోయాయి. ఈ సందర్భంలో 20-8-1988 అర్ధరాత్రి ఆగ్రామం ప్రక్కనే ఉన్న ఉత్తనూరు గ్రామం నుంచి ఎడ్ల బండ్లపై మారణాయుధాలు తీసుకొని హరిజనులు అగ్రవర్ణాలవారిపై దాడికి వస్తున్నారని ఎన్. శంకర్‌రెడ్డి అనే వ్యక్తి రాత్రి సుమారు 12.00 గంటలకు పోలీసు స్టేషనుకు వెళ్ళి కంప్లయింట్ చేయడం జరిగింది. ఆ కంప్లయింట్‌ను పురస్కరించుకొని సబ్-ఇన్‌స్పెక్టరు కానిస్టేబుల్స్‌ను పంపించి బండ్లను, ఆక్కడి వ్యక్తులను తీసుకురమ్మని చెప్పడం జరిగింది. అయితే వారు పోడా చేసినప్పుడు ఎలాంటి మారణాధాయుధాలు లేవని తేలడంలో వారిని వదిలివేయడం జరిగింది. ఈ ఘటన తరువాత మరుసటి రోజు అంటే 21వ తేదీ ఉదయం సుమారు

 రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయములు :

(2) మహబూబ్‌నగర్ జిల్లా, గద్వాల్ తాలూకా, ఈజ్ మండలంలో సంఘ విద్రోహ శక్తులు హరిజనులపై దాడి చేయుట గురించి.

8-00 గంటల ప్రాంతంలో కొందరు హరిజనులు శంకర్‌రెడ్డిగారి ఇంటికి వెళ్ళి ఎందుకు ఇలా అత్యుత్సాహం ఇచ్చి మాపై లేనిపోని కేసు బనాయించడానికి ప్రయత్నించారని అడిగారు. అగ్రవర్ణాలవారిద్దరు ఎక్కువమంది హరిజనులు ఈ ప్రశ్న అడగటానికి వెళ్ళినప్పుడు అగ్రవర్ణాలవారిపై దాడికి వెళ్ళారని ఒక పుకారు లేవదీసిన మీదట కొందరు అగ్రవర్ణాలవారు కూడా ఒక్కచోట గుంపుగా చేరడంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. రోడ్డు చేయడానికై అక్కడ వేసిన రాళ్ళను ఒకరిపై ఒకరు విసురుకోవడం జరిగింది. ఫలితంగా ఇరు వర్గాలవారుకూడా గాయపడడం జరిగింది. 15 మంది హరిజనులు గాయపడ్డారు. సీరియస్‌గా వున్న వారిని కర్నూలు హాస్పిటల్‌కు పంపించడం జరిగింది. గాయపడినవారు రాళ్ళు తగలడంవల్లే గాయపడ్డారని, కత్తులు మొదలైన ఆయుధాలవల్ల గాయపడలేదని హాస్పిటల్‌వారు ఊంచ్ సర్టిఫికేట్ ఇవ్వడం జరిగింది. దానివల్ల ముందు హరిజనులను హోటల్‌లోనికి రానివ్వద్దని చెప్పిన సందర్భంలో ఆ హోటల్ ప్రోప్రయిటరుపై పి. సి. ఆర్, ఆక్టు క్రింద కేసు బనాయించడం జరిగింది. అతను కోర్టుద్వారా చెయిలు లెప్పుకోవడం జరిగిందని ఈ సందర్భంలో మనవి చేస్తున్నాను. ఈ సందర్భంలో అగ్రవర్ణాలవారిలో కూడా గాయపడిన వ్యక్తులను, ఎస్. శంకర రెడ్డిని మరో 16 మందిని 21-8-1988 న తేదీన అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం జరిగింది. వారిని షరతుపూర్వక జామీనుపై విడుదల చేశారు. అట్లాగే వీరవిజయుడు మరొక 11 మంది హరిజనులను కూడా అరెస్టుచేసి చెయిలుపై విడుదల చేయడం జరిగింది. ఆ గ్రామంలో శాంతి భద్రతలు కాపాడడానికై ముందు కార్యక్రమ చర్యలు తీసుకోవడం జరిగింది. పోలీస్ పికెట్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. పరిస్థితి ప్రశాంతంగా ఉంది. గౌరవ సభ్యులు తెలియజేసినట్టు ఎక్కడైనా హరిజనులపై అగ్రవర్ణాల వారు దాడి జరిపితే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇలాంటివి జరగకుండా అరికట్టడానికి తగిన చర్యలు తీసుకొంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి : అధ్యక్షా, హరిజనులపై అగ్రకులాలవారు దౌర్జన్యం చేసినట్టుగా ఏమీ అనుమానం లేకుండా కనపడుతున్నది. వారు ఇచ్చిన స్టేట్‌మెంట్ వల్ల స్పష్టంగా తెలుస్తున్నది. అలాంటప్పుడు అగ్రవర్ణాలవారి పైన బెయిల్‌బుల్ ఎఫెన్స్

(2) మహబూబ్‌నగర్ జిల్లా, గద్వాల్ తాలూకా, ఈజ్ మండలంలో సంఘ విద్రోహ శక్తులు హరిజనులపై దాడి చేయుట గురించి.

క్రింది కేసులు పెట్టారా లేక నాన్-బెయిల్‌బుల్ ఎఫెన్స్ క్రింద కేసులు పెట్టారా అన్న విషయం స్పష్టంగా చెప్పలేదు. హోటల్ యజమాని విషయంకూడా స్పష్టంగా చెప్పలేదు. వారిని తీసుకొచ్చి ఒదిని పెట్టడం అంటే ఏదో నామమాత్రం కేసులు పెట్టినట్లుగా వుంది తప్ప ఏ సెక్షను క్రింద వారిపై కేసులు పెట్టాలో ఆ సెక్షను క్రింద కేసులు పెట్టినట్లుగా కనపడలేదు. ఈ విషయమై మంత్రిగారు స్పష్టంగా చెబుతారా : ఏ సెక్షను క్రింద కేసులు పెట్టవలసి వుందో దానిని పరిశీలించి ఆ సెక్షను క్రింద కేసులు పెట్టడానికి ప్రయత్నిస్తారా ?

డాక్టర్ కె. శివప్రసాదరావు :— అధ్యక్ష, సెక్షన్స్ 147, 324 క్రింద వారి మీద కేసులను బనాయించడం జరిగింది, సి.సి.ఆర్ క్రిందకూడా తప్పకుండా చేయడం జరుగుతుంది.

11.30

శ్రీ యస్. రాఘవరెడ్డి :— అధ్యక్ష, వారు చెప్పిన దానిలో వ్యత్యాసం వుంది. పోలీసు అధికారుల వారితో సమ్మక్కు లాంటివి మంత్రిగారు చెప్పిన దానిలో వుంది, ఈనాడు 20 వ దశాబ్దంలో వున్నాము. స్వాతంత్ర్యం వచ్చి 42 సంవత్సరాలు అయింది. ఈ పరిస్థితులలో హరిజనులు హోటల్‌కు పోతే చాలు త్రాగ వద్దని, త్రాగితే చెప్పు కొట్టే పరిస్థితి ఏర్పడడం చాలా దుర్మార్గం. ఇంతకంటే దుర్మార్గం ఏమి వుంటుంది. మంత్రిగారు 324 క్రింద కేసు పెట్టడం, అంతే బైయిలబుల్ అఫెన్స్‌గా పెట్టడం జరిగింది, ఈ మొత్తం విషయంలో ముప్పటికయినా ఒక హౌస్ కమిటీని వేసి విచారణ జరిపించండి. లేదా ఎవరి చేత విచారణ జరిపిస్తారు ? హౌస్ కమిటీని వేసి విచారణ జరిపించవలసిన అవసరం ఎంతయినా వుంది. ఇలాంటి కేసులు అరుదుగా జరుగుతున్నాయి. కఠినంగా శిక్షించకుండా అన్ని సాధారణ నేరాల మాదిరిగా చూస్తే ఇవి మానవ, మరలా, పదే పదే జరుగుతూ వుంటాయి, ఇది మీరు వీలైనంగా తీసుకోవలసిన విషయం. ఈనాటికీ హోటల్‌కి వెళ్ళి చాయ్ త్రాగితే హరిజనుల విషయంలో గొడవ జరుగుతున్నది, ఇంతకంటే దుర్మార్గం ఏమి వుంది ? మీరు ఒక హౌస్ కమిటీని వేసి విచారణ చేసి కఠినంగా శిక్షించవలసి వుంది, కఠిన మైన శిక్షలను పోలీసులు అప్లయ్ చేశారా ? లేదా ? ఇందులో పోలీసులు కొల్యూడ్

(2) మహబూబ్‌నగర్ జిల్లా, గద్వాల్ తాలూకా, ఈజ్ మండలంలో సంఘ విద్రోహ శక్తులు హరిజనులపై దాడి చేయుట గురించి.

అయినట్లుగా కనబడుతుంది. ఉదయం అరెస్టు చేస్తే, సాయంత్రానికల్లా చెయిల్‌మీద బయటకు రావడానికి సెక్షన్ 147, 324 ఉపయోగ పడుతున్నాయి, ఇదే ఇందుకు ప్రధానకారణంగా గుర్తించవలసిన అవసరం వుంది, హౌస్ కమిటీని వేసి విచారణ చేయడానికి అంగీకరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సి, నర్సిరెడ్డి :— అధ్యక్ష, ఇలాంటి లేనియెంట్ వ్యూ తీసుకోవడంవల్ల హరిజనులమీది అత్యాచారాలు దిన దినం పెరుగుతున్నాయి. ఎవరయితే అత్యాచారం చేస్తారో వారిని శిక్షించే విధంగా, కనీసం కోర్టులో శిక్ష పడకపోయినా. 4 రోజులు జైలులో వుండే విధంగా చర్య తీసుకోకపోతే, దిన దినం అత్యాచారాలు పెరిగిపోతాయి. అరికట్టడానికి వీలు వుండదు. పోలీసులు ఈ విషయంలో లీనియెంట్ వ్యూ తీసుకున్నారనేది పరిశీలించవలసిన అవసరం వున్నది రాఘవరెడ్డిగారు చెప్పినట్లుగా హౌస్ కమిటీకి ఒప్పుకుంటే సంతోషం. లేదా వేరే మార్గాన్ని మంత్రిగారు సూచిస్తారా ?

డాక్టర్ కె. శివప్రసాదరావు :— అధ్యక్ష, మీ ద్వారా మనవి చేశాను. హోటల్‌కి వెళ్ళినప్పుడు హరిజన్స్‌కు సర్వ్‌చేయము అని రిజెక్టుచేశారు, దాన్ని తీవ్రంగా తీసుకుంటాము. ఏవయినా సెక్షన్స్ మార్చడానికి అవకాశం వుంది సి.ఐ.డి ఎంక్వయిరీ చేయించి, వాస్తవాలను బట్టి ముద్దాయిలను శిక్షించడానికి కృషి చేస్తాము.

శ్రీ యన్. రాఘవరెడ్డి :— అధ్యక్ష, సి.ఐ.డి, ఎంక్వయిరీ చేయిస్తే. పోలీసులను కమ్ముకునే అవకాశం వుంది. ఇది చాలా తీవ్ర విషయం. తెలుగుదేశం ప్రభుత్వానికి యి ది అపవాదు చేకూరుస్తున్నదని చెప్పదలచుకున్నాను, హరిజనులపై సవర్ణులు దాడి చేసిన చోట కఠినంగా వ్యవహరించవలసిన అవసరం వున్నది. ఇటువంటి చోట కఠినంగా వ్యవహరించకపోతే, ముమ్మాటికీ వారికి ప్రోత్సహం ఇస్తుంది. ఆ విధమైన ప్రోత్సాహం మిగతా గ్రామాలకు వ్యాపించే అవకాశం వుంది కనుక దయచేసి యిటువంటి వాటి ఎడల కఠినంగా వ్యవహరించవలసి వున్నది, పెట్టవలసిన సెక్షన్స్ పెట్టకుండా మామూలుగా ఐపిసి క్రింద 324 సెక్షన్‌ను అప్లయి చేయడంలో పక్షపాతం అర్థమవుతున్నది. అందువల్ల హౌస్ కమిటీని వేసి ఇటువంటిది బయటకు తీసి ఈ యొక్క—

(2) మహబూబ్‌నగర్ జిల్లా, గద్వాల్ తాలూకా, ఉండ్ మండలంలో సంఘ విద్రోహ శక్తులు హరిజనులపై దాడి చేయుట గురించి.

సమస్య యొడల కఠినంగా వ్యవహరించడానికి అవకాశం కలిగించవలసిందిగా కోరుతున్నాను.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి (ఆలంపూర్) :— అధ్యక్షా, ఉప్పల్ గ్రామం ఏదతే వుందో, అది నా ప్రక్క నియోజకవర్గంలోని గ్రామం. హరిజనుల మధ్య, అగ్రకర్ణాల మధ్య ఇది మొదటినుండి జరుగుతూనే వుంది. ఎప్పుడు ఎన్నికలు వస్తాయో అప్పుడు మాత్రం ఈ తగాదాలు తీవ్రస్థాయిని అందుకుంటున్నాయి. మామూలుగా, హోటలుకు పోవడం ప్రత్యేకంగా కప్పులు, గ్లాసులు పెట్టడం మొదటినుండీ వస్తూనే వుంది. ఎప్పుడూ కాంప్లికేషన్స్ లేవు. ఈ మధ్య గ్రామ పంచాయితీ ఎన్నికల్లో ఆ స్థానం హరిజనులకు రిజర్వు కాబడింది. కానీ అగ్రకులాల వారు ఒక ఆలోచనతో, ఒక పన్నాగంతో, ఐక నాన్ హరిజన్‌కు హరిజన్ అనే సర్టిఫికేట్ తెచ్చి నామినేషన్ వేసి గెలిపించడం జరిగింది. ఆ విషయాన్ని మంత్రిగారు ముందు ఆలోచించారి. హరిజనుల హక్కును అక్కడ లేకుండా చేశారు, నాన్ హరిజన్‌కు హరిజన్‌గా సర్టిఫికేట్ పుట్టించి అక్కడ సర్పంచ్‌గా పెట్టడం జరిగింది, ఆ విధంగా అక్కడ పోట్లాట తీవ్ర స్థాయిలో జరిగింది. ఎంక్వయిరీ చేయించవలసిన అవసరం ఎంతయినా వుంది. ఎన్నో సెక్షన్స్ పెట్టారు. ఆ సెక్షన్స్ వెంటనే పి. సి. ఆర్. యాక్టు ప్రయోగిస్తే వుందో, సెక్షన్ 7 లు గూడా దానికి జోడించి, వారి మీద కఠిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. హరిజన్ చేతులో సర్పంచ్ అయిన నాన్ హరిజన్ మీద యాక్షన్ తీసుకోవాలి. ఎంక్వయిరీ చేసి తెల్చుకోవలసిన అవసరం వుంది. పి.సి ఆర్. యాక్టును జోడించి కఠిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుచున్నాను.

శ్రీ బి. పందరి (జుక్కల్) :— అధ్యక్షా, భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 42 సంవత్సరాల తరువాత కూడా ఈ యొక్క అంటరానితనం అనేది ఒక మానసిక వ్యాధి లాగా ప్రబలిపోతున్నది. ఇప్పటికి హరిజన్స్‌ను హోటల్స్‌కు పోనివ్వడం లేదు. ఇవన్నీ పెద్దలు రాఘవరెడ్డిగారు చాలా చక్కగా చెప్పారు. దీన్ని కేర్‌లెస్‌గా వదలి వేస్తే వీరి మీద యింకా ఎక్కువగా అత్యాచారాలు పెరిగిపోతాయి, కనుక ఈ విషయంతో ఒక హౌస్ కమిటీని చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయములు :

(2) మహబూబ్‌నగర్ జిల్లా, గద్వాల్ తాలూకా, ఈజ్ మండలంలో సంఘ విద్రోహ శక్తులు హరిజనులపై దాడి చేయుట గురించి.

డాక్టర్ కె. విప్రసాదరావు :— అధ్యక్ష, మీ ద్వారా మనవి చేస్తున్నాను. హరిజనుల ఉన్నతి కోసం, స్త్రీల ఉన్నతి కోసం వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధి కోసం ఈ ప్రభుత్వం కృషి చేస్తున్న విషయం మీకు తెలుసు. గత ప్రభుత్వాలు మాటలుచెప్పి, పనులు చేయని సంగతి తెలుసు, నిజమైన నిఃక్షేపం కోసం ఈ ప్రభుత్వం కష్టపడి పని చేస్తున్నదని మనవి చేస్తున్నాను. ఈ గ్రూపులో ఎంక్షన్స్‌లో నాన్ హరిజన్ హరిజన్‌గా పోటీ చేసిన విషయంలో, కేసు కోర్టులో పెండింగ్‌లో వుంది. అదే విధంగా ఆ రోజు జరిగిన ఘర్షణ సంబంధంగా సెక్షన్ 147, 148 లో బాటుగా 70 ఆర్. పి. సి. కూడా బనాయించడం జరిగింది. సిఐడి ద్వారా నిష్పక్షపాతంగా విచారణ జరిపి, నిజాలు బయటకు తీయించడానికి కృషి చేస్తామని మనవిచేస్తున్నాను.

MR. DEPUTY SPEAKER :— The Calling Attentions are postponed.

Now the House stands adjourned for 15 minutes.

(The House than adjourned at 10 59 A.M.)

సభ తిరిగి 11.18 గంటలకు తిరిగి సమావేశమైనది.

(సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు :

(2) మహబూబ్‌నగర్ జిల్లా, గద్వాల్ తాలూకా, ఈజ్ మండలంలో సంఘ విద్రోహ శక్తులు హరిజనులపై దాడి చేయుట గురించి

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అధ్యక్ష, ఇక్కడ ఇంతకు ముందు మహబూబ్‌నగర్ జిల్లాలో హరిజనుల మీద జరిగినటువంటి అట్రాసిటీస్ పైన సభలో చర్చించడం జరిగింది. క్లియర్‌గా జరిగింది ఏమిటంటే హోటల్లోకి రానీకుండా పోయినటువంటి వారి పైన కేవలం 324 పెట్టినట్లు తేలింది. ముఖ్యమంత్రిగారు కూడా ఇక్కడ ఉన్నారు కాబట్టి దయచేసి హుషన్ కమిటీని వేసి విచారించనీయండి. ఇంత అన్యాయం ఆ

ఊరిలో జరుగుతోంది అనేది మంత్రిగారు అంగీకరించారు. అందుకని ఈ తెలుగుదేశం ప్రభుత్వానికి హరిజనుల విషయంలో పట్టించుకోవడం లేదనే అపవాదు రావడం మంచిది కాదు. దయచేసి హవుస్ కమిటీని వేసి ఆ విషయాన్ని అంగీకరించమని నేను కోరుతున్నాను.

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. టి. రామారావు) :— ఇది గతములో గౌరవసీయ సభ పూర్తిగా చర్చించడం జరిగింది

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఇప్పుడు ఇది కొత్తది. మహబూబ్‌నగర్‌లో నిన్నో మొన్నో ఒక సంఘటన జరిగింది.

శ్రీ ఎన్. టి. రామారావు :— దానికి ప్రభుత్వ పరంగా వివరాలు తెప్పించి, సి. ఐ. సి. ఐ. డి. ఎంక్వయిరీ చేయిస్తాను. తగిన చర్య తీసుకుంటాను.

సమాచారం నిమిత్తం కోరిన అంశం :

రాయలసీమలోని నిత్య కరువు పీడిత ప్రాంతాలకు
నేద్యానికి, త్రాగడానికి నీటి సరఫరా గురించి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, రాయలసీమ సమస్యపైన ముఖ్య మంత్రిగారి సమక్షంలో జరిగిన సమావేశంలో కొన్ని చర్చలు జరిగి, అప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారు, నీటి పారుదల శాఖ మంత్రిగారు లేని సందర్భంలో ఒక ప్రకటన చేశారు. ఒక కమిటీ వేస్తామని, అందులో సభ్యులుగా వివిధ పార్టీల నాయకులు, నీటి పారుదల శాఖ మంత్రి అధ్యక్షుడిగా, ఇంజనీర్లతో చర్చించే కమిటీ అంటూ సంక్షిప్తమైన ప్రకటన చేశారు అందులో కొంత నిర్దిష్టంగా లేకపోవడంతో కొన్ని సందేహాలకు, ఆస్కారంగా ఉంది. కనుక ఆ స్టేట్‌మెంట్‌ను తిరిగి మరొకసారి చదవాలి. దానికి సంబంధించి మరొక సూచన కూడా ఉంది. ఆ నాడు మంత్రిగారు చెప్పిందానికి కమిటీ ఉండడం సరే. కమిటీలో నీటి పంపకాల గురించి అనేక భేదాభిప్రాయాలు ఉండవచ్చును. అదివేరు. మా స్పష్టమైన అభిప్రాయం ఇది వరకు అనేక సందర్భాలలో రాజకీయంగానూ, రాజకీయ పార్టీల బాధ్యతగా చర్చించి, నిర్ణయాలు చేశారు. ఇటువంటి నీటి విషయాలలో, సరిహద్దుల విషయాలలో మౌలికమైన సమస్య వస్తే, అధికార పార్టీ స్వయంగా బాధ్యత వహించకుండా, రాష్ట్రంలో గల రాజకీయ శక్తులను భాగస్వామ్యం చేయడం సంప్రదాయం, అదే విజ్ఞానాత్మక నిర్ణయం. అందరికి శిరోధార్యం. కనుక శాసన సభా పార్టీల నాయకులలో పాటు, ప్రతి రాజకీయ పార్టీకి

సంబంధించిన ముగ్గురు ఒకరు రాయలసీమకు, ఒకరు తెలంగాణాకు, ఒకరు సర్కారు జిల్లాలకు సంబంధించిన వారిని తెచ్చుకోడానికి, ఆ రకంగా ముగ్గురు సభ్యులకు చొప్పున అవకాశం ఇస్తే, ఇంజనీర్ల సహకారంతో చర్చలు సాఫీగా జరిగి, ఒక పరిష్కారానికి వచ్చే అవకాశం ఉంటుంది. అటువంటి పరిష్కారం ప్రభుత్వం అంతిమంగా చేయడానికి వీలు ఉంటుంది, మొన్న ముఖ్యమంత్రిగారు ప్రకటించినది ఈనాడు వివరీకరించి, ఏ కాల పరిమితిలో, ఏ ఏ అంశాలతో, సభ్యులెవరు ఉండాలనేది గౌరవ ముఖ్యమంత్రి గారు స్పష్టం చేస్తే బాగుంటుందని నా మనవి

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఈ సమస్య ఆ విధంగానే ఉండాలి. అన్ని పార్టీల ప్రతిపక్ష నాయకులు, అన్ని ప్రాంతాల వారు ఉండి పరిష్కారం చూపే విధంగా కమిటీ వేస్తే మించిదని సూచిస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— అధ్యక్ష, మీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వచ్చిన అభిప్రాయాల గురించి పత్రికలలో వచ్చిన వార్తలలో కొంత కన్ఫ్యూజన్ ఉంది. ఆ మీటింగ్ మినిట్స్ రికార్డయినాయి. 370 టి.ఎం.సి. నీరు ఎక్కడ నుంచయినా ఆదా చేసి, ఇవ్వాలనేది రాయలసీమ వారి అభిప్రాయం. కృష్ణ క్రింద గల జిల్లాలలో అక్కడ పంటల పాటర్న్‌ను మార్చడం ద్వారా ఆదా చేసి నీరు ఇవ్వాలంటే, వారి పంటల పాటర్న్ ఛేంజ్ చేయడం విషయంలో మనం జోక్యం చేసుకోవడం సబబు కాదని, వారే తమ నిర్ణయం చెప్పాలని ముఖ్యమంత్రిగారన్నారు. పత్రికలలో అక్కడ చర్చలకు విన్నంగా వార్తలు వచ్చాయి. రాయలసీమలో బంద్‌లు జరుగుతున్నాయి. ఇందులో ఏమీ లేకపోయినా, మిగతా ప్రాంతాలకు కూడా దావానలంలాగా వ్యాపించే అవకాశం ఉంది. కనుక అన్ని పార్టీల సభ్యులతో, ప్రాంతాలవారీగా ముగ్గురు నలుగురు సభ్యులలో సమావేశం ఏర్పాటు చేసి, వారి అభిప్రాయాలు సేకరించి, సమగ్రంగా ఒక నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని సూచిస్తూ, ముఖ్యమంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ చేసి, నా సూచన అంగీకరించి, రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడే వాతావరణానికి తోడ్పడాలని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. వర్సిరెడ్డి :— ఇది చాలా సున్నితమైన సమస్య. శాశ్వతమైన పరిష్కార మార్గాన్ని కనుగొనవలసిన అవసరం ఎంతైనా ఉంది. అటువంటి శాశ్వత పరిష్కారాన్ని కనుగొనాలి అంటే అన్ని పక్షాలను కూడా ఇందులో ఇన్‌వాల్వ్ చేయడం ఎంతైనా అవసరం. శాసన సభ్యులే కాకుండా పొలిటికల్ పార్టీలున్నాయి. కాంగ్రెస్ పార్టీ, ఉభయ కమ్యూనిస్టు పార్టీలు, జనతా, బి. జె. పి. వంటివి ఉన్నాయి. వారిని కూడా ఇందులో ఇన్‌వాల్వ్ చేసి, అందరినీ తృప్తిపరచే విధంగా చక్కగా చర్చించి ఒక నిర్ణ

యానికి వస్తే మంచిది. ప్రతి పార్టీ నుంచి ప్రతి ప్రాంతం నుంచి ఒక్కొక్కరుగా ఆ పార్టీ పంపిన పేర్లను తీసుకొని ఆ కమిటీలో సభ్యులుగా తీసుకొని, సమగ్రంగా చర్చించి, న్యాయమైన నిర్ణయం తీసుకొనే అవకాశం కల్పించాలి. కనుక ముఖ్యమంత్రి గారు నిన్న చేసిన కమిటీ కాకుండా విస్తరించి, ఇంకొక కమిటీ వేసి సమగ్రంగా నిర్ణయాలు చేసే అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

[illegible]

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్ష, మొన్న మీ ఆధ్వర్యంలో అన్ని పార్టీల శాసన సభ్యులతో, విప్స్‌తో సమావేశం జరిగి, చర్చలు జరిగాయి. అందులో వచ్చిన సమస్యలు ప్రధానమైనవి. మనకు లభ్యమయ్యే అదనపు నీరు ఎంత ఉంటుంది. ఏదో ఒక విధంగా ఎలాట్ చేసిన నీరు క్రాపింగ్ పాటర్న్‌ను మార్చడం ద్వారా, లైనింగ్ ద్వారా, వాటర్ మేనేజిమెంటు ద్వారా ఎంత ఆదా చేయగలం, ఏ ప్రాంత అవసరాలు ఎట్లా తీర్చగలం, రాయలసీమకు, తెలంగాణాకు, ఇతర మెట్ట ప్రాంతాలకు సంబంధించి దృష్టిలో పెట్టుకొని సమగ్రమైన నిర్ణయం చేయాలనే ఉద్దేశంతో కమిటీ వేయాలని సంహా వచ్చింది, దానిలో ఎవరు సభ్యులుగా ఉండాలనే సమస్య వస్తే, ప్రధానంగా ఒక రాజకీయ పరంగానే దీనిని పరిష్కారం చేయాలి. అందరినీ బాధ్యులను చేసి అన్ని పార్టీలను ఇన్‌వార్వ్ చేయాలని అనుకోవడం జరిగింది. ఆ దృష్ట్యా మీ ఆదేశం ప్రకారం అన్ని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్స్‌తో, నిపుణులతో కమిటీ వేసి ఇర్రిగేషన్ శాఖ

మంత్రిగారు అధ్యక్షతవహిస్తున్నట్లు ప్రకటించారు. తరువాత పత్రికలలో చాలా ఏస్తున్నాయి. సుప్రీంకోర్టు న్యాయమూర్తినీ, హైకోర్టు న్యాయమూర్తినీ, ఆ రకంగా న్యాయం జరపాలని వస్తున్నాయి. రాజేశ్వరరావుగారు చెప్పినట్లు రాజకీయ స్థాయిలోనే ఇది పరిష్కారం కావాలి తప్ప, న్యాయమూర్తులను పెట్టడం సమర్థనీయం కాదు. ఈ కమిటీ ఫార్మేషన్ ఫ్లోర్ లీడర్స్, నిపుణులతో, ఇరిగేషన్ మంత్రిగారి అధ్యక్షతన ఏర్పాటు చేయడం అనేది సంపూర్ణంగా బలపరుస్తున్నాను. కాకపోతే కేవలం ఫ్లోర్ లీడర్సే కాకుండా, వారితోపాటు ఆయా రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులను ఒకొక్కరిని ఒక్కొక్క ప్రాంతం నుంచి అంటే రాయలసీమ నుండి ఒకరు, కోస్తా ఆంధ్ర నుండి ఒకరు, తెలంగాణా నుండి ఒకరు చొప్పున తీసుకుని విస్తృత పరిస్తే చాలా బాగుంటుంది. మరింత ప్రజాస్వామ్యంగానీ, మరింత ప్రజలకు నచ్చచెప్పడానికి
3॥ 11-30 అవకాశం ఉంటుంది. న్యాయం కూడా, సక్రమంగా జరగడానికి అవకాశం ఉంటుంది. అందరూ దానికి సంబంధించిన వాళ్లు ఒకేచోట ఉంటారు కనుక. ఆ ప్రకటనలో తెలియజెప్పినట్లుగా దీనిలో ఆసక్తి కలిగిన ఇంజనీర్లుగానీ, ఇతర నిపుణులు గానీ, టెజిస్లేటర్లుగానీ, ఇతర రాజకీయ పక్షాలవారు గానీ ఎవరయినా, ఏ ప్రాంతం వారయినా చర్చలలో పాల్గొనవచ్చు. సాక్ష్యం ఇవ్వవచ్చు, కమిటీకి సహాయం చేయవచ్చు. ఆ ప్రావిజన్ అలాగే ఉండాలి. అయితే ఇప్పుడు దీనికి కాలపరిమితి కూడా విస్తృత పరచడం. ఇప్పుడు నేను మనవి చేసిన వివిధ రాజకీయ పార్టీల మూడు ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహించే వారిని తీసుకోవడం, రెండవ వైపున దీనికి టర్మ్స్ ఆఫ్ రిఫరెన్సెస్ కూడా చాలా స్పష్టంగా ఉండాలి. అస్పష్టంగా నిర్దిష్టపెట్టడం బాగోదు. దీనితోబాటు సమస్య విశాలమయినది కనుక అదేదో 1, 2 నెలలలో హడావుడిగా పెడితే పరిష్కారం అయ్యేది కాదు. కమిటీ రిపోర్టు ఇవ్వడం కాదు కానీ ఆ పేరుతో మీరు సంవత్సరాల తరబడి కాలయాపన జరపకుండా సమీప కాలాన్ని నిర్ణయించినట్లయితే బాగుంటుందని, స్పష్టమయిన ప్రకటన చేయాలని కోరుకొంటున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్ష, గౌరవ సభ్యులు ఉదాత్తమైన సూచన చేసారు. ప్రభుత్వం కూడా పెద్ద తరహా, మధ్య తరహా నీటి పారుదల శాఖామాత్యులు వారు చేసిన దానిలో కూడా ఇది గుప్తంగా పొందుపరచబడింది ఒకసారి నేను మనవి చేస్తాను. ఈ విషయంలో ఆసక్తి గలవారు అన్ని ప్రాంతాలకు చెందిన శాసన సభ్యులు ఈ సమస్యను గురించి బాగా తెలిసిన నిపుణులు, ఈ చర్చలలో పాల్గొని, వారి అభిప్రాయాన్ని తెలియజేయవలసిందిగా ప్రభుత్వం కోరుతోంది. ప్రభుత్వం కేవలం నామమాత్రంగా ఫ్లోర్ లీడర్సు అన్నప్పటికి కూడా వారి పార్టీ పరంగానైనా, వారి ద్వారా ఈ సమస్యను చూస్తూంగా తెలిసిన నిపుణులు గానీ వారి అభిప్రాయాలు తెలుసుకోవచ్చని అన్న

దానివల్ల స్పష్టం అవుతోంది. కాబట్టి ఏ విధమయిన అభిప్రాయంగానీ, ఈ ప్రభుత్వం చేసిన దానిలో ఇంకా విస్తృతంగా పెంచాలనిగానీ, మరి మనకు అందకుండా పోతోందన్న భావంతో నిపుణులందరీ దగ్గర కూడా మనం అభిప్రాయాలు సేకరించవచ్చును. ఈ విషయంలో మరి గౌరవనీయులు రాజశేఖరరెడ్డిగారు వ్రాసినటువంటి ఉత్తరం కూడా - కొంతమందికి తెలుసు ఇక్కడ - పత్రికలలో కూడా ప్రకటించినటువంటిది - దాని విషయంలో నేను వ్రాసిన సమాధానం కూడా తమకు అందజేస్తాను. దీని విషయంలో క్లియర్‌గా నేను వ్రాసిన విషయం గౌరవ సభ్యులు గుర్తించి - ఎక్స్‌పర్ట్స్ ఆర్ వెల్‌కం ఎంతయినా సరే నిపుణులు పార్టీ పరంగా గానీ, లేకపోతే వారి వృత్తిలో విజ్ఞులు, నిపుణత్వం ఉన్న ఎంతయినాసరే ఏచ్చి వారి అమూల్య సలహాలను, అభిప్రాయాలను తెలియజేయవచ్చని సవినయంగా కూడా చెప్పడం జరిగింది. కాబట్టి దానివెద్ద ..

మిస్టర్ స్పీకర్ :— కమిటీ మెంబర్స్ విషయం.

శ్రీ ఎన్. టి. రామారావు :— కమిటీ మెంబర్స్ విషయం ఏచ్చినప్పుడు వారి పార్టీ నుంచీ వారు తెచ్చుకోవచ్చు. అభ్యంతరం ఏమీ చెప్పలేదు.

Experts are invited. They can give their reports

శ్రీ ఎం. ఓంకార్ :— అందులో ప్రావిజన్ ఉండాలికదా? ఎక్స్‌పర్ట్స్, ఆనక్తి కలిగిన వాళ్లు ఏచ్చి సాక్ష్యం ఇవ్వడంవేరు కమిటీ మెంబర్లుగా ఉండడం అన్నది ఒక ప్రత్యేకమయిన ప్రతిపత్తి కలిగినటువంటిది. ఫ్లోర్ లీడర్స్, ఆ పార్టీయొక్క ప్రతినిధులు ఈ మూడు ప్రాంతాలకు పార్టీ ఒకరిని నొప్పన తీసుకోవడం అన్నది ఆ కమిటీలో ఆ ప్రొవిజన్ కల్పించి ఇస్తున్నామని అన్నది

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్ష, నేను ఫ్లోర్ లీడర్సు అనగానే ఆ పార్టీకి సంబంధించిన వారే కనుక వారి ఇష్టం ద్వారా ఏలిపించుకోవచ్చు. దానికి ఏమీ అభ్యంతరం లేదు.

They are eligible to call their experts.

శ్రీ ఎం. ఓంకార్ :— పిలిపించుకోవడానికి, కమిటీలో నియామకం చేయడానికి అన్నదానిలో చాలా లేదా ఉంది. కమిటీలో నియామకం చేయడం అన్నది ఒక ప్రత్యేక ప్రతిపత్తి కలిగించడం.

శ్రీ ఎన్. టి. రామారావు :— ఆ విషయంలో నేను పూర్తిగా ఏకీభవించే వ్యక్తినేగానీ ప్రజాస్వామ్య విధానంలో ఎక్కువ కావాలంటే చేసుకొంటాము. ఎందుకంటే - మీరు ఒకరు చెప్పినా ఒక్కటే, లేదా మూడు ప్రాంతాలకు సంబంధించిన

వ్యక్తులు ఉన్నా ఒక్కొక్కరే కాబట్టి జాతీయ, రాజకీయ, ప్రాంతీయ పక్షాలవారు ఉంటే, మరి మూడు, మూడు తీసుకొంటే ఈ మూడు ప్రాంతాలకు సంబంధించిన వారు, మిగిలిన వారిని కూడా ఒకటి, ఒకటి ఇవ్వమనండి చాలును.

Mr. SPEAKER :— That will be considered.

శ్రీ ఎన్. టి. రామారావు :— తమరు ఆలోచించండి. అదే పాలక పక్షం ముగ్గురుని నియమించుకొంటుంది కాబట్టి ప్రాంతీయ పక్షాల వారీగా చేయమని కోరుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— ఒక్కొక్క ప్రాంతానికి ముగ్గురిని ఇవ్వమని అడగడం లేదు. ఒక్కొక్క పార్టీకి ఒక్కరినే....

శ్రీ ఎన్. టి. రామారావు :— అర్థం అయింది. ఒక్కొక్క ప్రాంతానికి ఒక్కొక్కరు.

Mr. SPEAKER :— In principle that has been decided-National. Parties will represent from each region one one, local parties one man will represent. Now there is nothing more.

శ్రీ ఎన్. టి. రామారావు :— చాలా సంతోషం. గౌరవ సభ్యులు వారు చేసిన సూచన ఆమోదయోగ్యంగా ఉంది. ప్రభుత్వానికి సంబంధించినంత వరకూ ఏమాత్రం భేదాభిప్రాయాలు లేవు.

మిస్టర్ స్పీకర్ :— ఫ్లోర్ లీడర్స్ తరువాత పార్టీకి సంబంధించినవాళ్లు.

శ్రీ ఎన్. టి. రామారావు :— ఒక్కొక్క ఫ్లోర్ లీడర్ తరువాత వారితోబాటు ఒక్కొక్క ప్రాంతానికి చెందిన ప్రతినిధులను కూడా అంగీకరించడానికి మాకేమీ ఆభ్యంతరం లేదని, నవినయంగా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం ఓంకార్ :— వివాదం చేయడం కాదుగానీ ఇక్కడ - సరే ఆల్ ఇండియా పార్టీస్, నేషనల్ పార్టీ, గుర్తింపు పొందిన పార్టీలు ఉన్నారు. సరే ఇవ్వండి. వాటి విలువను తగ్గించడం సమస్య కాదు.

MR. SPEAKER :— That we will decide.

శ్రీ ఎం ఓంకార్ :— కాదు సర్. ఇప్పుడు మీరు పైనల్‌గా తేల్చిన తరువాత తీరా అక్కడకు పోయిన తరువాత కాదంటే ఎలా?

మిస్టర్ స్పీకర్ :— నేను చెప్పడం చాలా స్పష్టంగా ఉంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అధ్యక్షా, జీ. ఓ. ఎప్పుడిస్తారు ? ఎంత కాలంలో రిపోర్టు పెట్టమని ఆదేశిస్తారు ? దానిలో ఒక టైంబౌండ్ కూడా ఉండడం ఉపయోగం.

శ్రీ ఎన్. టి. రామారావు :— నేను ఈరోజే జీ. ఓ. ఇద్దామనుకొన్నాను. సూచనలేవో వస్తాయని తెలిసిన మీదట ఆపాను. వెంటనే దాని విషయం గౌరవనీయులైన సభాధ్యక్షులు నిర్ణయం చేసి తెలియపరచిన దాని మీదట మేము జీ. ఓ వెంటనే ఇస్యూ చేస్తాము.

శ్రీ ఎన్ రాఘవరెడ్డి :— కాలపరిమితి పెడతారా ? ఎంత కాలంలో రిపోర్టు పూర్తి చేయాలన్నది పెడతారా ?

శ్రీ ఎన్. టి. రామారావు :— చెప్పమనండి. మీ అభిప్రాయానికే ఇది కూడా వదరిపెడుతున్నాను. ఎంత త్వరగా అయితే మనకు కూడా అంత మంచిదే.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— మీరేమి నిర్ణయించుకొన్నారు ? మమ్ములను చెప్పమంటే చెబుతాము.

శ్రీ ఎన్. టి. రామారావు :— మీరు చెప్పవచ్చు, దానికేమీ అభ్యంతరంలేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— మూడు మాసాలలో చేయమని అడుగుతున్నాము.

శ్రీ ఎన్. టి. రామారావు :— మేము కూడా 3 మాసాలనే అన్నాము. ఇంకా ఏమయినా కావాలంటే మీరు చెప్పండి, మేము చేస్తాము.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, పెద్ద పార్టీలకు ప్రాంతానికి ఒక్కరు చొప్పున మూడు, మూడు తీసుకొంటున్నారు. మాది చిన్న పార్టీ, ఫ్లోర్ లీడర్‌తోపాటు ఒక ప్రతినిధికి కూడా అవకాశం ఇవ్వండి. పదవుల పంపకాలు కాదు. అన్ని ప్రాంతాల సమస్యలను మీకు రిప్రజెంట్ చేయడం అవసరంకదా ? వాస్తవానికి ఇక్కడ చిన్న, పెద్ద, గుర్తింపు పొందిన, గుర్తింపు పొందని అన్నవాటికి నిమిత్తం లేకుండా అన్నిటికీ సమానంగా ఉండాలి. లేదా నేను దానికి రగాదా పడడం లేదు. ఇంకొకరి అదనంగా ఇవ్వరుండా ఉండే పద్ధతి మంచిది కాదు అని నా మనవి.

మిస్టర్ స్పీకర్ — దాని మీద పెద్ద పట్టింపు ఉండదు. మీరు ఉంటారు కదా, మీ పార్టీ తరపున ఒకరిని పంపించండి. కాంప్లికేషన్స్‌లోకి పోకండి. పండోరా బాక్స్‌ను రీ ఓపెన్ చేయకండి. అట్లానే ఉంచండి.

శ్రీ ఎం. ఓంకార్ :— నేను కాకుండా ఇంకొకరికి అవకాశం ఇస్తారా ? లేదా

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్ష, ఇది ఒక చిన్న విషయం. ఫ్లోర్ లీడర్ కాకుండా ఇంకొకరికి అవకాశం ఇస్తామని చెప్పాను.

శ్రీ ఏ. నరేంద్ర :— రాజశేఖరరెడ్డిగారు వ్రాసిన దానికి జవాబుగా ముఖ్య మంత్రిగారు వ్రాసాము అన్నారు ఏమి వ్రాసారో వారు చెబితే బాగుంటుంది. వారు చెప్పలేదు.

మిస్టర్ స్పీకర్ :— సర్క్యులేట్ చేస్తాం. మీకు ఆ కాపీ పంపిస్తాము.

శ్రీ ఎన్. టి. రామారావు :— చదవమంటే చదివే దానికి అభ్యంతరం లేదు కానీ....

మిస్టర్ స్పీకర్ :— చదవక్కరలేదులేండి. సర్క్యులేట్ చేయండి.

శ్రీ నాయని నరసింహారెడ్డి :— రాజశేఖరరెడ్డిగారు వ్రాసిన లేఖ, దానికి ముఖ్య మంత్రిగారి జవాబు రెండూ సర్క్యులేట్ చేస్తారా ?

మిస్టర్ స్పీకర్ :— ఇమీడియట్‌గా అందరికీ సర్క్యులేట్ చేస్తాము. మొత్తం ఇన్‌టోటో రిప్లయి, లెటరూ రెండూ సర్క్యులేట్ చేస్తాము.

శ్రీ ఏ. నరేంద్ర :— రాజశేఖరరెడ్డిగారు వారు వ్రాసింది పత్రికలలో ఇచ్చింది. ముఖ్యమంత్రిగారు ఏమి జవాబు ఇచ్చారో అందరికీ తెలియదు కాబట్టి వారు సభలో చదివితే అందరికీ తెలుస్తుంది.

మిస్టర్ స్పీకర్ :— చదవవలసిన అవసరం లేదు. మెంబర్లందరికీ ఇమీడియట్‌గా ఈ నిమిషంలోనే సర్క్యులేట్ చేస్తారు.

సభా సమక్షములో వుంచిన పత్రములు

Commission of Inquiry Report on the death of Sri Gudapati Ramakrishna at Veeravasaram Police Station on 28-7-87.

1 "A copy of the Report of the Commission of Inquiry to inquire in to the death of Sri Gudapati Ramakrishna in Police custody at Veeravasaram Police Station, West Godavari District on 28-7-1987 together with the memorandum of action taken thereon, as required under sub-section (4) of section 3 of the Commissions of Inquiry Act, 1952."

G. O. Ms. Nos. 425, 704, 44 to 46, 103, 117, 296, 397 & 443, F & A (Coop. IV), 21-13-8, 11-12-87, 2-2, 1-2, 1-2, 24-2, 4-4, 21-4, 1-6 & 10-6-88.

2. "Copies of the following notification with which certain amendments to rules have been made as required under sub-section (2) of section 130 of the Andhra Pradesh Cooperative Societies Act, 1964.

S. No.	G. O. No. & Date	Date of publication in the Gazette.
1.	2	3
1.	G. O. Ms. No. 425, F&A (Coopy. IV) dt. 11-8-1987	13-8-1987
2.	G. O. Ms. No. 704, F&A (Coop. IV) dt. 4-12-1987.	11-12-1987
3.	G. O. Ms. No. 44, F&A (Coop. IV) dt. 2-5-1988.	2-2-1988
4.	G. O. Ms. No. 45, F&A (Coop. IV) dt 21-1-1988	1-2-1988
5.	G. O. Ms. No. 46 F&A (Coop. IV) dt. 25-1-1988	1-2-1988
6.	G. O. Ms. No. 103, F&A (Coop. IV) dt. 22-2-1988	24-2-1988
7.	G. O. Ms. No. 147. F&A (Coop. IV) dt. 9-3-1988	4-4-1988
8.	G. O. Ms. No. 296, F&A (Coop. IV) dt. 16-4-1988	21-4-1988
9.	G. O. Ms. No. 397, F&A (Coop. IV) dt. 24-5-1988	1-6-1988
10.	G. O. Ms. No. 443, F&A (Coop. IV) dt. 7-6-1988	10-6-1988

ప్రభుత్వ బిల్లులు :

(1) 1988, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) సవరింపు బిల్లు.
(ప్రవేశ పెట్టబడినది)

(2) 1987, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆడిట్ బిల్లు.
(1987, సం.పు 44 నెం. ఎల్. ఏ. బిల్లు)
(కొనసాగింపునకై ప్రవేశ పెట్టబడినది)

ప్రభుత్వ బిల్లులు

(1) 1988, ఆంధ్ర ప్రదేశ సహకార సంఘాల (సవరణ) విరింపు బిల్లు

MINISTER FOR CORPORATION (Sri N. Yethiraja Rao) :-

Sir, I beg to move :

11-40 "That leave be granted to introduce/the Andhra Pradesh Cooperative Societies, (Amendment) Amending Bill, 1988.

MR. SPEAKER :- Motion moved.

The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Cooperative Societies (Amendment) Amending Bill, 1988."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

(2) 1987, ఆంధ్ర ప్రదేశ రాష్ట్ర ఆడిట్ బిల్లు
(1987 సం. పు 44 నెం. ఏల్. ఎ. బిల్లు)

MINISTER FOR FINANCE (Sri P. Mahendranath) :—

Sir, I beg to move :

"That leave be granted for continuance of the Andhra Pradesh State Audit Bill, 1987."

MR. SPEAKER :— Motion moved.

The question is :

"That leave be granted for continuance of the Andhra Pradesh State Audit Bill, 1987."

(Pause)

The motion was adopted and the Bill is continued.

(2) 1987, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర
ఆడిట్ బిల్లు.
(1987 సం.పు 44 నెం.
ఎల్. ఏ. బిల్లు)
(కొనసాగింపునకై ప్రవేశ
పెట్టబడినది)

1988-89 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెటు)

1988-89 సంవత్సరమునకు గ్రాంట్ల కొరకు అభ్యర్థన.

అభ్యర్థన నెం.	II	గవర్నరు, మంత్రిమండలి
అభ్యర్థన నెం.	IV	ఎన్నికలు
అభ్యర్థన నెం.	XI	సచివాలయము మరియు ఇతర వివిధ పరిపాలక సర్వీసులు
అభ్యర్థన నెం.	XXII	సమాచార, పౌర సంబంధాల శాఖ
అభ్యర్థన నెం.	I	రాష్ట్ర శాసన మండలి
అభ్యర్థన నెం.	XL VII	పర్యటన

MINISTER FOR SERVICES (Sri M. Damodar Reddy) :— Sir, on behalf of the Chief Minister, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 1,24,51,000 under Demand No. II – Governor and Council of Ministers."

"That the Government be granted a sum not exceeding Rs. 3,3821,000 under Demand No. IV – Elections."

"That the Government be granted a sum not exceeding Rs. 26,31,89,000 under Demand No. XI – Secretariate and other Miscellaneous Administrative Services."

"That the Government be granted a sum not exceeding Rs. 19,36,93,000 under Demand No. XXII – Information and Publicity."

MINISTER FOR ROADS & BUILDINGS (Sri K. Jana Reddy) :— Sri, on behalf of the Minister for Agriculture and Legislative Affairs, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 3,64,88,000 under Demand No. I – State Legislature.

(2) 1987, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆడిట్ బిల్లు. (1987 సం.పు 44 నెం. ఎల్. ఏ. బిల్లు). (కొనసాగింపునకై ప్రవేశ పెట్టబడినది)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలకపేట) :— ఇలా పేరే మంత్రిగారు మూవ్ చేయడానికి పర్మిషన్ తీసుకొన్నప్పుడు హౌస్ స్టార్ట్ కాకముందే తపురు చెబుతే మేము అడిగే అనసరం వుండదు.

MR. SPEAKER .- Hereafter, it will be done.

MINISTER FOR BACKWARD CLASSES & TOURISM (Dr. Alladi P. Rajkumar) :— Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 1,36,34.000 under Demand No. XLVII – Tourism."

MR. SPEKER :— Demands moved and all the cut motions are moved.

GOVERNOR AND COUNCIL OF MINISTERS

DEMAND No. II Rs. 1,24,51,000/-

512. Sri A. Dharma Rao :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,24,51,000/- for Governor and Council of Ministers by. Rs. 100/-

Council of Ministers failed to give clean or effective and efficient administration to the people.

513. Sri D. Sripada Rao :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1.24,51,000/- for Governor and Council of Ministers by Rs. 100/-

That the Council of Ministers failed to observe economy measures.

514. Sri N. Indrasena Reddy :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,24,51,000/- for Governor and Council of Ministers by Rs. 100/-

మహానాడు పేరిట ప్రభుత్వరంగ సంస్థలను దుర్వినియోగ పరిచినందుకు నిరసనగా

DEMAND No. IV ELECTIONS Rs. 3,38.21,000/-

516. Sri A. Dharma Rao :— Sir, I beg to move :

(2) 1987. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర)
ఆడిట్ బిల్లు.
(1987 సం పు 44 నెం.
ఎల్. ఏ. బిల్లు)
(కొనసాగింపునకై ప్రవేశ
పెట్టబడినది)

To reduce the allotment of Rs. 3,38,21,000/- for Elections by. Rs. 100/-

Government's failure to control the rigging and corrupt practices in elections, especially in the Bye-elections, of Vayalpadu.

517. Sri N. Indrasena Reddy :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 3,38,21,000/- for Elections by Rs. 100/-

హైద్రాబాదు ఎన్నికలలో జరిగిన అక్రమాలపై వేసిన కృష్ణారావు కమీషన్ రిపోర్టు సభకు సమర్పించనందుకు నిరసనగా.

SECRETARIAT AND OTHER MISCELLANEOUS ADMINISTRATIVE SERVICES

DEMAND No XI Rs. 26,31,89,000/-

518. Sri M. Baga Reddy :— I beg to move :

To reduce the allotment of Rs. 26,31,89,000/- for Secretariat and other Miscellaneous Administrative Services by. Rs. 100/-

Failure of the Government in sanctioning pension relief to retired Government employees for the last 2 years and not increasing the Gratuity on far with the Government of India.

519. Sri N. Indrasena Reddy :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 26,31,89,000/- for Secretariat and other Miscellaneoue Administrative Services by. Rs. 100/-

నాగార్జునసాగర్ కుడి కాలువ 102 నుండి 118 వరకు వెడల్పు చేసే కార్య క్రమములో 8 లక్షల రూపాయలు స్వాహా చేసినా చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 26,31,89,000/- for Secretariat and other Miscellaneous Administrative Services by. Rs. 100/-

హౌసింగు బోర్డులో 13 సంవత్సరములు అయినా ఇల్లు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 26,31,89,000/- for Secretariat and other Miscellaneous Administrative Services by. Rs. 100/-

(2) 1987, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆడిట్ బిల్లు.
(1987 సం.పు 44 నెం. ఎల్. ఏ. బిల్లు)
(కొనసాగింపునకై ప్రవేశ పెట్టబడినది)

ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఎల్. టి. సి. పై కోత విధించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 26,31,89,000/- for Secretariat and other Miscellaneous Administrative Services by. Rs. 100/-

ఐ. ఎ. ఎస్., ఐ. పి. ఎస్. అధికారులను వెంటవెంటనే ట్రాన్సఫర్స్ చేయటానికి నిరసనగా.

523. Sri A. Narendra :— Sir, I beg to move .

To reduce the allotment of Rs. 26,31,89,000/- for Secretariat and other Miscellaneous Administrative Services by. Rs. 100/-

రాష్ట్రంలో 6 పాయింట్ పోగ్రామును అమలు జరుపటంలో విఫలమైనందులకు.

524. Sri Desini Ghina Mallaiah :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 26,31,89,000/- for Secretariat and other Miseellaneous Administrative Services by. Rs. 100/-

సెక్రటేరియట్ మిస్‌లీయన్స్ చార్జీలు పెంచినందుకు నిరసనగా.

INFORMATION AND PUBLICITY

DEMAND No. XXII Rs. 19,36,93,000/-

525. Sri A. Dharma Rao :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 19,36,93,000/- for Information and Publicity by. Rs. 15,00,00,000/-

In the interest of the economy of State,

526. Sri Desini China Mallaiah :— Sir, I beg to move :

To reduce the allotment of Rs 19,36,93,000/- for Information and Publicity by. Rs. 100/-

పబ్లిసిటీ పేరుతో అనేక కోట్ల రూపాయలను దుబారాను అరికట్టలేనందులకు నిరసనగా.

DEMAND No. XLVII TOURISM Rs. 1,36,34,000/-

527. Sri A. Dharma Rao :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,36,34,000/- for Tourism Rs. 100/-

Failure to develop a Tourist Centre at Bhavanipuram Island of the River Krishna at Vijayawada.

528. Sri N. Indrasena Reddy :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,36,34,000/- for Tourism by. Rs. 100/-

షాలార్‌జంగ్ మ్యూజియంలో జరుగుతున్నటువంటి అక్రమాలను అరికట్ట లేవందులకు నిరసనగా.

529. Sri A. Narendra :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,36,34,000/- for Tourism by. Rs. 100/-

నగరములోని చార్మినార్‌ను కాపాడటానికి అవసరమైన చర్యలను తీసుకోవటం లేనందులకు.

530. Sri (Dr.) R. Ravindra Nath Reddy :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,36,34,000/- for Tourism by. Rs. 100/-

అలంపూర్ నియోజక నర్గములోని నిజాం కొండ మరియు బీచుపల్లి పర్యాటక కేంద్రముగా అభివృద్ధి చేయనందుకు నిరసనగా.

531. Sri Puthumbaka Venkatapathi :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,36,34,000/- for Tourism by. Rs. 100/-

గుంటూరు జిల్లా కొండవీటి ఖిల్లాను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1,36.34,000/- for Tourism by. Rs. 100/-

విజయవాడ సమీపంలో కృష్ణానదిలో గల భవానీ ద్వీపాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరుచుటకు శంఖుస్థాపనలు చేసి 1 1/2 సంవత్సరములు గడిచినా యింతవరకు పనులు మొదలు పెట్టనందుకు నిరసనగా.

Mr. SPEAKER :— Cut motions are moved.

సభా కార్యక్రమము

MR. SPEAKER :— This fore-noon there was a question put by Sri Ch. Vidyasagara Rao. There an impression was given and a general statement made that I.A.S. and I.P.S. Officers are behind this. I think, this is not called for. To that extent, it is deleted from the records. ఉదయం ఐ. ఏ. ఎస్. ఆఫీసర్స్ ఐ. పి. ఎస్. ఆఫీసర్స్ దీని వెనుక వున్నారని చెప్పడం జరిగింది. పేర్లు చెప్పండి గ్రూప్‌గా చెప్పడం బాగుండదని నేను అన్నాను. It reflects on the officers. అంత వరకు డిలీట్ చేయమని మెంబర్ అనుమతితో చెప్పడం జరిగింది.

1988-89వ సం.నకు గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు :
గవర్నరు, మంత్రిమండలి ఎన్నికలు, సచివాలయం మరియు ఇతర వివిధ పరిపాలక సర్వీసులు.
సమాచార, పౌర సంబంధాల శాఖ
రాష్ట్ర శాసనమండలి పర్యటన శాఖ.
(ప్రతిపాదింపబడినవి)

1988—89వ సం.నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)
1988—89వ సం.నకు గ్రాంట్ల కొరకు అభ్యర్థన పై చర్య.
అభ్యర్థన నెం. XXVIII .... మహిళాభ్యుదయం, శిశు సంక్షేమం.
అభ్యర్థన నెం. XXV .... గిరిజన సంక్షేమం,
అభ్యర్థన నెం. XXVI .... గిరిజన ఉప ప్రణాళిక
అభ్యర్థన నెం. XXIV సాంఘిక సంక్షేమం,

శ్రీమతి కె. ప్రతిభాభారతి :— అధ్యక్ష, సాంఘిక సంక్షేమశాఖ డిమాండ్ నెం, 24 తెలుగు ప్రతిలో పేజి నెం. 6 ఉపకార వేతనాలు ఐటమ్ 'సి'లో 'పర్ చుంర్'కు, బదులు 'పీర్ ఆవమ్' అని సరిదిద్దు కోవలసిందిగా గౌరవ సభ్యులకు తెలియ జేస్తున్నాను

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)

శ్రీ ఎం. బి. చౌహాన్ :— సోషల్ వెల్‌ఫేర్, ట్రైబల్ వెల్‌ఫేర్, బి. సి. వెల్‌ఫేర్ ఈ మూడిండిని కలిపి ఓకేసారి మాట్లాడమంటారా, లేక ఒకటి, ఒకటి విడిగా మాట్లాడమంటారా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— ట్రైబల్ వెల్‌ఫేర్ మినిష్టర్, ట్రైబల్ వెల్‌ఫేర్ గురించి చెబుతారు బి సి. వెల్‌ఫేర్ గురించి గౌరవ మంత్రివర్యులు జవాబు చెబుతారు. నేనా సోషల్ వెల్‌ఫేర్, వుమెన్ వెల్‌ఫేర్‌కు సంబంధించిన వాటికి రిప్లయి యిస్తాను.

శ్రీ ఎం. బి చౌహాన్ :— ఈ బడ్జెట్‌లో సోషల్ వెల్‌ఫేర్‌కు, ట్రైబల్ వెల్‌ఫేర్‌కు శిశు సంక్షేమానికి; బి. సి. వెల్‌ఫేర్‌కు కేటాయించిన కేటాయింపులు ఈ శాఖల యొక్క జనాభా ప్రాతిపదిక మీద కాని, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారంగా (15 శాతం, 6 శాతం, 30 శాతం) కానీ కేటాయించబడలేదు. ఇది అస్పృశ్యతగావున్న వారు అలాగే వుండేటట్లు ముఖ్యంగా అడవి నుంచి కట్టెలు కొట్టుకొని టౌన్‌లకు, తీసుకువెళ్ళి అమ్ముకొంటే తప్ప, బుట్టలు అల్లుకొని అమ్ముకుపోతే తప్ప, వారా పొయ్యిలో నిప్పు అంటించ లేని ఆ దౌర్భాగ్యుల గురించి కాని, 50 శాతం పైన వున్న స్త్రీ సంక్షేమశాఖకు, శిశు

1988-89వ సం.నకు గ్రాంట్ల కొరకు
అభ్యర్థనలు :
గవర్నరు, మంత్రి మండలి ఎన్నికలు.
సచివాలయం మరియు ఇతర వివిధ
పరిపాలక సర్వీసులు.
సమాచార, పౌర సంబంధాల శాఖ
రాష్ట్ర శాసన మండలి పర్యటక శాఖ.
(ప్రతిపాదింపబడినవి)

సంక్షేమ శాఖకు రానీ సరైన కేటాయింపులు పెట్టలేదు. బడ్జెట్‌లో పీటి గురించి గత సంవత్సరం, అంతకు ముందు సంవత్సరం కేటాయింపు తక్కువగా వున్నది. ఇప్పుడు రాన్త ఎక్కువగా వున్నది. ఈవాళ రెవెన్యూ ఆదాయం పెరిగిన మోతాదులో ఎక్కువ కేటాయింపు జరిగింది తప్ప ఈ శాఖల సంక్షేమానికి ఉపయోగకరంగా వుండేది ఏమీ లేదని మనవి చేయదలచాను. ఈ కేటాయింపులలో డైరెక్టర్ కార్యాలయం నుంచి మొదలు జిల్లా ఆఫీసులు, మండల్ స్థాయి ఆఫీసులదాకా ఆఫీసర్ల జీతాలు ఇందులోనే. ప్రతి స్కీములో అడ్మినిస్ట్రేటివ్ చార్జెస్ క్రింద ఆరు నుండి ఎనిమిది శాతం కత్తిరింపులు కూడా ఇందులోనే. ముఖ్యంగా ఈ ఆఫీసుల కొరకు అద్దెకు తీసుకొన్న చోట 200, 300 రూపాయలు అద్దె వుంటే ఈ శాఖల అధికారులు రెండు వేల, మూడు వేల రూపాయలు ఇస్తూ యజమానుల జేబులు నింపుతున్నారు. ఇకి హాస్టల్స్ విషయానికి వచ్చినప్పుడు ఏ మాత్రం సౌకర్యంలేని అధ్వాన్న సరిస్థితులలో వున్నవి. రాత్రిపూట విద్యార్థులు చదువుకోడానికి కరెంటు సదుపాయలేని ఏండల కిరాయిచువున్న వాటికి వేలలో కిరాయి ఈ బడ్జెట్ నుంచి ఇస్తున్నాము. ఆర్. ఎల్. ఇ. జి. పి. స్కీము క్రింద ఉమ్మడి సేద్యపు బావులు హరిజనులకు ఇవ్వడం చాలా సంతోషం కానీ నా నియోజక వర్గంలోనేగాకుండా యింకా చాలా చోట్ల ఈ ఉమ్మడి బావులు చూస్తూ వుంటే 75 శాతం బావులలో నీరు కనిపించడం లేదు. మట్టి మాత్రమే కనిపిస్తున్నది. కారణం అధికారులే. వారికి ఎచ్చిన 20 వేల రూపాయలలో దశల వారీగా ఇస్తే అవి అయిపోగానే మీ బావిలో బండవడ్డది, ఇంకా లోతుగా త్రవ్వాలి. ప్రభుత్వంవారు మీకు ఇంతే డబ్బు ఇచ్చారు. అది సగము త్రవ్వగానికే సరిపోయిందని అంటున్నారు. ఇలా చేయకుండా నీరు పడేవరకు త్రవ్వకము పనులు చేయాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. క్రొత్తగా జీవనధార స్కీము కేంద్ర ప్రభుత్వంవారు ప్రారంభించినది అయినా మన డిమాండులో కేటాయించినది 17 వేల 767 ఉమ్మడి సేద్యపు బావులని పేర్కొన్నారు. ఈ సేద్యపు బావులు మంజూరు చేయడానికి సంకల్పించామని సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంట్‌వారు చెప్పారు. సొమ్ము ఒకడిది సోకు ఒకడిదన్నట్లుగా అది కేంద్రం నుంచి వచ్చినదని మనం చెప్పుకొన్నాము. కానీ నేను మనవి చేయదలచుకొన్నది హరిజనులకు గిరిజను

లకు అసైన్‌మెంట్‌లో వచ్చిన భూమికి మాత్రం యిస్తాము, ఎవరయినా భూమి మంచిది, పోరంబోకు అయినది ఒక ఎకరమో, రెండు ఎకరాలో వుంటుంది. అలాంటి వారికి యివ్వాలని మనవి చేయదలచాను. సబ్సీడీ యాక్షప్ ప్లాన్ క్రింద గత సంవత్సరం మా జిల్లాల్లో ముఖ్యంగా నల్గొండ జిల్లాలో కొన్ని యిచ్చారు. ఈ సంవత్సరం ఇంత వరకు రిలీజ్ చేయడంలేదు. ఆపారని తెలిసింది. ఇది చాలా అన్యాయం. ఎన్. సి. కార్పొరేషన్‌లో ఈ యాక్షన్ ప్లాన్ సబ్సీడీ క్రింద మనం ఇచ్చేవన్నీ ఇచ్చి ఈ బడ్జెట్‌లో
11-50 బిల్లు పాస్ అయిన తరువాత రిలీజ్ చేయించమని కోరుతున్నాను. ట్రైబ్స్‌కు ఇవ్వ వలసిన సబ్సిడి, మార్జినల్ మని ట్రైబల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటుకు సంబంధించిన డైరెక్టరేట్ నుండి జిల్లా స్థాయి ఆఫీసు వరకూ పర్మంబెజ్ ఇస్తేగాని ఇవ్వడం లేదు, అలా కాకుండా అప్లయి చేసి, అర్హత గలవారందరకూ సబ్సిడి, మార్జినల్ మనీ ఇవ్వాలని కోరుతున్నాను.

ఇక, హౌసింగ్ స్కీముకు సంబంధించి హరిజన, గిరిజన, వెనుకబడిన వర్గాలకు పక్కా గృహ నిర్మాణం స్కీము క్రింద ఇచ్చిన 8 వేల రూపాయలకు ఇప్పుడు తిరిగి ఇస్తావా చేస్తావా అని నిర్భంధంగా వసూలు చేస్తున్నారు, మేము కోరేది ఆ 8 వేల మొత్తాన్ని పూర్తి సబ్సిడిగా ట్రీట్ చేయాలి అని, అప్పుగా ట్రీట్‌చేసి తిరిగి వసూలు చేయకూడదని కోరుతున్నాను. అర్హత గలవారు హరిజనులు, గిరిజనులు హౌస్ సైట్స్ కోసం దరఖాస్తులు పెట్టుకుంటే ఇవ్వకుండా ఆపండి అని కాన్ఫిడెన్షియల్‌గా ఉత్తరాలు వచ్చాయని వింటున్నాము. అలాకాక అర్హులైన హరిజన, గిరిజనులకు హౌస్‌సైట్స్ వెంటనే ఇవ్వాలని కోరుతున్నాను, అలాగే హరిజన, గిరిజన వెనుకబడిన వర్గాల పిల్లలకు అందరకూ హాస్టల్ సౌకర్యం కల్పించాలని కోరుతున్నాను. హాస్టల్‌లో మెస్‌చార్జీలు 20 రూపాయలు పెంచినట్లు పత్రికల్లో వచ్చింది, డిమాండులో చెప్పారు కాని వారికి ముట్టుతున్నట్లుగా లేదు, గత సంవత్సరం బియ్యం కిలో రెండున్నర రూపాయలకు కొంటే ఇప్పుడు గవర్నమెంటు సూపర్ బజార్లలోనే కొనాలని ఆదేశం ఇవ్వడంవల్ల సూపర్ బజార్లలో మూడున్నర రూపాయలు ఇచ్చి కొంటున్నారు ఇక ట్రైబ్స్‌కు పబ్లిక్ స్కూల్స్‌లో ఎడ్మిషన్స్ గురించి చెప్పాలంటే రామంతపూర్ పబ్లిక్ స్కూల్‌లో

గిరిజనులకు నాలుగు సీట్లు కేటాయించారు. బేగంపేట పబ్లిక్ స్కూల్లో 12 సీట్లు కేటాయించారు. కాని డైరెక్టరుగా 9 పేర్లనే రిఫర్ చేసి మూడు సీట్లకు ఎసరిస్ పంపలేదు. ఇద్దరు పిల్లలకు అర్హతలేదని చెప్పారు, ప్రసవంలోనే తల్లి చనిపోతే ఆర్ఫన్‌గా బ్రతికాడు. పంద్రి పురో పెళ్ళి చేసుకుని ఈ కుర్రవాడ్ని సరిగా చూడకపోతే ఆర్ఫన్‌గా పెరిగాడు. అతనికి సీటు రావాలంటే తండ్రి ఆఫీసర్ కనుక ఇవ్వకుంటా అప్లికేషన్ మూలపడేశారు. ఈ విధమైన పనులు హ్యాబిల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటులో జరుగుతున్నాయని మనవిచేస్తున్నాను. వీరికి ఒక పర్సంటు పెంచుతున్నట్లుగా 1986 ఫిబ్రవరిలో ఇచ్చిన జి. వో. ఎక్కడా అమలు జరపడం లేదు, హ్యాబిల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటుకు డైరెక్టరుగా ఎస్. పి. వి. సి. శాస్త్రిగారు వున్నారు రిసెర్చి ఆఫీసరుగా పని చేస్తున్న వి. ఎస్. వి. కె. శాస్త్రిగారిని డి. టి. డబ్లుయు. సురంగల్‌కు చేసి డెప్యూటేషన్‌పై ఉంటూన్నారు పి వో. గా వేశారు, ఇంతకంటె ఎక్కువ అర్హత గలిగిన ఆదినారాయణ అనే ఎరుకల కులానికి చెందిన అధికారిని పదిని, రాముడు అనే వారిని నల్గొండ డి. టి. డబ్లియు. వో. గా వేశారు. ఇలా అర్హత కలిగిన వారిని ప్రక్కకుపెట్టి అర్హతలేని వారికి ఆ డిపార్టుమెంటులో ప్రమోషన్స్ ఇవ్వడం బరిగింది. ఇక బోగస్ సర్టిఫికెట్స్ విషయానికి వస్తే మెదక్ జిల్లా నర్సింగి గ్రామానికి చెందిన వీరసేనారెడ్డి గత సంవత్సరం మెదికోచేసి పోస్ట్ గ్రాడ్యుయేషన్‌కు అప్లయిచేస్తే నువ్వు నాన్‌హ్యాబిల్ అని ఎలా చేయకపోతే ఈ సంవత్సరం తిరిగి అప్లయ్ చేస్తే ఈ సంవత్సరం అతను హ్యాబిల్ అని డైరెక్టరు సర్టిఫికెట్ ఇచ్చారు. అలాగే మెడికో పోస్ట్‌గ్రాడ్యుయేషన్‌కు మోహన్‌రెడ్డి అనే వ్యక్తి అప్లయిచేస్తే అతను హ్యాబిల్ అని రికమెండ్ చేసి అతని సోదరుడు రమేష్‌రెడ్డి ఐ. ఏ ఎస్ అప్లయి చేస్తే ఇతను అసలు రెడ్డి గాని కొండరెడ్డి కాదు అని తిరగొట్టారు. ఓంప్రకాష్ అనే వ్యక్తి డాక్టరు, బొంది కులానికి చెందినవాడు. అతను నిజామాబాద్ జిల్లాలో రంజాలలో డాక్టరుగా వున్నాడు. ఈ దొంగ హ్యాబిల్స్ పోస్ట్ గ్రాడ్యుయేషను మిగతా కోర్సులుచేసి జాబ్స్ చేస్తున్నారు. వారి మీద ఏ చర్య తీసుకోవడంలేదు; డైరెక్టరేట్ యీ బోగస్ హ్యాబిల్స్‌ను ఇయఅతు పెట్టుకుంటూ అసలు హ్యాబిల్స్‌ను అణగద్రొక్కుతున్నాయి. దీనికి ఆధారములు వున్నవి. సుశీల అనే అమ్మాయి కాకినాడ పట్టణానికి

1988-89వ సం.నకు గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు :

గవర్నరు, మంత్రి మండలి, ఎన్నికలు, సచివాలయం మరియు ఇతర వివిధ పరిపాలక సర్వీసులు.

సమాచార, పౌర సంబంధాల శాఖ

రాష్ట్ర శాసన మండలి పర్యటన శాఖ.

(ప్రతిపాదింపబడినవి)

సంబంధించినామె. ఈమె తండ్రి రైల్వేలో సూపరింటెండెంటుగా పని చేసేప్పుడు కొండ కాపు కాదని గెంటి వేయబడితే ఆమెకు వి. జి.,లో సీటు యిప్పించడానికి దైర్యెట్టరుగారి ఆశీర్వాదాలు వున్నవి ఈ ప్రైవిలైజ్‌కు మించిన మొత్తం లాభాలను నాన్ ప్రైవిలైజ్డ్ కొట్టివేస్తున్నారు. ఇక మహిళాభ్యుదయం, శిశు సంక్షేమశాఖ విషయం ఇవాళ మహిళలకు 30 పర్సంటు ఉద్యోగ అవకాశాలు ఆచరణలో పెట్టారా? అది ఎక్కడ అమలు జరగడం లేదని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. దానిని అమలుచేయాలని చెబుతున్నాను. వ్యవసాయ కూలీల కుటుంబాలకు చెందిన స్త్రీలకు ప్రసూతి సహాయం, పోషక ఆహార కార్యక్రమాలకు కేటాయించిన డబ్బు 447 లక్షలు, స్త్రీల జనాభాకు తగినటువంటిదిగా లేదని చెబుతున్నాను. స్త్రీలకు పోషకాహారం ఎలాంటిది ఇస్తున్నారో మొన్న హౌస్‌లో చెప్పడం జరిగింది. వేరే దేశాల గురించి చెబితే మన ఆర్థిక పరిస్థితి బాగాలేదని, కేంద్రము సరిగా కేటాయించడం లేదని చెబుతారు. సోవియట్ యూనియన్‌లో ప్రతి వుద్యోగం చేసే స్త్రీకి-ఏ పని చేసే స్త్రీకి అయినా-డెలివరికి ముందు మూడు నెలలు యింట్లో కూర్చో బెట్టి జీతాలు యిస్తారు, డెలివరి అయిన తరువాత కూడ యిస్తారు. మిమ్ములను ఆటా మూడు నెలలు యివ్వమని అనడంలేదు వ్యవసాయ కూలీల కుటుంబాలకు చెందిన స్త్రీలకు ప్రసూతి సహాయం అందిస్తామని బడ్జెటులో చెప్పారు గాబట్టి యీ మాట అంటున్నాను. కనీసం డెలివరికి ముందు రెండు నెలలు, డెలివరి అయిన తరువాత రెండు నెలలు-బాలింతరాలు పురుడు పోసుకోకముండే కొడవలి పట్టుకొని కోతకు వెళ్ళలేదు గాబట్టి ప్రసూతి సహాయం క్రింద డబ్బు రూపేణ యివ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇక వృద్ధాప్యపు పెన్షన్స్ విషయం. వ్యవసాయ కార్మికులకు అయినా కూలి చేసుకునే స్త్రీలకు అయినా, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్ యివ్వాలని మనవి చేస్తున్నాను. పోతే అన్ని మండల కేంద్రాలలో బి. సి. హాస్టల్స్ ఏర్పాటు చేయాల్సిన ప్రభుత్వం విడ్డ యించిందని బి. సి. వెల్ఫేరు మంత్రిగారు చెప్పారు. దాపకీ సంతోషిస్తున్నాను. అయితే యింతవరకు 804 మండల కేంద్రాలలో మాత్రమే హాస్టల్స్ వున్నాయని వారే డిమాండులో ఒప్పుకున్నారు. అంటే యింకా 301 మండల కేంద్రాలలో హాస్టల్స్ లేవు. నియోజక వర్గములో వాళ్ళగు మండల కేంద్రాలలో హాస్టల్స్ లేవు. కరువు ప్రాంతాలలో ఆకలితో

అలమటించిపోతున్న పిల్లల కొరకు హాస్టల్స్ ఏర్పాటు చేయాలని బి. సి. వెల్ఫేరు మంత్రి అయిన అల్లాడి గారిని కోరుతున్నాను. వారు కరుణించి అర్హత కలిగిన ప్రతి బి. సి. విద్యార్థికి హాస్టల్‌లో సీటు ఇప్పించాలని, వచ్చే బడెటు సమావేశములో అన్ని మండల కేంద్రాలలో 1105 బి. సి. హాస్టల్స్ ఏర్పాటు చేసినట్లుగా చెప్పుకునే పరిస్థితిలో వుండాలని కోరుతున్నాను. అదే మాదిరి, ఎస్ సి, వెల్ఫేరు మంత్రిగారికి ట్రైబల్ వెల్ఫేరు మంత్రిగారికి మనవి చేసేది ఏమంటే-జిల్లా కేంద్రాలలోవున్న విషయాలు నాకు తెలుసు. 200, 300 రూపాయల కిరాయ యింటిని మూడు వేల రూపాయల వరకు జిల్లా అధికారులు అందరు కుమ్మక్కయి క్లేయిం చేయడం జరుగుతోంది. పి. డబ్ల్యుడి. అధికారులకు కండ్లు వున్నవా లేవా? అక్కడ ఏ వసతులు లేవు. మరొక ముఖ్య విషయము చాలా ట్రయిబల్ ఏజన్సీ ఎరియాస్‌లో, ఐ టి డి ఎ. ఏరియాస్‌లో గిరిజనులు, గిరిజనేతరులకు పధ్య తగాదా పెట్టించే సమస్య యీనాడు వుంది. ఈ విషయం అన్ని పక్షాల వారికి తెలుసు. కాని ముందుగా చెప్పుకుంటే ఏమి అవుతుందోనని పత్రికలకు ఎక్కడం జరగడం లేదు. ఐ టి డి ఎ. ఎరియాలో, షెడ్యూల్డ్ ఏరియాలో వున్న భూములు అని ట్రైబల్స్ వి అని 1070 చెబుతుంది. కాని 1070 పుట్టక ముందు, స్వాతంత్ర్యం రాక ముందు, నైజాం నవాబువద్ద పేరుతోసహా చెబుతున్నాను. తుంగతుర్తి వెంకటకృష్ణశాస్త్రి అనే ఆయన ఐ టి డి ఎ. ఏరియాలో, 34 వేల ఎకరాల భూమిని తీసుకున్నాడు. అది బంగారంలాంటి భూమి. ఆయన 34 వేల ఎకరాలకు పట్టేదారు. ఆయనకు ఎన్ని పూర్లు వున్నాయంటే- లక్ష్మవరం, రంగాపూర్, గోవిందరావుపేట అని యిట్లా మొత్తం 12 వున్నాయి. ఇవి అన్నీ నర్సంపేట తాలూకా, వరంగల్ జిల్లాలో వున్నవి. పొనుగోడు గ్రామములో మూడు వేల ఎకరాలకు పట్టేదారు - ఈయన ఏమి చేశాడంటే యీ 1070 రాబోతుంది అనడానికి ముందే, మొత్తం నాన్ ట్రైబల్స్‌కు-నల్లిగొండ-వరంగల్ కృష్ణా, గుంటూరు యిట్లా అన్ని జిల్లాల నుండి వచ్చినవారికి అక్కడ అమ్మివేశాడు. ఇప్పుడు నాన్ ట్రయిబల్స్ మా ట్రయిబల్స్ దగ్గర కొని వున్న భూమి వుంటే గోళ్లపాడగొట్ట అందులో నుండి ఫెక్టేట్ చేయించండి, నేను అభ్యంతరం చెప్పను. మా పార్టీ అభ్యంతరం చెప్పదు, కాని 1017 రాకముందు ఒక నాన్ ట్రయిబల్స్ దగ్గర ఆ భూమిని

తీసుకున్న నాన్ ట్రయిబల్‌ను యిబ్బంది పెడితే ఎట్లా? ఇవాళ వాడి చిట్ట పెండ్లి చేసుకోవాలంటే ఏ ఒక్క ఎకరం అమ్మాలన్నా ప్రభుత్వానికి అమ్మాలి లేకపోతే ట్రయిబల్‌కు అమ్మమంటారు. మార్కెట్ రేటు ఇవ్వరు. ప్రభుత్వం అయినా యిస్తే హర్షించే వాడిని. ట్రయిబల్ ఎడ్వయిటరీ కౌన్సిల్ మీటింగుకు అయిదు సార్లు పెడితే గౌరవ శాసన సభ్యులకు టి.ఎ, డి. ఎ, యిచ్చే గతిలేదు. ఇక నాన్ ట్రయిబల్స్ మాసులను ప్రభుత్వం కొనగలిగే శక్తి వుందా? ప్రభుత్వం మార్కెట్ రేటు యివ్వదు. పరోకరికి అమ్మకోనివ్వదు. 1070 కంటే ముందు వచ్చిన వారిని అమ్మకోనివ్వనందున క్రైబల్స్‌కు నాన్ ట్రయిబల్స్‌కు మనస్పర్థలు వచ్చి రాబోయే కాలములో తీవ్ర పరిస్థితి ఏర్పడే ప్రమాదం వుంది. అందుకని ఐ.టి.డి.ఎ. ఏరియాలోని యీ సమస్య గురించి డైరక్టరేట్, సెక్రటరీ, మంత్రిగారు తీవ్రముగా ఆలోచించి పరిష్కార మార్గము చూడ కుంటే రాబోయే కాలములో పంజాబులాగా ఏజన్సీ ఏరియా అంతా రక్తపారం అవుతుం దని తెలియజేస్తున్నాను. ఆ పరిణామానికి దారి తీయకుండా వెంటనే యీ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను.

మా 12-15 చివరగా 2, 3 విషయాలు మంత్రిగారి దృష్టికి తీసుకొని పోస్తున్నాను. ఖమ్మం జిల్లాలో గూండాల అనే గ్రామంలో ఐ. టి. డి. ఎ. వారు ఆశ్రమ స్కూలు భవనానికి 3 లక్షల 50 వేల రూపాయలు ఇచ్చారు. దానిని ఎవరు కాంట్రాక్టు చేసారంటే మన డిపార్టుమెంటు డెప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు శ్రీ అనంతరెడ్డి, మరొకరు శ్రీ భాస్కర రావు - వీరిద్దరు కట్టించారు. ఆ 3 లక్షల 50 వేలు మట్టిలో పోయాయి. బిల్డింగు దిగిపోయింది, భూమికి సమానంగా అయిపోయింది. ఇసుక కలిపి కట్టారో లేక మట్టి కలిపి కట్టారో తెలియదు. ఈ డబ్బు అక్కడివారే పంచుకున్నారో లేక డైరెక్టరేట్ పరకు పంచుతున్నారో తెలియదు. మంత్రిగారు దీనిని పరిశీలించాలి. ఈ బిల్డింగును శంకుస్థాపన చేసిన కాంట్రాక్టు చేసిన అధికారులతో, ఎగ్జిక్యూషను చేసిన అధికారులతో తిరిగి కట్టించాలని దీమాండు చేస్తున్నాను. మీరు ట్రయిబల్ వెల్ఫేరు దీపార్టుమెంటు నోటులో [illegible]. మేము రాబోయే కాలంలో అందరికీ విద్యుత్ శక్తి కనెక్షన్లు ఇస్తామని

చెప్పారు. సంఖ్య చెప్పారు. ఈవేళ అడవిలో, గుట్టలలో ఉండే గిరిజనుడు 41 సంవత్సరాల స్వాతంత్ర్య భారతావనిలో విద్యుచ్ఛక్తి చూడలేదు. ఇక చూస్తాడో, చూడడో అని చెబుతున్నాను. ఎందుకంటే మీరు చేసిన కేటాయింపులు చాలా తక్కువగా ఉన్నాయి. ప్లెయిన్ ఏరియాలో ఒక గ్రామ పంచాయతీ క్రింద అనేక తండాలు ఉంటాయి. అక్కడ కొంతమంది పార్టిసిపేటరీ చూపిస్తున్నారు. ప్లెయిన్ ఏరియాలో లంబాడాలు ఉన్నారు కాని ఒరిజినల్ ట్రయిబల్సు లేరని అన్నారు. ఎవరు ఒరిజినలో, ఎవరు ప్లెయినో, ఎవరు ఎప్పటినుంచి ట్రయిబల్సులో ఉన్నారో జి. ఓ. లతో సహా ఆధారాలు నా దగ్గర ఉన్నాయి. దీనికి సంబంధించి నేను 304 నోటీసు ఒకటి ఇచ్చాను. గౌరవనీయులైన స్పీకరుగారు దానిని అనుమతించారు. అది వచ్చినప్పుడు డాక్యుమెంట్సుతో సహా సభముందు ఉంచుతాను. బోగస్ ట్రయిబల్స్ గురించి ఏమి చేస్తారో మంత్రిగారు చెప్పారు. జి.ఏ.డి.లో క్వార్టర్సు గురించి, ట్రాన్సిట్ కాంప్లెక్స్ స్కీము గురించి, ఎస్. సి. ప్లానుస్ కార్పొరేషను గురించి, హాస్టల్సు కిచెన్ భవనాల గురించి నేను మనవిచేశాను. వాటి గురించి మీరు తక్షణమే చర్యలు తీసుకోవాలి. తీసుకోకపోతే గిరిజనులు, గిరిజనులు, ఎన్నుకబడిన ప్రాంతాలవారు అమాయకులు కాబట్టి, ఓటు బ్యాంకు కనుక, నిరక్షరాస్యులలో మొదటివారు కనుక వారి ద్వారా ప్రభుత్వం లాభం పొందుదామనే ఆలోచన చేసిందని నేను అనుకోవలసి వస్తుంది. వీటన్నింటినీ తక్షణమే ఇంప్లిమెంటు చేయించాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులవారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ నెలవు తీసుకొంటున్నాను.

గిరిజన సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ జి. రామారావు) :— అధ్యక్ష, చిన్న సవరణ. గిరిజన దివాండు - డివాండు నెంబరు 25లో ఒకటవ పేపరులో రు. 72 12 కోట్లు అని పడింది. దానిని రు. 72 కోట్ల 5 లక్షలు అని సవరించ. గిరిజన ఉప ప్రణాళిక - డివాండు నెంబరు 26లో ఒకటవ పేపరులో రు. 54.417 కోట్లు అనిపడింది. దానిని 14 కోట్ల 78 లక్షలు అని సవరించబడింది. దానిని గౌరవ సభ్యులు గమనించాలని తెలియ జేస్తున్నాను.

1988-89వ సం.నకు గ్రాంట్లు కొరకు అభ్యర్థనలు :

గుంటూరు, ఖమ్మం జిల్లాలు. సచివాలయం మరియు ఇతర వివిధ పరిపాలన సర్వీసులు.

సమాచార, పౌర సంబంధాల శాఖ రాష్ట్ర శాసనసభ్యుల పర్యటన శాఖ. (ప్రతిపాదించబడినవి)

శ్రీ ఎ. హనుమంతు (పాలేరు) :— అప్పుడే, ఈ సాంఘిక సంక్షేమం కోసం కేటాయించిన కేటాయింపులు పెరిగిన ధరలకు అనుగుణంగా లేవని మా అభిప్రాయం. ఎస్.సి. ఎస్.టి లకు కేటాయించిన కేటాయింపులు పెరిగిన ధరలకు అనుగుణంగా లేవని మా అభిప్రాయం. గతసంవత్సరంకన్నా ఈ రు. 32 కోట్లు ఎక్కువ కేటాయించడం జరిగింది. హాస్టల్స్ పరిస్థితి తప్పకు తెలియజేస్తాను. ప్రాథమిక స్కూల్స్‌లో ఉన్న విద్యార్థులకు గతంలో ప్రభుత్వం మెడికేషన్స్ పెట్టేవారు. ఇప్పుడు అది బంద్ చేసి దుస్తులు, పాఠ్యపుస్తకాలు ఇస్తున్నారు. ఇచ్చిన దుస్తులు 10, 15 రోజులు కూడా ఉండడం లేదు, ఊరికే చిరిగిపోతున్నాయి. ప్రభుత్వానికి రెండోసారి ఖర్చు అవుతున్నది. వీరి విద్యార్థులకు ఉండడం లేదు. అందుచేత వారికి పాటిబండ్లు ఆర్థిక సహాయం చేస్తే బాగుంటుందని మా అభిప్రాయం. దీనిక్రింద నెలకు 30 రూపాయలు చొప్పున అందరి వారికి ఏర్పాటు చేయ్యాలని కోరుతున్నాను. హాస్టల్స్‌లో చదివే విద్యార్థులకు గతంలో మెస్‌ఛార్జి క్రింద 100 రూపాయలు ఇచ్చేవారు. ఇతరులకు 130, 150 రూపాయలు ఇచ్చేవారు. అటువంటివారికి ఇప్పుడు 20 రూపాయలు మెస్‌ఛార్జి క్రింద పెంచారు. అది పెంచిన ధరలకు అనుగుణంగా లేదు. అది చాలదు. రూపాయికి 20 పైసలు చొప్పున పెంచారు. అది 50 పైసలకు పెంచాలని మనవిచేస్తున్నాను. గతంలో హాస్టల్సుకు సివిల్ సప్లయిస్ కార్పొరేషనునుంచి బియ్యం కిలో రు. 2.60 పైసలు చొప్పున సరఫరా చేసేవారు. ఇప్పుడు అది బంద్ చేసారు ఇప్పుడు వారు బైటి మార్కెట్లో కిలో 4 రూపాయలు, 5 రూపాయలు పెట్టి కొనవలసిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు పెంచిన 20 రూపాయలు కూడా వారికి సరిపోవడం లేదు. అందువల్ల వారికి ఒక పూట తప్ప రెండవ పూట అన్నం పెట్టలేము అని అంటున్నారు. అందువల్ల వారికి సివిల్ సప్లయిస్ కార్పొరేషను నుంచి 2.60 పైసలు చొప్పున సప్లయి చేయాలని కోరుతున్నాను. వారికి జీతం ఖర్చుల క్రింద 2 రూపాయలు పెంచారు. ఈనాడు కొబ్బరినూనె ధర, సబ్బుల ధరలు - ఇటువంటివన్నీ పెరిగాయి. అంటే నూటికి నూరు శాతం పెరిగాయి. అందువల్ల ఆ రెండు రూపాయలు ఏమీ సరిపోవు. అందువల్ల దానిని రూపాయికి రూపాయి పెంచాలని మనవి చేస్తున్నాను. వారి

కలను రూపాయిన 20 పైసలకు 15 రూపాయలు చొప్పున పెంచితే సరిపోతుంది. నెలకు రెండు, మూడు రోజులు అయినా తలకు నూనె రాసుకోగలుగుతారు. వారి పరిస్థితి చాలా నిక్కృష్టంగా ఉంది. అందుకని ఆ రకంగా పెంచాలని మనవిచేస్తున్నాను. హాస్టల్సుకు స్వంత భవనాలు లేక లద్దె భవనాలు తీసుకొంటున్నారు. అధికారులు, లద్దెకు ఇచ్చే వారు కుమ్మక్కయి అద్దె రేట్లు పెంచుతున్నారు. వెయ్యి రూపాయలకు తీసుకోవలసిన భవనానికి రెండు వేలు, మూడు వేలు తీసుకొంటున్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో ఎంతో దేవుడంలో ఆ విధంగా చేసారు. ఒక భవనం వెయ్యి రూపాయలకు ఇస్తామని అంటే తీసుకోకుండా మరొక భవనం 2,700 రూపాయలకు తీసుకున్నారు. వెయ్యి రూపాయలకు రవ భవనం ఇస్తానని శ్రీ టి. సూర్యనారాయణ రాసుగారు అన్నారు. మంత్రిగారు చెప్పినా వినకుండా మరొక భవనం 2,700 రూపాయలకు తీసుకున్నారు. అటువంటి సందర్భాలు చాలా ఉన్నాయి. మన రాష్ట్రంలో అవినీతం చాలా దుర్వినియోగం అవుతున్నది. అందుకని హాస్టల్సుకు స్వంత భవనాలు ఏర్పాటు చేసుకోవలసిన అగత్యం ఎంతైనా ఉందని మనవిచేస్తున్నారు. అందుకని కీరాను ఏ నాటి వీరునే సందర్భంలో ఒక కమిటీని ఏర్పాటుచేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. వృద్ధాప్యపు పెన్షను విషయంలో చాలా అసంతృప్తులు జరుగుతున్నాయి. వృద్ధాప్యపు పెన్షను అర్హులైన వృద్ధులకు పెన్షన్లు యిస్తున్నారు గ్రామంలో ఒకరికో యిద్దరికో యిస్తున్నారు. దీనికి యితరులో పైరవీకారులు చేసి పెట్టినటువంటి కేసులకే వృద్ధాప్యపు పెన్షన్లు యిస్తున్నారు. వృద్ధాప్యపు పెన్షన్లు యివ్వడంలో ప్రజా ప్రతినిధులు నివేదిక చేసిన వారికి గాని, లేక కమిటీలలో మెంబర్సుగా ఉండి చెప్పిన వారికి గాని యివ్వడం లేదు. వృద్ధాప్యపు పెన్షను పొందే వారి గురించి ఆలోచించినట్లు యితే అర్హులైన వారు వృద్ధాప్యపు పెన్షన్లు పొందడం లేదు. పైరవీకారులతో పైరవీ చేయించుకున్నవారు వృద్ధాప్యపు పెన్షను పొందుతున్నారు. మీరు నెలకు 30 రూపాయలు యిస్తున్నారు. అట్లా కాకుండా నెలకు కూడా యివ్వడం లేదు ఏ ఆరు నెలలకో, ఏడు నెలలకో యిస్తున్నారు. అటువంటప్పుడు కొంతమంది చనిపోయినట్లుగా ప్రకటించడం, నిజంగా ఆ వ్యక్తి బ్రతికి ఉండి నేనే ఆ వ్యక్తిని అని చెప్పినా, నీవు బ్రతికే

ఉన్నట్లుగా యం ఆర్ ఓ దగ్గర నుంచి గాని, విలేజ్ అసిస్టెంటు దగ్గర నుంచి గాని సర్టిఫికెట్స్ తెమ్మంటారు. యిటువంటివి ఉదహరణకు పేర్లు చెప్పాలంటే మీరు యిచ్చి నటువంటి సమయం సరిపోదు. మీరు యిప్పుడు యిస్తున్న నెలకు 30 రూపాయలు బదులు 60 రూపాయలు యివ్వండి. 30 రూపాయల నుంచి 60 రూపాయలకు పెంచండి, ఈనాడు పెరిగిన ధరలకు అనుగుణంగా ఈ మొత్తమును పెంచవలసి ఉంటుంది. మీరు ప్రజాప్రతినిధులు సపోర్టు చేసినటువంటి కేసులకే వృద్ధాప్యపు పెన్షన్లు శాంక్షను చేయండి. ఆ విధముగా అర్హులైన పేద ఒర్గాల వారికి, హరిజనులకు పెనుకబడిన వారికి వృద్ధాప్యపు పెన్షన్లు అందేటట్లు చూడండి. యిదివరలో మీరు యిస్తున్నటువంటి ఈ వృద్ధాప్యపు పెన్షన్లు పొందేవారికో చాలామంది అనర్హులున్నారు, కాబట్టి దీనిని మరల రీసర్వే చేయించి ప్రజాప్రతినిధులు జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో సపోర్ట చేసిన వారికి పెన్షన్లు ముట్టేటట్లు చూడాలని, అదే విధంగా మీరు గ్రామానికి ఏ ఒక్కరికో, ఇద్దరికో యిస్తున్నారు. యిది కాకిరెట్ట లాగ ఉంది ఎటూ పరిపోదు. కాబట్టి గ్రామంలో ఉన్నటువంటి వ్యవసాయకూలీలు పేద్దులైనటువంటి వారికి మీరు పెన్షను చేయాలి. వితంతువులకు నెలకు 50 రూపాయలు అని ప్రకటించారు, కాని ఎక్కడా నెలా నెలా వారికి చేయడం లేదు. కాబట్టి మీరు ప్రకటించిన ప్రకారంగా నెలా నెలా వృద్ధులకు, వితంతువులకు, వ్యవసాయ కూలీలకు పెన్షన్లు నెలా నెలా ముట్టేటట్లు చూడాలని ప్రజాప్రతినిధులు సపోర్టు చేసినటువంటి కేసులకు వృద్ధాప్యపు పెన్షన్లు చెల్లించేటట్లు చూడాలని నేను మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. హరిజన వాడలలో హరిజనుల గురించి మీరు కాలనీల నిర్మాణం చేపట్టారు. కాని మీరు అన్ని గ్రామాలలో యిండ్ల స్థలాలు సమానంగా యివ్వడం లేదు. 6000 రూపాయల్లో 7000 రూపాయల్లో యిండ్ల నిర్మాణము చేసి కాలనీలు ఏర్పాటు చేస్తున్నారు. అందుకు వంశోషం. కానీ మీరు కొంతమందికే యిండ్లు కట్టి యిస్తున్నారు. ఉన్న వారందరికి యిండ్లు కట్టి యివ్వడంలేదు. మీరు గ్రామానికి హరిజనులకు ఏ 25, 30 హరిజన కుటుంబాలకు యిండ్లు నిర్మించి యిస్తే తతిమా హరిజనులకు వీరికి వైషమ్యాలు ఏర్పడ్డవి. చాలా గందరగోళాలు జరుగుతున్నవి. కాబట్టి హౌసింగు నిమిత్తం ఎక్కువ

1988-89వ సం.నకు గ్రాంట్ల కొరకు
అభ్యర్థనలు :
గవర్నరు, మంత్రి మండలి ఎన్నికలు.
సచివాలయం మరియు ఇతర వివిధ
పరిపాలక సర్వీసులు.
సహకార, పౌర సంబంధాల శాఖ
రాష్ట్ర శాసన మండలి వ్యవహార శాఖ.
(ప్రతిపాదింపబడినవి)

సొమ్ము కేటాయించాలని మంత్రిగారిని కోరుతున్నాను. కొంతమంది ఆ ఊరిలో ఉన్న హరిజనులు పెద్ద పెద్ద వర్షాలు వచ్చినప్పుడు ఆ గుడిసెలలో వీరు ఉండలేక వీరి యిండ్లలోకి వచ్చి మీరేకాదు, మేముకూడా యిందులో ఉండవచ్చు అనే భావము రావడం. ఆ విధంగా పెద్ద పెద్ద గందరగోళాలు జరగడం జరుగుతున్నాయి. ప్రతి నియోజకవర్గానికి 1000 యిండ్ల నిర్మాణము చేపట్టాలని నిర్ణయము తీసుకోవాలి. యిండ్ల స్థలాల విషయం గురించి ఆలోచిస్తే అందరికి యిండ్ల స్థలాలు యివ్వలేక పోతున్నాము. కాబట్టి అందరికి యిండ్ల స్థలాలు యివ్వాలని కోరుతున్నాను. ప్రతి కుటుంబానికి 8000 రూపాయలు ఖర్చుతో యిండ్లు నిర్మించి యిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. నలుగురు ఉన్న చోట యిద్దరికో ఒకరికో యిస్తున్నారు. యిండ్ల స్థలాలు గురించి మీరు 3 కోట్ల రూపాయలు కేటాయించారు. అది చాలదు. యిదివరలో బకాయిలు చెల్లించవలసి ఉంది కాబట్టి మూడు కోట్ల రూపాయలు కాకుండా 5 కోట్ల రూపాయలు కేటాయించాలి అని మనవి చేస్తున్నాను. యిండ్ల స్థలాల పంపిణీ విషయంలో కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాలలో మీరు యిండ్ల స్థలాలు యిస్తూఉంటే అసలు ఉండడానికి వీలు లేకుండా లేవు ఏర్పడుతున్నది ఆ స్థలాలను మెరక చేసుకోవలసిన అవసరం ఉంది. వారు మెరక చేసుకునే లా చాలా కష్టించారు. అందుగురించి చాలా అవసరంగా సొమ్ము అంచ చేయాలి. మీరు యిస్తున్న కూలీ పలస రెండు రూపాయలకి ఏమ్యాం పనికిం పదను, జనతా మీల్, ధోవతులు చదను కొంచం హరిజనులకు దగ్గరగానిలిచి ఉంటున్నది. బియ్యము మాత్రం అన్ని చోట్లా దొరకదం లేదు ప్రొత్సాహకార్డులు యిచ్చిన వారికి బియ్యము దొరకదం లేదు వారికి మాత్ర రెండు రూపాయలు కిలో బియ్యము సప్లై చేయాలి హరిజనులు పొలాలలో పనులు చేసుకునేటప్పుడు కొన్ని ఆటంకాలు వారికి వస్తూ ఉంటాయి రెండేళ్ల నుంచి మీరు యిస్తూ ఉన్నారు కాని, పురోగమనం జరుగుతున్నది, అట్లాగే వెట్టి ఎత్తివేసినప్పుడు ప్రమాదాలొస్తూ పని పోవడం జరుగుతున్నది వారికి రాబడి విషయంలో ఏమీ సహాయసహకారం యివ్వడం లేదు. వారికి వైద్యము లేదు వారు పనిచేస్తున్న రైతు దగ్గరకు పోయి ఏమైనా డబ్బు అడిగితే ఒక పందో, రెండు పందలో రూపాయలు యిస్తాడు తప్ప అతనివి పోషించడు.

1988-89వ సంవత్సరపు బ్రాహ్మణ వారకు ఆప్యాయర్డసిమ

గౌర్నమెంటు, ముఖ్యమంత్రులు, మన్నికయి. సచివాలయము మరియు ఇతర వివిధ విభాగాలకు సంబంధించిన ... ... సమాధానములు, పూర్తి సంబంధించిన ... ...

వ్యయ పట్టిక (బడ్జెట్)
1988-89వ సం.నకు గ్రాంట్ల కొరకు
అవ్వర్ధనలు :
గౌరవ్నీయ, మంత్రిమండలి ఎన్నిక.
సచివాలయం మరియు ఇతర వివిధ
ప్రజాపాలక సర్వీసులు.
సమాచార, పౌర సంబంధాల శాఖ
శాసన మండలి చర్యలు శాఖ.
(ప్రతిపాదింపబడినవి)

ఇచ్చారు. వాళ్ళకు ఉద్యోగాలు ఇచ్చినట్లుగా లేదు. ప్రభుత్వ వాహనాల్లో తిరిగితే డబ్బులు ఇవ్వాలని అంటున్నారు. ఏర్పాటు చేస్తున్నారు కూడా. ఏకలాంగులకు పాసులు ఇస్తే బాగుంటుంది.

పెన్షన్ అందరికీ అందుబాటులోకి రావడం లేదు. ఏకలాంగులకు సర్వే అధికారులు గాని, ప్రజా ప్రతినిధులు గాని వారు న్యాయం చేసినా పెన్షన్ రావడంలేదు. వికలాంగులు అందరికీ పెన్షన్ ఇచ్చేలా చేయాలని కోరుతున్నాను.

గిరిజనులు దూరంగా వెనుకబడిన ప్రాంతాలలో వుంటున్నారు. వాళ్లు అడవులనే నమ్ముకొని బ్రతికేవారు. అడవి సంపదను తీసుకొని వచ్చి, దాన్ని అమ్మి, జీవనం గడుపుతున్నారు. వాళ్లు ఆమ్మే వస్తువు ఐ.టి.డి.ఎ, వారు కొనాలంటే, గ్యారంటీ లేని విధంగా కారణాలు చూసి, మామిడి ఆకులుగాని, బీడీ ఆకులుగాని, చింతపండుగాని మరేది అయినా గాని, వాళ్లు అమాయకులు కాబట్టి, తూకం సరిగ్గా వేయక, సరియైన ధర ఇవ్వక, వాళ్లను నష్టపరుస్తున్నారు. వాళ్లు అమాయకులు. వారి భాష వీరికి తెలియదు, వీరి భాష వాళ్లకు తెలియదు. సక్రమంగా ధరలు చెల్లించేటట్లు, సక్రమం తూకాలు చేసేటట్లు చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది.

గిరిజనులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడంలేదు. మా మెట్ట ప్రాంతాలలో లంబాడీలున్నారు. వాళ్లు వాళ్ల పిల్లలతో ఇరుగ్గా వుండే ఇండ్లలో వికృష్టంగా కాలం గడుపుతున్నారు. ఇండ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇండ్ల స్థలాలు ఇస్తే ఫారెస్టోళ్లు వచ్చి, వాళ్లకు ఇండ్ల స్థలాలు ఇవ్వడానికి వీలులేదని ఒక ఆంక్ష పెట్టారు. వాండ్లకు ఇండ్ల స్థలాలు ఇచ్చి, కాలనీలు కట్టించారు. చాలా మంది గిరిజన లంబాడీలకు ఇండ్లు రాకపోవడం వాళ్ళు నికృష్ట జీవనం గడుపుతున్నారు. వాళ్లందరికీ ఇండ్ల స్థలాలు ఇప్పించే ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను.

హరిజనులకు ఒక్కొక్క బావికి 60 వేలు, 70 వేలు, 50 వేలు, పెట్టిన పూర్తి కావడంలేదు. మీకు డబ్బు ప్రభుత్వము పుణ్యానికి ఇస్తున్నది. ఇందులో మాకూ భాగముందని ఆఫీసర్లు అంటున్నారు. బావులకు ఖర్చుపెట్టిన వాటికి సరియైన బిల్లులు

లేవు. ఆఫీసర్లు కూడా డబ్బులు తింటున్నారు. దానివల్ల బావులు పూర్తికాపడం లేదు. బావులు పూర్తికాక, హరిజనులు అష్టకష్టాలు పడుతున్నారు. బావులకు లోను రాకుండా ఆంక్షలు పెడుతున్నారు. 5-14 ఎకరాలకు ఇంజన్స్ పెట్టి పంటలు పండించాలంటే విద్యుచ్ఛక్తి సరిగ్గా సప్లయి చేయడంలేదు. 10-20 ఎకరాలున్న వాళ్లకు కూడా విద్యుచ్ఛక్తి యివ్వడంలేదు. వెంటనే బావులకు విద్యుచ్ఛక్తి ఇచ్చే ఏర్పాట్లు చేయాలని మనవి చేస్తున్నాను. అప్పుడుగాని వాళ్లకు పంటలు పండించుకునే దానికి ఆస్కారం ఏర్పడదు.

నిరుద్యోగము విషయం చూస్తే, ఎంతో కష్టపడి హరిజనులు 5-7వ తరగతికి వస్తే, జీవనం గడవక, పనిలోకి వెళ్లలేక, హాస్టల్లో పెడితే, ఎక్కువ భాగం వాళ్లకు అవకాశం ఇస్తే, అక్కడ 10వ తరగతి, 7వ తరగతి చదివి చాలామంది వుద్యోగము లేక వూరకున్నారు. ఉద్యోగాలకు దరఖాస్తులు పెట్టుకుంటే, అర్హత లేదని ఏదో ఒక పాకు చెప్పి వాపసు పంపుతున్నారు. మునిసిపాలిటీల్లో గాని, మంకొక డిపార్టుమెంట్సులో గాని ఇలాగే జరుగుచున్నది. డబ్బుల దుర్వినియోగం ఎక్కువగా జరుగుచున్నది. మునిసిపాలిటీలలో చూస్తే, వారికి వున్న బంధుపులను ఎక్కడ ఎక్కడ నుంచో తీసుకొని వచ్చి, ఉద్యోగాలు ఇప్పిస్తున్నారు, అర్హుడ ఐన హరిజనునికి ఉద్యోగము దొరకటం లేదు. కోర్టు లెంట తిరుగుతున్నారు. హరిజనులకు ఉద్యోగావకాశాలు కల్పించి వారిని ఆదుకోవాలని కోరుతున్నాను.

బి. సి. విద్యార్థులున్నారు. గతములో వారికి స్టయిఫండు, స్కాలర్‌షిప్పులు ఇచ్చేది ప్రభుత్వం. పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ చదివిన వారికి స్టయిఫండు బంద్ చేశారు. వారి ఆర్థికపరిస్థితి పేదవారు, హరిజన, గిరిజన, వెనుకబడిన వి. సి. లున్నారు. కాబట్టి స్టయిఫండు బంద్ చేయకుండా స్కాలర్‌షిప్పులను, స్టయిఫండ్స్‌ను పునఃప్రారంభించాలని కోరుతున్నాను.

(శ్రీ కె. ఎర్నన్నాయుడు అధ్యక్ష స్థానములో వున్నారు.)

అటువంటి వాళ్ళు ఈ స్టేషన్ పరిధిలో చాలా మంది చదివేవారు వారు చదవలేక స్కూలుకు పోకుండా బందు అయి ఉన్నారు. అందుకని వారందరికీ కూడా స్కాలర్ షిప్పులు ఇవ్వడం మంచిదని మనవి చేస్తున్నాను.

హరిజన వాడలు పరిశుభ్రముగా ఉండాలి అంటే వారికి కాలనీలు కట్టిన చోటగాని ఇతరచోట్లగాని రోడ్డులు సక్రమంగా ఉండాలి. వాళ్ళకు రోడ్లు చక్కగాచేసి పళ్ళ మొక్కలు ఇచ్చి ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను. హరిజన వాడలలో లెట్రీనులు లేక ఇబ్బంది పడుతున్నారు. సామూహిక లెట్రీనులు గాని ఇంటింటికి ఒక్కొక్క లెట్రీన్ గాని వారికి ఏర్పాటు చేయాలి. స్మశాన భూమిలేక చూడా వారు ఇబ్బంది పడుతున్నారు. కాలనీలు ఇచ్చినచోట కసీసం అరు ఎకరములు స్థలం వారికి స్మశానానికి కూడా కేటాయించాలి కాలనీలు ఇచ్చిన చోటు నుంచి బజారుకిగాని ఊరికిగాని బాటలు సరిగా లేనందున స్థలాలు ఇచ్చినా ఇళ్ళు కట్టుకోకుండా పోతున్నారు. ఉదాహరణకు పెదమంద్రం, కడలాపురం ఇటువంటి గ్రామాలలో ఇళ్ల స్థలాలు ఇచ్చినా బాటలు లేవు. పాకలు ఆకులతో కప్పుకుంటే ఆరు నెలలకే చెదలు పట్టి పోతున్నాయి. కాబట్టి కాలనీలకు ఎక్కువ అవకాశం ఇచ్చి ఇంకా ఎక్కువ నిధులు కేటాయించి నట్లయితే ఇదే మనం చేసినది ఎక్కువగా కనబడుతుంది, కాబట్టి ఒక నియోజక వర్గానికి పెయ్యి ఇళ్ళు శాంక్షన్ చేయించి కట్టించాలని కోరుతున్నాను. హరిజనులకు న్యాయ సహాయం కల్పిస్తామని అంటున్నారు. ఇందాక మహబూబ్‌నగరు విషయంలో చెప్పినట్లు మా పార్టీ నాయకులు హక్కును కమిటీ కూడా అడిగారు. న్యాయ సహాయం సరిగా జరగడం లేదు. ఏ కొద్ది మందికో మాత్రమే జరుగుతోంది. ఇది సక్రమంగా జరిగేట్లు ప్రభుత్వం చూడాలి. ఆప్లికేషనులు తీసుకుని పోలీసులటువంటి హరిజనులను మీరు కూడా కేసులు పెడతారా అని దెబ్బలు కొట్టిన ఘటనలు కూడా ఉన్నాయి. హరిజనులు ధైర్యంగా ఎవరైనా కేసు తీసుకుపోయి నప్పుడు వారికి రిప్లయిగా ఒక రసీదు ఇచ్చే ఏర్పాటు చేసి ఆర్డర్లు జారీ చేయవలసిన అవసరం ఉంది. నా నియోజక వర్గంలో ఎప్పుడో 15 ఏళ్ల క్రింద పట్టాలు ఇచ్చిన భూమిని కొంతమంది భూస్వాములు ఆక్రమించుకుంటే వారిని దెబ్బలుకొట్టి వారి భూమిని దున్నకుండా కూచిమంచి మండలంలో కూచిమంచి పోలీసు స్టేషనులో కేసులు పెట్టుకోడానికి పోతే వారిని పోలీసు స్టేషనులో కూర్చోపెట్టి భూమిని భూస్వామికి కట్టబెట్టారు. నేను కలెక్టరుగారికి హోంమంత్రిగారికి రిపెన్యూ మంత్రిగారికి రెండు వ్రాశాను. జవాబు రాలేదు. 21 మంది కేసులు పెట్టి కోర్టులచుట్టూ తిరుగుతున్నారు. వారి భూమి వారి చేతుల్లో నుంచి పోయింది. 11 మంది ఆడవాళ్ళు ఉన్నారు. 21 మందిని చిత్రహింసలు పెట్టి వారిమీద కేసులుపెట్టి నడుపుతున్నారు. పట్టాలు కాగితాలు వారి చేతిలో ఉన్నాయి గాని భూములు వారి చేతిలోలేవు. భూస్వాముల చేతిలో ఉన్నాయి. ఎక్కడైతే ప్రభుత్వ భూములు ఉన్నాయో సర్వే జరిపి పెంటో కుంటో భూమి వారికి ఇస్తే వారు కనీసం

జీవించడానికి అవకాశం కలుగుతుందని మనవి చేస్తూ మీరు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు చెబుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. జైపాల్ (పర్కాల్) :— అధ్యక్ష, మన దేశానికి స్వతంత్రం వచ్చి నప్పటి నుంచి అటు కేంద్ర ప్రభుత్వంగాని ఇటు రాష్ట్ర ప్రభుత్వంగాని ఈ హరిజనుల కొరకు వారి వార్షిక కేటాయింపులలో నిర్లక్ష్యం చూపినందువల్లనే ఈ రోజు గ్రామాలలో గాని ఈ దేశంలో 15 శాతం ఉన్న హరిజనులందరిక్కీ జీవన పరిస్థితి దుర్భరంగా ఉన్నదని చెబుతున్నాను. ముఖ్యంగా వారి కొరకు ఈ ప్రభుత్వము అధికారములోనికి వచ్చిన తరువాత పక్కా ఇళ్ల గృహ నిర్మాణము చేపట్టారు అని చెప్పడం జరిగింది. తదనుగుణంగా గ్రామాలలో మరి ఇళ్ల కన్‌స్ట్రక్షన్ జరుగుతూనే ఉన్నాయి. కాని అక్కడ వాటి సైజు చూస్తే ఒక ఇంటిలో రెండు రూములు మాత్రమే ఉన్నాయి. రెండు రూములు ఎకామొడేషన్ ప్రాబ్లెమ్‌ను సాల్వ్ చేయదు. హరిజనుడు ఎవరైనా అప్పో సప్పో తీసుకువచ్చి నేను సైజు పెంచుకుంటాను, మూడు రూములు వేసుకుంటాను అంటే అక్కడ డి. ఎం. గాని కనసర్ణన్స్ సూపర్‌వైజరు గాని అక్కడ ఎక్కువ కట్టుకోడానికి వీలులేదు సీకు సరిపోయినా సరిపోకపోయినా ఇరుకు ఇరుకులోనే ఉండాలి అని అధికారులు నిర్బంధాలు విధిస్తున్నారు. ఏ హరిజనుడైతే అట్లా కట్టుకుంటానని అడుగుతాడో అటువంటి వారికి అనుమతి ఇవ్వాలని నేను కోరుకున్నాను. మా జిల్లా విషయానికి వస్తే ఇక్కడ ఇళ్లకు కావలసిన పెంకు మూజివీడు నుండి తెస్తున్నారు. వరంగల్లుకి 350 కి.మీ. దూరము నుండి పెంకు వస్తున్నది. ఒక్కొక్కటికే కొంత పగిలి పోతున్నది. తరువాత ఇంటిమీద కూడా సులభముగా పగిలిపోతున్నది. ఈ రకంగా ఇళ్ల పరిస్థితి ఉన్నది. తరువాత హాస్టళ్ల విషయానికి వస్తే అవి చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. అక్కడ వారికి సరి అయిన సూపర్‌విజన్ లేక ఉన్నాయి. డైటు లేక విద్యార్థులు పశువుల మాదిరిగా రోడ్లమీద తిరగడం జరుగుతోంది. వారు ఎందుకు హాస్టలుకి వచ్చినారు, వారు చదువుతున్నారా లేదా అనేది సూపర్‌వైజర్ చేయపలసిన అవసరం ఎంతైనా ఉన్నది. గత సంవత్సరం పండలానికి ఒక హాస్టలు అని ఈ ప్రభుత్వం ప్రకటించారు. గత సంవత్సరం ఒకహాస్టలు కూడా ఈ రాష్ట్రములో ఓపెన్ చేయలేదు. ఈ సంవత్సరం కూడా ఓపెన్ చేసే ప్రస్తావన ఈ బడ్జెట్‌లో కనబడడంలేదు. పప్లయి చేస్తున్న బెక్స్‌ట్ బుక్‌లు పరి అన్ని జిల్లాలలో అందరికి అన్ని సెట్టులు ఇవ్వలేదు. గత సంవత్సరంలో నేను వ్రాశాను. ఈ సంవత్సరం కూడా వారికి 11 నోటు బుక్కు ఇస్తున్నారు. ఆ 11 నోటు బుక్కు సంవత్సరం అంతా సరిపోవు. అందుకొరకు నోటు బుక్కు ఇంకా ఎక్కువ ఇవ్వాలి. తరువాత అన్ని రకాలు అన్ని సెట్లు ఇవ్వాలి. చాల పరకు హాస్టల్లు అద్దె కొంపలలో ఉన్నాయి. ఈ బడ్జెట్‌లో బిల్డింగు కన్‌స్ట్రక్షన్స్‌కి కొంత డబ్బు వెచ్చించినాము అన్నారు. ఈ కొద్దిపాటి డబ్బులో రాష్ట్రములో ఉన్న అన్ని హోస్టల్ వెల్ఫేరు హాస్టళ్లకు గవర్నమెంటు బిల్డింగు వసతి కల్పించే అవకాశంలేదు.

ఈ గవర్నమెంటు హాస్టల్సు విద్యార్థుల రిజల్టు చూస్తే దాదాపు జీరో అని చెప్పవచ్చు. సరే 10వ తరగతి దాకా వారికి పరీక్షలు లేవు. అటెండెన్సుని బట్టి పాస్ చేస్తారు. హైస్కూల్సు తరువాత వారి విద్య చాల అధ్వాన్నంగా ఉంటోంది. కాలేజీ హాస్టల్సుని
ka 12.50 ప్రభుత్వం ఎందుకో మూసివేసింది. ఈ అసంబ్లీలో అడిగినా కూడా మంత్రిగారు సరి అయిన సమాధానం చెప్పలేదు. ఈ హాస్టల్సు రాడికల్స్‌కు తీవ్రవాదులకు నిలయాలుగా మారాయంటూ వాటిని మూసివేస్తున్నామన్నారు. ఈరోజు బస్సులలోనూ రైళ్లలోనూ పోతున్నప్పుడు యాక్సిడెంట్సు జరుగుతున్నాయని కాబట్టి బస్సులను, రైళ్లను నడపడం మానడంలేదు. అట్లాగే యీ హాస్టల్సులో ఎక్కడో ఎవో సంఘటన జరిగితే వాటిని మూసివేయడం మంచిది కాదు. హాస్టల్సు మూసివేస్తే హరిజన, గిరిజన విద్యార్థులు ఏ విధంగా కాలేజీలలో చదువుకోగలుగుతారు? వారికి యిచ్చే డబ్బు 200, 300 రూపాయలు పట్టణాలలో చదువుకోవడానికి ఏ విధంగా సరిపోతుంది? వారికి యిచ్చిన డబ్బు రెండు మూడు నెలల్లో ఖర్చుపెట్టి కాలేజీ మూసి యింటికి వెళ్లిపోవలసి వస్తుంది. కాబట్టి యీ హాస్టల్సును మూసివేయరాదని కోరుతున్నాను. వైశ్యులకు, బ్రాహ్మణులకు వారి హాస్టల్సును స్వయంగా ఓపెన్ చేసుకొని చదువుకుంటున్నారు. డబ్బు ఉన్నవారు ఆ విధంగా చదువుకుంటారు. కాబట్టి ఎస్.సి., ఎస్.టి., బి.సి.ల హాస్టల్స్‌ను మూత వేయకూడదని మనవి చేస్తున్నాను. మన రాష్ట్రంలో 68 రెసిడెన్షియల్ స్కూల్సు ఉన్నాయి. వాటి రిజల్ట్స్ చాలా బాగా ఉన్నాయి. తరువాత కాలేజీలలో సీట్ల కొరకు పరకాల తాలూకాలో 500 సీట్లకు 800 అప్లికేషన్స్ మాత్రమేవస్తే అప్లికేషన్స్ తక్కువ వచ్చినా కాని ఎన్‌ట్రెన్స్ పరీక్ష పెడుతున్నారు. అప్లికేషన్స్ పెట్టిన వారందరికీ ఎడ్మిషన్స్ యిస్తే బాగుంటుంది. ఇక ఎస్.సి.లు అన్ ఎంప్లాయిడ్‌గా ఉన్నవారు 1700 పి.సి.లు 5,000 మంది గ్రాడ్యుయేట్సు 1560 మంది ఇంజనీరింగు, డిప్లొమా హోల్డర్స్ ఉన్నారు. హరిజనులకు ఉన్న 15 శాతం రిజర్వేషన్స్ ఉద్యోగాలలో అమలుచేయడం లేదు ఎల్.డి.సి., అటెండర్సు రిక్రూట్‌మెంటు మీద బాన్ ఉంది కాబట్టి రిక్రూట్‌మెంటు జరగడంలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అర్హతగలవారు లేరని హరిజనులకు ఉద్యోగాలు యివ్వడంలేదు. వీరికి స్పెషల్ రిక్రూట్‌మెంటు తీసివేసారు. దానికి సంబంధించిన జీ. ఓ. సప్లయి చేయవలసిందిగా ఎస్. సి. కమిటీలో అడిగితే జీ. ఓ. యివ్వలేదు, తరువాత ఎస్.సి.లకు బి,సి.లకు బి. ఇడి. పోస్టులకు ట్రయినింగు యిచ్చి ఎస్ జి బి.టి. పోస్టులలో వేసారు. 1981 సంవత్సరంలో 19 మంది ఎస్.సి.లకు బి.ఇడి. ట్రయినింగు యిచ్చి ఎస్,జి.బి,టి.ల పోస్టులలోనే వేయడంవల్ల వారి సీనియారిటీ దెబ్బతింటున్నది. బి.ఇడి. పోస్టులు యిమ్మంటే డిస్ట్రిక్టు సెలెక్షను కమిటీ అప్రూవల్ కావాలంటున్నారు. మా వరంగల్ జిల్లా పరిషత్‌లో యీ విధంగా జరిగితే నేను కలెక్టరు గారిని, జిల్లా పరిషత్ డి.డి. గారిని అడిగితే దానికి సరైన సమాధానం లేదు. డైరెక్టరు ఆఫ్ స్కూల్సు ఎడ్యుకేషన్‌కు కూడా లెటరు వ్రాస్తాను. దానికీ కూడా సమాధానంరాలేదు.

ఇక ఉద్యోగుల ట్రాన్స్‌ఫర్ విషయంలో 262 జీ. ఓ.ను పంచాయతీరాజ్ శాఖవారు యిస్యూ చేసారు. ఆ జీ.ఓ.లో హరిజనులు వేరే చోటకు వెళ్ళినపుడు యిళ్ళు యివ్వడానికి యితరులు నిరాకరిస్తారు కాబట్టి హరిజనులకు వేరొక డివిజన్‌పు ట్రాన్స్‌ఫరు చేయకూడదని ఉంది. కాని యిపుడు యిస్యూ చేసిన 100 జీ. ఓ.లో హరిజనులు రెవెన్యూ డివిజనల్‌లో పనిచేయడానికి సంబంధించి ఎగ్జమ్షన్ యివ్వలేదు. ఇది పంచాయతీరాజ్‌కు సంబంధించిన జీ.ఓ. కాబట్టి సోషల్ వెల్‌ఫేర్ డైరక్టరుగారు యీ విషయంలో శ్రద్ధతీసుకొని హరిజనులు సేటిప్ డిస్ట్రిక్టులో పనిచేయడానికి వీలుగా ఎగ్జమ్షన్ యివ్వాలని కోరుతున్నాను, ఇకపోతే కులం సర్టిఫికేట్లు తప్పుడు సర్టిఫికేట్లు పెట్టి హరిజనులకు రావలసిన సీట్లు వేరే కులంవారు సంపాదించుకుంటున్నారు. ఎం.వి.వి.ఎస్. ఇంజనీరింగు సీట్లు విషయంలో కమిటీవారు ఎంక్వయిరీచేసి తప్పుడు సర్టిఫికేట్లు పట్టుకోవడం జరుగుతోంది. మెడికల్, ఇంజనీరింగు సీట్లు సంపాదించినవారి సీట్లు తప్పుడు సర్టిఫికేట్లు ప్రొడ్యూస్ చేసిన వాటిని రద్దుచేయడానికి ఎం.ఆర్.ఓ.ను అడిగితే రెవుకు అధికారం లేదని హైకోర్టుకు వెళ్ళమంటారు. 420 క్రింద కేసు పెట్టమంటారు. ఈ విధంగా కాకతీయ మెడికల్ కాలేజీలో 1986-87లో మెడికల్ సీట్లు రిక్రూట్‌మెంటు విషయంలో ఎంక్వయిరీ చేయమనిందిగా వ్రాయడం జరిగింది. రప్పుడు సర్టిఫికేట్లతో ఉన్న మెడికల్ కాలేజీ స్టూడెంట్స్ విషయంలో వరంగల్ జిల్లా డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంటు ఆఫీసరుగారికివ్వాలే వారు ఏమీయాక్షన్ తీసుకోలేదు. ఎస్.సి., ఎస్.టి.లకు సంబంధించి వారికి ఏమీ సంబంధంలేదని అంటున్నారు. అక్కడ డిప్యూటీ డైరెక్టరు, సోషల్‌వెల్‌ఫేర్ ఉంటారు. వారు యీ విషయంలో తప్పుడు సర్టిఫికేట్ల విషయంలో నిర్ధారించి యాక్షన్ తీసుకోవచ్చును. కాని ఆ విధంగా డిప్యూటీ డైరెక్టరు సోషల్‌వెల్‌ఫేర్ యాక్షన్ తీసుకోవడంలేదు. వెంటనే హరిజనులకు జరిగిన అన్యాయం విషయంలో నిర్ధారణచేసి రగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఏ 1.00

అధ్యక్ష్యా :- సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో అనేక పోస్టులు భర్తీ చేయబడకుండా వున్నాయి. మా వరంగల్ జిల్లాలో బి.సి. వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ లేదు, ఒక్క ఎస్.పి. వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ మాత్రం ఉన్నాడు. ఆయన ఒక్కడూ జిల్లాలో వున్న వందలాది హాస్టళ్ళకు ఇన్‌స్పెక్ట్ చేయలేక పోతున్నాడు, అతనికి క్లైం కూడా లేదు. ఇక ఈ సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ అడ్మినిస్ట్రేషన్ విషయానికి వస్తే అడ్మినిస్ట్రేషన్ పటిష్టంగా లేదు. జిల్లాలో డిప్యూటీ డైరెక్టర్ క్రింద అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ వుంటాడు, అతనిక్రింద 10, 12 హాస్టల్స్ ఉంటాయి. కాని అతనికి పర్చేసింగ్ పవర్స్‌గానీ, ట్రాన్స్‌ఫర్ పవర్స్‌గానీ, ఏ పవర్స్ లేకపోవడం మూలంగా అతను హాస్టల్‌కు వెడితే వార్డెన్ గౌరవించడం, పిల్లలు భయపడడంలేదు. అందువల్ల వచ్-కలెక్టర్ లేదా ఆర్.డి.ఓ. చైర్మన్‌గా పర్చేసింగ్ కమిటీ వుంటే బాగుంటుందని

అభిప్రాయపడుతున్నాను. ఇక సి.ఐ. వెల్స్ విషయానికి వస్తే రాష్ట్రంలో దాదాపు 30 వేలకు పైగా సి. ఐ. వెల్స్ త్రవ్వించడం జరిగింది. ఒక్కొక్కక బావికి 30 వేలు రూపాయలు ఇవ్వడం జరిగింది. స్థానికంగా వున్న యం. ఆర్. ఓ. లేదా యం. డి. ఓ. ప్రపోజల్స్‌పై రికమండేషన్స్ పైన సి.ఐ. వెల్స్ త్రవించడం జరిగింది. అయితే వారికి మూడు వేల రూపాయల చొప్పున ఇస్తేనే తప్ప బావులు త్రవ్వడానికి రికమంచ్ చేయడం జరిగింది. అయితే సాంక్షన్ అయిన డబ్బుతో బావులు త్రవ్వితే ఆ బావులలో నీరు పడకపోయినా మీకు సాంక్షన్ చేసిన మేరకు డబ్బు ఖర్చు అయి పోయింది కాబట్టి నీరు పచ్చేంతవరకు బావులు ఇంకా లోతు త్రవ్వడానికి వీలులేదని అంటున్నారు. దీని ఫలితంగా 75 శాతం బావులు నీరు లేకుండా అట్లాగే వుండి పోయాయి. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తెస్తే బోర్‌వెల్స్ చేయించుకోండి అంటు న్నారు. అయితే బోర్‌వెల్స్ చేయించుకొనే విషయం గ్రామస్థులకు ఎక్కువగా లెదు. ప్రభుత్వం బావులకోసం కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టినా రాష్ట్రంలోని 17 శాతం హరిజన రైతులకు ప్రయోజనం చేకూరలేదు. బావులు నిరుపయోగంగా వుండి పోయాయి. సి ఐ. వెల్స్ త్రవ్వకాలలో వరంగల్ జిల్లాలో ఏమి జరిగిందో 'న్యూస్ 'టుడే వారు సర్వే చేశారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎస్. సి. పైనాన్స్ కార్పొరేషన్ వారు ఏమి చేశారంటే 'ఓన్ యువర్ క్రెడిట్' అనే ఒక స్కీమ్‌పెట్టి పాత క్రేన్స్ చూపించి దాదాపు 30 లక్షల రూపాయలు దుర్వినియోగం చేశారు. క్రేన్స్ కాకుండా కరెంట్ మోటార్స్ కూడా పాతవి చూపించి కొన్ని లక్షల రూపాయలు దుర్వినియోగం చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం ఎంక్వయిరీ చేయిస్తుందని ఆశిస్తున్నాను. ఇక ఎస్. సి. విద్యార్థులకు స్కాలర్ షిప్స్, తదితర కన్సెషన్స్ ఇచ్చే విషయానికి వస్తే సంవత్సరాదా యం 12 వేల రూపాయలు లోపు వున్నవారికే ఈ సౌకర్యాలు కల్పిస్తామంటున్నారు. ఈ రోజులలో అరెండరు ఆదాయం కూడా సంవత్సరానికి 12 వేల రూపాయలకుపైనే ఉంది, అందువల్ల విద్యార్థులు స్కాలర్‌షిప్స్ తదితర సదుపాయాలు పొందడానికి వారి తల్లిదండ్రుల ఆదాయ పరిమితిని 12 వేల రూపాయల నుంచి 20 వేల రూపాయలకు పెంచాలని కోరుతున్నాను.

ఇక పోతే ఏ. పి. స్టేట్ షెడ్యూల్డ్ క్యాస్ట్స్ పైనాన్స్ కార్పొరేషన్‌కు ఇంతకు ముందు ఒక చైర్మన్, ఒక యం. ఏ., ఎడిషనల్ యం. డి.లు వుండేవారు. కాని ప్రభుత్వం పొదుపు పద్యాల పేరిట ఆ పోస్టులన్నిటినీ రద్దుచేసి కార్పొరేషన్‌ను సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ ఆఫీసులో ఉంచింది. ఆయన కార్పొరేషన్ బాధ్యతలను చూడా నిర్వహించడం కష్టం. మన పొరుగునే వున్న ఒరిస్సా, మద్రాసు రాష్ట్రాలలో ఎస్.సి. కార్పొరేషన్‌వారు అనేక స్కీమ్స్ చేపట్టి సక్సెస్‌ఫుల్‌గా కార్యక్రమాలు చేస్తున్నారు. అందువల్ల మన ప్రభుత్వం కూడా వెంటనే ఎస్. పి. పైనాన్స్ కార్పొరేషన్‌లోని పోస్టె లన్నింటినీ పునరుద్ధరించ వలసిందిగా కోరుతున్నాను. ఇక హరిజన ఐ. ఏ. ఎస్. ఐ. పి. ఏస్. ఆఫీసర్ల విషయానికి వస్తే వారిని కలెక్టర్లుగానో ఎస్. పి.లు గానో యని

మించకుండా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లుగానో, యం.డి.లుగానో నియమించడంవల్ల వారికి అన్యాయం జరుగుతోంది. ఈ విషయం ప్రభుత్వం గమనించాలి. ఈ ప్రభుత్వంలో హరిజనులపై కక్ష సాధింపు చర్యలు జరుగుతున్నాయి. నాకు తెలిసినంతవరకు ఒక్క మహబూబ్‌నగర్ జిల్లాలోనే హరిజన బ్యూరోకి చెందిన ఎనుగుల సబ్-ఇన్‌స్పెక్టర్లు సస్పెన్షన్‌లో ఉన్నారని మనవి చేస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ యు. సాంబయ్య (నేరెళ్ల) :— అధ్యక్షా, సాంఘిక సంక్షేమ పద్దుమీద మన రాష్ట్రం పెట్టిన పెట్టుబడి చూస్తే రాష్ట్రంలో 79,61,073 మంది హరిజన జనాభా ఉంటే వారిపై 169 కోట్ల 50 లక్షలు మాత్రం ఖర్చుచేయడం జరుగుతున్నది. దీనిలో స్కాలర్‌షిప్స్‌కు 21 కోట్ల 95 లక్షలు, 18 కోట్ల 21 లక్షలు ఇతర పథకాల క్రింద ఖర్చు చేయడం జరుగుతున్నది. అయినప్పటికీ ఈ రోజు విద్యారంగంలో చూస్తే హరిజనులు చాలా వెనుకబడి వున్నారు. ప్రత్యేకించి తెలంగాణా ప్రాంతంలో హరిజనులలో 21 శాతం మంది మాత్రమే విద్యను అభ్యసిస్తున్నారు. అందువల్ల హరిజనులు విద్యను అభ్యసించడానికి ప్రోత్సహించాలంటే ఇంకా ఎక్కువ నిధులు కేటాయించవలసిన అవసరం ఉంది. ఇదివరకు పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టినప్పుడు హరిజనులలో చాలామంది డ్రాపౌట్స్ కాకుండా చదువుకొనేవారు. కాని మధ్యాహ్న భోజన పథకం తీసివేసిన తరువాత డ్రాపౌట్స్ ఎక్కువయ్యారు. 7వ తరగతి 10వ తరగతి చదవకుండానే స్కూల్స్ మధ్యలో వదిలిపెట్టడం జరుగుతున్నది. అందుకే కాకుండా ప్రైవేటు స్కూళ్లలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ చేయక పోవడం మూలంగా వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కనీసం ఇంజనీరింగ్, మెడికల్ కోర్సులలో చదివే విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ ఇస్తున్నామని చెప్పారు.

మా 1-10 నాకు ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజెస్‌లో ముగ్గురు స్కాలర్‌షిప్స్ మిస్ అవ్వటంగా సమాచారం అందింది. తద్వారా మంత్రిగారికి విన్నవించుకుంటున్నాను. ఈ విషయంలో ఎంక్వయిరీ చేసి స్కాలర్‌షిప్స్ ఇప్పించే ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను. శిక్షణా కేంద్రాల విషయానికి వచ్చినప్పుడు తెలంగాణాలో ఐ టి ఐ లు 3 యిచ్చారు. తెలంగాణాలో 43 శాతం హరిజనులు వున్నందున యింకో ఐటిఐ శిక్షణా కేంద్రం యిప్పించవలసిందిగా కోరుతున్నాను. శిక్షణ విషయంలో పాలిటెక్నిక్ కాలేజీ కూడా గతంలో తెరిచారు. ఇంతవరకు తెలంగాణాలో పాలిటెక్నిక్ కాలేజీలు లేకుండా పోతున్నాయి. ఈ శిక్షణా కేంద్రాలు ముఖ్యంగా ఈ ప్రాంతంలో చాలా అవసరం. ఇప్పుడు అనేక మంది యస్‌యస్‌సి, ఇంటర్‌మీడియేట్, డిగ్రీ చదివి తరువాత శిక్షణా కేంద్రాలు లేకపోవడం వలన, నిరుద్యోగంగా, రాక్యాండిడేట్స్‌గా వుండిపోతున్నారు. పైపు శిక్షణా కేంద్రాలు, టీచర్స్

స్పెషల్ ట్రైనింగ్ కేంద్రాలు, ఐటిఐ సెంటర్స్ హరిజనుల కొరకు ప్రత్యేకంగా కేటాయించి, వారికి తర్ఫీదు యిచ్చి, వారికి స్వయం ఉపాధిని కల్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎయన్‌యం సెంటర్స్‌ను హరిజన మహిళల కొరకు తెరచి, వారికి ట్రైనింగ్ సౌకర్యాలను కల్పించవలసించిగా కూడా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మన రాష్ట్రంలో దాదాపు 2810 హాస్టళ్ళను నిర్వహించడం జరుగుతోంది. ప్రభుత్వ బిల్డింగులు చాలా తక్కువ. ప్రైవేటు బిల్డింగులలో హాస్టళ్లు నడుస్తున్నాయి. వాటికి రెంట్ ఎక్కువగానే మనం చెల్లిస్తున్నాము. కానీ అక్కడ కనీస వసతులు కూడా వుండడం లేదు. మరుగుదొడ్లు, స్నానాల గదులు, మంచాలు, ఏవీ వుండవు. అయినప్పటికి ఈ హాస్టల్సును గురించి మనం ఎంతగానో డబ్బును ఖర్చు చేస్తున్నాము. ఎప్పుడో పంచాయతీ రాజ్ వ్యవస్థ ఉన్నప్పుడు హాస్టల్సు వున్నాయి. వీటిని మండల పరిధిలోకి తరలిస్తే, మండల కేంద్రాలలో వుండే అధికారులు వాటిని తనిఖీ చేయడానికి వీలు వుంటుంది. అన్ని విధాలా హంగులు ఏర్పరచి, ఆఫీసర్సును తనిఖీ చేయడానికి ఎక్కువ అవకాశం వుంటుంది. హాస్టల్సులో వార్డెన్సును పెడుతున్నాము. యస్‌జిబిటి, ఏఎ, బియిడి ట్రైనీస్‌ను వార్డెన్సుగా పెడుతున్నాము ఉదయం 6 నుండి 9 వరకు, మధ్యాహ్నం 12 నుండి 2 వరకు, సాయంత్రం 6 గంటల నుండి 10 గంటల వరకూ విద్యార్థులు చదువుకుంటున్నారా? లేదా అనేది వార్డెన్స్ చూడడంలేదు. ఎవరో వొకరికి తాళం చేతులు యిచ్చి వార్డెన్స్ వెళ్ళిపోవడం జరుగుతున్నది. సరి అయిన వసతులు లేకపోవడంవల్ల కరీంనగర్ జిల్లాలో 1000 మంది బోర్డర్స్ వుండవలసిన హాస్టళ్లు ఖాళీగా వున్నాయి. హరిజనులు ఎక్కడా చదివడం లేదు. పోలీసుల చాటికి తట్టుకోలేక చాలా మంది విద్యార్థులు హాస్టల్స్‌లో ప్రవేశం మానుకుంటున్నారు హాస్టల్స్ ఎంతో అధ్వాన్న పరిస్థితిలో వున్నా ఆ గ్రామాలలో వుండే హాస్టల్స్‌లో వార్డెన్స్‌గాని మేట్రన్స్‌గాని సరిగా పనిచేయడం లేదు. అదే విధంగా అసిస్టెంట్ సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసర్‌పోస్టు అనవసరం అని నేను భావిస్తున్నాను. మామూళ్లు పుచ్చుకోవడంతప్ప, వారు ప్రత్యేకంగా హాస్టళ్ళను తనిఖీ చేయడం లేదని నేను మనవి చేస్తున్నాను. ఎప్పుడో యిచ్చిన మంచి టింకర పళ్లేలు, పొట్టలు పోయిన ట్రంకు పెట్టెలు, నాశిరకం దుస్తులు అవే వున్నాయి తప్ప పిల్లలకు వాటిని మార్చి క్రొత్త వాటిని యివ్వడం లేదు. ఆ విధంగా క్రొత్తవి యివ్వవలసిందిగా మనవి చేస్తున్నాను. బోగస్ సర్టిఫికేట్ల విషయంలో నేను గతంలో కూడా మనవి చేశాను. కరీంనగర్ జిల్లాలో 'బోనపల్లి' అనే జాతి వుంది. ఆ పేరుతో 321 మంది బోగస్ సర్టిఫికేట్లను తెచ్చుకొని ఉద్యోగాలు చేస్తున్నారు. ఆ విషయంలో ఎంక్వయిరీ చేయిస్తామని మంత్రిగారు చెప్పారు. ఆ విషయంలో ఎంతమందికి శిక్షలు పడ్డాయి? రిపోర్టు ఏమయింది? ఎంతమంది సస్పెండ్ అయారు? ఈ విషయాలను నిర్దుష్టంగా చెప్పలేని పరిస్థితిలో ప్రభుత్వం వుంది.

గ్రామోదయ పథకంలో 15 శాతం రుణాలను హరిజనులకు యివ్వాలని అనుకుంటున్నారు. కానీ అమలులో యివ్వడంలేదు. ఆ విధంగా అమలు జరిపే విషయంలో జిల్లా కలెక్టర్లకు ఆర్డర్సు జారీచేసి 15 శాతం రుణాలు యిచ్చే విధంగా ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. జిల్లాపరిషత్తులో, మండలాలలో, మునిసిపాలిటీలలో కేటాయించిన నిధులలో 15 శాతం హరిజనులకు ఖర్చు చేయడంలేదు. ఈ విధంగా హరిజనులకు ఖర్చు చేయడం కోసం ఖచ్చితమైన ఆదేశాలను యిచ్చి ఖర్చు చేయనట్లయితే వారిని అభిశంసించి, తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. సిఐ వెల్స్ విషయంలో మిత్రులు కొందరు చెప్పారు. సిఐ వెల్స్ ఎలక్ట్రిఫికేషన్ కొరకు సబ్సిడీగా ప్రభుత్వం రూ. 11 వేలు మాత్రమే యిస్తున్నది. దానికి రూ. 15 వేల వరకు పెంచవలసిందిగా కోరుతున్నాను. సిఐ వెల్స్‌ను పాపులేషన్ బేసిస్ మీదనా, లేక ఏ బేసిస్ మీద యిస్తున్నారు? గత సంవత్సరం శ్రీకాకుళం జిల్లాలో 3221 సిఐ వెల్స్ యిచ్చారు. మా కరీంనగర్ జిల్లాలో 1216 మాత్రమే యిచ్చారు. మీరు సిఐ వెల్స్‌ను పాపులేషన్ బేసిస్ మీదనా, లేక జిల్లాల వారీగానా, లేక మరే విధంగా యిస్తున్నారనేది స్పష్టపరచవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా వృద్ధ్యాప్యపు పెన్షన్‌ను భూమిలేని వ్యవసాయ కూలీల కొరకు యిస్తున్నారు. కానీ చాలినంతగా యివ్వడంలేదు. మా జిల్లాలో రూ. 24 లక్షల అవసరం వుండగా, వ్యవసాయ కూలీల కొరకు రూ 14 లక్షలు మాత్రమే గత సంవత్సరం కేటాయించడం జరిగింది ఆదీ 3 నెలలకు ఒకసారి యిస్తారు. స్త్రీల పెన్షన్ విషయంలో గత సంవత్సరం రూ. 11 లక్షలు కేటాయించారు. ఈ విధంగా అన్ని విధాలా తగ్గించుకుంటూ పోతున్నారు. హరిజనుల విషయంలో కానివ్వండి, సాంఘిక సంక్షేమం విషయంలో కానివ్వండి. బడ్జెట్ కేటాయింపులు రోజు రోజుకూ తగ్గుతూ వస్తున్నాయని మనవి చేస్తున్నాను. ల్యాండ్ యాక్విజిషన్ విషయంలో మా జిల్లాలో కలెక్టర్, ల్యాండ్ యాక్విజిషన్ గారికి హరిజనుల కొరకు భూమిని సేకరించేందుకుగాను రూ. 2 కోట్ల ప్రపోజల్‌ను పంపించాము. పున రాష్ట్రం మొత్తం మీద రూ. 1 కోటి 9 లక్షలు మాత్రమే కేటాయించడం జరిగింది. 22 జిల్లాలకు కలిపి ఎన్ని కోట్లు కేటాయించవలసి వుంటుందనేది మంత్రిగారు గమనిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. హరిజనులకు ల్యాండ్ యాక్వయిర్ చేసే విషయాన్ని ప్రభుత్వం మానుకుంటుందా అనే అనుమానం కూడా వ్యక్తపరుస్తున్నది. స్త్రీలకు పోషక ఆహార పథకం క్రింద వస్తున్న ఆహారం పురుగు పట్టి వినియోగించలేని విధంగా వుంటున్నది. ఆ విషయంలో శ్రద్ధ వహించి పోషకాహారాన్ని నరియైన పద్ధతిలో పంపిణీ చేయవలసి వుంటుంది. గర్భిణీ స్త్రీలకు ప్రసవానికి ముందు, 2 నెలలు ప్రసవం తరువాత రెండు నెలలు ప్రభుత్వ పరంగా రూ. 200, రూ. 300 ఆ విధంగా ప్రోత్సాహకరంగా డబ్బు యిస్తే బాగుంటుంది. స్త్రీలకు ఉద్యోగాలలో 30 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అన్నారు. ఈ రిజర్వేషన్‌ను ఖచ్చితంగా అమలు జరిపి స్త్రీలను ఆదుకో

వలసిందిగా కోరుతున్నాను. గృహ నిర్మాణం విషయంలో జిల్లాలలో గృహాలు కట్టడం చాలా తక్కువ స్థాయిలో జరుగుతున్నది. మంత్రిపర్యాలు మా జిల్లాకు చెందిన హరిజనులతో 'మీరు బేస్‌మెంట్ వరకు నిర్మాణం చేసుకుంటే, మేము మిగతాది యిస్తాము' అంటున్నారు. బేస్‌మెంట్ వరకు కూడా కట్టలేని అధ్వాన్న పరిస్థితిలో హరిజనులున్నారు. ఈ విధంగా కండిషన్స్ పెడితే వాడు ఎలాగూ కట్టలేడు, మేము ఎలాగూ యిస్తాం అనే ధోరణితో ప్రభుత్వం వ్యవహరిస్తోంది. రూ. 315 కట్టలేని వాడు రూ. 5,000 దాకా బేస్‌మెంట్ కట్టడానికి అయ్యే ఖర్చును భరించలేడు కనుక ఆ కండీషన్‌ను ఎత్తివేసి బేస్‌మెంట్ లెవెల్ నుండి కూడా పేమెంట్‌ను సరఫరా చేసి ప్రభుత్వం కూడా వాని కష్టంలో పాలు పంచుకొని చేయవలసిందిగా కోరుతున్నాను. మీరు యింత వరకు యిచ్చిన ఆదేశాలను సడలించవలసిందిగా కోరుతున్నాను మీరు రూ. 8 వేలు లోన్ క్రింద యిస్తున్న దానిని పూర్తిగా ఎత్తివేయాలి. హరిజనులకు యిచ్చే ధనాన్ని పెట్టుబడి అని అంటున్నారు. రాష్ట్ర బడ్జెటులో హరిజనుల కోసం, సాంఘిక సంక్షేమం కోసం పెట్టే రూ. 487 కోట్ల పెట్టుబడిలో, ఈ లోన్ అనే దాన్ని మాఫీచేస్తే బాగుంటుంది. పెట్టుబడులు అంటే ఆర్థికంగా బాగుపడాలనే వుద్దేశంతో పెట్టేది. దీనిని మీరు
0 సవినయంగా ఆలోచించి హరిజనులకు ఇళ్లకు ఇచ్చే డబ్బు కేరళ, మద్రాసు రాష్ట్రాలలో ఎన్. ఆర్. ఇ. పి. ఆర్. ఎల్, ఇ. జి. పి. క్రింద డబ్బు ఫ్రీగా కేటాయిస్తున్నారు. రు. 8 వేలు అయినా అలా కేటాయిస్తున్నారు తప్ప హరిజనుల నుంచి ఏమీ వసూలు చేయడం లేదు. అదే పద్ధతి మన దగ్గర కూడా ప్రవేశపెట్టాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. గోవిందనాయక్ (ఖనాపూర్) :— అధ్యక్ష, సాంఘిక సంక్షేమంపై, గిరిజన సంక్షేమంపై, గిరిజన ఉప ప్రణాళికపై, వెనుకబడిన తరగతుల సంక్షేమంపై మరియు స్త్రీ, శిశు సంక్షేమంపై, ఈ అన్ని సంక్షేమములపై ప్రవేశపెట్టిన ఈ డిమాండ్‌ను ఇండిపెండెంట్ సభ్యుడిగా ఇండిపెండెట్స్ తరఫున ఎంతో శ్రద్ధతో, ఎంతో చిత్తశుద్ధితో ఈ వెనుకబడ్డ వారిని దృష్టిలో పెట్టుకొని ప్రవేశ పెట్టిన ఈ డిమాండ్స్‌ను అన్నిటిని మనస్ఫూర్తిగా నేను అభినందిస్తున్నాను. బలపరుస్తున్నాను. ఒక ప్రక్క గిరిజనులను, అందరు వెనుకబడిన వారిని జనాభా తగ్గించమని వేసక్టమీ, ట్యూబెక్టమీ స్కీములు ఎన్నో చేపట్టి మా జనాభాను తగ్గిస్తున్నారు కాని తెలుగు దేశం పార్టీలో పంచవర్షానికి రెండు పిల్లలు పుట్టిస్తున్నారు, ఏదైనా నేను మాట్లాడే భాషలో లోపం ఉంటే క్షమించమని కోరుతున్నాను. హైదరాబాదులో ఈ ట్రయబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ హెడ్ ఆఫీసు ఉంది. దీనితోపాటు అన్ని జిల్లాల ఆఫీసర్స్, డైరక్టరేట్‌తో సహా కలిపి 78 మంది ఉన్నారు. డిస్ట్రిక్ట్ ఆఫీసులలో 428 పోస్టులు కలిగించి రెవెన్యూ ఎస్టాబ్లిష్‌మెంట్, ఇంజనీరింగ్ ఎస్టాబ్లిష్‌మెంట్, పిసికల్చర్, హార్టికల్చర్, సెరికల్చర్, ఎవ్వో కల్చర్స్, అందుకొరకే అన్నాను - అక్కడ మమ్మల్ని జనాభా తగ్గించమని

డిపార్ట్‌మెంట్‌లో పెంచుతూ పోతున్నారు. మా గిరిజనుల బాగోగుల కొరకు దేశం ప్రభుత్వం రు. 120 కోట్లు కేటాయించడం చాలా అదృష్టమే కాని ఇందులో 80 శాతం ఈ ఎస్టాబ్లిష్‌మెంట్‌కే పోతుంది. మరి ఇక మిగిలిన 20 శాతములో మేము ఏ విధంగా బాగుపడాలి అని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇదే విధంగా 33 లక్షల మంది కొరకు ఈ డిపార్ట్‌మెంట్‌లో 13 మంది ఐ.ఎ.ఎస్. ఆఫీసర్స్ కూడా ఉన్నారని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ ప్రభుత్వం హరిజనులు, గిరిజనుల బాగోగులను ఇంత పటిష్టం చేయాలని, మరి ఈ రిజర్వేషన్స్‌ను చాలా కాలం తరువాత ఎస్.సి.లకు 15 శాతానికి, ఎస్. టి.లకు 6 శాతానికి పెంచడం మా అదృష్టమని, ఓ దోగోగుల కొరకు వేసినందుకు వారికి ధన్యవాదాలు చెప్పుకుంటూ వెనుకబడిన తరగతుల వారికి కూడా వారి పాపులేషన్‌ను బట్టి వారికి కూడా ఈ రిజర్వేషన్స్ అవకాశం కల్పించాలని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. అదే విధంగా హరిజన, గిరిజన, బలహీన వర్గాల వారికి ఎప్పుడూ లేనంతగా ఎంతో పెద్దగా ఇళ్ల స్థలాల కేటాయింపు జరిగాయి. ఈ ప్రభుత్వం మాపై చూపించిన శ్రద్ధకు వారికి ధన్యవాదాలు చెపుతున్నాను, ముఖ్య మంత్రిగారు ఆదిలాబాదు జిల్లా వచ్చినప్పుడు గిరిజనులకు పిల్లలు, పశువులు చాలా ఉంటాయి కాబట్టి మాకు కట్టించే రెండు రూమ్స్ ఇళ్ళు చాలవని చెప్పినప్పుడు ముఖ్య మంత్రిగారు మా కోరికను నెరవేర్చినందుకు 10 వేల ఇళ్లు మా గిరిజన సోదరులకు నిర్మించే అవకాశం కల్పించిన ఈ ప్రభుత్వానికి మరి నేను ధన్యవాదాలు చెప్పుకుంటున్నాను. ముఖ్యమంత్రిగారు అక్కడికి వచ్చినప్పుడు మా గిరిజనులకు ఉద్యోగావకాశాలు కలిగించండి. మేము వెనుకబడి ఉన్నామని కోరాము. అందుకు వారు గిరిజన ఏరియాస్‌లో ఫారెస్ట్ వాచ్‌మెన్ పోస్టులలో 50 శాతం కలిగించడం. అదే విధంగా పోలీసు పోస్టులలో గిరిజన ప్రాంతాలలో 75 శాతం అవకాశాలు కలిగించినందుకు ఈ ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పుకుంటున్నాము. ఏజెన్సీలో గిరిజనులు చాలా వెనుకబడి ఉన్నారు. మేము విద్యలో చాలా వెనుకబడి ఉన్నాము. తెలుగు భాషలో సింగిల్ టీచర్ స్కూల్స్‌లో చెపుతూ ఉంటే అక్కడ వారికి అర్థం కావడం లేదు. అందుకని ఏ ట్రయిబ్ చెందిన ట్రయిబల్ పిల్లలకు ఆ ట్రయిబ్ వారే నేర్పితే సులువుగా అర్థం చేసుకుంటారని ముఖ్యమంత్రిగారిని కోరగా గోండ్ల పిల్లలకు గోండ్లను, లంబాడీ పిల్లలకు లంబాడీలను, అలాగే టీచర్స్‌ని అప్పాయింట్ చేశారు. ఇన్ని కోట్ల రూపాయలు ఈనాడు ఖర్చు పెడుతున్న ప్రభుత్వానికి ఒక చిన్న సలహా ఇస్తున్నాను. ఇంతమంది టీచర్స్‌ను ఇచ్చినారు. అప్పాయింట్ చేశారు కాని అక్కడ ఉండడానికి స్కూల్‌కి గుడిసె మాత్రం లేదు. ఈ చిన్న విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇన్ని ఇళ్ళు కట్టిస్తున్నారు. ప్రతి గ్రామానికి ఒక గుడిసె పిల్లలు చదువుకోడానికి, తలదాచుకోడానికి, ఆ టీచర్ ఉండడానికి అవకాశం కలిగిస్తే మేము చాలా ధన్యులుగా ఉంటాము. ఈ టీచర్స్‌ని అప్పాయింట్ చేశారు. కాని వారు చదువు చెపుతున్నారా అన్నది ఎవరూ

చూడడంలేదు. ఎమ్. ఆర్. ఓ. కాని, ఎమ్. డి. వో. కాని, ఐ. టి. డి. ఏ. వారు కాని ఎవరూ చూడడం లేదు. ఐ. టి. డి. ఏ. ఆఫీసు ఎక్కడో ఫారెస్ట్‌లో ఉంటుంది. అందుచేత మీ ద్వారా మా గిరిజన మంత్రిగారిని కోరుతున్నాను. వారు ఏ విధంగా చదువు చెపుతున్నది అన్నది చూడవలసిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉంది కాబట్టి అందుకు తగిన చర్యలు ప్రభుత్వం తీసుకొని ఆ పిల్లలకు విద్య వచ్చేలా చూడాలని మనవి చేస్తున్నాను. ఈ రిజర్వేషన్స్‌కి సంబంధించి రోస్టర్ సిస్టమ్‌ను పాటించకుండా ఎస్. టి. టీచర్స్ లేరని, ఇతర పోస్టులకు లేరని వారి జాగాలలో వేరే వారిని అప్పాయింటు చేస్తున్నారు. రోస్టర్ సిస్టమ్ తప్పకుండా పాటించి గిరిజనులకు ఉద్యోగాలన్నిలో రిజర్వేషన్స్ పాటించాలని కోరుతున్నాను. ఫారెస్ట్ ఎరియాస్‌లో ఉండే గిరిజనులు ప్రక్క ఫారెస్ట్ నుంచి కట్టెలు తెచ్చుకొనే దానికి ప్రభుత్వం జీ. వో. తెచ్చినా, అలాగే వ్యవసాయానికి సంబంధించి కట్టెలు తెచ్చుకొనే దానికి ఉన్నా ఈ లంచగొండి ఫారెస్ట్ ఆఫీసర్స్ మా గిరిజనులను నానా బాధలు పెట్టడం, చితకకొట్టడంవల్ల కనీసం నాగలికి కర్ర కాని, పొయ్యిలోకి కట్టెలు తెచ్చుకోలేని పరిస్థితిలో ఉన్నామని మనవి చేస్తున్నాను. ఇచ్చి మంచి కార్యక్రమాలు చేపడుతున్న ఈ ప్రభుత్వం ఇందుకు కూడా సహకరించాలని కోరుతున్నాను.

మరొక విషయం. ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు. ఉట్నూరులో 1980 కంటే ముందు నుంచీ ప్రభుత్వ భూములలో సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇస్తామని వాగ్దానం చేశారు. ఈ విషయం మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. సర్వే కూడా అక్కడ చేశారు. కనుక వెంటనే ఆ గిరిజన సోదరులకు పట్టాలు ఇచ్చి వారిని బాగు పరచాలని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం ఇళ్ల కార్యక్రమం చేపట్టింది. ఎన్నో ఇళ్ళు కట్టిస్తున్నారు. కనీసం గిరిజన ప్రాంతాలలో నాలుగు మండలాలకు కలిపి ఒక ఫైర్ స్టేషన్ అయినా ఇస్తే, వారు కట్టుకున్న ఇళ్ళకు అగ్ని ప్రమాదాల బారినుంచి రక్షణ ఉంటుంది.

ఇక ఉద్యోగ సంబంధ విషయాలకు వస్తే, ఐ.ఎ.ఎస్. అధికారులు కావీ ఇతర అధికారులుకాని మా గిరిజనులకు సంబంధించిన వారున్నారు. మంత్రిగారు కూడా ఉన్నారు. కావీ వారు ఎక్కడా మాకు అవకాశం కల్పించడం లేదు. మంత్రిగారి వద్ద ఉండే పిబ్బంది వంటవాడి నుండి, పి.ఏ., సి.ఎస్.లు, అందరూ కూడా నాన్ ట్రయిబల్సే. ఒక్కరు కూడా మా ట్రయిబల్‌కు సంబంధించి లేరు. మంత్రిగారి వద్ద లేక పోవడం ఏమిటి? ప్రభుత్వం ఇటువంటి చిన్న విషయాలలో తగిన శ్రద్ధ తీసుకోవాలి. ఇంత మంచి కార్యక్రమాలు చేపడుతున్న ప్రభుత్వం, మీదల ప్రభుత్వం కనుక వారి దృష్టికి తెస్తున్నాను. వెంటనే ఇటువంటి లోపాలు జరగకుండా చేస్తారని ఆశిస్తున్నాను.

ఇక దొంగ సర్టిఫికేట్ల విషయం : దొంగ సర్టిఫికేట్లు ఎక్కువగా జారీ చేస్తున్నారు. కానీ అటువంటివి కాన్సిల్ చేసే అధికారం మా శాఖకులేదు. కనుక అటువంటి అవకాశం కూడా కల్పించాలని కోరుతున్నాను. ఉదాహరణకు ఖమ్మంలో హైకోర్టులో జరిగిన సోదరుడు ఒక రిట్ చేశారు. నెం. డబ్ల్యు. పి. 499/88. ఈ సర్టిఫికేటును ఎం.ఆర్.వో. జారీ చేశారు. తరువాత అది దొంగ సర్టిఫికేటు అని తెలిసి వారు ఎంక్వయిరీ చేసి కాన్సిల్ చేస్తే, కాన్సిల్ చేసే అధికారం ఆ ఎం. ఆర్. వో.కు లేదని కోర్టు కేసును కొట్టేసింది. ఇదెంత దారుణం? కనుక కాన్సిల్ చేసే పవర్ ఒక అధికారికి ఇస్తే బాగుంటుందని కోరుతున్నాను. ఈ నాడు ఎన్నో అవకాశాలను కల్పిస్తున్నారు. బావులకు మోటార్లు పెట్టించడం వంటివి చేస్తున్నారు. కానీ ట్రయిబల్ ఏరియాలలో మాత్రం ఈ రకమైన సౌకర్యాలను సరిగ్గా అందడం లేదు. కనుక ప్రభుత్వం ఈ విషయంలో శ్రద్ధ వహించాలని కోరుతున్నాను.

చైర్మన్ : ఈ సమావేశాన్ని ఈ రోజు సాయంత్రం గం. 4-00 లకు వాయిదా వేస్తున్నాను.

(The House then adjouned at 1-35 a.m. to 4-00 p.m.

సభ సాయంకాలం 4.00గంటలకు తిరిగి సమావేశమైనది.

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)

1988-89 సం.నకు వార్షిక ఆదాయ వ్యయపట్టిక (బడ్జెటు);

1988-89 సం. నకు గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై చర్చ.

అభ్యర్థన నెం. XXVIII మహిళాభ్యుదయం, శిశు సంక్షేమం.

అభ్యర్థన నెం. XXV గిరిజన సంక్షేమం.

అభ్యర్థన నెం. XXVI గిరిజన జన ఉప ప్రణాళిక.

అభ్యర్థన నెం XXIV సాంఘిక సంక్షేమం.

(ఆమోదింపబడినవి)

శ్రీ ఏ. నరేంద్ర :— అధ్యక్ష, రోజూ తమరు సాయంకాలం పెడుతున్నారు. మధ్యాహ్నం 2-00 - 2-15 గంటలకు పదులుతున్నారు. తిరిగి 4-00 గంటలకు రావాలంటే సభ్యులెవరూ రావడం లేదు. సీరియస్‌గా ఉన్న విషయం మీద డిమాండ్స్ ఉన్నాయి. దానిమీద శ్రద్ధ ఎంతవరకూ ఉంది? సభ్యులందరూ హాజరయ్యేలా విప్‌గారు చూడాలి కదా?

శ్రీ కె. వి. నారాయణరావు (సిరిపుర్) :— నేను చూస్తాను లెండి.

శ్రీ ఏ. గోవింద్‌నాయక్ :— అధ్యక్షి, బోగస్ సర్టిఫికేట్స్ గురించి చెప్పాను. మాటికి యాభై శాతం సర్టిఫికేట్సు ప్రతిచోటా ఉన్నాయి కాబట్టి ఆ సర్టిఫికేట్స్‌ని కాన్సిల్ చేసే హక్కు కలిగిన అధికారిని నియమించాలని మీ ద్వారా కోరుతున్నాను. మా గిరిజనులకు ఇది చాలా ముఖ్యమయిన విషయం. వెంటనే నియమిస్తారని ఆశిస్తున్నాను. గౌరవ సభ్యులు ఈ హాస్టల్స్ గురించి చాలా చెప్పారు. వారు చెప్పినవే కాకుండా నేను కొన్ని చెప్పదలచుకొన్నాను.

అధ్యక్షి, యస్. సి. ల కొరకు వున్న 2,210 హాస్టల్సులో రెండు లక్షలయిరవై ఆరువేల మూడువందల తొంభైమంది బోర్డర్స్ వున్నారు. అదే విధంగా యస్. టి ల కొరకు వేల సంఖ్యలో, వి. సి.ల కొరకు వందల సంఖ్యలో హాస్టల్సు వున్నాయి. ఈ సంవత్సరం బడ్జెటులో రూ. 5 కోట్లు హాస్టల్ బిల్డింగ్స్ కొరకు కేటాయించడం జరిగింది. ఇన్ని కోట్ల రూపాయలను ప్రభుత్వం హాస్టల్స్ కొరకు, పిల్లల భోజనం కొరకు, సాంఘిక సంక్షేమం కొరకు ఖర్చు పెడుతున్నప్పుడు, కొన్ని చిన్న చిన్న విషయాలు ప్రభుత్వం దృష్టికి రాలేదా ఆఫీసర్స్ రావాలని చేస్తున్నారనే విషయం మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. హాస్టల్లో బోర్డరు తన బట్టలు ఆరవేసుకోడానికి 4 అణాలు, లేదా ఒక రూపాయల వైర్ హాస్టల్‌లో ప్రొవైడ్ చేయలేకపోతున్నారు. ఇన్ని కోట్ల ఖర్చుతో ప్రభుత్వం నడుపుతున్న హాస్టళ్ళల్లో సీరు త్రాగడానికి కనీసం రావిలేదు. పిల్లలు భోజనం చేసిన తరువాత పళ్ళెం పట్టుకొని ప్రక్క వుంటివారి బావి దగ్గరకు వెళ్ళి వారు కొట్టినా, తిట్టినా పది దాహం తీర్చుకుంటున్నారు. ఇన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నప్పుడు చిన్న చిన్న వసతులను ఎందుకు చేయడం లేదు చేయాలని చెప్పి నేను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. వారికి మరుగుదొడ్లు, స్నానశాలలు కూడా లేవు. మా అసిలాబాద్ జిల్లాలో చాలా చోట్ల హాస్టల్స్ చూశాను. బోరింగ్ దగ్గరకు పిల్లలు వెళ్ళినప్పుడు, ఒకరు బోరింగ్ కొడుతూవుంటే, పరొకరు పంగి స్నానం చేస్తున్నారు. ఐదు రూపాయలుపెట్టి బకెట్టు ప్రొవైడ్ చేయలేరా ఈ విషయం మీ ద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి, ప్రభుత్వం తీసుకువస్తున్నాను. ఈ విధంగా ప్రభుత్వం కోట్లాది రూపాయలను వీరి సంక్షేమం కోసం ఖర్చు చేస్తున్నప్పుడు, ఆఫీసర్లు ఈ విధంగా చేయడం, ప్రభుత్వాన్ని ఏమి చేయడానికో, నాకు అర్థం కావడంలేదు. అదే విధంగా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత గిరిజనులు వారి ఇండ్లలో ఇప్పపూల సారా కాచుకొని త్రాగే అధికారం కలిగించింది. వారి ఊరిలో వారి మటుకు వారు తయారు చేసుకొని యిప్పసారా త్రాగుతూవుంటే ఎక్సయిజ్ కాంట్రాక్టర్లు గూండాలను తెచ్చి, పోలీసులను తెచ్చి, ఎక్సయిజ్ కానిస్టేబుల్స్‌ను తెచ్చి వీరిని వీపుమీద బాదిశిక్షిస్తున్నారు. ప్రభుత్వం నుంచి వుద్దేశంతో చేసినప్పటికీ ఆఫీసర్లు, కాంట్రాక్టర్ల ద్వారా గిరిజనులు చాలా అవస్థలకు గురి అవు

తున్నారు. ఇంతకుముందు గిరిజన ఏరియాస్‌లో ఫారెస్ట్‌లో నివసించే గిరిజనుల దగ్గరకు పోలీసువారు, ఫారెస్ట్ ఆఫీసర్స్ పోయేవారు. వారుపోలే, కోడిపుంజులో, గొర్రెలో అడిగేవారు, ఒక ఊరి నుండి ఇంకొక ఊరికి పోవడానికి బండ్లు కట్టమనేవారు. బండి కట్టకపోయినా, వారు అడిగింది ఇవ్వకపోయినా చావబాదేవారు. అక్కడికి ఫారెస్ట్ ఆఫీసర్లు, పోలీసులు తప్ప ఎవరూ పోయేవారు కాదు. గిరిజనులు వీరి ప్రభుత్వం, వీరే ఆఫీసర్లు అని భావించి, నక్సలైట్ల దగ్గరకు పోయే పరిస్థితిని కలిగించారు. ఆ విధంగా జరుగకుండా కనీసం ఎప్పటికైనా వారు నక్సలైట్ల దగ్గరకు పోకుండా చూడవలసిన బాధ్యత మనపై ఉన్నది. ఈ విషయాన్ని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. నేను చిన్న ఉదాహరణ చెబుతాను. పందులను సప్లయ్ చేస్తున్నారు. కొనడానికి పైసలు లేవు. రూ. 15 కి మామిడి చెట్టు ఇస్తున్నారు. ఇవన్నీ గిరిజనులు నాట్‌కోవడం కోసం ఇస్తున్నారు. కాని వానికి చెట్టుకు నీరు పోయడానికి సీటిపసతి, బావి వుండదు అందువల్ల బాధ వున్నవారికే ఇవ్వాలి. వారు బాగుపడాలనేనా ఇచ్చేది, లేదా ప్రభుత్వం ఇస్తున్న పైసలు ఖర్చుచేసి ఏదో పుద్దరిద్దాము అనా, ఏ స్కీమ్సు అంటే మాకు కలిగిస్తున్నాకో, మేము బాగుపడే విధంగా ఆఫీసర్లు చేయాలి. అంతే కాని, అన్ని విధాలా ఋణంగా తెచ్చుకొని అన్ని వసతులూ కల్పించవలసిందిగా కోరుతూ, ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్నాను.

పట్టు పరిశ్రమ విషయంలో రూ. 10,500 చెనిపిశరికి ఇస్తున్నారు. ఇల్లు కట్టడానికి, చెట్లు పెట్టుకోవడానికి, మందులకు కలిపి ఇస్తున్నారు. ఇంత చేస్తున్నప్పుడు, చెట్లకు నీరు కావాలనీ, మోటర్ కావాలనీ, బావి కావాలనీ. ఇవన్నీ ఆఫీసర్స్‌కు తెలియవా చిన్న చిన్న వసతులు లేక గిరిజనులు బాగుపడలేక పోతున్నారు. ఇటువంటివన్నీ జరక్కుండా మీరు మమ్ములను కాపాడాలని కోరుతున్నాను

స్త్రీల కొరకు తిరుపతిలో పద్మావతి యూనివర్సిటీని కట్టించారు. మైనారిటీస్ కొరకు ఇంజనీరింగ్ కళాశాలలు వున్నాయి. మా కొరకు ఎన్ని స్కూల్సు, కాలేజెస్ పెట్టారు మా గిరిజనుల కొరకు ఒక ఇంజనీరింగ్ కాలేజ్, యం. బి, బి. యస్. కాలేజ్, ఒక యూనివర్సిటీ కావాలని కోరుతున్నాను. ప్రభుత్వం దృష్టికి ఆఫీసర్స్ దృష్టికి లెచ్చేది ఏమిటంటే, విత్తనాలు ఇస్తారు. కొందరికి బావి త్రవ్వించి ఇస్తారు. కొందరికి ఎలక్ట్రికల్ మోటార్స్ ఇస్తారు. ఎడ్ల బండ్లు అస్నీ ఇస్తారు. కానీ ఇచ్చే వాటిని ప్రాపర్‌గా వాడుకుంటున్నారా, ఏమి చేస్తున్నారు అనేది చూడడం లేదు. ఇది ఎక్కడి అన్యాయం వీరు చూడకపోవడంవల్ల నిధి లేకపోవడంవల్ల ప్రభుత్వం ఇస్తున్న వాటిని అమ్ముకుంటున్నారు కాలం వృధా చేస్తున్నారు. వారిపైన నిధి వుంచడానికి ప్రభుత్వం ఏదయినా ఒక చర్య తీసుకొని చేయాలి. అదే విధంగా 1988—89వ సంవత్సరానికి గాను ఇంకొక 10 వేల ఎకరాలు భూమి ఆదిలాబాద్ జిల్లాకు ఇస్తే గిరిజన సోదరులకు యిండ్ల స్థలం కల్పించినట్లు అవుతుంది,

సంక్షేమం గురించి ఒక మాట చెప్పాలి అనుకుంటున్నాను. స్త్రీల బాగోగుల కొరకు, వారు బాగుపడాలనే పుద్దేశంతో సోషల్‌వెల్‌ఫేరు మంత్రిగా యిదివరకు వున్న శ్రీమతి ప్రతిభా భారతి ఎంతో కృషిచేసి పటిష్టం చేద్దామనే పుద్దేశంతో లేబర్ డిపార్ట్‌మెంట్‌తో (యల్. యియన్. టి, యి) ఎటాచ్ అయి వున్నదాన్ని వైర్‌వేటు సంస్థగా చేశారు. స్త్రీ శిశు సంక్షేమ సంస్థను వైర్‌వేటు సంస్థగా మార్చారు. అందుకు ప్రతిభా భారతి మేడంకు ఎంతో రుణపడి వున్నాము. వారిని ఏదో దాగు చేద్దామనే పుద్దేశంతో డిపార్ట్‌మెంట్‌ను వేరు చేశారు. తెలుగు బాల, మహిళా ప్రగతి ప్రాంగణాలను ఏర్పాటు చేశారు. కానీ అవి గ్రామానికి 10, 15 కిలో మీటర్ల దూరంలో వుంటున్నాయి. ఇంత మంచి కార్యక్రమాలు చేస్తున్నప్పుడు మనుషులు వున్నచోట, ప్రజలకు దగ్గరలో వుంటే రక్షించుకునే అవకాశం కలుగుతుంది. అదే విధంగా అదిలాబాద్ జిల్లా బ్యాక్‌వార్డ్ జిల్లా గిరిజనులు, హరిజనులతో కూడుకున్నది. 6 రీజియన్స్ వున్నాయి. మా జిల్లాలో రిజినల్ ఆఫీస్ తెరచి అక్కడి వారిని ఆదుకుంటే బాగుంటుందని మీ ద్వారా వారిని అడుగుతున్నాను. అడే విధంగా అదిలాబాద్‌లో బాల్‌వాడీస్‌ను అపాయింట్ చేస్తున్నారు. ఒక రీజియన్ వారిని తెచ్చి యింకొక రీజియన్‌లో. ఆదిలాబాదు వారిని తిరుపతిలో, తిరుపతి వారిని తెచ్చి కరీంనగర్‌లో ఆ విధంగా అపాయింట్ చేస్తున్నారు. స్త్రీలు పాపం, చాలా బాధల్లో వున్నారు. ఈ రీజినల్ అప్రూవల్స్ ముఖ్యమంత్రే చేయాలి. మేము డైరెక్టరు గారి దగ్గరకు వెడితే మాకు అధికారం లేదు, ముఖ్యమంత్రి దగ్గరకు వెళ్లండి అని మమ్ములను పట్టించుకోవడం లేదు. ఏ రీజియన్ వారికి అదే రీజియన్‌లో ఉద్యోగ అవకాశాలు కల్పించవలసిందిగా కోరుతున్నాను. గర్భిణీ స్త్రీలను గురించి చాలా మంది గౌరవ సభ్యులు చెప్పారు. గర్భిణీ స్త్రీలను గుర్తించడానికి 4, 5 మండలాలకు కలిపి ఎయన్ యంస్ వున్నారు. వారి సంఖ్య పెంచితే తప్ప యిది సాధ్యపడదు. బి. సి. ల హాస్టల్స్ విషయంలో నానా అవకతవకలూ జరుగుతున్నాయి. హరిజనుల హాస్టల్సు విషయంలో ప్రభుత్వం దృష్టిని కేంద్రీకరిస్తే తప్ప వారు బాగుపడలేరు. ఉండడానికి వసతి కలిగిస్తున్నారే తప్ప ఇతర సౌకర్యాలు చాలా తక్కువగా వున్నాయి. దోభీ ఘాట్స్ విషయంలో ప్రతీ గ్రామంలో కూడా దోభీఘాట్స్ కట్టిస్తే బాగుంటుందని నేను ఆశిస్తున్నాను. బ్యాక్‌వార్డ్ క్లాసుల వారికి కూడా యన్. సి. యస్. టి. లకు లాగానే రిజర్వేషన్స్ చేసి, చేయవలసిందిగా కోరుతున్నాను. హరిజనులు 4 పూటలు ఉపవాసం వున్నా అడిగేవారు లేరు. బ్యాక్‌వార్డ్ క్లాసెస్‌వారి విషయంలో చూట్టు ప్రక్కలవారు నచ్చే పరిస్థితి వుంది. వారికి కూడా సరిఅయిన ప్లేటప్ కలిగించి వారి కష్టాలను దూరం చేస్తారని ఆశిస్తూ ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలను తెలుపుకుంటున్నాను. కేంద్రాన్ని పాలిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. చూసి చూసి కాంగ్రెస్‌వారు ఈరోజే బాయ్‌కాట్ చేయడం చాలా శోచనీయం. ఇది మంచి పద్ధతి కాదు. హరిజన, గిరిజన, బి. సిల వెల్‌ఫేర్ గురించి చర్చ

జరుగుతున్న నేడే వారు బాయ్‌కాట్ చేయడం మంచి పద్ధతి కాదు. ఫ్లోర్‌లీడర్స్ అందరికీ గిరిజనులను గురించి కొన్ని విషయాలు చెప్పాము. వీరంతా మా సమస్యల పరిష్కారానికి దోహదం అవుతారని తలుస్తూ, ఈ అవకాశం కల్పించిన మీకు మరొకసారి ధన్యవాదాలను సమర్పిస్తూ, ముగిస్తున్నాను.

పా॥ 4.20 శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్ష, మళాహి సంక్షేమం గురించి ఇదివరలో ఒక రోజంతా ఇక్కడ చర్చ జరిగింది కనుక దానిపై నేను మాట్లాడదలచుకోలేదు కాని ఒక మాట మాత్రం చెబుతాను. ఇంటర్‌కాస్ట్ మ్యారేజ్ చేసుకున్నవారికి ఉద్యోగాలలో రెండు పర్సెంట్ రిజర్వేషన్ కల్పించండి. బి.సి.ల విషయంలో మురళీధరరావు కమీషన్ రిపోర్టు ఏమి అయినది? ఎంత పర్సెంట్ రిజర్వ్ చేయాలనే విషయం అలా వుండి మిగిలిన రికమెండేషన్స్ ఆయినా అమలు జరుపుతారా, లేదా? ఏమి చేయదలచుకున్నారో స్పష్టంగా చెప్పండి. అమలు చేయదలచుకున్నారో లేదో స్పష్టంగా చెప్పండి. మళ్లీ ఒక కమీషన్ వేస్తామని అన్నారు కాని ఇంతవరకూ చేయలేదు. ఎ. సి.లకు ఇచ్చిన రిజర్వేషన్ గడువు కాలం ముగుస్తున్నది. రెవిన్యూ చేయవలసిన సమయం దగ్గరకు వచ్చింది. వాటిని దృష్టిలో పెట్టుకుని వెంటనే మురళీధరరావు కమీషన్ రిపోర్టును అమలు జరపాలని కోరుతున్నాను. వృద్ధాప్య పెన్షన్ ఎంతమందికి కొత్తగా ఇస్తారో చెప్పండి. పాతవారు ఎంతమంది చస్తారో అంతమంది కొత్తవారికి మంజూరు చేస్తామంటున్నారు. అంటే కొత్తవారికి వృద్ధాప్య పెన్షన్ రావాలంటే పాతవారు చావాలన్న మాట, వికలాంగులకు, విధవరాండ్రకు, వృద్ధులకు గత సంవత్సరం కంటే పది పర్సెంటు ఎక్కువ మొత్తం కేటాయించి వారందరలో కొత్తవారికి కూడా పెన్షన్ ఇచ్చే పద్ధతి ఆలోచించండి.

ఇక, హాస్టల్స్ విషయం చెప్పాలంటే 5 కిలోమీటర్ల దూరంలో వున్న పిల్లలకే హాస్టల్స్‌లో ఎడ్మిషన్ అన్నారు. అది ఎప్పుడో ఒకటి రెండు హాస్టల్స్ వున్న రోజుల్లో పెట్టిన రూల్, ఇప్పుడు దానిని మార్చవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. దుగ్గొండి మండలానికి నల్లబెల్లి మండలానికి మధ్య 6 కిలోమీటర్లు, నల్లబెల్లికు నర్సంపేటకు 6 కిలోమీటర్లు, నర్సంపేటకు ఖానాపురంకు 6 కిలోమీటర్ల దూరం వుంది. అంటే ఒక మండలంలో వారు ఇంకో మండలంలో చేరవలసి వుంటుంది కనుక అలాకాక ఒక కిలోమీటర్ దూరంలో వున్న వారికి కూడా ఎడ్మిషన్ సదుపాయం కలుగచేయాలని కోరుతున్నాను. హాస్టల్స్‌లో బి. సి.లకు సీట్స్ సంబంధించి వున్న కమిటీకి ఆర్. డి. వో. చైర్మన్‌గా వున్నారు. మమ్మల్ని కూడా ఒక మెంబర్‌గా వేశారు. నా నియోజక వర్గమునకు సంబంధించి మీటింగ్ జరిగినప్పుడు ఆర్.డి.వో. హాజరు కాలేదు. మమ్మల్నే చెయ్యమన్నారు, పది పర్సెంటు పెంచుతామన్న మాటను దృష్టిలో పెట్టుకొని మేము పది పర్సెంటు పెంచి ఎలాట్ చేశాము. వారు తిరిగి దానిని తిరగతోడి పాత వారితోనే

భర్తీ అయ్యాయి కాబట్టి కొత్తవారికి సీట్లు లేవని చెప్పారు. బి.సి.లకు వున్న హాస్టల్స్ తక్కువ, సీట్స్ తక్కువ కనుక కొత్తగా బి.సి.లకు హాస్టల్స్ పెట్టండి. నా నియోజక వర్గంలో కనీసం నాలుగు హాస్టల్స్ పెంచండి. మాది రాజకీయంగా నిర్లక్ష్యం చేయ బడిన ప్రాంతం. మిగిలిన వారితో సమానంగా ముందుకు తీసుకురావలసిన ప్రాంతం కనుక అక్కడ మరి నాలుగు హాస్టల్స్ కొత్తగా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. కన్వర్టెడ్ క్రిస్టియన్స్‌ను హరిజనులుగా గాక బి సి.లుగా లెక్క కడుతున్నారు. ఈ అవగాహన మారాలి. వారిని హరిజనులుగానే చూడండి. ఇది పాలసి మేటర్. కమ్మవారు, రెడ్లు క్రిష్టియన్స్‌గా-కన్వర్ట్ అయితే వారిని క్రిష్టియన్స్‌గా పరిగణించండి కాని హరిజనులు క్రిస్టియన్స్‌గా కన్వర్ట్ అయితే వారిని హరిజనులుగానే చూడండి. గృహ నిర్మాణ విషయానికి వస్తే మా దగ్గర వున్న జిల్లా మేనేజరును కొత్త ఇండ్లు కడుతున్నారా అని అడిగితే సగం పూర్తి అయిన వాటిని పూర్తి చేయడమే కష్టంగా వుంది, ఇంతవరకూ ఇండ్లలో చేరిన వారు డబ్బు కడితే, బాకీలు వసూలు అయితే మా జీతాలు పోనూ డబ్బు మిగిలితే, సగం అయినవి పూర్తి అయితే అప్పుడు కొత్తగా కట్టే ఇండ్ల గురించి ఆలోచిస్తామని అంటున్నారు. నిధులు రిలీజ్ చేసి కొత్తవాటిని కూడా చెకప్ చేయండి. హాస్టల్ వార్డెన్స్ పంటవాళ్ళపై అజమాయిషీ చేయడమే గాక పిల్లలకు చదువు చెప్పే బాధ్యత కూడా వార్డెన్స్‌పై పెట్టాలి. హాస్టల్స్ పిల్లలూ అటూ ఇటూ తిరగకుండా వారిని కూర్చోపెట్టి చదివించే బాధ్యత తీసుకోవాలి.

అధ్యక్ష, హాస్టల్స్ విషయంలో, నిన్నగాక మొన్న టివిలో చూపించారు. పందులు అక్కడే, పిల్లగాళ్ళు అక్కడే, వంట అక్కడే, తినడం, వండడం అక్కడే. వాన కురవడం, గరీబు పేరుకు పోవడం, ఈ విషయాలన్ని చూపించారని మనవి చేస్తున్నాను. కనీసం బాధ్యతను లోకల్ వారికి, అధికారులకు అప్పచెప్పినా వారు బాధ్యతలను ఎంత వరకు నిర్వర్తిస్తున్నారు ? వార్డెన్స్ కింగ్స్ లాగా తయారయారు. వారి మీద ఎవరికీ ఏమీ ఆధిపత్యం, యాజమాన్యంలేదు. సైగా ఆదే టివిలో పిల్లలతో యింటర్వ్యూ చూపించారు. సబ్బులు లేవు, నీరులేదు, అన్నంలో పరుగులు వస్తున్నాయి, ఒకపూటే తిండి పెడుతున్నారు మొదలైన విషయాలను పిల్లలు చెప్పారు. టివి విలేకరి తత్సంబంధమైన అధికారిని అడిగితే 'ఏమండి మాకువచ్చే డబ్బు అది. మేము చేసే సదుపాయాలు అవి. ఉన్న డబ్బుకు అంతకంటే చేయలేము' అన్నాడు. దీన్ని లోతుగా పరిశీలించి స్ట్రీమ్‌లైన్ చేయండి. అందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించండి. వాస్తవంగా కలిగే సాధక బాధకాలను గురించి ఆలోచించండి. చక్కబరచే మార్గాలను అన్వేషించండి. యస్‌సి, యస్‌టిలకు ఉద్యోగాల కల్పన విషయంలో నాకు ఇప్పుడే ఒక మిత్రుడు చెప్పాడు. ఇవి వరకు హౌస్ కమిటీలో తీర్మానాలను బట్టి యస్‌సి, యస్‌టిలకు ఉద్యోగంలో ఎవరికయితే ఒక సీటు రిజర్వు అయిందో ఆ కులంనుండి వస్తేతప్ప,

యింకో కులం వారికి యివ్వకూడదు అని వుంది. ఇప్పుడు, 3 సంవత్సరాల తరువాత క్యారీ ఫర్‌వార్డ్ పద్ధతిలో యిస్తారని తెలిసింది. యస్‌సి, యస్‌టి క్యాండిడేట్స్ దొరక్క కాదు యిచ్చేది. మన ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజ్ ఆఫీసులో వున్న ఆఫీసర్ల దురహంకారం, ప్యూడల్ మన స్తత్వం, పెత్తందారీ తత్వం వీటివల్ల హరిజనులకు, గిరిజనులకు ఎన్ని సంవత్సరాలు గడిచినా సీరియల్‌లో పేరు రాదు, పేరు పంపరు. 5 వాలని ఖాళీలు పెడుతున్నారు. 100 సంవత్సరాలు గడిచినా ఖాళీగానే వుండాలని చెప్పాలి. క్యారీ ఫర్‌వార్డ్ పద్ధతి ద్వారా యితరులను చేర్చుకోవడానికి అవకాశం యివ్వకూడదు. ఆ విషయంలో ఖచ్చితమైన యిన్‌స్ట్రక్షన్స్ యివ్వవలసిందిగా మనవి చేస్తున్నాను.

అడవుల విషయం గురించి చెబుతాను అధ్యక్ష, ఇప్పుడు మన రాష్ట్రంలో తగినంత భూభాగం షెడ్యూల్ ఏరియాలో వుంది. షెడ్యూల్ గ్రామాలు చాలా వున్నాయి. నేను మొదటి నుండీ మా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాను. అయ్యా ప్రాంతీయ స్వపరిపాలన వారికి యివ్వండి. రీజినల్ ఎటానమీ వారికి యివ్వండి. రీజినల్ అటానమీ వారికి యివ్వకపోతే ప్రైబల్ సమస్యలు పరిష్కారం కావని, ప్రైబల్ అభివృద్ధి జరగదని చెబుతున్నాను. పశ్చిమ బెంగాల్‌లో, డార్జిలింగ్‌లో, జరిగిన పద్ధతిలోనే యిక్కడ కూడా మీరు కౌన్సిల్ పెట్టండి. వారు హిల్ కౌన్సిల్ అంటే, మీరు ప్రైబల్ కౌన్సిల్ అనండి. ఇప్పటికైనా మీరు కొన్నిళ్ళు పెట్టే పద్ధతిని మానండి. అదే రీజినల్ అటానమీ, అదే కౌన్సిల్, ఏ పేరు పెట్టినా ఫరవాలేదు. ఆలశ్యం మటుకు చేయకండి. అదే సమయంలో, కొన్ని గ్రామాలను షెడ్యూల్ ఏరియాలో ఎక్కడయితే 25 శాతం కన్నా షెడ్యూల్ ప్రైబ్ జనాభా తక్కువ వుంటుందో ఆ గ్రామాలను డినోటిఫై చేయాలి. షెడ్యూల్ ఏరియా నుండి మినహాయించ వలసిందిగా సెంట్రల్ గవర్నమెంట్‌కు రికమెండేషన్ పంపించినట్లు తెలిసింది. అది నిజమైతే అంతకంటే దుశ్చర్య ఇంకొకటి లేదనీ, యిప్పటికైనా ఉపసంహరించుకోవాలనీ కోరుతున్నాను. దీనికి నిర్దుష్టంగా జవాబు యివ్వాలి. రెండు, చాలా గ్రామాలు యిదివరకు ఏవో కొన్ని పొరదాట్ల వల్ల షెడ్యూల్ గ్రామాలుగా వున్న గ్రామాలను షేడ్యూల్ ఏరియాలో చేర్చలేదు. ఆ విధంగా ప్రతి జిల్లాలోను కొన్ని గ్రామాలు వున్నాయి. నా నియోజకవర్గంలో కూడా వున్నాయి. అంతే కాకుండా ఈ మధ్యనే శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు, నరేంద్ర తదితర మిత్రులు వేసిన అన్‌స్టార్డ్ ప్రశ్న నం. 9331 ప్రశ్నకు Whether it is a fact that some of the tribal villages in Rayakal Mandal of Karimnagar district are not included in Integrated Tribal Development Agency. దానికి సమాధానంగా 'యస్ సార్' అన్నారు. If so, the steps taken by the Government to include them in the scheme so as to avail the benefits extended to the Tribals. The answer is: Since there is no Integrated Tribal Development Agency in Karimnager District, the question of including the above villages in Intigrated Tribal

Development Agency does not arise. అన్నారు. కొన్ని గ్రామాలలో గోండులు మాత్రమే వున్నారు. కరీంనగర్ జిల్లాలో షెడ్యూల్ ఏజన్సీ లేనంత మాత్రాన ప్రక్కనే వున్న వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలకు దాన్ని ఎటాచ్ చేయకూడదా? ఇదెక్కడి సిస్టమ్? ఇప్పటికయినా ఎక్కడెక్కడ అయితే మెజారిటీ షెడ్యూల్ గ్రామాలు వున్నాయో, షెడ్యూల్ ఏరియాలో చేర్చదగిన వారిని షెడ్యూల్ ఏరియాలో చేర్పించ వలసిందిగా మనవి చేస్తున్నాను. షెడ్యూల్డ్ షెడ్యూల్ విషయానికి వచ్చినప్పుడు, వీళ్ల అభివృద్ధికి ఒకటి ముఖ్యం. కోయలు, గోండులు, లంబాడీలు, ఎరుకల వారికి తమ తమ స్వంత భాషలు వున్నాయి. వారి మాతృ వాఙ్మయాన్ని వారు మరచిపోయే విధంగా చేయకండి. అది ప్రమాదం. వారి భాషలకు లిపి లేదు. ఒక స్క్రిప్ట్ అనేది పెట్టండి. తెలుగు అక్షరాలతో నేర్పవచ్చు. కోయ, గోండులకు వాచకాలను అలంకారానికి వ్రాసి పెట్టారు. లంబాడీల విషయంలో యింతవరకు ఒకటి కూడా వ్రాయలేదు. మేము మొదటి నుండీ చెబుతూ వస్తున్నాము. ఇప్పటికి అయినా తెలుగు అక్షరాలలో వారి మాతృభాషలో వారికి విద్య గరపడానికి ప్రయత్నించండి. అంతే కాకుండా, వారికి తెలుగు, ఇంగ్లీషు, హిందీ నేర్పించండి. వారి మాతృభాషలో వారు వ్రాసుకునే విధంగా చేయకపోతే మంచిదికాదని మనవి చేస్తున్నాను. దీనిమీద సీరియస్‌గా ఆలోచించండి. క్రొత్త లిపిని కనిపెడితే మంచిదే. వియత్నాం వుంది అధ్యక్షా, వాళ్ల భాషవేరు. లిపి మటుకు రోమన్ లిపి, యింగ్లీషు అక్షరాలు, ఆఫ్రికా ఖండంలో అనేక దేశాల్లో భాషలు వేరు. లిపి మటుకు రోమన్‌లిపి, ఇంగ్లీషు అక్షరాలు, ఇక్కడ వున్న తెగలకు మన తెలుగులో విద్య గరపడం తప్పుకాదు. తప్పకుండా ఆ విధంగా నేర్పవలసిందిగా మనవి చేస్తున్నాను. యస్‌టి విద్యార్థులు కొందరికి పబ్లిక్ స్కూల్సులో డెప్ట్ ఎవైలబుల్ స్కీమ్ క్రింద రూ. 2,500 ఇస్తున్నారు. కాసీ బిల్లు మటుకు ఎక్కువ అవుతోంది. వారు ఏమంటున్నారంటే, మొత్తం డబ్బు కట్టకపోతే మెడపట్టి బైటకు గెంటుతున్నారు. వారికి అయ్యే పూర్తి ఖర్చును ప్రభుత్వం భరించవలసిందిగా కోరుతున్నాను. క్రైబల్స్ విషయానికి వచ్చినప్పుడు వీరి పరిపాలనా పద్ధతి, క్రిమినల్ కేసెస్ విషయంలో ప్రత్యేక విచారణ చేస్తున్నారు. దురదృష్టం ఏమిటంటే, 1974లో మనం ఏదయితే క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సవరించామో, ఆ సవరించిన క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ క్రైబల్ ఏరియాలో, షెడ్యూల్ ఏరియాలో అమలు జరగడం లేదు. ఎందుకు అమలు జరుగడం లేదు? అందువల్ల రెండు రకాల నష్టాలు క్రైబల్స్‌కు కలుగుతున్నాయి. ఒక కేసు విచారణ కాలంలో విచారణా ఖైదీగా వున్నప్పుడు, శిక్ష పడినప్పుడు, విచారణ కాలంలో ఎంత కాలం జైలులో గడుపుతాడో దాన్ని మినహాయించి చేసే సౌకర్యం లేదు. రెండు, యాంటిసిపేటరీ బెయిల్ విషయంలో మిగతా వారికి వున్న సౌకర్యం వీరికి లేదు. వారికి సాధారణంగా ఈ రెండు నష్టాలు జరుగుతున్నాయి. షెడ్యూల్ ఏరియాలో సవరించబడిన సిపిసిని అమలు జరిపే విధంగా ఉత్తర్వులు జారీ చేయవలసిన అవసరం వున్నది.

యస్‌సి, యస్‌టి, సెల్స్ ఏమి అయినాయి? పని చేస్తున్నాయా? జిల్లా, రాష్ట్ర స్థాయిలో పీటిని పెట్టడం జరిగింది. ప్రతిచోటా హరిజనులు, గిరిజనుల మీద దౌర్జన్యాలు పెరిగాయి. ఇటువంటివి జరుగుతున్న ఏరియాలలో వారికి రక్షణ ఏమిటి? యస్‌సి, యస్‌టి సెల్స్ ఏమి చేస్తున్నాయి. వాటి అధికారాలు ఏమిటి? చట్ట ప్రకారం సౌకర్యాలు కల్పించడానికి ఆటంకాలు ఏర్పడితే, ఆ ఆటంకాలను ప్రక్కకు త్రోసి, వారికి రక్షణ కల్పించాలని వుంది. కానీ దాన్ని అమలుపరడం లేదు. ఇప్పటికైనా ఆ విషయంలో ఆలోచన చేయండని మిమ్మల్ని కోరుతున్నాను.

4.40 సగటున ప్రతి జిల్లాలో ఎస్.సి., ఎస్.టిలు అచ్చం కూలి చేసుకొని బ్రతుకుతున్నారు, మన లేబరు యాక్టును వారికి వర్తింప చేయడానికి ప్రభుత్వం దగ్గర ట్రయిబల్సుకు సంబంధించిన కూలీలు ఎంతమంది ఉన్నారనే ఐడెంటిఫై చేసి రెక్కా తేల్చే పద్ధతి ఏమైనా ఉందా? అది తేల్చండి, వారికి లేబరు యాక్టు వర్తింపజేసేటట్లు లేబరు ఆఫీసర్సును అవసరమైన సంఖ్యలో పెట్టండి. వారు అదిలాబాద్‌జిల్లాలో, రాజమండ్రిలో అనేకచోట్ల పని చేస్తున్నారు. ఈ చట్టం వారికి వర్తింపజేయాలని కోరుతున్నాను. ఐ, టి. డి. ఎలో అపిస్టెంటు కన్‌జర్వేటరు పోస్టులు ఖాళీగా ఉంటున్నాయి. ట్రయిబల్సుకు. ఐ. టి. డి. ఎ. వారికి, ఫారెస్టుకు వచ్చే తగాదాలు లేకుండా నివారించడానికి పెట్టిన పోస్టులు అవి. వాటిని భర్తీ చేయడం లేదు. దయచేసి వాటిని వెంటనే భర్తీ చేయండి. ఎక్కడైతే ఐ. టి. డి. ఎ. ఆఫీసులు నాన్ షెడ్యూల్డు ఏరియాలో ఉన్నాయో ఆ ఆఫీసు హెడ్ క్వార్టర్సు అన్నింటిని షెడ్యూల్డు ఏరియాస్‌కు తరలించండి. దానిని గురించి చూడండి. వడ్డెరలు ఎస్. టి. ల క్రింద చేర్చబడ్డారు. డి. ఎన్. టిల క్రింద ఉన్నటువంటి వాళ్ళలో ఒక్క వడ్డెరలే ఎస్. టిలుగా చేయకుండా వదలి పెట్టబడ్డారు. అది అన్యాయం. వారికి ప్రత్యేకమైన భాష ఉంది; ప్రత్యేకమైన ఆచారవ్యవహారాలు ఉన్నాయి. ఒక ట్రయిబ్‌గా గుర్తించడానికి కావలసిన లక్షణాలు అన్నీ ఉన్నాయి. కనుక వడ్డెరలను కూడా ట్రయిబల్ జాతుల లిస్టులో చేర్పించాలని మీకు మనవి చేస్తున్నాను. ట్రయిబల్సు అయితే మనకు ఉన్నారు. షెడ్యూల్డు ఏరియాలో ఒక భాగం, నాన్ షెడ్యూల్డు ఏరియాలో ఒక భాగం. కేంద్ర ప్రభుత్వంవారు ఇచ్చే నిధులన్నీ కేవలం షెడ్యూల్డు ఏరియాలో ఉన్నటువంటి ట్రయిబల్సుకే ఇస్తున్నారు కాని నాన్ షెడ్యూల్డు ఏరియాలో ఉన్న వారికి ఇవ్వడం లేదు: మాడా స్కీము క్రింద చేసేది కొద్దివి తప్ప. నా మనవి ఏమిటంటే -స్టేట్ గవర్నమెంటు ఒక స్టెప్ తీసుకోవాలి. రాష్ట్రంలో షెడ్యూల్డు ఏరియాలో ఉన్నటువంటి వారికి ఇచ్చేది వేరే. దానిని తగ్గించవద్దు. నాన్ షెడ్యూల్డు ఏరియాలో ఉన్నటువంటి ట్రయిబ్సుకు సెంట్రల్ గవర్నమెంటు నుంచి తగినటువంటి నిధులు వచ్చే విధంగా ప్రయత్నం చేయండి. అది లేకపోతే లాభం లేదని మనవి చేస్తున్నాను ఈ ట్రయిబ్సుకు గిరిజన కార్పొరేషన్సు ఉన్నాయి. ఆ గిరిజన కార్పొరేషన్సు ఒక వైపున ట్రయిబల్సు

దగ్గర కొంటున్నటువంటి సరుకుకు తగిన ధర ఇవ్వడం లేదు. రెండవ వైపున వారికి అమ్మవలసిన సరుకును కూడా సక్రమంగా అమ్మడం లేదు. వారు బిజినెస్ లైక్‌గా లేరు. ఎందుకంటే నేను పని చేసినా పని చేయకపోయినా నా నౌకరీ పోయేది ఏమీ లేదని ఉద్యోగస్థులు బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నారు. దానిని స్ట్రీమ్‌లైన్ చేయాలి. అటవీ సంపద తెచ్చుకొంటున్న బ్రయిబ్సుకు న్యాయమైన ధర చెల్లించాలి. వారికి అవసరమైన జీవితావసర వస్తువులు చౌకగా అందించాలని మనవి చేస్తున్నాను. ఈ మైనర్ ప్రొడ్యూస్ బ్రయిబల్సు వాడుకొనడానికి ఫ్రీగా ఇచ్చామని ఎద్దైతే అంటున్నారో అటువంటిదానిని వాడి గిరిజన కార్పొరేషనుకు అమ్ముతూ ఉంటే బ్రయిబల్ వెల్ఫేరు డిపార్టుమెంటు దానిని కొంత పన్ను రూపంలో తమ డిపార్టుమెంటు నుంచి భరించి ఫారెస్టు డిపార్టుమెంటుకు జమ చేయడం జరుగుతున్నది. పన్ను విధించడం ఉండి. వారు ఉచితంగా వాడుకొనడానికి ఇచ్చిన దానిమీద ఆ పని చేయడం మంచిది కాదని మనవి చేస్తున్నాను. రెండవది-గిరిజన కార్పొరేషనుకు తునికాకుల వ్యాపారాన్ని అప్పగించండి. ఫారెస్టు డిపార్టుమెంటునుంచి పూర్తిగా తీసివేయండి. అప్పుడు అది చక్కబడుతుంది. ఇప్పుడు జరుగుతున్న అనేక అనర్థకాలు పోతాయి.

ఈనాడు చాలా ముఖ్యమైనది భూమి సమస్య. బ్రయిబల్ ఏరియాలో ఉన్నటువంటి భూమిని మీరు ఏమి చేస్తున్నారు? మన లాండు ట్రాన్స్‌ఫర్ రెగ్యులేషను యాక్టును మీరు అమలు చేయడం లేదు. అమలు చేయాలంటే గొళ్ళేళ్ళమీద మరొకరి మీద పడుతున్నారు, పేదవాడి వెంట పడుతున్నారు. అక్కడ వాడు ఉండకుండా. కాని పెద్దపెద్ద భూస్వాములు జోలికి ఎవరూ పోవడం లేదేమిటి? తూర్పు గోదావరిజిల్లా తీసుకున్నా, పశ్చిమ గోదావరిజిల్లా తీసుకున్నా, వరంగల్ జిల్లా తీసుకున్నా అదిలాబాద్‌జిల్లా తీసుకున్నా రూ కోజూరూ ఒందల ఎకరాల భూములు నాన్ బ్రయిబల్ భూస్వాముల, ధనికుల చేతులలో ఉన్నాయి. అవి తీసుకోండని చెప్పాము. శాశ్వత పరిష్కారం ఏమి చెప్పాము? వెంటనే 5 ఎకరాల ఒరకు మాగాణీ కాని 10 ఎకరాల వరకు మెట్టదాని ఉన్నవారిని వుట్టకుండా ఆ పైన ఉన్నవారి భూమి అంతా ఉచితంగా మొత్తం తీసివేయండి, ఒక్కపైసా నష్టపరిహారం ఇవ్వకుండా అని చెప్పాము. రెండవది ఏమి చెప్పాము-5 ఎకరాల మాగాణీ లోపు, 10 ఎకరాల మెట్టలోపు ఉన్నటువంటి వారిని ఒక పథకం ప్రకారం ఫేజ్డుమానర్‌లో తొలగించండి. వారికి మరొకచోట అంత భూమి అయినా ఇవ్వండి. మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం అయినా ఇవ్వండి. ఏమైనా షెడ్యూల్డు ఏరియాలో నాన్‌బ్రయిబల్సు భూమి కలిగి ఉండకూడదు. భూమి ఒక జీవనాధారం, ప్రధానమైన ఉత్పత్తి సాధనం. అది బ్రయిబల్ చేతిలో ఉంటే బాగుపడతారు లేకపోతేలేదు. ఇంతవరకు దానిని పట్టించుకోవడంలేదు. ఇప్పటికైనా ఫేజ్డు ప్రోగ్రాం పెట్టుకోండి లేకపోతే లాభం లేదు. ఈ బ్రయిబల్సులో కూడా బలవంతులు, బలహీనులు ఉన్నారు. అందులో ముఖ్యంగా లంబాడాలను బ్రయిబల్సులో చేర్చిన తరువాత-బ్రయిబల్సుగా వారి అభివృద్ధికి

అన్ని విధాల తోడ్పడవలసిందే, నేను కాదనడం లేదు. కాని గోండుల భూములు, విస్తారంగా కొంటున్నారు. తగాదా అంతా గోండు వెల్ఫేర్ లంబాడాస్, కోయ వెల్ఫేర్ లంబాడాస్‌కు దిగింది. దయచేసి లంబాడాలు కోయల భూములుగాని గోండుల భూములు కాని కొనకుండా నిషేధం పెట్టండి. అది మీరు చేయకపోతే కోయలగూడాలు పోయి లంబాడాల తండాలు అవుతున్నాయి. షెడ్యూల్డు ఏరియాలో ఎవరైతే మొదటినుంచి పుట్టి పెరిగి అనాదిగా ఉన్నారో వారు అనామకుడుగా పాడై భిక్షగాడిగా తయారయ్యే పరిస్థితి వస్తున్నది. దీనిని గురించి నిర్లక్ష్యం చేయకుండా, ఆలస్యం చేయకుండా చర్య తీసుకోవాలి. ఇది చాలా ముఖ్యమైన విషయం. అట్లాగే ఉద్యోగాలలో కూడా లంచాదాలు ఎంతమంది ఉన్నారు, కోయలు ఎంతమంది ఉన్నారు, గోండులు ఎంతమంది ఉన్నారు ఇతరులు ఎంతమంది ఉన్నారు అని చూసి జనాభా నిష్పత్తి ప్రకారంగా ఎవరి వాటా వారికి కేటాయించండి. ఒకరి హక్కును ఒకరు హరించకుండా ఉండాలి. అది కనుక మీరు చేయకపోతే కోయలవాటా, గోండుల వాటా బలం కలిగిన లంబాడాలు లేకపోరే ఇంకొకరు కాజేసే పరిస్థితి వస్తుంది. నేను ఇది చెబితే శ్రీ గోవిందనాయక్‌గారికి కోపం రావచ్చు. రానియ్యి, నాకు ఏమీ అభ్యంతరం లేదు. బలహీనమైనవారిని బలపంతుడు క్రుంగేటటువంటి అవకాశం మనం కలిగించవలసిన పని లేదు. వీరి జనాభా ఎంత ఉందో చూసి వారి నిష్పత్తి ప్రకారం ఉద్యోగాలలో ఉంచండి. తబ్బులు రేటాయింపు కూడా అట్లాగే చేయండి. కాని కోయల భూములు, గోండుల భూములు కొనవలసిన పని లేదు. కోయలకు, గోండులకు ఉన్నటువంటి రిజర్వేషన్సు వీరు ఆక్రమించుకొనడానికి వీలు లేదు. గ్రామ పంచాయతీలు అట్లాగే అవుతున్నాయి, మండలాలు అట్లాగే అవుతున్నాయి, ఎమ్. ఎల్. ఎ సీట్లు అట్లాగే అవుతున్నాయి. డాక్టరు పోస్టులు, ఇంజనీర్ల పోస్టులు, ఇతర ఉద్యోగాలు అన్నీ అట్లాగే అవుతున్నాయి. నా నర్సంపేట టౌన్‌లో ఉన్న వల్లభనగర్ అనే హాస్టలులో ఈ రోజున ఒక్క కోయపిల్లవాడు లేడు. మొత్తం లంబాడాలు ఉన్నారు. ఉన్నందుకు నేను బాధ పడడం లేదు, సంతోషమే. కాని కోయ వాడు లేకుండా పోయే పరిస్థితి కల్పించడం ప్రమాదం. మీరు చూడడం లేదు, అనుకోకుండా జరిగిపోతున్నది. సాపేక్షికంగా చూసినప్పుడు లంబాడాలు కాస్త మిగిలినవారి కన్నా, మిగిలిన ట్రయిబ్సు కన్నా కష్టపడి పనిచేసి ఎక్కువ ఉత్పత్తి చేసుకొని అగ్రవర్ణాలతో నిలబడి పోటీ పడగలిగిన స్థోమత కలిగినవారు. వీరిని కోయలమీద ఫ్రీగా వదిలితే వీరిని క్రుంగడం తప్ప ఏమీ లేదు. దయచేసి మీరు ఆ రక్షణ వారికి కల్పించవలసి ఉంటుంది. విద్యా విషయం చూస్తే ఆ ఏజన్సీ ఏరియాలలో మీరు గ్రామగ్రామానికి ఆశ్రమ పాఠశాల పెట్టే స్కీము తీసుకోండి. ఆశ్రమ పాఠశాలలద్వారా వారికి విద్యా వ్యాప్తి జరుగుతుంది. రానున్న మూడు సంవత్సరాలకు మీరు ఒక స్కీము తీసుకోండి. స్కూలుకు వెళ్ళగలిగిన పిల్ల, పిల్లవాడిని-ఎవరినైనాసరే-అందరినీ ఆశ్రమ పాఠశాలలో చేర్పించాము, స్కూల్సులో లేకుండా బైట తిరుగుతున్నవారు ఒక్కరు కూడా లేరనే

విధంగా మీరు పూర్తి చేయాలి. దానికి మూడు సంవత్సరాల గడువు పెట్టుకోవాలని మనవి చేస్తున్నాను. ఎస్. సి., ఎస్. టిలకు పెరుగుతున్నటువంటి అవసరాల దృష్ట్యా వారికి పెపరిట్‌గా కొన్ని కాలేజీలు పెట్టవలసిన అవసరం ఉంది. యూనివర్సిటీ అనేది వెంటనే అంత అవసరం లేకపోయినా ఏసీసం డిగ్రీ కాలేజీల వరకు అయినా పెట్టడం అవసరం ఆవుతుందని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

....

శ్రీ కె. నూకరాజు (పాయకరావుపేట) :— అధ్యక్ష, సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు ప్రవేశ పెట్టిన డిమాండును మనస్ఫూర్తిగా సమర్థిస్తూ కొన్ని విషయాలు వారి దృష్టికి తీసుకొని రాదలచుకున్నాను. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు అయినా షెడ్యూల్డు కాస్ట్‌వారి తాలూకు స్థితిగతులు మెరుగు పడలేదు. ఈ ప్రభుతం హయాములో ముమ్మరంగా కార్యక్రమాలు చేబట్టి వీరి తాలూకు అభివృద్ధికి, సంక్షేమానికి ఎంతో కృషి జరిగింది. అందుకు ప్రత్యేకమైన అభినందనములు తెలియజేస్తున్నాను. హౌసింగు విషయం మనవి చేస్తాను. ఎస్. సి లొకాలిటీస్‌లో సైట్‌లో కాలనీలు చేయాలని ఒక నిర్ణయం తీసుకోబడింది. అయితే ఎగ్జిస్టింగు సైట్ ప్రస్తుతం ఉన్నటువంటి పరిస్థితులలో వారికి చాలడంలేదు. అక్కడ గ్రామకరణ కాని పోరంబోకు స్థలం కాని ఉంటే తప్ప ఆ గ్రామంలో కాలనీ చేయడం చాలా సమస్యగా ఉంది. అందువల్ల దీనికి ప్రభుత్వం చట్టపరంగా మార్పు తీసుకొని వస్తే తప్ప ఆ గ్రామంలో ఆ హౌసింగు కాలనీ చేయడం కష్టంగా ఉంటుంది. ముఖ్యంగా విశాఖపట్టణం జిల్లా పాయకరావుపేట మండలంలో మంగపురం, సత్యవరం, ఆరట్లకోట మొదలైన గ్రామాలలోని భూములు చాలా ఖరీదైనవి ఆ రైతులు సన్నకారు రైతులు కావడంవల్ల కోర్టుకు పోవడం, కోర్టులో అది చాలా
ప్రశ్న 4.50 సంవత్సరాలపాటు పెండింగులో ఉండడంవల్ల చేయలేని పరిస్థితి ఏర్పడుతున్నది. అందు చేత యిటువంటి చోట్ల చేయాలంటే సమస్యగా ఉంది కాబట్టి ప్రభుత్వము ప్రత్యేకముగా నిర్ణయం చేసుకోవాల్సిన నిర్ణయం ఉంది. మండలానికి 125 యిండ్లు కట్టాలని ప్రభుత్వము నిర్ణయించింది. అయితే ఒక్కొక్క నియోజకవర్గంలో అయిదారు మండాలాలు ఉన్నాయి. కొన్ని నియోజకవర్గాలలో రెండేసి మూడేసి మండాలాలు ఉన్నాయి. ఆ విధముగా చేస్తే కొన్ని నియోజకవర్గాలకు నష్టము వస్తుంది. కాబట్టి జనాభా ప్రాతిపదికగా తీసుకొని యిండ్ల నిర్మాణము చేపట్టాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను. ఎందుకంటే కొన్ని నియోజకవర్గాలలో 50 వేలో, ఆరవై వేలో జనాభా ఉండడము తటింది. కొన్ని చోట్ల 30 వేలో, 40 వేలో జనాభా ఉండడము తటిస్తుంది. కాని జనాభా ఎక్కువ ఉన్న చోట్ల ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ విధానం వలన నష్టపోయే పరిస్థితి ఉంది. కాబట్టి జనాభా ప్రాతిపదికగా తీసుకుని మండాలాలలో యిండ్ల నిర్మాణము చేయాలని హౌసింగు మినిష్టరు గారికి తమ ద్వారా కోరుతున్నాను. అట్లాగే ఆర్. యల్. ఇ. జి. పి. క్రింద విశాఖ జిల్లాకు 400 యిండ్లు కేటాయించడం జరిగింది. హైబ్రిబ్ ఏరియాలో ఎక్కువ ఇచ్చారు.

రూరల్ ఏరియాలో అసలు యివ్వలేదు: దీని వలన గ్రామాలలో చేయవలసిన కార్యక్రమాలు చేయలేక పోతున్నామని, హౌసింగు విషయంలో హౌసింగు మినిష్టరుగారు శ్రద్ధ వహించాలని కోరుతున్నాను. యిక హాస్టల్సు విషయానికి వస్తే హాస్టలు హైస్కూలుకు దగ్గరగా ఉండాలని భావం అభిప్రాయం అందరి బోర్డర్సులో ఉంది. హాస్టల్సు క్రొత్తగా కట్టడానికి ప్రభుత్వం స్కీము తయారు చేసినది. యం ఆర్. ఓ. ఏ. యస్. డబ్ల్యు. ఓ. కలిసి స్థలాన్ని సేకరించి ఒక అభిప్రాయానికి వచ్చారు. కొన్నిచోట్ల హాస్టలుకు స్కూలుకు ఒక కిలో మీటరు దూరము ఉంటున్నది. వీరు యింత దూరం నడిచి వెళ్లాలంటే చాలా శ్రమ పడుతుంది. అట్లాగే స్థలము దొరకని పక్షములో స్కూలు బిల్డింగు ఉన్న ఆవరణలోనే ఏ యకరమో, అర యకరమో స్థలము తీసుకుని వీరి గురించి హాస్టలు భవన నిర్మాణము చేపట్టాలని కోరుతున్నాను. నా నియోజకవర్గమైన బొడ్డిచర్ల గ్రామంలో క్రొత్తగా బిల్డింగు శాంక్షను అయిన సందర్భములో గ్రామానికి దూరముగా కిలో మీటరు దూరములో స్థలాన్ని నిర్ణయించారు. కాని హాస్టలులో ఉండే బోర్డర్సుకు రోజూ మధ్యాహ్నం భోజనానికి కిలోమీటరు దూరము నడిచి వెళ్లి రావాలంటే వారికి శ్రమలో కూడిన పని. హైస్కూలు వైపు కూడా అయిపోతుంది. కాబట్టి దీని విషయంలో హైస్కూలు దగ్గర హాస్టలు బిల్డింగు గురించి స్థల సేకరణ చేయాలని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను. మేజరు పంచాయతీలలో హౌసింగు కాలనీలు ఏర్పాటు చేయాలంటే చాలా సమస్యగా ఉంది. కాబట్టి మేజరు పంచాయతీలలో అర్బన్ ఏరియాలలోలాగున ప్రత్యేకమైన గ్రాంటు మేజరు పంచాయతీలకు కూడా యివ్వాలని మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను. హరిజనవాడలలో కమ్యూనిటీ హాల్సు 50 వేల రూపాయలు పెట్టి నిర్మించారు. యిది సంతోషించదగ్గ విషయం. హరిజనుల సాయంకాలం పూట ఆ కమ్యూనిటీ హాలులో కూర్చుని తమ సమస్యలు గురించి చర్చించుకోవచ్చును. కాని బిల్డింగులో ఎలక్ట్రిసిటీ సదుపాయం లేదు. అందు గురించి ప్రతి కమ్యూనిటీ హాలుకు ఏ ఐదారు వేల రూపాయలో ఖర్చు పెట్టి, రేడియో సెట్టు, మైకు ఏర్పాటు చేస్తే వారికి అనుకూలంగా ఉంటుందని మంత్రిగారికి మీ ద్వారా మనవి చేస్తున్నాను. రిక్షా కార్మికులు మన రాష్ట్రంలో 20 లక్షల 30 వేల మంది ఉన్నారు. వారికి ప్రత్యేక సదుపాయం కలిగించి మే 1వ తేదినాడు దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. వారు త్రొక్కి-నంత వరకు త్రొక్కుతారు. తరువాత చేయలేరు. వారికి స్వయంపోషక పథకాలు ఏర్పాటు చేసి వారిని ఆదుకోవడానికి ప్రభుత్వము శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. వృద్ధాప్యపు పెన్షను, వితంతువుల పెన్షను విషయంలో ఉన్నటువంటి యిబ్బందులు గురించి శ్రీ ఓంకార్‌గారు చెబుతూ కొన్ని నిబంధనలను తొలగించాలని కోరినారు. జన్యూయిన్ కేండిడేట్‌కు తప్పకుండా వృద్ధాప్యపు పెన్షను శాంక్షను చేయాలి. కరువు ప్రాంతాలు ఉన్న జిల్లాలలో పెన్షను శాంక్షను చేయించాలి. వారికి ఆ మధ్య నెలలకు 150 రూపాయలు చెల్లించడం జరిగింది. అయిదు నెలల తరువాత ఏ విధమైన పెన్షను రాలేదు,

క్రొత్తగా లబ్దిదారులైన వారి అందరికి కూడా ఈ అయిదు నెలల పెన్షను ఆదనంగా శాంక్షను చేయాలని కోరుతున్నాను. మా నియోజకవర్గములో చేనేత కార్మికులు, ఫిషర్ మెన్ ఉన్నారు. హౌసింగు విషయంలో వీరికి ప్రత్యేకమైన కోటా ఉంది. కాని మండలానికి 125 యిండ్లలో ప్రత్యేకంగా వీరికి ఏవిధమైన కేటాయింపు చేయలేకపోతున్నాము కాబట్టి వీరికి ప్రత్యేకమైన కోటాఉంది కాబట్టివారు ఉన్నటువంటి గ్రామాలలో ప్రత్యేకమైన కోటా వీరి గురించి కేటాయించేందుకు ప్రభుత్వము ప్రత్యేకమైన శ్రద్దవహించాలని కోరుతున్నాను. పంచాయతీలలో హరిజనులు సర్పంచులుగా ఎన్నిక అయ్యారు.వారు సర్పంచ్ అయిన తరువాత కూలి పనికి పోలేరు, రిక్షా కార్మికుడు అయితే రిక్షా త్రొక్కలేరు. వీరికి గౌరవ వేతనము 100 రూపాయలు నెలకు యిస్తున్నారు.పంచాయతీ ఆఫీసరునుగాని, యం. ఆర్. ఒ. గాని వస్తే వారి కాఫీ ఖర్చులకు సరిపోదు మీరు యిచ్చే డబ్బు. హరిజన సర్పంచులకు నెలకు రెండు వందల రూపాయలు గౌరవ వేతనము ముఖ్యమంత్రిగారికి వారికి యిచ్చేటట్లు చూడాలని యీ సందర్భంలో కోరుతున్నాను. రూల్ ఆఫ్ రిజర్వేషను విషయంలో చూస్తే చాలా డిపార్టుమెంటులలో బాక్‌లాగ్ బాగా ఉంది. నేను యస్. సి. కమిటీ మెంబరుగా ఉండి చాలా డిపార్టుమెంట్సులో యీ విషయం అబ్జర్వ్ చేశాను. రూల్ ఆఫ్ రిజర్వేషను యస్. సీల విషయంలో సక్రమంగా అమలు జరిగేటట్లు చూడాలని కోరుతున్నాను. యీ అవకాశం యిచ్చినందులకు అధ్యక్షుల వారికి ధన్యవాదాలర్పిస్తూ వెలవు తీసుకుంటున్నాను.

....

శ్రీ బి. రాజయ్య :— (ఘనాపూర్) అధ్యక్ష, 1988-89 సంవత్సరపు మహిళాభ్యుదయం, శిశుసంక్షేమం, గిరిజన సంక్షేమం, గిరిజన ఉపప్రణాళిక, సాంఘిక సంక్షేమం మీద ప్రతిపాదించిన డిమాండ్లను నేను సంపూర్ణంగా బలపరుస్తూ మానవ సేవయే మాధవ సేవ అనే సూక్తికి కట్టుబడి మన రాష్ట్ర అధినేత, నాయకుడు అయివటువంటి శ్రీ యస్ టి రామారావు అట్టడుగున, హరిజన, గిరిజన, వెనుకబడ్డ తరగతుల అభివృద్ధి కొరకు తయారు చేసినటువంటి పథకాలు చూసినట్లయితే గత 13 సంవత్సరాలుగా ఏకదాటిగా పరిపాలించిన ప్రభుత్వము ఏవిధంగా చేసినది, గత ఏడు సంవత్సరాలుగా ఈ ప్రభుత్వం ఏమి చేసినది అనే విషయాన్ని మనం ఒకసారి ఆలోచించినట్లయితే గతములో సామూహిక బావులు చూసినట్లయితే 15 వేలు 20 వేలు రూపాయలు యిచ్చి గ్రామానికి ఒకటి చొప్పున త్రవ్వించి ఎంత అభివృద్ధి చేశాము అనే విషయం ఆలోచించినప్పుడు. ప్రస్తుత ప్రభుత్వము అధికారానికి వచ్చిన ఈ ఏడు సంవత్సరాలలో ఒక్కొక్క గ్రామములో 100కు పైగా బావులు త్రవ్వించి ఒక గణనీయమైన మార్పు తీసుకుని వచ్చి గ్రామంలో కూలి నాలి చేసుకుని బ్రతికేవారు.

వారికి ఏ అర ఎకరమో, ఒక యకరమో ఉంటే ఈ సామూహిక బావుల క్రింద పంటలు పండించుకుని వారు ఎంతో సంతోషపడుతున్నారంటే దానికి మనమెంతో ఆనందించవలసిన పరిస్థితి ఉందని మనవిచేస్తున్నాను. యిదివరకటిలాగ వర్షాలు మీద ఆధార పడకుండా యీ రోజున త్రవ్వించినటువంటి బావుల మీద ఆధారపడి కమర్షియల్ క్రాప్స్ వేసుకుని పంటలు పండించి సమాజంలో వారు కూడా యితరులతో పోటిపడి పని చేసే విషయంలో హరిజనులు ముందుకువచ్చి ఉత్సాహంగా అటువంటి పనులు చేసేందుకు పరిస్థితి ఈ ప్రభుత్వము కల్పించినందుకు మనమెంతో ఆనందపడవలసిఉంది. అట్లాగే గ్రామాలలో ఉన్నటువంటి బావులకు కరెంటు మోటర్లు, ఆయిల్ ఇంజన్లు ఏర్పాటు చేసినప్పుడు -మిత్రులు నాయక్ గారు చెప్పినట్లుగా-ఏ పథకాలయిస్తున్నారు, ఏ గ్రామానికి ఎంత ఖర్చు చేస్తున్నారు. ఆ పథకాలు అమలు సరిగా జరుగుతున్నవా లేదా, కేటాయించిన సొమ్ము పద్ధతి ప్రకారం ఖర్చు చేస్తున్నారా లేదా అనే విషయం ఆలోచించాలి ప్రతి సంవత్సరము కేటాయించిన డబ్బులు ఖర్చు చేసే పద్ధతే కాకుండా, ఖర్చు చేసిన దానిమీద ఏవిధంగానూ ప్రభుత్వానికి రెవిన్యూ రాకిపోయినప్పటికీ, వారు ఇంతవరకు వారి యొక్క అభివృద్ధి కొరకు సమాజంలోని ఇతర జాతులలో సమానంగా జీవించేట్లు భయపడకుండా వుండేటట్లు చూడవలసిన బాధ్యత ప్రభుత్వము మీద ఎంతయినా వుంది. ఈ బాధ్యతను ఏవిధంగా నిర్వర్తించాలో దాన్ని పదలి పేయకుండా, ప్రతి సంవత్సరము ఇచ్చే డబ్బులతో, దీనికి సంబంధించిన అగ్రికల్చరల్ ఆఫీసర్లు అయిలేనేమి, లేక పి.డి.ఓస్. అయితేనేమి, ఇతర సిబ్బంది అయిలేనేమి, ఈ స్కీమును అభివృద్ధి చేయడానికి అందరూ చక్కగా బ్రతకడానికి ఇంచార్జిగా బాధ్యతను అప్పజెప్పడానికి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలివ్వాలి. ప్రతి సంవత్సరం ఖర్చు చేసే డబ్బు సద్వినియోగపడానికి మార్గదర్శక సూత్రాలు ఏర్పాటు చేయాలి. అన్ని పథకాలకు ఈ రోజు రాష్ట్రములో హరిజనులకు ఫయినాన్స్ కార్పొరేషన్స్ ప్రతి జిల్లాలలో వున్నాయి. ఎన్నో రకాల స్కీములు వారి బాగోగులకు పని చేస్తున్నాయి. మార్జిన్ మనీ యిచ్చే స్కీము ద్వారా ఆ గ్రామంలో ఆ ప్రాంతములో ఎక్కడయితే కమర్షియల్ బ్యాంకులు లేని పరిస్థితి వుందో అక్కడ అప్పులు దొరకడం లేదు. అప్పులు అంటే ఏమిటో తెలియని పరిస్థితులు. ఈ రోజు సింగిల్ విండో సిస్టం ద్వారా. కొత్తగా ఏర్పాటు చేసిన దానిలో ప్రతి గ్రామంలో సహకార రంగముద్వారా ప్రభుత్వము తప్పకుండా హరిజనులకు రుణ సదుపాయం కలుగజేయాలి. సహకార బ్యాంకు అంటే భూమి వున్నవారికే అప్పు యిచ్చే అవకాశం వుంటుంది కాబట్టి, తప్పనిసరిగా వ్యవసాయ రుణాలే కాకుండా, కూలినాలి చేసుకొని బ్రతికేవారికి అక్కడ వారు ఏ పని చేస్తే బ్రతుకగలదో, దాన్ని ఆలోచనచేసి, గ్రూపు గ్యారెంటీ సిస్టం క్రింద వాళ్లకు అప్పులు ఇప్పించాలి. ఈ రాష్ట్రములో ఎక్కడ చూచినా 2శాతం వరకే అప్పు తీసుకొన్నవారు 98 శాతం అప్పు అనేది తెలియనివారు వున్నారు.

ఈ రోజు 15 శాతం హరిజనులకు రిజర్వేషన్ పాటించాలంటే తప్పకుండా, మొన్న యిచ్చిన రిజర్వేషన్ రాయితీ హరిజనులకు అనుభవించేటట్లు ఈ సింగిల్ విండో సిస్టం ద్వారా, ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. చాలా చక్కని కార్యక్రమాలు ఎప్పుడూ ఎరుగని కార్యక్రమాలు ఈ ప్రభుత్వము ప్రారంభించింది. నేను హరిజన కుటుంబములో పుట్టిన వాణ్ణి. వారి ఉద్ధరణకు పుట్టిన ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

హాస్టలు పరిస్థితులు చూద్దాము. నేను కూడా ఒక హాస్టలో వుండి చదువుకొని, వచ్చినవాణ్ణి. ఒకప్పుడు హాస్టల్లో వున్నప్పుడు, అన్నము ప్రొద్దున సాయంత్రము కూడా ఒకే గిన్నెతో కొలిచి పెట్టేవారు. అది తిని నీరు త్రాగి, పెరిగి ఈ రోజు ఈ స్థానానికి వచ్చిన పరిస్థితి వుంది. నేను అప్పుడు హాస్టల్లో వున్నప్పుడు నాయకత్వం వహించి, సరియైన తిండి పెట్టడం లేదని కూరగాయలు సక్రమంగా ఇవ్వడం లేదని ఉద్యమాలు చేపట్టి, అక్కడున్న బి.డి.ఓ. ను అయితేనేమి, హెడ్మాష్టరు అయితేనేమి, వాళ్ల ఎదుకు పోయి, అడిగి, సరియైన పద్ధతుల్లో అందించడానికి మేము మా హక్కులను సాధించుకునే పరిస్థితి ఆ రోజుల్లో వుండేది. ఇప్పుడు హాస్టల్ల పరిస్థితులు చూస్తే అధ్వాన్నంగా తయారయ్యాయి. మొన్న హాస్టళ్ళ విద్యార్థులు స్పీకర్ గారిని కలవడం జరిగింది. 34 సంపత్సరాల స్వతంత్ర భారత దేశములో మాకున్న హక్కులేమిటో తెలియని పరిస్థితి తిండి హాస్టల్లో సక్రమంగా పెట్టని పరిస్థితి వుంది. పిల్లల ఆరోగ్యము బాగులేని పరిస్థితి మందులు ఇవ్వని పరిస్థితులు ఈనాడు అక్కడ వుంటున్నాయి. ఇవన్నీ విద్యార్థులు వచ్చి, స్పీకర్ గారికి చెప్పుకోవడం జరిగింది. అందుకు సర్ ప్రైజ్ విజిట్స్ చేస్తామని అన్న తరువాత, వారి నాయకులు ఒప్పుకున్నారు బహుశా ఎక్కడో ఒక చోటకు వెళ్లి వుంటారు. ఆ రోజు ప్రభుత్వము దగ్గరకు వచ్చి రెప్రజెంటేషన్ ఇచ్చిన వారి ఆరోగ్యము సరిగాలేక, వాళ్ల పెదాలు పగిలిపోయి వున్నాయి. వాళ్లు అంత అనారోగ్యంగా వున్నారంటే, హాస్టళ్ల పరిస్థితులు ఎట్లా వున్నాయో ఒకసారి ఆలోచన చేయండి. ఈ నెల 24-26 తేదీలలో నా నియోజక వర్గపు హాస్టల్కు వెళ్ళి తనిఖీ చేయడం జరిగింది. అప్పుడు అక్కడి పరిస్థితులు చూస్తే, అన్నము దగ్గరకు పోతే వాసన, కూర దగ్గరకు పోతే వాసన, ఇలాంటి కూర, అన్నము తిని వాళ్ళు ఏ విధంగా బ్రతుకుతారు? దీన్ని విచారణ చేయాలి. సరియైన దర్యాప్తు చేసి, ప్రభుత్వము ధనం దుర్వినియోగం కాకుండా, బాధ్యత కలిగిన ప్రభుత్వము రాబట్టి, వాళ్ల ఆరోగ్యానికి సరియైన పోషణ ఇవ్వకపోతే, వాళ్ళు పైకి వచ్చే, ఏ విధంగా సేవ చేస్తారు?

హాస్టల్ భవనాలు కట్టే పరిస్థితి జరుగుచున్నది. నా నియోజక వర్గంలో 11 హాస్టళ్ళున్నాయి. ఒకే ఒక హాస్టలుకు భవనం వుంది. మిగతా మండల కేంద్రాలలో హాస్టలు భవనాలను వెంటనే మంజూరు చేయాలని కోరుతున్నాను.

రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేశారు. హరిజనుల అభివృద్ధికి ప్రతి జిల్లాకు 2-3 చొప్పున రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసి, హరిజనుల అభివృద్ధిని కాపాడాలని మనవి చేస్తున్నాను. ఈ రోజు హరిజన విద్యార్థులకు సౌకర్యము కల్పించిన దాన్ని చూస్తే, ఒకటవ తరగతి నుండి 10వ తరగతి వరకు వచ్చే పరిస్థితి చూస్తే, ఆఖరికి 10వ తరగతి పాస్ కాకుండా, ఉద్యోగాయలేక, రోడ్లమీద తిరిగి, చివరకు జేబులను కొట్టే పరిస్థితి సంభవిస్తుందని మనవి చేస్తున్నాను. వాళ్ళ తల్లిదండ్రులు కూలినాలి చేసుకొని బ్రతికేవాళ్ళు. వాళ్ళకు ఈనాడు పనులు లేవు. వుంటే సరియైన కూలి లేదు. చదువు కొని నిరుద్యోగులైన హరిజన విద్యార్థులకు ఆర్థిక సదుపాయాలు కలుగజేసి, అటు వాళ్ళ తల్లిదండ్రులకు పని కల్పించి వాళ్ళ కాళ్ళమీద వాళ్ళు నిలబడేటట్లు ఏదయినా సదుపాయాన్ని కలుగజేయండి. పదవ తరగతి పాస్‌కాని వాళ్ళకు ఏదో ఒక టెక్నికల్ కోర్సు ఇస్పించి, వాళ్ళకు ఉపాధి సౌకర్యము కలిగించి, మార్గదర్శక ప్రాయంగా వుండాలని మనవి చేస్తూ, ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ ఎం. రాజయ్య (ఆందోల్) :— అధ్యక్ష, ఈనాడు సోషల్ వెల్‌ఫేర్ వుమెన్ వెల్‌ఫేర్, బి.సి. వెల్‌ఫేర్ గురించి, మంత్రులు ప్రవేశపెట్టిన, ఈ డిమాండ్సును నేను మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను.

(ఇంటరప్షన్)

ఈ బడ్జెట్ మీద చర్చ జరుగుచున్న సందర్భంలో ముఖ్యంగా ఇది ఇంత పెద్ద బడ్జెటు అయినా, దీనికొక సీరియస్‌నెస్‌ను హౌస్‌లో కనబడకపోవడం విచారకరమైన విషయం. చాలా మంది ఒక్కొక్క సబ్జెక్టుపై గంటల తరబడి మాట్లాడేటటువంటి వారు, ఈరోజు ఈ వెల్‌ఫేర్ డిమాండ్సు అనేసరికి, వీటిని గురించి ఎవరు కూడా సుదీర్ఘంగా మాట్లాడక పోవడం విచారకరమైన విషయం. 'హరిజనులు, హరిజనులు' అని ఏకధాటిగా అరచి మాట్లాడే నాయకులు ఈరోజు హౌస్‌లో లేరు. ఆ నాయకులు లేక పోవడం చాలా విచారకరం. ఈనాడు చాలా విషయాలు చర్చకు వచ్చాయి. ముఖ్యంగా ఈ సమాజంలో అట్టడుగున వ్రపడివున్న హరిజన, గిరిజన, బడుగు వర్గాల సంక్షేమం కొరకు ఈ ప్రభుత్వము ఏ కార్యక్రమాలతే చేపట్టిందో, ఇంతకు ముందున్న కాంగ్రెసు ప్రభుత్వము కూడా ఇదే మాదిరి కార్యక్రమాలను చేపట్టి వుంటే, ఈనాడు ఈ ప్రభుత్వానికి ఖర్చుపెట్టే అవసరం వుండేది కాదు. స్వతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలు గడిచినా ఈనాటి పాఠశాలలు, విద్య ప్రతి గ్రామంలో ఎలా వున్నాయో కనిపిస్తున్నటువంటి దృశ్యము మీ దృష్టికి వచ్చి ఉంటుంది. ఈనాడు సమాజంలో ఒక మౌలికమైన మార్పు రావలసిన అవసరం చాల వుంది, ఆర్థికంగా ఒక మనుష్యుడు బాగుపడినంత మాత్రాన సామాజికంగా హక్కులను కూడా సంపాదించుకుంటాడు అన్నది పట్టిభ్రమ. ఏనాడో పూజ్యులు డాక్టరు అంబేద్కరుగారు సామాజిక స్వాతంత్ర్యం లేనిదే రాజకీయ స్వాతం

త్యము ఆర్థిక స్వాతంత్ర్యమునకు అర్థములేదని ఏనాడో చెప్పారు. కాని మనం చూస్తూ ఉండే హరిజనుల గురించి కానివ్వండి, గిరిజనుల గురించి కానివ్వండి ఈ సభలో జరుగుతున్నటువంటి చర్చల గురించి చూస్తుంటే సామాజిక స్వాతంత్రము లేదేమోనని సంపాదించలేక పోయారేమోఅని, నేను భావిస్తున్నాను. ఉదయం జరిగినటువంటి చర్చలలో బహుశః మీరు వినే ఉంటారు. ఒక టీ కొట్టుకు వెళ్ళి టీ తీసుకునేటటువంటి అదృష్టము లేదు వాళ్ళకు, అంటే వాళ్ళపైన దౌర్జన్యము జరిగింది. వాళ్ళ మీద ఎన్నో కేసులు, ఉల్టా వారినే కేసులలో ఇరికించారు. రెండు పక్షాలు పోరాడినప్పుడు రెండు పక్షాల వారిని కేసులలో ఇరికించడం అనేది పోలీసులకు పరిపాటి. ఉదయం చాయ కొట్టుకు పోయిన వారిమీద అత్యాచారము జరిగితే, హోం మినిష్టరుగారు చెప్పేఉన్నారు. సెక్షనులు 324, 147 కేసులు వారిమీద పెట్టే ఇరు పక్షాలు బుక్ చేసినటువంటి విషయం పోలీసు చేసే కార్యక్రమం అని మీతో మనవి చేస్తున్నాను. అంతే కాకుండా మరి గౌరవ సభ్యులు కూడా సలహా ఇచ్చారు దీంట్లో 7 పి. సి. ఆర్. ఏక్టు క్రింద కూడా మరి ఎందుకు బుక్ చేయలేదు? కంప్లైంటు వచ్చినప్పుడు టీ త్రాగడానికి వచ్చినప్పుడు కొట్టారు అని ఎఫ్. ఐ. ఆర్. ఇష్యూ అయ్యే ఉంటుంది. అస్పృశ్యత ఎట్రాక్టు అయ్యే టటువంటి పదాలు ఉపయోగించినపుడు ఎందుకు 7 పి. సి. ఆర్. క్రింద ఎఫ్. ఐ. ఆర్. ఇష్యూ చేయలేదు? తప్పకుండా ఆ సెక్షను పెట్టాలని మనవి చేస్తున్నాను. ఇకపోతే మన రాష్ట్రంలో దాదాపుగా 1981 సెన్సస్ ప్రకారంగా దాదాపు 15 పర్సంటు ఉన్నటువంటి హరిజనులు రేపేళ మనం లెక్క చేసినట్లయితే దాదాపు 94 లక్షలు ఖచ్చితముగా ఉంటున్నారని భావిస్తున్నాను. ఆ లెక్క ప్రకారంగా మనం చూసినా గాని కనీసం 19 లక్షల ఫ్యామిలీస్ ఖచ్చితంగా ఈ రాష్ట్రంలో ఉన్నాయని మీతో మనవి చేస్తున్నాను. ఆ దృష్టితో చూసినట్లయితే మరి ఈ 19 లక్షల ఫ్యామిలీస్‌కి ఒకవేళ లెక్క ప్రకారంగా చూస్తే ఇప్పుడు మనం చూసినా 18 లక్షల పిల్లలు చదువుతున్నట్లుగా మనకు లెక్కలు అంచేనాలు ఉన్నాయి. దీనిని బట్టి చూసినాగాని ఇంకా 20 లక్షల పైచిలుకు పిల్లలకు విద్య గరపవలసి నటువంటి అవసరం ఉంది. అధ్యక్ష, ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఒకవేళ కంపల్సరీ ఎడ్యుకేషను పెట్టి ఈ సందర్భంలో విద్య లేనిదే మరి అభివృద్ధి సూన్యము కాబట్టి ఈ హరిజనులకు కంపల్సరీ ఎడ్యుకేషన్ ఎట్‌లీస్టు ప్రైమరీ సెక్షను వరకు మనం పెట్టినట్లయితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఆ రకంగా చూసినా గాని 18 లక్షల పిల్లలు కనీసం 12 సంవత్సరాల లోపు ఉన్నటువంటి పిల్లలు కనీసం ఒక పది లక్షలు అయినా ఉంటారని మనవి చేస్తున్నాను. కంపల్సరీ ఎడ్యుకేషన్ ప్రయత్నం మరీ పెద్దను సరకు పెట్టినాగాని కనీసం పది లక్షల పైచిలుకు పిల్లలు చదువుకోడానికి అవకాశాలు ఉంటున్నాయని మనవి చేస్తున్నాను. అలాంటప్పుడు మరి ఈ కంపల్సరీ ఎడ్యుకేషన్ పల్లె పిల్లల పంచి విజ్ఞానము పెరగడమే కాకుండా కనీసం సమాజంలో ఇతర రంగాలతో వారు పోటీకడానికి కలసి మెలసి తిరగడానికి చాలా అవకాశాలు ఉన్నాయి.

ఈనాడు దాదాపుగా 2,210 హాస్టల్సు ఈ రాష్ట్రంలో ఉన్నాయి. కాని ఆ హాస్టల్సులో పరిస్థితి చూసినట్లయితే మీరు ఆశ్చర్యపోక తప్పదు. ప్రతి హాస్టలులో పిల్లల పరిస్థితి చాలామంది సోదర సభ్యులు చెప్పిఉంటారు. నేను ఒక సూచన చేయదలచాను. కనీసం మండలానికి ఒక గరల్సు హాస్టలు ఒక బాయిస్ హాస్టలు ఎస్. సి. లకు రెండు రెండు హాస్టల్సు కట్టడం అనేది చాల అవసరం. ప్రతి జిల్లాలో ఇప్పుడు రెసిడెన్షియల్ స్కూల్సు అనేవి స్థాపించారు దాని వల్ల పిల్లలకు చాల విద్య దొరుకుతుంది. కనీసం ఒక జిల్లాకి అజే కాకుండా, చేరే విద్యతోబాటు, సాంకేతిక విద్య కూడా చాల ఉపయోగకరంగా ఉంటుంది కాబట్టి ప్రతిజిల్లాకి, కనీసం రెండు, ఒకటి గరల్సుకి ఒకటి బాయిస్‌కి రెసిడెన్షియల్ పాలిటెక్నిక్స్ పెట్టడం అనేది చాలా బాగుంటుందని నేను మనవి చేస్తున్నాను. అంతే కాకుండా హరిజనులకు ఆర్థిక స్థోమతను పెంచడానికి ఈ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు తీసుకుంది. బిజినెస్ చేసేవారికి వేరే కార్యక్రమాలు అంటే వ్యవసాయ దారులకు వ్యవసాయం చేసుకునే వారికి కూడా ఎన్నో కార్యక్రమాలు చూపింది. దీనికి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. చాల మంది సభ్యులు ఈవేళ చెప్పిఉన్నారు. ఎన్నో సి.ఐ.వెల్సు త్రవ్వుతున్నా ఆ పనులు వారికి రాకుండా ఏ రికో కిరాయికి ఇచ్చి చేయించుకునే పరిస్థితి ఉంది. వారికి హరిజనులపైన అభిమానం, వారు బాగుపడాలి అనేటటువంటి ఆలోచన ఉన్నట్లయితే వారు మనస్ఫూర్తిగా కడరాడుగాని లేకపోతే ఈనాడు మీరు చూస్తూ ఉన్నారు ఇచ్చిన బావులు అన్నీ ఇచ్చిన కార్యక్రమాలు అన్నీ సరిగా నడవడంలేదు చాలావరకు డిలే జరుగుతోంది. దీనివల్ల ఎంత తొందరగా వాళ్ల ఆర్థిక పరిస్థితి బాగుపడాలి అనుకుంటామో అంత తొందరగా జరగడంలేదని మనవి చేస్తున్నాను. ఈ కార్యక్రమాలు సక్రమంగా నడపడానికి వారికి సహకరించాలని చెప్పి నేను మనవి చేస్తున్నాను. తెలుగు దేశం ప్రభుత్వం వచ్చిన తరువాత కనీసం ఉండడానికి నీడ లేదు. వాడు ప్రొద్దస్తమానం కష్టపడి చమటోడ్చి కనీసం కన్నార నిద్రపోవడానికి నీడ ఉంటుంది. గడచిన ప్రభుత్వాలు రెండు వేలు, నాలుగువేలు ఇచ్చి గుడిసెలు వేసి ఆ గుడిసెలు ఎన్నాళ్ళుంటాయి అని ఊహించకుండా ఏదైతే చేశారో ఎందుకు అంత తాపత్రయ పడ్డారో నాకు అర్థము కావడంలేదు. హరిజనులంటే రాజకీయ పరంగా వారిని ఉపయోగించుకోవాలనే ఉద్దేశంతో చేసి వోట్లు సంపాదించుకున్నారేమో అని అనుమానం పడడంలో ఏమీ తప్పులేదు, 19 లక్షల కుటుంబాలకు ఇరి ఈనాడు ఇళ్ళు కావలసివుటుంది అవసరం ఉంది. దాదాపుగా ఈ ప్రభుత్వం ఏర్పడిన తరువాత పక్కా గృహాల క్రింద 4 లక్షల ఇళ్ళు ఇప్పటికే కట్టారు. దానికి నేను చాల సంతోషపడుతున్నాను. ఆ నాలుగు లక్షల కుటుంబాలు కనీసం ఈ ప్రభుత్వాన్ని జన్మలో మరిచిపోరు. అంతేకాకుండా ఈ పక్కా గృహాల నిర్మాణం జరిగినప్పుడు మన దగ్గర కమ్యూనిటీ హాస్టల్సు కట్టేది ఒకపథకం మన ప్రభుత్వం చూపింది. కమ్యూనిటీ హాల్సు కట్టిన తరువాత ఆ హాల్సులో అన్నిసౌకర్యాలు కల్పించి ఒక లైబ్రరీ ఇతర

సౌకర్యాలు కూడా ఇమీడియట్‌గా కల్పించాలి. ఈ పథకంలో న్యాయం జరుగు లేదా ఎక్కడ ఏమీ జరుగుతోంది అనేది చూడడానికి ఒక కమిటీని వేసినట్లయితే వాళ్లకి ఇచ్చినటువంటి ఫండ్సు స్కీమ్సు పెరపెక్టుగా అమలు చేయించినట్లు అవుతుంది దానివల్ల ఇచ్చినడబ్బుని అయినా కనీసం సరిగా ఉపయోగ పడుతున్నదా లేదా ఆలోచించి మాగా వైపు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను. ఇపుడు హరిజన కాలనీలో రోడ్ల విషయంలో మెదక్ జిల్లాలో జరిగింది మా విఠల్‌రెడ్డిగారు మాటమాటకు చెబుతున్నారు. అక్కడ హరిజనుల డబ్బుతో సర్‌పంచ్ రోడ్డు తన యింటివరకూ వేసుకున్నారు. అ రోడ్డు హరిజన కాలనీకి ఉందా, లేక సర్‌పంచ్ ఇంటికి వేసారా అనేది యింతవరకూ తెలియడంలేదు. ఇటువంటి విషయాలలో అధికారులు శ్రద్ధ తీసుకోవాలి. హరిజనులకు కేటాయించిన డబ్బు వారికే ఖర్చుపెట్టాలి. ఇక హోషల్ వెల్‌ఫేర్ క్రింద ఎస్.సి. లిస్టులో 59 కులాలు ఉన్నాయి. ఈ అత్యాచారాలు జరిగినపుడు ఒకవేళ హరిజనుడు నాన్ హరిజన్‌చేత అగ్రకులాలవారిచేత చంపబడితే అతనికి 10,000 రూపాయలు యిస్తున్నారు. కాని కొన్ని కేసులలో హరిజనుడిని మరొక అగ్రవర్ణము వారి ప్రోద్బలంతో హరిజనునిచేత హత్యచేయిస్తే యీ డబ్బు యివ్వడంలేదు. ఈ విషయం యింతకు ముందు ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. అందువల్ల హరిజనుడే నాన్ హరిజన్ ప్రోద్బలంతో హరిజనుని చంపినట్లయితే అతనికి 10,000 రూపాయలు యిచ్చే ప్రొవిజన్ కల్పించాలని కోరుతున్నాను. ఇక్కడ హరిజనులమీద జరుగుతున్న ఎట్రాసిటీస్ విషయం మాట్లాడారు. అసలు యీ ఎట్రాసిటీస్ ఎవరు చేస్తున్నారు, ఈ ఎట్రాసిటీస్ చేస్తున్నవారు మనలోనే ఉన్నారు. ఆ నెపం యీ రాష్ట్ర ప్రభుత్వంపై వేస్తున్నారు. కాని బీహార్ రాష్ట్రంలో జరుగుతున్న హరిజనుల ఊచకోత విషయం ఏమి చేసారు, దేశం మొత్తం మీద యీ హరిజనులమీద అత్యాచారాలు జరుగుతున్నవి. వీటన్నింటినీ యిక్కడ ఖండించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఇ. శీతారామమ్మ:— అధ్యక్షా, సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమం శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండులను నేను బలపరుస్తున్నాను. ఈ సాంఘిక సంక్షేమ శాఖలో బి. సి., ఎస్. టి. ల సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలు ఉన్నవి. ఈ సంక్షేమ శాఖలో బడుగు వర్గాల, బలహీనవర్గాల వారికి సమాజంలో అట్టడుగున ఉన్న వీరి ప్రజాజీవనానికి కావలసిన చేతలు యీ ప్రభుత్వం కల్పిస్తున్నది కాబట్టి యిది చాలా సంతోషించవలసిన విషయం. ఇపుడు స్త్రీ సంక్షేమానికి 43 కోట్ల రూపాయలు గిరిజన సంక్షేమానికి 72 కోట్ల రూపాయలు, వెనుకబడిన తరగతుల సంక్షేమానికి 55 కోట్ల రూపాయలు కేటాయించారు. ఇవి చాలా తక్కువ కేటాయింపులుగా భావిస్తున్నాను. ప్రత్యేకంగా స్త్రీ సంక్షేమం కొరకు 43 కోట్ల రూపాయలు ఏమీ సరిపోవు. దేశంలోని

ఆహార ఉత్పత్తి కార్యక్రమాలలోగాని ఇతర ఉత్పత్తిలో ఎక్కువగా పాటుపడుతున్నది. కాబట్టి యిటువంటి ముఖ్యమైన శాఖకు 200 కోట్ల రూపాయలు అయినా యివ్వాలి. స్త్రీ సమాజంలో ప్రధానపాత్ర వహిస్తూ చెట్లుపెంచడం, ఆహార ధాన్యాల ఉత్పత్తిలోనూ ఎక్కువ శ్రద్ధ తీసుకొని గణతికెక్కిన విషయం ఐక్యరాజ్యసమితివారి నివేదికలో కూడా చెప్పడం జరిగింది. అందుచేత 43 కోట్ల రూపాయలు స్త్రీ సంక్షేమానికి సంపాదించినది సరిపోదని మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత స్త్రీలకు ఉపయోగపడే పనులు చాలా చేసారు. స్త్రీలకు, అగ్రికల్చరల్ పెన్షన్, గర్భిణీ స్త్రీలకు పెన్షన్, బాల బిహార్ ఏర్పాటు చేసారు. 16 శరణాలయాలు, స్త్రీ శరణాలయాలు ఏర్పాటుచేసి ప్రతీ మండలంలో తెలుగు మహిళా ప్రగతి ప్రాంగణాలు యీ ప్రభుత్వం వచ్చిన తరువాత పెట్టడం జరిగింది. అవి సంక్షేమ కార్యక్రమాలు చక్కగా నిర్వహిస్తున్నవి. కాబట్టి వీనికి రెట్టా యించిన డబ్బు చాలదు. ప్రతీ జిల్లాలో కూడా యీ ఓల్డు ఏజ్ హోమ్సు పెట్టాలి. ఈ హైదరాబాదు స్టేట్ హోమ్‌లో వృద్ధులకు నిర్వహిస్తున్న ఔషధాలయంలో పెట్టినవి సరిగా లేవు. అక్కడ సరైన వెహికిల్ లేదు. వారికి జబ్బులు వస్తే ఆస్పత్రికి పంపడాని సప్లయి లేదు. నేను స్టేట్‌హోమ్‌కు వెళ్ళి చూసాను. అక్కడ కేవలం యిద్దరు ఆయాలు మాత్రమే ఉన్నారు. పగలు రాత్రి ఇద్దరు ఆయాలు ఉండడానికి సరిపోదు. కాబట్టి అక్కడ ఇద్దరు ఆయాలు రాత్రిపగలూ, యిద్దరు ఆయాలు పగలు వేరే పని చేసే విధంగా స్టాఫ్‌ను పెంచాలని ఈ సంక్షేమ మంత్రిగారిని కోరుతున్నాను. అక్కడ వృద్ధులకు జబ్బులు వస్తే ఆస్పత్రులకు తీసుకువెళ్లడానికి సదుపాయం కొరకు ఒక వెహికిల్‌ను కూడా ఏర్పాటు చేయాలి. అక్కడ లక్ష్మి అనే ఆవిడకు జబ్బు వస్తే హాస్పిటల్‌కు వెంటనే తీసుకు వెళ్ళకపోవడంవల్ల చాలా యిబ్బంది జరిగింది. కాబట్టి వెంటనే అక్కడ ఒక వెహికిల్‌ను ఏర్పాటు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఓల్డ్‌ఏజ్ పెన్షన్స్ కోసం ఒక ఫండును ఏర్పాటు చేయాలి. అప్పుడు స్టేట్ హోమ్‌లో ఉన్న వృద్ధులకు జబ్బులు వచ్చినపుడు ఆ ఫండ్ నుంచి డబ్బు తీసి వెంటనే ఆ వ్యాధులను నయం చేయించడం జరుగుతుందికాబట్టి ఆ ఫండ్ వృద్ధులకు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

అధ్యక్ష, అంతేకాదు. స్త్రీల విషయానికొస్తే ఈ ప్రభుత్వం వచ్చాక గర్భిణీ స్త్రీల విషయంలోగాని, వృద్ధ స్త్రీల విషయంలోగాని, వితంతువులకుగాని కొంత సహాయం చేయడం జరిగింది. కాని ఆ సహాయం చాలదు. విడో పెన్షన్స్‌గాని, ఓల్డుయేజ్ పెన్షన్లుగాని ఎగ్రికల్చరల్ లేబర్స్‌కుగాని ఇదివరకు సాంక్షన్ చేసినవారికే ఇస్తున్నాము, కొత్తగా ఎవరికీ సాంక్షన్ చేయడం లేదు. కొత్తగా ఎవరూ విడోస్ కాకుండా ఉండరు, వృద్ధులు కాకుండా ఉండరు, వారికి పెన్షన్స్ ఇవ్వాలి కదా. ఈ రకంగా పెన్షన్స్ ఇచ్చే విధానంలో మార్పు జరగాలి. స్త్రీ సంక్షేమానికి కేవలం 43 కోట్ల రూపాయలు కేటాయించారు. రాష్ట్రంలోని జనాభాలో స్త్రీల శాతం పురుషులకంటే ఎక్కువ. ఉత్పత్తి చేసేది ఆమె

కాబట్టి స్త్రీల సంక్షేమానికి ఎక్కువ డబ్బు కేటాయించాలని, కొత్తగా ఓల్డ్ ఏజ్ పెన్షన్లు, వీడో పెన్షన్లు మంజూరు చేయాలని మనవి చేస్తున్నాను. అంతేకాకుండా ప్రతి జిల్లాకు ఓల్డుఏజ్‌హోమ్స్ విస్తరింపజేయాలని మీ ద్వారా మనవి చేస్తున్నారు. అలా అయితే వృద్ధ స్త్రీలకు రక్షణ కలుగుతుంది. కొడుకులు, కూతుళ్లు వున్నప్పటికీ ఎంతో మంది వృద్ధ స్త్రీలు భోజనానికి కూడా జరగని పరిస్థితిలో వుంటున్నారు కాబట్టి అలాంటి స్త్రీలకు ఓల్డ్‌ఏజ్ హోమ్స్ ప్రారంభించి రక్షణ కల్పించాలని మనవి చేస్తున్నాను.

ఇకపోతే బి. సి. హాస్టల్స్ గురించి, ఎస్. సి. హాస్టల్స్ గురించి-అలాగే గిరిజనుల సంక్షేమం గురించి మేము చెప్పవలసిన సమయం వచ్చింది. మా జిల్లాలో ఎంతమంది గిరిజనులకు ఇళ్లు కట్టించారు? వారికి ఏ విధమైన సహాయం చేస్తున్నారన్న సంగతి మాకు ఇంతవరకూ అర్థంకాలేదు. సోదర సభ్యులు రాజయ్యగారు చెప్పినట్లు మాకోటా మాకు ఇస్తున్నారు, కాని అక్కడ ఇళ్లు కట్టించేందుకు కావలసిన వనరులు లేవు, స్థలాలు లేవు స్థలాలు సేకరించడానికి కావలసిన డబ్బులేదు కొత్తగా ల్యాండ్ ఎక్విజిషన్ అవసరం లేకుండా గ్రామ కంఠంలోనో. బంజరు భూములోనో ఇళ్లు కట్టించాలంటే సరైన పట్టాలు కూడా లేవు. వారికి పట్టాలు ఇవ్వమని కలెక్టరుగారిని, ఆర్.డి.ఓ. గారిని నాలుగు సంవత్సరాలుగా అడుగుతున్నా వారికి పట్టాలు ఇవ్వలేదు. ఇలాంటి పరిస్థితి ఉంది. కాబట్టి గిరిజనులకు ఇళ్లు కట్టించే విషయంలో శ్రద్ధ వహించాలని కోరుతున్నాను. ఓంకార్‌గారు తమ నియోజకవర్గంలో గిరిజన ప్రాంతం ఎక్కువగా వుందని చెప్పారు. అన్ని చోట్ల కూడా గిరిజనులకు రావలసిన వాటా రావడంలేదు, వాళ్లకు కావలసిన సదుపాయాలు కల్పించలేకపోతున్నారు. ఈనాడు వెనుకబడిన తరగతులు, హరిజనులు, గిరిజనుల సంక్షేమం గురించి చర్చ జరుగుతోంటే సభ ఎంత నిర్మానుష్యంగా ఉందో, ఎంతడల్‌గా వుందో గిరిజనులకు కట్టించిన ఇళ్లు కూడా అట్లాగే వున్నాయి. నా నియోజకవర్గంలో మూడు సంవత్సరాలనుంచి ఇంతవరకూ ఇళ్లు కట్టించలేకపోయాం. స్థలాలు లేవు, ఎలా కట్టిస్తాం? స్థలాలు సేకరించాలంటే భూమి యజమానులు కోర్టుకు వెళ్ళి స్టే తెచ్చుకొంటారు. గిరిజనులను ఏమీ సహాయం చేయరా అని మేము అడిగితే ఎక్కడైనా స్థలం వుంటే మీరు చూడండి, ఇళ్లు కట్టిస్తామని గిరిజన కార్పొరేషన్ వారు అంటారు. మేము చూసేది ఏమిటి? రోడ్డు వేయాలంటే ప్రభుత్వం వేయడంలేదా? కాలువ త్రవ్వాలంటే ప్రభుత్వం త్రవ్వడంలేదా? అలాంటప్పుడు గిరిజనులకు ఇళ్లు కట్టించాలంటే ప్రభుత్వమే స్థలాలు చూడవలసిన అవసరం లేదా? గిరిజనులు ఏ కాలువ గట్లమీదో, చెరువు గట్లమీదో విపసిస్తున్నారు తప్ప వాళ్ళకు విపసించడానికి ఇళ్ళు లేవు. కాబట్టి నేను గృహ నిర్మాణ శాఖ మాత్యులకు మనవి చేసేది ఏమిటంటే స్థలాలు ఇవ్వవలసిన బాధ్యత వారిదే, ఇళ్లు కట్టించవలసిన బాధ్యత వారిదే. కార్పొరేషన్‌లో డబ్బు ఏమవుతోందిః ఏవో వంకలు చెప్పి గిరిజనులను చెట్లు, పుట్టలపెంట పంపుతున్నాం తప్ప వారికి ఇళ్ళు కట్టించడంలేదు.

గిరిజనులను ఇళ్ళు కట్టించాలంటే గిరిజనులు ఒక్కొక్క ఇంటికి 311 రూపాయల చొప్పున కట్టాలని అంటున్నారు. కాని వారు డబ్బు కష్టే పరిస్థితిలో లేరు కాబట్టి డబ్బు కట్టాలన్న ఈ నిబంధనను తొలగించాలని కోరుతున్నాను. ఇక షెడ్యూల్డు కాస్ట్స్ వారికి ఇళ్ల నిర్మాణం విషయం తీసుకొంటే వారికి 50 శాతం ఇళ్లు కట్టిస్తామని చెపుతున్నారు. మా జిల్లా సంగతి చెపుతాను. మా జిల్లాకు కలెక్టరుగా మహంతిగారు వచ్చారు. వారు ఏమన్నారు అంటే షెడ్యూల్డు క్యాస్ట్ వారు బేస్‌మెంట్‌వరకు కట్టుకొంటే వారికి ఇళ్ళు సాంక్షన్ చేస్తామన్నారు. ఇళ్ళు బేస్‌మెంట్‌వరకు ఇల్లు కట్టుకోవాలంటే 2, 3 వేల రూపాయలు కావాలి, ఆ డబ్బు ఎక్కడినుంచి తెస్తారు? అందువల్ల హరిజనులు బేస్‌మెంట్ వరకు కట్టుకొనే విధానం, అలాగే గిరిజనులు 310 రూపాయలు ప్రాథమిక సభ్యత్వం కట్టాలన్న నిబంధనను వెంటనే తొలగించి వారికి 8 వేల రూపాయల ఖర్చుతో ఇళ్ళు కట్టించాలని కోరుతున్నాను. ఈనాడు అన్ని ధరలు పెరిగిపోయాయి కాబట్టి 8 వేల రూపాయలు చాలవు కాబట్టి ఒక్కొక్క ఇంటికి రు 10 వేలు అయినా ఖర్చుపెట్టి ఇళ్ళు నిర్మించే కార్యక్రమం చేపట్టాలని కోరుతున్నాను. హరిజనులు బేస్‌మెంట్‌వరకు ఇళ్ళు కట్టుకొంటే ఇళ్ళు సాంక్షన్ చేయాలన్న ఆర్డర్ మంత్రిగారు ఇచ్చారా లేక కలెక్టరుగారు ఇచ్చారా అన్న విషయం మాకు తెలియజేయాలి. ఈ నిబంధనఉల్ల నాకు ఇచ్చిన కోటా మురిగిపోయింది, మేము ఇళ్ళు కట్టించకలేకపోయాం అంటారు కాబట్టి ఈ విధానంలో మార్పు చేయాలని మనవి చేస్తున్నాను. ఇక అంగన్‌వాడీల విషయానికి వస్తే నా నియోజకవర్గంలోని పల్లెపట్టులలో అంగన్‌వాడి సెంటర్స్ ఏర్పాటు చేశారు ఐ. సి. డి. ఎస్. సెంటర్స్ పెట్టారు. వాటిలో 10వ తరగతి పాసైన అమ్మాయిలు, డిగ్రీ పాసైన అమ్మాయిలు పని చేస్తున్నారు. వారు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటవరకు పిల్లలకు పౌష్టికాహారం ఇవ్వడం, ప్రాథమిక విద్య చెప్పడంవంటి పనులు చేయాలి. మధ్యాహ్నం గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహారం ఇవ్వాలి. అక్కడ పనిచేస్తూనే వారు బయటకువెళ్ళి గర్భిణీ స్త్రీల రికార్డు తేవాలి. కాని వారికి ఇచ్చేది నెలకు 250 రూపాయలు, ఇది సెంట్రల్ స్కీము వారికి ఇచ్చే 250 రూపాయలు చాలదు, కాబట్టి కనీసం 500 రూపాయలైనా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం రెకమండ్ చేయాలని కోరుతున్నాను. మండలానికి ఎన్ని బి. సి. హాస్టల్సు ఇచ్చారు? కొన్ని ఇచ్చారనుకోండి. కాని వాటికి స్వంత భవనాలు లేవు, నా నియోజకవర్గములో ఇంత వరకు కట్టలేదు. హాస్టళ్ళు ఎలా జరుగుతున్నవి, వార్డన్స్ ఎలా చేస్తున్నారనే విషయము సోదరులు చెప్పారు. వార్డన్సు సక్రమమైనటువంటి పని చేయడం లేదు. నాలుగు హాస్టళ్ళకు ఒక వార్డన్ వుంటాడు. అలాంటప్పుడు హాస్టళ్లను మేయిన్‌టన్ చేసే విధానం ఏమిటి? దానిలో మార్పు తీసుకురావాలి. ప్రతి హాస్టలుకు ఒక వార్డెను వుండాలి లేక పోతే మనము ఇచ్చే డబ్బు పిల్లలకు చేసే సేవ వుపయోగపడడం లేదు. డిగ్రీలు

చదివిన వారిని వార్డెన్సుగా వేస్తున్నారు. కాబట్టి వారు పిల్లలకు విద్య చెప్పే విధానములో కూడ గట్టి శ్రద్ద తీసుకోవాలి. బయటకు వెళ్ళి షిఫ్టర్లు చేసే బదులు పిల్లలకు వారు విద్య చెప్పేట్లు చేయాలి. బోతే హాస్టళ్లలో పనిచేసే వారికి రోజుకు 4 రూపాయలు యిస్తున్నారు. ఇది చాలా అన్యాయం. హాస్టల్‌లో పనిచేసే ఒర్కర్సుకు కనీసం నెలకు 600 రూపాయల జీతం యివ్వాలి. ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజి నుండి వచ్చిన వారికి వేయి రూపాయలు యిస్తున్నారని చెబుతున్నారు. వాని హాస్టల్స్‌లో పని చేసే వారికి మాత్రం రోజుకు నాలుగు రూపాయల చొప్పున యిస్తున్నారు. కాపాటీకి గాని, కుక్‌కు గాని, ఎసెండరు గాని చాలా తక్కువ జీతం యిస్తున్నారు, అందుకని వారి విషయం ఆలోచించాలి. అదే విధంగా హాస్టల్స్‌కు ఎక్కువ డబ్బు కేటాయించి తగిన సదుపాయాలు కల్పించాలని కోరుతూ నెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. సత్యనారాయణ (ఇబ్రహీంపట్నం) :— అధ్యక్ష, ఈనాడు ప్రవేశ పెట్టిన సాంఘిక సంక్షేమం, షెడ్యూల్డ్ కాస్ట్స్, షెడ్యూల్డ్ ట్రైబ్స్, మహిళా సంక్షేమము పద్దులను మనస్ఫూర్తిగా ఆభినందిస్తున్నాను. ఈ రాష్ట్రము తనకు వున్న బడ్జెటులో సంక్షేమ పధకాల క్రింద యింత పెద్ద పీట వేసినందుకు, బలహీనవర్గాల వారి ఆర్థిక జీవన ప్రమాణాలను పెంపొందించడానికి ఖర్చు పెడుతున్న ఎన్ని కోట్ల రూపాయలు అనుత్పాదక వ్యయం క్రింద గాకుండా, వారి ఆర్థిక, జీవన ప్రమాణాలను పెంచడానికి పెట్టుబడి క్రింద పెడుతున్నందుకు ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని అభినందిస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. సాంఘిక సంక్షేమశాఖ క్రింద యిక్కడ మాకు ఇచ్చిన దానిలో ప్రణాళిక, ప్రణాళికేతర పద్దుల క్రింది ఎస్. టి. లకు విమెన్‌కు ఏ విధంగా అయితే సెపరేట్‌గా వుందో అదే విధంగా హరిజనులకు కూడ సెపరేట్ బడ్జెటు వుండాలి. ఇక్కడ రు 169 కోట్లు కేటాయించారు, రిజ్ కార్మికులకు దుస్తులు యిచ్చారనుకోండి, అది యిందులో వుంది, బలహీనవర్గాల వారికి గృహ నిర్మాణం అన్నారు, అందులో 50 పర్సంటు ఎస్. సి. లకు 50 పర్సంటు యితరులకు అని, యిట్లా దాదాపు 16,17 పద్దులు వుంటే 9 పద్దుల దాకా అన్ని ఒర్గాలవారికి సంబంధించినవి వున్నవి. అందుకని ఎస్. సి. లకు సెపరేట్ బడ్జెటు ఇవ్వాలి. రెండవది, ప్రాంతాలవారీగా 1981 సెన్సస్ ప్రకారము ఎస్. సి., ఎస్. టి లు ఎక్కువ వున్న చోట ఎక్కువ బడ్జెటును కేటాయించాలి. ఉదాహరణకు తెలంగాణ ప్రాంతములో 42 పర్సంట్ ఎస్. సి. లు వున్నారు, 52 పర్సంటు ఎస్. టి. లు వున్నారు, దాని ప్రకారము జిల్లాల వారీగా ఎక్కడైతే ఎక్కువ వున్నారో అక్కడ ఎక్కువ యివ్వాలి. సాంఘిక సంక్షేమం క్రింద ఇక్కడ ఆరు పాయింట్లు చెప్పారు. విద్యా సౌకర్యం, శిక్షణా సౌకర్యం పౌర సరఫరా ఇండ్ల స్థలాలు, యీ రకంగా హరిజనుల ఆర్థిక సహాయం చేస్తున్నామన్నారు. అయితే ఆర్థికంగా వెనుకబడిన అట్టడుగు వర్గాల వారికి చేయూత నివ్వాలని ఎంతో మంది అమ

భవంతో చేసిన దానిని, రాజ్యాంగ పరంగా చేసిన దానిని కొంత మంది అధికారులు ఏ విధంగా పక్క దారులు పట్టిస్తున్నారో ఉదాహరణలు చెబుతాను. ఇవాళ ఆర్థిక సహాయం క్రింద హరిజనులకు కమ్యూనిటీవెల్స్ యిస్తున్నారు. ఇంతకు ముందు ఒక బావికి 40 వేల రూపాయలు యిచ్చేవారు. ఆ తరువాత 25 వేలు చేశారు. మొన్న జీవనధార పథకం క్రింద 19,400 రూపాయలు చేశారు. మా రంగారెడ్డి జిల్లా మెట్ట ప్రాంతము. 19 వేల రూపాయలతో బావి త్రవ్వడం కష్టం. 40 వేలు యిచ్చిన రోజుల్లోనే సరిపోక పోతే కలక్టరుకు ఫిర్యాదు చేసుకొని మరో పది వేలు తెచ్చుకున్న సంఘటనలు వున్నవి. మరి అలాంటప్పుడు 19 వేలు ఏ విధంగా సరిపోతాయి? ఎస్. పి. కార్పొరేషను, డైరక్ట రేట్ వారు జీవనధార క్రింద యిన్ని కోట్లు యిస్తామంటున్నారు. కాని మా మెట్ట ప్రాంతాలలో ఎటువంటి పరిస్థితులలోను 19,400 రూపాయలతో బావి త్రవ్వుకొని హరిజనులు బాగుపడ్డారు. దాని గురించి ఆలోచన చేయాలి. మెట్ట ప్రాంతాలలో వరి సాగుబడిలేని చోట ఆక్కడ వున్న నీరుతో పండ్ల తోటలు పెంచుకోడానికి హరిజనులకు ఎకరానికి 5,800 రూపాయలు సహాయం చేస్తున్నారు. అయితే దానికి కంచె వేసుకోడానికి 800 నుండి 1000 రూపాయలు కావాలి. కాని అధికారులు మాత్రము కంచె వేసుకోడానికి రెండు వందల రూపాయలు కూడ యివ్వడం లేదు. హరిజనుల బాగోగుల గురించి 5,800 రూపాయలు యిస్తున్నప్పుడు కంచె వేసుకోడానికి ఎందుకు ఇవ్వడం లేదు. ఒక మేక చాలు, కంచె లేకుంటే ఆ 5,800 రూపాయం తోటను ఒక రోజు మేసి పోతుంది. అంటే యిది అధికారుల నిర్లక్ష్యంవల్ల జరుగుతున్నది. అంతేగాదు, మొన్న హరిజనులకు గేదెలు యిస్తాము. వారి జీవన ప్రమాణాలు పెంచుతామన్నారు. హర్యానాలో వున్న పంకర జాతి దూడలను తెచ్చి యిక్కడి హరిజనులకు యిస్తారట. ఒక హరిజనుడికి ఆరు నెలల దూడను యిస్తే దానిని మూడు ఏండ్ల దాకా సాకాలి. ఆ పశువుకు రోజుకు 20 రూపాయల దానా పెట్టాలి. తాను, తన పిల్లలను పోషించుకోలేని హరిజనుడు రెండున్నర సంవత్సరాల పాటు రోజుకు 20 రూపాయల దానా పెట్టాలి, అప్పుడు అది కట్టి పాలు యిస్తే వీడు బాగుపడుతాడు. ఇట్లా యీ విషయంలో గాని పి. ఐ. వెల్స్ విషయములోగాని వండ్ల తోటలకు కంచె కొరకు డబ్బు యిచ్చే విషయములో గాని అధికార్ల నిర్లక్ష్యం వల్ల అవకతవకలు జరుగుతున్నాయి. ఎంతో మంది పెద్దలు అనుభవ పూర్వకంగా ఆలోచించి వెనుకబడిన వర్గాలవారికి చేయూతను యివ్వాలని యిన్ని కోట్ల రూపాయలను అధికారుల చేతుల్లో పెడితే, వారు వాటికి సక్రమంగా ఉపయోగించడం లేదు. 14, 15 ఏండ్ల అనుభవం లేనివారు. 20, 25 సంవత్సరాల వయస్సు వున్నవారు, ఏ విధమైన అనుభవం లేనివారు, కలెక్టర్లుగా రావడం, డైరక్టర్సుగా రావడం, వారికి ఏ మాత్రము తెలియకపోవడంవల్ల హరిజనుల బాగోగుల గురించి, క్వారీస్ పెట్టడం జరుగుతుంది. మొన్న మార్జిన్ మనీ గురించి మంత్రిగారు సమాధానం చెప్పారు. డి ఆర్ డి ఎ. క్రింద ఎస్ సి. ఫైనాన్స్ కార్పొరేషను

ద్వారా 23 లక్షల కుటుంబాల వారిని దారిద్ర్య రేఖకు దిగువన వున్నవారిని పైకి తీసుకు వచ్చామంటున్నారు. ప్రభుత్వము డబ్బు యిస్తున్నది. గాని అది ఎంతవరకు అమలు జరుగుతున్నదనేది ఆలోచించాలి. రంగారెడ్డి జిల్లాకు రు. 230 లక్షలు యిస్తే 190 లక్షలు మాత్రమే ఖర్చు పెట్టినందువల్ల 40 లక్షల మార్జిన్ మనీ బ్యాంకులోనే వుండి పోయింది. మంత్రిగారి దృష్టికి తెచ్చాము. రాష్ట్రం మొత్తం మీద యిలా కాగితాల మీద యింతవుంది ఆర్థిక ప్రమాణాలను పెంచడానికి యింత డబ్బు యిచ్చామంటున్నాము గానీ ఎంత వరకు అమలు జరుగుతున్నదనేది ఆలోచించాలి. అధికారుల నిర్లక్ష్యంవల్ల యివాళ హరిజనులకు, గిరిజనులకు, వెనుకబడిన వర్గాలవారికి ఆశించిన సహాయం జరగడంలేదు. జీవనధార క్రింద 19,400 రూపాయలకు బావి చొప్పున రు. 34 కోట్లు ఖర్చు పెడుతామంటున్నారు, రాష్ట్రం మొత్తం మీద 17,760 బావులు త్రవ్విస్తామంటున్నారు. ఇవి ఆర్ ఎల్ ఇ జి పి, ఎప్ ఆర్ ఇ, పి విధుు. ఇన్ని కుటుంబాలవారికి బావులు త్రవ్విస్తామని చెప్పడానికి పనికి వస్తుందేమోగాని, మా మెట్ట ప్రాంతాలలో 19,400 రూపాయలకు నాలుగు గజాల బావికూడ రాదు. అలాంటి బావిలో నీరురాదు, ఎట్లా బాగుపడుతారు చెప్పండి. ఇక బాండెడ్ లేబరు విషయం, వెట్టిచాకిరి క్రింద గుర్తించబడిన వారికి పునరావాసం కల్పిస్తాము, వారికి కావలసిన భూములు యిస్తామని చెబుతున్నారు. ఎక్కడ యిప్పిస్తున్నారు: ఎక్కడో చెట్లల్లో గుట్టల్లో వున్న భూమిని-ఎకరం 5 వేల రూపాయలు మించకూడదు అని-ఒక ఎకరం యిస్తున్నారు. ఊరికి పది కిలోమీటర్ల దూరములోవున్న ఆ ఒక్క ఎకరం కొరకు నడిచివెళ్ళి సేద్యం చేసుకోవాలి. అది పనికిరాని భూమి, సీలింగు క్రింద వచ్చిన వాటిని పునరావాసం క్రింద యిస్తామంటున్నారు. అట్లాగాకుండా వారికి దాగుపరచడానికి యింకేదైనా పథకము చేపట్టాలి. పది కిలోమీటర్ల దూరములో గాకుండా దగ్గరలో భూమిని యిచ్చే పద్ధతి చూడాలి. ఈవేళ ముఖ్యంగా మా మెట్ట ప్రాంతాల లోపల మాకు రు. 19,400 క్రింద ఇచ్చే జీవనధార బావులకన్నా చిన్న సీటి పనరుల క్రింద ఇచ్చే ఎ.పి.ఐ డి సి బోర్ల ద్వారా మీరు ఆర్థిక సంస్థ ద్వారా ఎ.పి.ఐ.డి.సి వారికి ఇచ్చినట్లయితే తద్వారా మాకు బోర్స్ ద్వారా లభించే నీరు వల్ల మా యొక్క ఆర్థిక పరిస్థితి పెరుగుతుంది. ఇంకొక చిన్న ఉదాహరణ. ఈ ఎ.పి.ఐ,డి సి వారికి ఎదయితే మనము బోర్ల క్రింద ఇస్తున్నామో ఈ హరిజనుల భూములకు కాలువల క్రింద, నాగార్జునసాగర్ కాలువల క్రిందకాని శ్రీశైలం ప్రాజెక్టుల క్రింద సీటితీరువ ఎకరా రు. 35 అవుతుంది. ఇక్కడ సీటి తీరువ ఎకరాకు రు, 70. ఒక ఎకరానికి రు. 19 వేయి రు. 20 వేలు లాభం వస్తోంది వారికి. మాకు సీటితీరువ రు. 70. ఇట్లాగ సంవత్సరానికి రు. 1400 కడుతున్నారు. మీరు ఎస్.పి. సైనస్స్ కార్పొరేషన్ ద్వారా హరిజనులకు సీటి తీరువకు సహాయ సహకారాలను తప్పనిసరిగా అందించినట్లు చేసే మేలు చేసినవారు అవుతారు.

ఇక పోతే రకరకాల హాస్టల్స్ గురించి చెప్పారు. ఎస్.సి., ఎస్.టి. పిల్లలకు మిషనరీ స్కూల్స్‌లో కూడా ప్రవేశం కల్పించడానికి దాదాపు రు. 20 లక్షలు కేటాయించామని మంత్రిగారు చెప్పారు, చాలా సంతోషం. ఆ విధంగా వాటిని ప్రోత్సహించడం ఎంతయినా సమంజసం. అట్లాగే శాఖేశ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో దాదాపు 48 సీట్స్ విద్యార్థులకు 28 సీట్స్ బాలికలకు ఉన్నవి. పోయినసారి 74 శాతం ఉత్తీర్ణులైతే ఈసారి 78 శాతానికి పెరిగింది అన్నారు. చాలా సంతోషం. హాస్టల్స్‌లో ఉన్నవారు ఏ విధంగా పాసవుతున్నారు అంటే మన ఆంధ్ర ప్రదేశ్‌లో 2210 హాస్టల్స్‌లో దాదాపు 2,20,000 మంది విద్యార్థులు ఉన్నారు. వారి ఎస్.ఎస్.సి. పరీక్షలలో ఉత్తీర్ణత శాతం చూడండి. ఈ రెసిడెన్షియల్స్ స్కూల్స్ ప్రోత్సహించారి. హరిజనుల కోసం సెపరేట్ హాస్టల్, బి.సి.ల కోసం సెపరేట్ హాస్టల్స్ అని వీరిని వెలి చేసినట్లు, దూరం చేసినట్లు కాకుండా అందరికి రెసిడెన్షియల్ స్కూల్స్‌లో, అన్ని వర్గాల వారికి, ఆర్థికంగా ఎవరయితే వెనుకబడి ఉన్నారో వారందరూ ఒకేచోట ఉండి చదువు కొనే దానికి ప్రయత్నం చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

ఇక పేద పౌరులకు ఇళ్ల స్థలాల గురించి చెప్పారు. ఇప్పుడు రూరల్ ఏరియాస్‌లో ఉన్న ఇళ్లల్లో 50 శాతం హరిజనులకు ఇస్తున్నారు, సంతోషం. వాని ఇళ్ళ పట్టాల పంపిణీ ఆల్‌రెడీ అయిపోయింది. అయిదేళ్ళ రు. 400, రు. 1000 క్రింది ఇళ్ళు కట్టారు, ఇప్పుడు వారికి ఇళ్ళు ఇవ్వడం లేదు. ఆ దిశలో ఎంతో ముందుకి రు. 400, రు. 1000 క్రింద కట్టి అయిపోయారు. వారికి ఇక ఇవ్వడానికి వీలులేదు. అందుకోసం రు. 400, రు. 1000 క్రింద ఇళ్ళు ఇచ్చినవారికి ఆ ఇళ్ళల్లో ఉండడానికి యోగ్యతలేదు. అవి పాడయి పోయాయి అందుకని ఈ రు. 400, రు. 1000 క్రింద ఇళ్ళు ఇచ్చిన వారికి ఈ రు. 8,000 కట్టే ఇళ్ళల్లో ఆ మొత్తం రద్దించి కట్టించాలని మనవి చేస్తున్నాను. ఈ సాంఘిక భద్రత గురించి దాల సదనంలు నిర్మిస్తున్నాము అంటున్నారు, చాలా సంతోషం.

(శ్రీ జి. సూర్యారావు (అల్లపురం) :— అధ్యక్ష, ఈనాడు సాంఘిక సంక్షేమ శాఖ పద్దులు, అలాగే గిరిజన, వెనుకబడిన కులాలు, స్త్రీ సంక్షేమ పద్దులను నేను మన స్ఫూర్తిగా అభినందిస్తూ మరి ఈ సమాజములో హరిజనులుకాని, గిరిజనులుకాని, వెనుకబడిన కులాలవారు కాని వారియొక్క జీవన పరిస్థితిలో ఈ సమాజములో ఒక విధంగా ఉండగలగాలి అన్న విషయం మీకు తెలియనిది కాదు. ఈ మూడు వర్గాల ప్రజానీకం సమాజంయొక్క అభ్యున్నతికి వారి యొక్క జీవితములో చక్కటి సుఖశాంతులతో జీవించడానికి అలాగే స్త్రీలపట్ల ఆర్థికంగా తీసుకున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలపట్ల నేను ఎంతో ఆనందిస్తూ ప్రభుత్వాన్ని ప్రప్రథమంగా అభినందిస్తున్నాను. మరి ఈ మూడు వర్గాల ప్రజానీకం ఈ సమాజములో మంచి భవిష్యత్తు కలిగిన మనుష్యులుగా

సామాజిక పరమైనటువంటి ఈ జీవితాలలో వారు కూడా ఉన్నతమైన వ్యక్తిత్వం కలిగి వటువంటి మనుష్యులుగా జీవించాలి అనుకున్నప్పుడు మరి ప్రధానంగా హరిజనులుకాని, గిరిజనులుకాని, వెనుకబడిన తరగతుల వారు కాని ప్రభుత్వంవారి పట్ల తీసుకుంటున్నటు వంటి విద్యా సౌకర్యాల విషయంలో చాలా నిర్దిష్టంగా ప్రభుత్వం ఎదయితే ఆదేశాలు జారీ చేస్తున్నదో వాటిని తూచా తప్పకుండా అమలు చేయవలసినవి ప్రభుత్వ యంత్రాంగము క్రింది స్థాయిలో సరిగా, సక్రమముగా పని చేయిడం లేదనే విషయాన్ని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఉదాహరణకు ప్రాథమిక స్థాయిలో ఉన్నటువంటి హరిజన, గిరిజన వెనుకబడిన వారి బిడ్డలు చదువుకుంటూ ఉండే హాస్టల్స్ పరిస్థితి చాలా హృదయ విదారకంగా ఉంది గ్రామ స్థాయిలో. మరి ప్రభుత్వం వారి కోసం ఉచితముగా సరఫరా చేస్తున్నా అక్కడ హాస్టల్స్‌లో ఉన్నటువంటి అధికారులుకాని, యంత్రాంగము కాని సక్రమమైన పద్ధతిలో వాటిని వినియోగించకుండా ఆ బిడ్డలయొక్క భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోకుండా నిర్లక్ష్యభావం, అనుసరిస్తున్నటువంటి హేయభావంవల్ల ఆ బిడ్డలు ఆహ్వాన్న స్థితిలో వారికి ఉన్నటువంటి మంచి భవిష్యత్తును పాడుచేసే పరిస్థితులకు దారితీస్తోందికనప్ప వారికి ఉన్నటువంటి స్థితిగతులను చక్కగా తీర్చిదిద్దడానికి పునాదులు వేసే విధంగా అలోచన చేసేదానికి ఈ గ్రామ స్థాయిలో హాస్టల్స్ పనిచేస్తున్నటువంటి ఆ ఉద్యోగులలో లేదు. వారిన్ను ప్రభుత్వం ప్రత్యేకమైన స్క్వాడ్‌ను ఈ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంటులో ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు, ప్రతిక్షణం అప్రమత్తంగా ఈ స్క్వాడ్ పనిచేసి అక్కడ ఉన్నటువంటి బిడ్డలయొక్క భవిష్యత్తు తీర్చిదిద్దడానికి చక్కటి పరిస్థితులను కల్పించాలని నేను పునస్ఫూర్తిగా కోరుతుంటున్నాను. మరి అదే విధంగా హైస్కూల్ స్థాయిలోకి వెళ్ళేటటువంటి ఈ హరిజనులుకాని, గిరిజనులుకాని, వెనుకబడిన తరగతుల వారు కాని వారికి వారు ప్రతికే పరిస్థితులు మనము కల్పించవలసిన అవసరం ఉంది. అంతే కాకుండా ఈ బిడ్డలు సమాజములో వారికి వారే స్వతంత్రులుగా బ్రతకడానికి మనం ఈ శిక్షణా తరగతులు ఏర్పాటు చేశాము. అది కూడా ప్రత్యేకంగా ఈ మండల స్థాయిలోకాని, జిల్లా స్థాయిలో కాని ఈ మూడు వర్గాల వారికి ప్రత్యేకమైన సాంకేతిక శిక్షణ ఇచ్చే దానికి కాలేజీలు, సంస్థలు ఏర్పాటుచేసి తద్వారా వారిని ఈ సమాజములో ముఖ్యమైనటువంటి భాగస్వాములుగా తీర్చిదిద్దవలసిన న్యాయం ఈ ప్రభుత్వానికి ఉందని మనవి చేస్తున్నాను. అందరుచేత ఈ రకమైన పరిస్థితులలో మన ప్రభుత్వం చేపట్టినటు వంటి మంచి కార్యక్రమాలను నేను అభినందిస్తున్నాను. మరి ఈ ప్రభుత్వం ఈ మూడు వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేస్తున్నది. దీనిలో మా వంతు బాధ్యతను మేము సక్రమంగా నిర్వహిస్తూ వాటిని అమలుచేసే కార్యక్రమాలలో మేము ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి, ప్రభుత్వ యంత్రాంగానికి సహకరిస్తూ ప్రభుత్వం యొక్క గౌరవం ప్రభుత్వం చేపట్టినటువంటి ప్రతి కార్యక్రమాన్ని అమలుచేసే విషయములో మా వంతు బాధ్యతను మేము గుర్తిస్తూ చేస్తున్నటువంటి సందర్భములో గ్రామస్థాయిలో ఉన్నటు

వంటి ప్రధానమైనటువంటి సమస్యగా రూపేశ హరిజనుల ఇళ్లస్థలాల విషయంలో ఎంతో వెనుకబడి ఉన్న పరిస్థితి మీకు తెలుసు. ఈ సంవత్సరం బడ్జెట్‌లో కూడా యిళ్ళస్థలాలు కేటాయింపు విషయంలో వెనుకబడిన, గిరిజన, హరిజనులకు ప్రాధాన్యత యిచ్చారు. కాని నూరుపాళ్ళు అధికారులలో లాలూచీ పడకుండా ఆ పథకం అమలు జరిగేటట్లు చూడాలి, గతములో ఏ విధంగా యిళ్ళస్థలాలు కేటాయింపు యీ మూడు కులాలవారికి చేసారో అదే విధంగా 1988-89 సంవత్సరంలో కూడా అగ్రస్థానంలో యీ యిళ్ళస్థ లాల కేటాయింపు చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ కె. ఆదెన్న :— అధ్యక్ష, సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ, వెనుకబడిన శాఖామాత్యులు ప్రవేశపెట్టిన బడ్జెటును నేను బలపరుస్తున్నాను. రాష్ట్రంలో ఎప్పటివలె యీ సాంఘిక సంక్షేమమునకు ప్రాధాన్యత యిచ్చినందుకు ధన్యవాదములు తెలుపుకుంటున్నాను. అట్లాగే సాంఘిక సంక్షేమం కొరకు హరిజనులకు, గిరిజనులకు వెనుకబడిన తరగతుల వారికి పక్కాయిళ్ళు కట్టడం, రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాలు అమలు చేస్తున్నందుకు యీ తెలుగుదేశం ప్రభుత్వానికి ధన్యవాదములు తెలుపు కుంటున్నాను. ఇంకా చాలా సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేస్తున్నా అధికా రులు చిత్తశుద్ధితో వాటిని అమలు పరచకపోవడంవల్ల పనిచేయలేక పోతున్నాము. ఇవ్వడు సాంఘిక సంక్షేమ పద్దులకు సంబంధించి హాస్టల్సు నిర్వహణకు రు. 53 కోట్లు, విద్యార్థుల ఉపకార వేతనాలకు 21 కోట్ల రూపాయలు మొత్తం 74 కోట్ల రూపాయలు కేటాయించారు. విద్యార్థులకు కేటాయించిన డబ్బును వారికి అందకుండా ప్రయివేటు కళాశాలలో లక్షలాది రూపాయలు స్కాలర్‌షిప్ డబ్బును వాడేసి వారిస్వంత బిల్డింగులు కట్టించుకుంటున్నారు. ఉదాహరణకు ప్రకాశం జిల్లాలోని వాసవి కాలేజి, నెల్లూరులో కాలేజీ పరిస్థితి అట్లాగు ఉంది. కాబట్టి విద్యార్థులకు యిచ్చే స్కాలర్‌షిప్స్ డబ్బు వారికి చెక్కుల రూపంలో యివ్వాలి. ఇప్పటి రాష్ట్రంలో మొత్తం రెండువేల హాస్టల్సు ఉన్నాయి. ఈ పౌర సరఫరా శాఖవారు సప్లయి చేస్తున్న బియ్యం హాస్టల్సుకు సప్లయి చేయడం ఆపివేశారు. అందువల్ల హాస్టల్సువారు బయట 4, 5 రూపాయలకు కె. జి. బియ్యం కొనలేక హాస్టల్సును మూసివేసారు. కాబట్టి హాస్టల్సుకు సివిల్ సప్లయిస్ డిపార్టు మెంటుద్వారా తక్కువ రేటుకు బియ్యం సప్లయి చేయించాలని కోరుతున్నాను. మెస్ చార్జీలు ఏప్రిల్ నెలలో పెంచారు కాని మెస్ చార్జీలు విద్యార్థులకు పరిపోషకంగా లేదు. ఇక ఆడపిల్లలకు సంబంధించిన హాస్టల్సులో విద్యుచ్ఛక్తి ఉండడంలేదు. హాస్టలు బిల్డింగు లకు కాంపౌండువాల్స్ ఉండడంలేదు. ముఖ్యమంత్రిగారు యిటీన్ని చూసి ఆడపిల్లల హాస్టల్స్‌కు పక్కా బిల్డింగు కట్టాలన్నారు. అది అమలు జరిగేలా చూడాలని ముఖ్య మంత్రిగారిని కోరుతున్నాను. ఇక రాష్ట్రంలోని రెసిడెన్షియల్ స్కూల్సు 1988లో 14,000 మంది విద్యార్థులు ఉన్నారు. అందులో 10,000 మంది పాస్ అయినారు.

1987 సంవత్సరంలో 1485 మందిని పరీక్షకు పంపిస్తే 1000 మంది పాస్ అయినారు. అది స్టేట్ పెర్సంటేజ్ 43 శాతం అయితే రెసిడెన్షియల్ స్కూల్సులో పాస్ అయినవారి పెర్సంటేజ్ 74 శాతం. 1988 మార్చిలో స్టేట్ పెర్సంటేజ్ 43 పెర్సంట్ అయితే రెసిడెన్షియల్ స్కూల్సు పెర్సంటేజ్ 78 శాతం ఉంది కాబట్టి రెసిడెన్షియల్ స్కూల్సు పెర్సంటేజ్ విద్యార్థుల పాస్‌తో దాగుంది కాబట్టి వాటిని పెంచాలి. తరువాత ఎస్ పి స్టూడెంట్సుకు ఎక్స్‌గ్రేషియాగా ట్రాన్సింగు ఇచ్చినవారికి పరిహారంలో వారికి స్టడీ ఎలవెన్స్ అందడంలేదు. దాని కొరకు వారు ఆందోళన చేస్తున్నారు కాబట్టి స్టడీ ఎలవెన్స్ అందజేయాలని కోరుతున్నాను. తరువాత ఎక్లస్టర్ల ఎక్సేజ్ న్ కొరకు 1986 సంవత్సరంలో రు. 17 కోట్లు, 1987-88 సంవత్సరంలో రు. 8 కోట్లు ఇచ్చారు. అయితే యీ సంవత్సరం క్లస్టర్ల సేకరణకు దేనికి 8 కోట్ల రూపాయలు ఇవ్వాలని కోరడం జరిగింది. ఇప్పటి వున్న కమిట్‌మెంట్సు ప్రకారమే ప్రకారం జిల్లాలోనే రెండుకోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయి. అంటువంటప్పుడు స్టేట్ మొత్తం మీద చూస్తే అది 20 కోట్ల రూపాయలు ఉంటుంది. కాబట్టి క్లస్టర్లకు కట్టుబడ్డును ఎక్కువ కేటాయించాలని దానికి సంబంధించిన మంత్రిగారిని కోరుతున్నాను. మన రాష్ట్రంలో ఎస్. సి. కార్పొరేషన్ వారు 16 లక్షల మంది ఎస్.సి లను దారిద్ర్యరేఖ అడుగున ఉన్నవారిని పైకి తీసుకువచ్చినట్లు చెబుతున్నారు. వాని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దానికి వ్యతిరేకంగా ఎన్నుసార్లు దాగా ఎనిచేసింది. అదే విధంగా రాయున్న కాలంలో కూడా ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా యీ హరిజనులను లభ్ధిదారులుగా చేయాలని కోరుతున్నాను. తరువాత బంగోయిలో అంబేద్కర్ భవనము కట్టడానికి 8 మంది మంత్రులు వచ్చి శంకుస్థాపన చేసారు. దానికొరకు లక్ష రూపాయలు బడ్జెట్‌లో ప్రొవిజిట్ చేయడం జరిగింది. 1978లో శంకుస్థాపన చేసిన ఆ అంబేద్కర్ భవనము ఇంతవరకు నిర్మాణం పూర్తి చేయాలని కోరుతున్నాను. తరువాత యీ హరిజనులకు సంబంధించి ఉన్న పి. సి. ఆర్. యాక్టును సరిగా అమలు చేయకుండా దెక్కడ 324 కింద పెట్టడంవల్ల కేసులు పోతున్నాయి. మా జిల్లాలో ఒక హరిజన సర్పంచ్‌ను అగ్రకుల్లాల వారు కొడితే కేసుపెట్టి అరెస్టు చేస్తే విడిచిపుడు సాయంత్రం లోపల బెయిల్ తెచ్చుకొని విడుదల కావడం జరిగింది. అట్లా కాకుండా పి.సి.ఆర్. యాక్టును ఖచ్చితంగా అమలు పరచాలని కోరుతున్నాను. హరిజనుల, గిరిజనుల, వెనుకబడిన తరగతుల ఎం.ఎల్.ఏ లతో మంత్రిగారు ఒక మీటింగు ఏర్పాటుచేసి రాష్ట్రంలో ఉన్న స్కూల్స్, హాస్టల్స్, హాస్టల్స్ విషయంలో చర్చించాలని కోరుతున్నాను. తరువాత కులాల సర్టిఫికేట్లు యిచ్చినపుడు బాలా అవకతవకలు జరుగుతున్నాయి. హరిజనులకు సర్టిఫికేట్లు యివ్వడానికి జిల్లాలో ఆర్.డి.ఓ.లు, మండలాలలో ఎం.ఆర్.ఓ.లు చాలా ఇబ్బందులు పెడుతున్నారు. అందులో అవినీతి కూడా ప్రోత్సహిస్తున్నారు. ఒక్క క్యాస్ట్ సర్టిఫికేటుకు 200, 300 రూపాయలు తీసుకుంటున్నారు. ఈ అవకతవకలను సరిదిద్దాలని, విసిల్

సప్లయిస్ రైస్‌ను హాస్టల్స్‌కు యివ్వాలని. వీటన్నింటినీ చర్చించడానికి హరిజన, గిరిజన ఎం. ఎల్. ఏ. లతో మంత్రిగారు ఒక మీటింగు ఏర్పాటు చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి అల్లు భానుమతి (విశాఖపట్నం-1) :— అధ్యక్షా, యీ సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ, వెనుకబడిన తరగతుల శాఖామాత్యులు ప్రవేశ పెట్టిన బడ్జెటును నేను బలపరుస్తున్నాను. మహిళలు, వి.సి., ఎస్. సి., ఎస్. టి. ల అభివృద్ధి కొరకు యీ ప్రభుత్వం ప్రాధాన్యత యిచ్చి ఎప్పుడు లేనంత ఎక్కువ డబ్బు కేటాయించడం జరిగింది. 1980-81 సంవత్సరంలో కాంగ్రెసు పాలనలో కేవలం 57 కోట్ల రూపాయలు ఉన్న సాంఘిక సంక్షేమ బడ్జెటు 1983-84 సంవత్సరంలో యీ ప్రభుత్వం యిచ్చిన రుణవార రు. 128.63 కోట్లు రుణవార 1987-88 సంవత్సరంలో రు. 203.48 కోట్లు, 1988-89 సంవత్సరంలో 315.03 కోట్ల రూపాయలకు పెంచడం జరిగింది. దీనిబట్టి యీ ప్రభుత్వం సాంఘిక సంక్షేమం విషయంలో ఎంత శ్రద్ధనహిస్తున్నదీ తెలుసుకోవచ్చును.

ఇంత డబ్బు కేటాయిస్తున్నప్పుడు, ఈ మొత్తం సాంఘిక సంక్షేమంలో ఎంట్ మెంట్స్ చేసేటప్పుడు, సబ్సిడీలు గానీ, లోన్స్ గానీ రిలీజ్ చేసేటప్పుడు మనం రీసు కాంటున్న శ్రద్ధ అంతంత మాత్రం అయిపోతోంది. ఎందుకంటే ఎస్. టి. కార్పొరేషన్‌లో సబ్సిడీ రిలీజ్ చేసేటప్పుడు మధ్య దళారులు, బ్యాంకర్స్ ఎవరి మీదనుంచుగానే సబ్సిడీ పంచుకొనే ఏర్పాటు చేసుకొన్నారు. చాలా నేషనల్ బ్యాంక్స్‌లో ఈ సబ్సిడీ మీద తీసుకొన్న లోను రిలీజ్ అయిన వెంటనే రు. 100 లు హరిజనుకు ఇచ్చి మిగతా డబ్బును పంచుకొని తిరిగి నెల రోజుల లోపల ఈ మధ్య దళారీలు కట్టిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఇటువంటి కార్యక్రమాలు జరిగేటప్పుడు సెంట్రల్ గవర్నమెంటు పైనాన్స్ డిపార్టుమెంటుతో మన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్చించి ఈ సబ్సిడీ లోన్స్‌కు సంబంధించినంతవరకూ మనం సెపరేట్‌గా ఒక హై లెవెల్ కమిటీని ఏర్పాటు చేసి ఇలాంటి మిస్‌యూజెస్ జరగకుండా చూసుకోవలసిన ఆవశ్యకత ప్రభుత్వం మీద ఉంది. ఇంత అధిక వ్యయం చేస్తున్నప్పటికీ కూడా బడుగువర్గంవారు ముందుకు వెళ్లడానికి ఆస్కారం లేకుండా ఉంది. ఎస్. టి. బాలికల హాస్టల్స్ కోసం 1987 - 88లో రు. 7.15 లక్షలు ఏర్పాటు చేస్తే ఈ సంవత్సరం 1988-89 కి రు. 1.50 లక్షలు మాత్రమే సెంట్రల్ గవర్నమెంటు నుంచి రాబడం చాలా శోచనీయం. దీనిని కూడా ఎక్కువ చేయవలసిన ఆవశ్యకత ఉంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరంగా గ్రామీణ వికాస డిపార్టుమెంటు అధ్వర్యంలో 1983-84 వరకూ తీసుకొన్న చర్యల ఫలితంగా దారిద్ర్య నిర్మూలన అన్ని రాష్ట్రాలకన్నా మన రాష్ట్రం ఎంతో ముందు ఉన్నది. మన రాష్ట్రం ఎన్నో రకాలుగా ఈ దారిద్ర్య నిర్మూలనలో ముందడుగు వేసిందని కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ గ్రామీణ వికాస వార్తాపత్రికలలో పేర్కొనడం నిజంగా

మనం గర్వించదగ్గ విషయం. ఎందుకంటే మన సర్వే కాకుండా వారి సర్వేకోసే తెలియ జేయడం చాలా ఆనందించవలసిన విషయం. ముఖ్యంగా చెప్పాలంటే ఈకోజు శాశ్వత గృహ నిర్మాణ పథకం క్రింద 8 లక్షల గృహాలు నిర్మించడం జరిగింది. ఈ గృహాల నిర్మాణంలో కూడా చోటు లేక, ఆ చోటు దొరికిన చోట కొంత మంది పెద్దలు దానిపైన స్టే తెచ్చుకోడంవల్ల కొన్ని గ్రామాలలో గృహనిర్మాణ పథకం అమలు జరగ కుండా ఉంది. ఈ విషయంలో గవర్నమెంటు ఒకదుగు ముందుకు వేసి స్టే వెకేట్ చేయించి, వీరికి సహాయం చేయాలని కోరుతున్నాను. వుమెన్ వెల్ఫేర్ డిపార్టుమెంటు తీసుకొంటే స్త్రీ సంక్షేమం కోసం 1988-89 లో రు. 6 23 కోట్లు పుంజూరు చేసారు. అలాగే దానికి సంబంధిక ఆహారం కోసం రు. 4.76 కోట్లు ఎర్పాటు చేసారు. ఇది సంక్షేమానికి రు. 3.59 కోట్లు కేటాయించగా, రు. 2.64 కోట్లు స్త్రీ సంక్షేమానికి కేటా యించారు. స్త్రీ సంక్షేమానికి రు. 2 64 కోట్లు కేటాయించడం చాలా అన్యాయం. ఎందుకంటే సగం పైగా ఉన్న ఈ యొక్క స్త్రీలకు సంబంధించిన ఈ డబ్బు ఇంత తక్కువ కేటాయించడం చాలా శోచనీయం. వీరిని చేయవలసినది ఎంతో ఉంది. చాలా తక్కువ డబ్బు కేటాయించారు. క్రెచెస్ చూస్తే రు. 64 లక్షలు కేటాయించారు. అందులో 3 లక్షలు పిల్లలకు 19 లక్షల రు. లు ఆహారం కొరకు ఖర్చు చేసి మిగతా డబ్బు టీచర్ల జీతభత్యాలకు, బిల్డింగుల అద్దెకు మిగతా వాటికి ఖర్చు చెయ్యవలసి వస్తున్నారు. దీనిని బట్టి చూస్తే ఎంత తేడా ఉన్నదో ఆలోచించండి. 94 లక్షలలో రు. 19 లక్షలు మాత్రమే పిల్లలకు ఖర్చుపెట్టి మిగతా డబ్బు ఇతరత్రా ఖర్చు చేయడం అంటే మీరే ఆలోచన చేయండి. మనకు ఎన్నో హెడ్స్ ఉన్నాయి. వుమెన్ వెల్ఫేర్ హెడ్స్ ఎక్కువ ఉన్నాయి. ఈ హెడ్స్ మూలాన జరుగుతున్నది 10 శాతం మాత్రమే, ఈ యొక్క స్కీం క్రింద ఉపయోగపడుతున్నది. 90 శాతం జీతభత్యాలు, టాక్సులు ఈ రకంగా వినియోగపడుతున్నది. ఓకేషనల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్స్ క్రింద వుమెన్స్ కూడా ఉండి. సర్వీస్ హాస్టల్స్, స్కూల్ డ్రెసెస్ తయారు చేయడం, వర్కింగ్ వుమెన్స్ హోస్టల్స్ ఉన్నాయి. డెప్టిట్యూడ్ వుమన్ గురించి ఉంది. దానికి రు. 15, 30, 6, 25 లక్షల చొప్పున కేటాయించడం జరిగింది. ఇవన్నీ చూస్తే మనకు ఈ యొక్క హెచ్స్ ఇన్ రిచెస్ తక్కువ అవుతుందేమో అనిపిస్తున్నది. దీనికి సంబంధించి వుమెన్ వెల్ఫేర్ మంత్రిగారు ఒక చక్కటి ఆలోచన చేయాలని కోరుతున్నాను. వీటిని అన్ని టిని కలిపి తెలుగుబాల మహిళా ప్రగతి ప్రాంగణంగా కంబైన్డ్ చేయాలన్న వుద్దేశం ఉంది. అయినప్పటికీ మిగతావి కూడా ఒక యూనిట్గా చేసి అవసరమున్న ఖర్చు లను తగ్గించి నిజంగా వుమెన్ వెల్ఫేర్కి ఉపయోగపడే విధంగా దీనిని తీర్చి దిద్దాలని ఈ సభా ముఖ్యంగా మంత్రిగారిని కోరుతున్నాను ఎందుకంటే ఈ డెప్టిట్యూడ్ వుమన్ ఎవరయితే ఉన్నారో వారికి మనం హాస్టల్కు పంపించి ఒక సంవత్సరం వరకే వారిని అక్కడ ఉంచుకొంటున్నారు. రాజమండ్రిలో అయితే 3 సంవత్సరాల వరకే ఉండ

విస్తున్నారు. వారు బయటికి వచ్చిన తరువాత ఏమి చేయాలో తెలియక, వారికి ఎవరు చేయూతనిస్తారో తెలియక అయోమయంగా ఉన్నారు. వీరు దిక్కులేనివారు, ఎర్త్‌తో వీ రకమయిన ఆస్కారం లేదు అని ఐదెంటిపై చేసామే వారికి హాస్టర్స్ పెట్టి చేతి వృత్తులు, టైలరింగ్ మొదలగు కార్యక్రమాలు పెట్టి, ప్రపంచంలో ఎదుగు పెట్టిన రకు వార మనమే వారికి ఉపాధి కల్పించే ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను. ప్రమోషన్ పైనాన్స్ కార్పొరేషన్‌కి డబ్బు ఇచ్చేది తక్కువ. దానిని ప్రమోషన్ చెల్పేర్ ఆఫీసర్లు సరిగా డిస్ట్రిబ్యూట్ చేయడం లేదు. వాటిని చెంప చేసి నిజంగా ఏర్పాటు చేయాలని మీకు తెలియజేసుకొంటున్నాను. మంత్రిగారు ఇంకొంచెం దృష్టిలో పెట్టుకోవాలి. 30 శాతం ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఒక్కటి ఏర్పాటు చేశారు. దానిని రకంగా అమలు పరుస్తున్నారనేది డిపార్టుమెంట్‌వైజ్‌గా గాని, ఇండార్ పరంగా గాని కార్యక్రమం జరుగుతున్నదా లేదా అన్నదానిపై వెర్ బాగ్ చేసి రిపోర్ట్ ఆఫీసు జరిగేలా ఒక కార్యక్రమం చేపట్టాలని కోరుకొంటున్నాను. ఎస్సీ హాస్టర్స్ పదు స్తున్నాయి. ఈ మధ్య టి. బి.లో కూడా హాస్టర్స్ పెట్టారు మంచిదే.

చైర్మన్ : ఇంకా 4 డిమాండ్లకు రిప్లై రావాలి. ఒక్కొక్కరు ఇంత టైం తీసుకొంటే కష్టం. తరువాత శివాజీ గారు.

శ్రీ జి. శ్యామసుందర శివాజీ (సోంపేట) :—అధ్యక్షా, నిరంతరం ఎస్సీ, ఎస్టీల్లో నష్ట పడం చర్చిస్తున్నామో వాటిని నేను ప్రత్యేకంగా సమర్థిస్తున్నాను అయితే సబ్జెక్టు లకు సంబంధించి కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. సెక్రటర్ట్ ప్లాన్ వెల్ఫేర్‌కి సంబంధించిన విషయం. క్రొత్త హాస్టర్స్ ఏర్పాటు చేస్తున్నారు. నేను గతసారి కూడా ఈ డిమాండ్‌పై మాట్లాడుతూ ఒక విజ్ఞప్తి చేయడం జరిగింది. జిల్లాలో ఎస్సీ వెనుక బడిన తరగతుల యొక్క జనాభా ప్రాతిపదిక మీద ఈ క్రొత్త హాస్టర్స్ ఏర్పాటు చేయ వలసిందిగా నేను కోరడం అయింది. ఈ డిమాండ్‌పైన అప్పటి మంత్రిగారు సమా ధానం ఇస్తూ పరిశీలిస్తామన్నారు. ఈరోజు ఈ మంత్రిగారు ఏమి సమాధానం ఇస్తారో చూడాలి. దయచేసి దీనిని గుర్తించి, దానిని రావలసిన ప్రాధాన్యతను అర్థం చేసుకోవల సిందిగా కోరుతున్నాను. వి. పి. హాస్టల్స్ క్రొత్తవి మనం శాంక్షన్ చేసేటప్పుడు దానికి కావలసిన స్టాఫ్, బిల్డింగ్ అలాకేషన్‌తో సహా దానికి సంబంధించిన జి. ఓ. ఇస్తే బాగుం టుంది. స్టార్ట్ చేయడమే ప్రతి వి. పి. హాస్టల్‌కు ఫుడ్ అలవాలతోదాని జి. ఓ. ఇస్తూ, అంతకు ముందు ఉన్న అద్దె భవనాలకు సంబంధించి ఫేడ్ మెనర్‌లో ఫర్నిచర్ నిర్మాణం చేపట్టవలసిందిగా మంత్రిగారికి కోరుతున్నాను. తెలుగుదేశం ప్రభుత్వము వచ్చిన తరు వాత, బి. సి. రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రారంభించడం జరిగింది. అందుకు ప్రభు త్వాన్ని అభినందిస్తున్నాను. యింకో విషయాన్ని కూడా మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. శ్రీకాకుళం జిల్లాలో వెనుకబడిన తరుగతుల జనాభా పర్సెంటేజీ చాలా ఎక్కువగా

వుంది. ఈ రెసిడెన్షియల్ స్కూళ్ళు ఇప్పటి వరకు 6 మంజూరయ్యాయి. మూడు ప్రారంభించారు, మూడు ప్రారంభించబోతున్నారు. ఈ ఆరింటిలో ఒకటి కూడా శ్రీకాకుళం జిల్లాలో లేకపోవడం దురదృష్టకరం. ఇప్పుడు శాంక్షన్ చేయబోయే స్కూళ్ళను శ్రీకాకుళం జిల్లాలోనే ప్రారంభిస్తే సోంపేట నియోజకవర్గంలో ప్రారంభించ వలసిందిగా కోరుతున్నాను.

విద్యార్థుల మాసేజ్‌డు హాస్టల్సుకు సంబంధించి, ఒక విషయముంది. లక్షల రూపాయలను విద్యార్థుల మెస్ చార్జెస్ క్రింది వెచ్చించడం జరిగింది. అయితే విద్యార్థుల ప్రతి నెలా ఒక శాలరీ మాదిరి డబ్బును తీసుకొంటున్నారు. తప్ప, దేని క్రింద ఆ డబ్బును వినియోగించడానికి కేటాయిస్తున్నామో, దానికి ఉపయోగించకుండా, లగ్జరీ క్రింద దాన్ని ఉపయోగిస్తున్నారు. అట్లాకాకుండా, ఖచ్చితంగా ఎంతెంతకో మెస్‌ను నడుపుతున్నారో, అది పరిశీలనచేసి, వారికే ఈ ఎమౌంటును అందేటట్లు చూడాలని మంత్రిగారిని కోరుతున్నాను.

ఎస్. సి. వెల్‌ఫేర్‌కు సంబంధించి, సోదర శాసన సభ్యులు చాలా విషయాలు చెప్పారు. ఈ సందర్భంగా ఒక విషయాన్ని చెప్పదలచుకున్నాను. ఈ విద్యార్థుల మాసేజ్‌డు హాస్టలుకు సంబంధించి, అంబేడ్కర్ తెనాలిలో డా. అంబేడ్కర్ జూనియర్ కాలేజి వుంది. అక్కడ విద్యార్థుల మెస్ చార్జెస్ క్రింద గత 3 సంవత్సరాలలో 40 లక్షల రూపాయలు డ్రా చేశారు. గత సంవత్సరములోనే 25 లక్షల రూపాయలు డ్రా చేశారు. ఒక్కొక్క విద్యార్థికి రు. 2,225 లు ఇదివరకు వుండగా, అక్కడ పెర్‌కెపిటీ కుమ్మక్కయి, కేవలం రు. 700 లు మాత్రమే ఇచ్చారు. దానిమీద ఎంక్వయిరీ జరుగుచున్నట్లు చెలిసింది. అది మంత్రిగారి దృష్టికి వచ్చిందా లేదా తెలియదు. దానికి సమాధానము చెప్పాలని కోరుతున్నాను. ఇది డా. అంబేడ్కర్ జూనియర్ కాలేజి, తెనాలికి సంబంధించింది

ట్రయిబల్ వెల్‌ఫేర్ మంత్రి గారికి సంబంధించి ఒక చిన్న సూచన వుంది. ట్రయిబల్‌కు సంబంధించిన అన్ని నిధులు ట్రయిబల్ సబ్ ప్లాన్ ఏరియాకే పరిమితమై, కేవలం అభివృద్ధి పథకాలకే పరిమితమవుతున్నాయి. ఈ ట్రయిబల్ సబ్‌ప్లాన్ కాకుండా, మామూలుగా వుంటున్న వేరే ఇతర గ్రామాలలోని గిరిజనులకు అభివృద్ధి కార్యక్రమాలు అందేటట్లు చూడాలని కోరుతున్నాను

ఇంకొక ముఖ్యమైన విషయం ఏమంటే, శ్రీకాకుళం జిల్లాలో 'చెంత్ చెరియా' అనే కులం ఎస్. టి. జాబితాలో వుంది. దానికి గత సంవత్సరం, అంతకుముందు సంవత్సరం నుండి మీరు సర్టిఫికెట్ యివ్వడం జరిగేది. ఈ సంవత్సరము ఆ కులం వారికి సర్టిఫికెట్ యివ్వడం నిలుపు చేశారు. కారణం తెలియదు. వారు చాలా తీవ్రమయిన

ఎ బ్బందులకు గురవుతున్నారు. ప్రతి సంవత్సరము వారు కలెక్టరుకో, జాయింట్ కలెక్టరుకో, రెప్రజెంట్ చేస్తే వారికి మాత్రమే ఇస్తున్నారు. మిగతా వారికి ఇవ్వడం లేదు. సరియైన ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నాను.

జిల్లాల్లో కొన్ని మోడర్ హౌసింగ్ కాలనీ ప్రారంభించినట్లు చెప్తున్నది. దాని ల్లి కొన్ని యిబ్బందులు వస్తున్నాయేమోనని భావిస్తున్నాను. జిల్లాల్లోనే లేదు, రాష్ట్రి ములో తీసుకొన్న ప్రతి కాలనీ కూడా ఒక మోడల్ హౌసింగ్ కాలనీగా, రీములోని, అభివృద్ధి జరగాలని, ప్రారంభంలో కొన్ని నాణ్యమైన నిర్మాణంగా కొన్ని కాంక్షన్ చేస్తూ, కొన్ని కాలనీలనే మోడర్ కాలనీగా అభివృద్ధి చేయటం ఎంతవరకు సాధ్యమో, ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఇటువంటి కాలనీలు ఏర్పాటు చేసి, ప్లాన్‌లో లేయౌట్ ప్రకారంగా ఆదర్శనంగా కట్టలను ఎలా నిర్మించటం వంటి కార్యక్రమం తీసుకొని ప్రారంభంలో మంచి గుర్తు కొన్ని కాలనీలు పెట్టాలి. ఇప్పుడు చాలా కాలనీలు శిథిలమయ్యాయి. అట్లాకాకుండా, ఆదర్శ ప్రాంతాలను ఆదర్శంగా నిర్మించిన సాధ్యత ఎంతైనా ఉంది. గృహనిర్మాణం అనేది కాంట్రాక్టర్లకు ఇవ్వడం వల్ల చాలా ఇబ్బందులు వస్తున్నాయి. అందరికి తెలుసు. గృహనిర్మాణం అనేది కాంట్రాక్టర్లకు ఇవ్వకుండా లబ్ధిదారులను ప్రోత్సహించి, వారికి రావలసిన డబ్బులు ఇవ్వడం, సిమెంటు, ఇనుము మొదలైన ముడిసరుకులను ఎక్కువ ధరలో సప్లై చేసి, ఇండ్లు కట్టి ఇవ్వటం ఎత్తివేయాలని కోరుతున్నాను.

కాలనీ స్థలాలపై రోడ్లను మెట్ల స్టేజీ చెప్తున్నారు. దాని వల్ల ట్రాఫిక్ సమస్యలు జరుగుతున్నది. దాన్ని ఆలోచించాలని కోరుతున్నాను.

కాంగ్రెసు హయాములో ఏర్పడ్డ కాలనీలు శాంక్షన్ చేశారు. ఎన్ని కాలానికైనా గుడిసెలు నిర్మించారు. 70-80 శాతం అవి శిథిలమైపోయాయి. కాలాంతరంలో గిరిజనులు ఎక్కువగా వున్నారు. వారు అసలే బాధలకు గురిచేస్తున్నారు. కొత్త కాలనీ నిర్మించుటకు ఫేజుడు మానర్‌లో నిర్మించి, వారికి గృహ పనిత కల్పించాలని కోరుతున్నాను.

పెన్షన్‌కు సంబంధించి, ఎందరికో ఇవ్వటంలేదో అందరికి ఇవ్వాలి. పెన్షన్‌కు ప్రభుత్వము కేటాయించే డబ్బులు కూడడం లేదు. శ్రీకాకుళం జిల్లాలో ఎంపిక చేసే విధానం సరిగ్గా లేదు. ప్రభుత్వం కేటాయించిన సొమ్మును ప్రత్యేకంగా వాడుకోకుండా, ఆ ఎమౌంటును వెనక్కి పంపారు. వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈ విధంగా ఎమౌంటును తగ్గించకుండా కొత్తగా శాంక్షను చేసేటప్పుడు, తగ్గించిన ఎమౌంటునే శాంక్షన్ చేస్తున్నారు. కావున ఎమౌంటును శాంక్షన్ చేయడం లేదు. దాన్ని పరిశీలన చేయాలని. స్త్రీలకు సంబంధించి, ప్రధానమైన విషయాలను సోదరిమణులు మాట్లాడారు. స్త్రీలకు మరుగుదొడ్లు ఫ్లెటూళ్లలో కృషియల్ బ్యాంక్స్ క్రింద కడుతున్నారు. జిల్లాలకు కేటాయించిన కోటి రూపాయల్లో 10 శాతం మరుగు

దొడ్లకు యూజ్ చేయాలని ఆదేశాలు ఇచ్చాయి. తీరా చూస్తే మరుగుదొడ్లు ఏవిధంగా ఎట్లా కిదుతున్నారో మంత్రిగారికి ఈపాటికి తెలిసివుండవచ్చు. కేవలం నాలుగు గోడలు కట్టి, అంతటితో వదలి పెదుతున్నారు. సుమారు జిల్లాకు 10 లక్షల చొప్పున కేటాయించారు. నాలుగు గోడలు కట్టి, కొన్ని గోదనను విషిద్ధ భ్రాంతాంగా వదలి చేస్తున్నారు. అది ఏమీ తం నరిపోడు అని ఏమంగా వాకుంచా, ఇంకా వెటర్ మోడల్స్‌లో మరుగుదొడ్లను కట్టించాలి. ప్రస్తుతం, మార్కెట్‌గా డబ్బు ఎంతో అవుతున్నది. మార్కెట్‌గా దాన్ని పరిశీలన చేయాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, నెట్ను తీసుకొంటున్నాను.

శ్రీమతి ప్రసిధా భారతి :— అధ్యక్ష మహోదయా గౌరవ సభ్యులు సుదీర్ఘంగా ఈ చిమండుకైన చర్చించడం జరిగింది. మహిళా సంక్షేమానికి గురించి తెలియ చేయాలని లన్నట్ల లే, ఈ రాష్ట్ర ప్రభుత్వము ముందుంచే, అధికంగా నిధులు పెంచుటయే, ఆ సంక్షేమం కో సమ్మో కార్యక్రమాలను చేపడుతున్న సంగతి, అందరికి తెలుసు. గత సంవత్సరం మహిళా సంక్షేమంనాకు ప్రత్యేకమైన విధానాన్ని మీ ముందు తెచ్చాము మేరకి నిధులు కేటాయిస్తున్నాము మహిళా సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా మహిళా సంక్షేమ సంస్థలు మొత్తంమైన 98 సంస్థ. రాష్ట్రములో పున్నాయి. వెల్ఫేర్ బోర్డ్, ఆర్ధిక అభివృద్ధి కార్పొరేషన్ వంటి వీటిని ఏర్పాటు చేయడం జరిగింది. వీరి పోషణానికి ఇరవై ఖర్చులకు గాను 135 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది

శ్రీ 6.30 అదే విధంగా కొన్ని సంక్షేమ సంస్థలు వున్నాయి. అర్బన్ లేడీస్, భర్త చని పోయిన భార్యలు కొరకు 79 సదనాలు ఈ రాష్ట్రంలో వున్నాయి. వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్ 17 వున్నాయి. వాటిలో వసతి 6 వున్నాయి. వయోవృద్ధుల పాస్ అయిన తరువాత వారికి ఏదో ప్రమోషన్ లు వారి వారికి ఇస్తూ వస్తున్నారు. సోషల్ వెల్ఫేర్ క్రింద పని చేయుటకు ఇన్స్పెక్టర్ ఎక్కువగా ఉన్నారు. మొబైల్ క్రెషెస్ 46 వున్నాయి. వ్యవసాయ కార్మికుల పిల్లల కొరకు వీటిని ఏర్పాటు చేస్తున్నాము. స్త్రీ సదనాలు వున్నాయి. వాటిలో ఫర్గాట్ చేయబడిన స్త్రీలు, అర్బన్ లేడీస్ వుంటారు. ఇక్కడ స్త్రీలు మూడు సంవత్సరాలు వరకు వుంచారు. హరిజనులు అయితే ఆరుదు సంవత్సరాల వరకు వుండటానికి అవకాశం వుంది. వారికి కుట్టుపని, ఎంబ్రాయిడరీ పనులు నేర్పడం జరుగుతున్నది. పదవ క్లాసు చదువుకున్న వారికి అయితే టైప్ రైటింగ్, షార్ట్‌హ్యాండ్, టేబిలో, టి. వి. మెకానిజం వంటివి నేర్పడం జరుగుతున్నదని మనవి చేస్తున్నాను. ఐ. టి. డి. ఎస్. ప్రాజెక్టులు 99 వున్నాయి. అక్కడ సబ్సిడైంటరి ఫుడ్ ఇవ్వడం జరుగుతుంది. ఈ సంవత్సరం 18 కొత్త ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వానికి ప్రపోజల్స్ పంపడం జరిగింది. ప్రతి జిల్లాకు ఒక తెలుగు బాల

మహిళా ప్రగతి ప్రాంగణం ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో ఆ కార్యక్రమాన్ని తీసుకున్నాము. ఇంతవరకు 8 భవనాలు పూర్తి అయ్యాయి. గత సంవత్సరం 6 కాంక్షన్ అయ్యాయి. ఈ సంవత్సరం 5 నిర్మించాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి వుంది. ఒక్కొక్క భవనానికి రు. 55 లక్షలు ఖర్చు అవుతుంది. దానిలో పందమంది అనాథ స్త్రీలు వుండటానికి అవకాశం వుంటుంది. వారి పిల్లలకు కూడా 50 మంది వుండటానికి అవకాశం వుంటుంది. ఈ ప్రాంగణంలో స్త్రీలకు కుట్టుపని, దుస్తుల రయారి, బుక్స్, సోప్స్ మేకింగ్ మొదలైనవి నేర్పడం జరుగుతుంది. చదువుకున్నవారు అయితే సెక్రటేరియట్ ప్రాక్టీస్, లేబొరేటరి అసిస్టెంట్స్, టి. వి. సర్వీసింగ్, ఆడిటింగ్ మొదలైనవి నేర్పడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. గత సంవత్సరం కృష్ణ, నల్గొండ, కరీంనగర్, తూర్పుగోదావరి, కడప జిల్లాలలో మంజూరు చేసాము.

ఇక వికలాంగులకు సంబంధించి వారికొరకు ప్రత్యేకంగా ఒక డైరెక్టరేట్ వుంది ఒక డైరెక్టరు వున్నారు. వారికి సెపరేట్‌గా ఒక కార్పొరేషన్ వుంది, దానికి ఒక ఎం డి వున్నారు. వికలాంగులకు ఈ రాష్ట్రంలో 39 సదనాలు వున్నాయి. అందులో వుండేవారికి ఒక్కొక్కరికి భోజనానికి పంద రూపాయలు ఇవ్వడం జరుగుతున్నది. చిన్న పిల్లలకు 8 రూపాయలు, పెద్దవారికి 15 రూపాయలు ఇవ్వడం జరుగుతున్నదని మనవి చేస్తున్నాను. దుస్తులకు ప్రత్యేకంగా వందరూపాయలు ఇవ్వడం జరుగుతున్నదని కూడా మనవి చేస్తున్నాను. చదువుకునే వారికి బుక్ బ్యాంకులు వున్నాయి. ఉపకార వేతనాలు వున్నాయి. వినోద యాత్రకు ప్రత్యేకంగా డబ్బు మంజూరు చేసి స్టడి టూర్స్‌కు తీసుకు వెళ్ళడం జరుగుతూ వుంటున్నదని మనవి చేస్తున్నారు. షష్తాయి ఉచితంగా ఇస్తున్నామని కూడా మనవి చేస్తున్నాను. మానసిక వ్యాధులున్న వారిని ప్రత్యేకమైన స్కూళ్ళకు పంపడం జరుగుతుందని అందుకు తల్లిదండ్రులకు ఎక్కువ ఖర్చు అవుతుంది కనుక ప్రభుత్వ పరంగా వేయి రూపాయలు మంజూరు చేయడం జరుగుతుంది. రిపెర్చి స్కాలర్స్‌కు ఉపకార వేతనాలు ఇవ్వడం, ఐ. టి. ఐ. పాలిటెక్నిక్ చదివేవారికి పుస్తకాలు, పరికరాలు ఇవ్వటానికి ప్రత్యేకంగా ఈ బడ్జెట్‌లో డబ్బు కేటాయించడం జరిగిందని మనవిచేస్తున్నాను. గుడ్డి, మూగ, చెవిటివారు రిజిష్టరు చేసుకుంటే అలా విరుద్యోగులుగా వున్నవారికి నెలకు 50 రూపాయల చొప్పున నిరుద్యోగ భృతి ఇవ్వడం జరుగుతుంది. వికలాంగుల దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా ప్రతీ సంవత్సరం మార్చి మూడు ఆదివారం జరుగుతూ వుంటుంది. మన రాష్ట్రంలో ఆ నాడు వారికి స్పోర్ట్స్ నిర్వహించడం జరుగుతుంది. ఇంతకు ముందు హైదరాబాదులో జరుగుతూ వుండేది కాని మార్పు వుండాలని ఒక్కొక్క సంవత్సరం ఒక్కొక్క జిల్లాలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తూ అందుకు మూడున్నర లక్షల రూపాయలు మంజూరు చేయడం జరుగుతున్నదని మనవిచేస్తున్నాను. న్యాయవాదులకు ఆర్థిక సహాయంగా ఎన్‌రోల్‌మెంటుకు 700, బుక్స్‌కు 1000 రూపాయలు ఇవ్వడం జరుగుతున్నది.

వికలాంగులకు సకలాంగులు వివాహం చేసుకొంటే 8 వేల రూపాయలు నగదు బహుమతి ఇవ్వడం జరుగుతోంది. ఆరువేల రూపాయలలోపు ఆదాయంగల తల్లిదండ్రులకు ఫ్రీ గ్రాంట్‌గా మూడు వేల రూపాయలు మంజూరు చేయడం జరుగుతున్నది. అందుకు ప్లాను క్రింద 20 లక్షలు, నాన్ ప్లాన్ క్రింద 35 లక్షలు మంజూరు చేయడం జరిగించని మనవి చేస్తున్నాను.

ఇక, సాంఘిక సంక్షేమం గురించి చెప్పాలంటే ఎడ్యుకేషన్‌కు ఫస్ట్ ప్రిఫరెన్స్ ఇచ్చి స్కాలర్‌షిప్స్‌కు గాని, హాస్టల్స్‌కుగాని, రెసిడెన్షియల్ స్కూల్స్‌కుగాని అధికంగా డబ్బు మంజూరు చేయడం జరుగుతున్నది. మనరాష్ట్రంలో 2210 హాస్టల్స్ వున్నాయి. వాటికి స్వంత భవనాలులేవు. ఎప్పటినుంచో బ్యాక్‌లాగ్ వుంది. 1983లో తెలుగు దేశం ప్రభుత్వం వచ్చిన తరువాత హాస్టల్ భవనాలకు ప్రత్యేకంగా డబ్బు మంజూరు చేయడం జరుగుతున్నది. ఈ సంవత్సరం హాస్టల్స్ భవన నిర్మాణానికి 5 కోట్లు మంజూరు చేయడం జరిగింది. మన రాష్ట్రంలో రెసిడెన్షియల్ స్కూల్స్ 1983—84 సంవత్సరం నుండి ప్రారంభించాము. రాష్ట్రములో 68 రెసిడెన్షియల్ స్కూల్స్ వున్నవి. మొత్తం పైన 14,460 మంది విద్యార్థులు యీ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదువుతున్నారు. లబ్ధి పొందుతున్నారు. ఈ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో కేవలం హరిజనులకే గాకుండా మిగతా వారికి కూడ అడ్మిషన్లు దొరుకుతాయి. డిజర్వేషను ప్రకారము 75 పర్సంట్ ఎస్. సి. లకు, 12 పర్సంటు హరిజన్ క్రిష్టియన్స్‌కు, 6 పర్సంటు ఎస్. టి. లకు, 5 పర్సంటు, బి. సి. లకు, 2 పర్సంటు యితరులకు కూడ వీటిల్లో ఎకామొడేషను యివ్వడం జరుగుతోంది. రెసిడెన్షియల్ స్కూల్స్‌లో రిజల్టు పర్సంటేజ్ కూడ చాలా బాగుంటుందని తెలియజేస్తున్నాను. ఇంజనీరింగు మెడికల్ కోర్సులు చదివే వారికి బుక్స్ కొరకు, పరికరాల కొరకు ప్రత్యేకంగా యీ సంవత్సరం 40 లక్షలు ప్రభుత్వం మంజూరు చేయ్తోందని తెలియజేస్తున్నాను. అదే విధంగా స్కాలెంజర్సు చిల్డ్రన్స్ కొరకు యీ రాష్ట్రములో 108 హాస్టళ్ళు వున్నవి, అందులో 23 గరల్స్ హాస్టల్స్ - ఒక్కొక్క దానిలో 50 మంది వుంటారు. రెసిడెన్షియల్ ఐటిఐలు కూడ నాగార్జునసాగరులో ఒకటి, మహబూబ్‌నగర్‌లో ఒకటి, కడపలో ఒకటి - యిట్లా మూడు వున్నవి. ఇంకా రెసిడెన్షియల్ పాలిటెక్నిక్స్, రాజమండ్రిలో ఒకటి, మదన పల్లిలో ఒకటి యివ్వడం జరిగింది. న్యాయవాదుల శిక్షణ గురించి లా గ్రాడ్యుయేట్సుకు ఒక స్కీం వుంది. ఈ కార్యక్రమం క్రింద మొదటి సంవత్సరము 300 రూపాయలు. రెండవ సంవత్సరము 350, మూడవ సంవత్సరము 400 రూపాయలు మంజూరు చేయడం జరుగుతోంది. అందులో ఎన్రోల్‌మెంటు ఫీజు కొరకు 585 రూపాయలు, బుక్స్ కొరకు మిగతావాటి కొరకు పేయి రూపాయలు యివ్వడం జరుగుతోంది. అదే విధంగా స్పోర్ట్స్ అండ్ గ్రేమ్స్ కొరకు ప్రత్యేకమైనటువంటి డబ్బు మంజూరు చేయడం జరిగింది. ప్రత్యేకంగా ఎస్. సి. కమ్యూనిటి వెల్ఫేర్ గురించి గౌరవ సభ్యులు తెలియజేశారు. అది

కంగా డబ్బు మంజూరు చేయడం ద్వారా ఆ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు చాలా మంది వారి అభిప్రాయాలను చక్కగా విశదీకరించడం జరిగింది. చౌహాన్‌గారు మాట్లాడుతూ స్త్రీ జనాభా 50 పర్సంటువుంటే ఎమౌంటు ఏలొకేషను తక్కువ వుందని చెప్పారు. ఇంకా చాలా మంది సభ్యులు కూడ అదే విధంగా తెలియజేశారు. అనలు 82.83లో యీ బడ్జెటు 6 కోట్ల 73 లక్షలు వుంటే యీ రోజు 42 కోట్ల 95 లక్షల పైచిలుకు మంజూరు చేయడం జరిగింది. అందుకని యీ ప్రభుత్వం మహిళా సంక్షేమం కొరకు ఎంత చిత్తశుద్ధితో పని చేస్తున్నదో గౌరవ సభ్యులు తెలుసుకోవాలి. హాస్టల్స్ కొరకు పైసలేటు విద్దింగ్సు తీసుకుంటున్నారు. ఎక్కువ రెంటు యిస్తున్నారు అని చెప్పారు. రెంట్ గురించి ఆర్ అండ్ బి వారు సర్టిపై చేయడం జరుగుతుంది. దానిపైన జాయింటు కలెక్టరు మంజూరు చేయడం జరుగుతుంది. ఫలానా దగ్గర చిన్న ఇల్లు తీసుకొని ఎక్కువ రెంటు యిస్తున్నారని స్పెసిఫిక్ కంప్లేంటు ఏదైనా గౌరవ సభ్యులు యిస్తే తప్పకుండా చర్య తీసుకోవడం జరుగుతుంది. అటువంటి ఫ్రాడ్ జరిగితే ప్రభుత్వం ఊరుకోదు. ప్రత్యేకంగా ఎసైన్‌మెంటు యిచ్చిన భూములకే యిరిగేషను పర్పస్ కొరకు వెల్స్ ఇస్తున్నారు మిగతా వారికి యివ్వడం లేదని గౌరవ సభ్యులు చెప్పారు. అని సత్యదూరము. ఆ విధంగా యివ్వడం లేదు. పేద హరిజనులకు ఎవరికైతే ల్యాండు వుంటుందో వారికి యివ్వడం జరుగుతుంది. భూమిలేనివున్న హరిజనులకు యిచ్చే ప్రసక్తిలేదు. పేద హరిజనులకు తక్కువ భూమి వున్నప్పుడు, వారు అప్లికేషను పెట్టుకుంటే రిన్విడరు చేస్తాము. కాన్ఫిడెన్షియల్, కాన్ఫిడెన్సీ అని ఏదో చౌహానుగారు అన్నారు, ఆ రెండిటికి చాలా తేడా వుంది. వారు చెప్పినది నాకు అర్థంకాలేదు. ఏదో రహస్యంగా ఆర్డర్సు యిస్యూ చేశారన్నారు, అది సత్యదూరమైన విషయం. రిజర్వేషన్సు గురించి అడిగారు, రిజర్వేషను పెంచడం జరిగింది. 14 పర్సంటు వున్నదానిని 15 పర్సంటు చేశాము, ట్రైబల్స్‌కు సంబంధించి ఆ మంత్రిగారు చెబుతారు. వారి రిజర్వేషను కూడ 6 పర్సంటుకు పెంచడం జరిగింది. మహిళలకు 30 పర్సంట్ రిజర్వేషను సక్రమంగా అమలు చేయాలని చెప్పారు. అది అమలు చేయడానికి ప్రభుత్వము తప్పకుండా కృషి చేస్తుంది. స్టేటు లెవలులో చీఫ్ సెక్రటరీతో కూడిన ఒక కమిటీ వుంది. ఆ కమిటీ వారు ఎప్పటికప్పుడు రెవ్యూ చేయడం జరుగుతోంది. సక్రమంగా 30 పర్సంటూ రిజర్వేషను మహిళలకు అందజేస్తామని తెలియజేస్తున్నాను. గర్భిణీ స్త్రీలకు డెలివరికి ముందు రెండు నెలలు, డెలివరి తరువాత రెండు నెలలు సహాయం అందజేయాలని చెప్పారు. ఇప్పుడు మూడు నెలల స్కీం ప్రకారం, డెలివరికి ముందు రెండు నెలలు, డెలివరి తరువాత ఒక నెల యివ్వడం జరుగుతోంది - టోటల్ ఎమౌంట్ 126 రూపాయలు యిస్తాము. ఐ. సి. డి. ఎస్. ప్రాజక్టు ఏరియాలో వున్న వారికి నెలకు 20 స్త్రీ పాయల చొప్పున యివ్వడం జరుగుతుంది, మిగతా ప్రాంతాలలో నెలకు 40 రూపా

యల చొప్పున యివ్వడం జరుగుతుంది. హాస్టల్‌లో వున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టేవారు, యిప్పుడు బట్టలు ఇస్తున్నారు అని గౌరవ సభ్యులు హన్మంతుగారు చెప్పారు. అది నిజం కాదు. హాస్టల్‌లో వుండే విద్యార్థులకు యాజ్ యిటీజ్ యిస్తున్నాము. బహుశః వారు మిడ్ డే మీల్స్ గురించి చెప్పి వుండవచ్చు - అది సక్రమంగా జరుగలేదు గాబట్టే బట్టలు యివ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. వారు కూడ పశ్చిమ గోదావరి జిల్లాలో తక్కువ రెంటుకు వచ్చేది కాదని ఎక్కువ రెంటుకు బిల్డింగు తీసుకున్నారని తెలియజేశారు, ఆ వివరాలు నాకు తెలియజేస్తే తప్పకుండా ఎంక్వయిరీ చేయించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఇక వెల్ఫేర్స్ గురించి ప్రజా ప్రతినిధులు కమిటీలు వేయాలన్నారు. ఆల్రెడీ మండల లెవలులోగాని జిల్లా లెవలులోగాని కమిటీలు వున్నవి. శాసన సభ్యులతో కమిటీలు వున్నవి, అవి సక్రమంగా అమలు చేయకపోతే కలక్టర్సుకు తిరిగి ఆదేశాలు యిచ్చి అవి సక్రమంగా అమలు జరిగేట్లు చూడుమని తెలియజేస్తామని మనవి చేస్తున్నాను. ప్రభుత్వ వాహనాలలో ఫిజికల్ హ్యాండీకాప్డ్‌ను ఎలా చేయడం లేదన్నారు. అది సత్యదూరము, నేను యింతకు ముందు రెండు రోజుల క్రితము ఆన్సర్ చేసూ చెప్పాను ఆర్.టి.సి బస్సుల్లో 50 పర్సంట్ ఫేర్ కన్సెషన్ యిస్తూ ప్రయాణం చేసేవారికి యివ్వడం జరుగుతుంది. సిటి బస్సుల్లో ఫ్రీ ఆఫ్ రాని తీసుకువెళ్లడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఎట్రాసిటీస్‌కు గురి అయిన వారికి న్యాయ సహాయం చేయాలన్నారు. ఈ విషయం హోం డిపార్టుమెంటుకు తెలియజేయవలసిన అవసరం వుంది, ఆ మంత్రిగారికి చెబుతాను. ఎట్రాసిటీస్ గురించి 17 మొబైల్ కోర్టులను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. పోతే వారు కొన్ని గ్రామాల పేర్లు తెలియజేశారు, ల్యాండు ఎంక్వయిర్ చేసి యిచ్చారు. పట్టాలు అయితే వారిపద్ద వున్నవిగాని పేరే వారు భూస్వాములు కల్టివేట్ చేస్తున్నారన్నారు. స్పెసిఫిక్ కంప్లేంటు యిస్తే ఎంక్వయిరీ చేయిస్తాను. జయపాల్‌గారు మాట్లాడుతూ, హాస్టల్స్‌లో డైట్, సూపర్‌విజన్ బాగాలేదని తెలియజేశారు. డైట్ చార్జీలను యిదివరకే పెంచడం జరిగింది సూపర్‌విజన్ గురించి గౌరవ సభ్యులను రిక్వెస్ట్ చేస్తున్నాను. వారు తప్పకుండా వెళ్లవచ్చు, చూడవచ్చు, హాస్టల్‌ను నస్పెక్ట్ చేయవచ్చు, వారి రిపోర్టు పంపిస్తే ప్రభుత్వము తప్పకుండా చర్య తీసుకుంటుందని మనవి చేస్తున్నాను. చెక్స్ బుక్స్ యిస్తున్నారు గాని అవి సక్రమంగా అందలేదని చెప్పారు. సక్రమంగానే అందుతున్నాయి, ఎక్కడైన స్పెసిఫిక్ కంప్లేంటు వుంటే యిస్తే బాగుంటుంది, అందడం లేదని వేగ్‌గా చెబితే యాక్షను తీసుకోడానికి వీలుండదు. హాస్టలు బిల్డింగ్సు గురించి యింతకు ముందే చెప్పాను, రిజల్టు కూడ ఇంతకు ముందుకంటే మెరుగ్గా వుంది, ఆశించిన మంచి ఫలితాలు యీ హాస్టళ్ళు సాధించలేక పోతున్నాయనే వుద్దేశముతో 1983-84వ సంవత్సరములో రెసిడెన్షియల్ స్కూల్స్‌ను మంజూరు చేశామని తెలియజేస్తున్నాను. ఇక కాలేజీ హాస్టళ్లను బంధు చేశారని చెప్పారు, అది ఇప్పుడు క్లోజ్ చేసిన విషయం

కాదు, ఎప్పుడో 83-84లో క్లోజ్ చేయడం జరిగింది. అందుకనే పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌సిప్స్ కూడ యివ్వడం జరుగుతుంది. మళ్ళీ ప్రత్యేకంగా యిప్పుడు కాలేజీ విద్యార్థుల కొరకు హాస్టల్స్ ఏర్పాటు చేయడం జరుగదు. ఇప్పుడు ఎటాచ్డ్ హాస్టల్స్ వున్నవి. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌సిప్స్ యిస్తున్నాము. ప్రత్యేకంగా ఎస్. సి. బాయస్ కొరకు కాలేజీ హాస్టళ్ళు తెరిచే ఆలోచనలేదని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్ష, మంత్రిగారు చాలా చెప్పారు. క్లారిఫికేషన్సు అడుగుతాము. సమాధానం చెబితే సరిపోతుంది.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— కూర్చోమంటే కూర్చుంటాను. అక్కర లేదంటే నాకు అభ్యంతరంలేదు. నాకు కూడ తొందరగా ఫినిష్ చేసుకొని పోరే బాగుంటుందని వుంటుంది. గౌరవ సభ్యులు యింతమంది యింతసేపు మాట్లాడితే కనీసం మేము అడిగిన వాటికి మంత్రిగారు జవాబు చెప్పలేదు అంటారేమోనని నేను చెబుతున్నాను. గౌరవ సభ్యులు చాలా విషయాలు చెప్పారు. ఇన్కం రిమిట్ను రు. 12 వేల నుండి 18 వేలకు చేయమన్నారు. 18 వేలకు యింక్రీజ్ చేయాలని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది. ఐ.టి.ఐ.లు మూడు యిచ్చారు, తెలంగాణాకు మరొకటి యివ్వాలని సాంబయ్యగారు చెప్పారు. ఐ టి.ఐ.ల విషయం యింతకు ముందు చెప్పాను. యీ విషయం పరిశీలిస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. పోతే వంకర టింకర వళ్లాలు యిస్తున్నారని చెప్పారు, మూడు సంవత్సరాలకు ఒకసారి పళాలను, ట్రంక్స్‌ను మారుస్తాము. ప్రతి సంవత్సరం మార్చడం కుదరదు. మూడు సంవత్సరాలకు ఒకసారి ట్రంక్స్, ప్లేట్సు, గ్లాసెస్ మార్చడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

Pm 6-50 శ్రీ గోవిందనాయర్‌గారు మాట్లాడుతూ బాల్వాడీ టీచర్సును ఒక రీజియన్ నుంచి ఇంకొక రీజియన్‌కు మారుస్తున్నారని అన్నారు. జిల్లాలో వారిని అప్పాయింటు చేస్తాము కనుక జిల్లాలో ఏమైనా మార్పులు చేయవచ్చు కాని ఒక రీజియన్ నుంచి ఇంకొక రీజియన్‌కు మార్చడం అనేది సత్యదూరమని మనవిచేస్తున్నాను. శ్రీ ఓంకార్ గారు మాట్లాడుతూ వృద్ధాప్యపు పెన్షను ఎంతమందికి ఇస్తున్నారని అడిగారు. ఇప్పుడు డబ్బు పుంజూరు చేయడం జరిగింది. ఆ డబ్బుకు సరిపడే వెకెన్సీస్ వస్తే వారిని ఎకామడేట్ చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. హాస్టల్స్ ఎకామడేషను 5 కిలోమీటర్ల దూరం ఉండకూడదని తెలియజేసారు. ఈ విషయాన్ని అంత స్ట్రిక్టుగా ఇంప్లిమెంటు చేస్తున్నారని నేను అనుకోవడం లేదు, కొంత రిలాక్షేషను ఉంది. అయినా వారు చేసిన సూచనను పరిశీలించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను వార్డెన్సు లెసన్సు టీచ్ చేయాలని చెప్పారు. వారికి ఇనస్ట్రక్షన్సు ఇస్తాము, పిల్లలకు శుభ్రత చెప్పాలని చెబుతాము. శ్రీ నూకరాజుగారు మాట్లాడుతూ కొన్ని సలహాలు

ఇచ్చారు. హరిజనుల కాలనీలలో కమ్యూనిటీహాల్సు ఇస్తున్నారు, వారికి ఇంకా కొన్ని పెసిలిటీను కావాలని కోరడం జరిగింది. లైబ్రరీస్ - ఇటువంటి వాటికి ఒక స్కీము సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటులో ఉంది. అటువంటి స్కీము డిస్ట్రిక్టుకు మంజూరు చేసినప్పుడు వారు సోషల్ వెల్ఫేరు ఆఫీసరుకు తెలియజేస్తే అక్కడ ఏర్పాటు చేయడం జరుగుతుందని నేను తెలియజేస్తున్నాను. రిజర్వేషనులో బ్యాక్‌లాగ్ ఉంది దానిని తొందరగా ఫిలప్ చేయాలని చెప్పారు. ఈ విషయంలో తప్పకుండా చర్య తీసుకోవడం జరుగుతుంది. శ్రీ బి. రాజయ్యగారు మాట్లాడుతూ మార్జిన్ మనీ గురించి చెప్పారు. బ్యాంకువారు ముందుకు రావడంలేదని చెప్పారు. నేను దానికి జవాబు చెప్పడం జరిగింది. బ్యాంకువారు కొంత నిరాసక్తత చూపిస్తున్నమాట వాస్తవం. వెంటనే వారితో మాట్లాడడం జరుగుతుంది. వారితో చర్చలు జరిపి ఈ మార్జిన్ మనీతోబాటు బ్యాంకు వారియొక్క ధనమును కూడా రిలీజు చేయమని కోరడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. శ్రీ ఎమ్ రాజయ్యగారు కొన్ని సలహాలు చెప్పడం జరిగింది. అలాగే శ్రీపతి సీతారామమ్మగారు, సత్యనారాయణగారు కొన్ని సలహాలు ఇవ్వడం జరిగింది. ఎ.పి.ఎస్.ఐ.డి.సి. ద్వారా బోరుబావులు ఇవ్వాలని ఒక సూచన చేసారు. అది ప్రభుత్వం తప్పకుండా పరిశీలిస్తుందని మనవిచేస్తున్నాను. రంగారెడ్డి జిల్లాలో మార్జిన్ మనీలో ఫ్రాడ్ జరిగిందని చెప్పారు నాకు గుర్తు ఉన్నంతవరకు రంగారెడ్డి జిల్లాకు రు. 233.11 లక్షలు 1983-84 నుంచి ప్రభుత్వం మంజూరు చేసింది. అందులో రు. 200.01 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. మిగిలిన 33.10 లక్షల రూపాయలు 1983-84 లో ఇచ్చాము ఆ డబ్బు 1984-85 సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం కొంత రిఎంబర్సు చేసుకున్నామని మనవి చేస్తున్నాను. కంప్లసంటు వచ్చిందని ఈ సమస్య తీసుకోవడం కాదు, ప్రతి సంవత్సరం రీఎంబర్సుమెంటు క్రింద వారి దగ్గర తీసుకోవడం జరిగిందని మనవి చేస్తున్నాను శ్రీ సూర్యారావుగారు, శ్రీ ఆదెన్నగారు, శ్రీ శ్యామసుందర్ బిదూడీగారు, శ్రీమతి ఏ. భానుమతిగారు తమ అమూల్యమైన సలహాలు ఇవ్వడం జరిగింది. వారందరికీ నా అభినందనములు తెలియజేస్తున్నాను. ఉన్నటువంటి కట్టుబాట్లన్ని అన్నింటినీ విత్‌డ్రా చేసుకొని ప్రభుత్వం చేపడుతున్న ఈ అభివృద్ధి కార్యక్రమాలకు మీయొక్క ఆమోదాన్ని తెలియజేయాలని కోరుకొంటూ ఈ అవకాశం కలిగించినందుకు అధ్యక్షుల వారికి నా అభివందనములు తెలుపుతూ వెలువు తీసుకొంటున్నాను.

....

డాక్టరు అల్లాడి పి. రాజకుమార్ :— అధ్యక్ష, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ డిమాండుమీద సుమారు 15 మంది గౌరవసభ్యులు తమ అమూల్యమైన సలహాలు ఇచ్చినందుకు ప్రత్యేకంగా వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ తెలుగుదేశం ప్రభుత్వం 1983వ సంవత్సరంలో అవిర్భవించిన తరువాత గౌరవనీయు

లైన ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుగారు తెనుబచిన లరగతుల వారికి గుర్తింపు ఇచ్చి దేశంలో ఏ రాష్ట్రి ప్రభుత్వమూ చేబట్టని అభివృద్ధి కార్యక్రమాలు వీరికి ఈ రాష్ట్రంలో చేబట్టడం జరిగిందని మనవి చేస్తున్నాను. కర్ణాటకలో రు. 25 కోట్లు తమిళనాడులో రు. 14 కోట్లు, గుజరాత్‌లో రు. 5.5 కోట్లు, ఉత్తరప్రదేశ్‌లో రు. 9.4 కోట్లు, మధ్యప్రదేశ్‌లో రు. 19 కోట్లు, కేరళలో 5 కోట్లు రూపాయలు తెనుబచిన తరగతులవారి సంక్షేమ కార్యక్రమాలకు ఎన్టెటు కేటాయింపులు చేయడం జరిగింది. మన రాష్ట్రంలో గత కాంగ్రెస్ ప్రభుత్వం 1982-83 సంవత్సరంలో రు. 20 కోట్లు కేటాయిస్తే తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన వాడుతాత 1983-84 సంవత్సరంలో సుమారు 58 కోట్ల రూపాయలు కేటాయింపు జరిగిందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ఆర్థిక్‌లంలో ఏ విషయం ఏ గవర్నరుగారు లక్ష్యంపై మంది ఉన్నారేమో

డాక్టరు అల్లాడి వి. రాజకుమార్ :— తరువాతది 60./. ఓటింగు ఉన్నారు. ఇది కేటాయింపులు ఆంధ్రేశ గారిడి ఎవిఒ గొప్ప విషయాన్ని చెప్పారు. ఇది గొప్ప గారడీ కాదు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుగారు ప్రతి వర్గములో ఆర్థిక పరంగా పెట్టి అభివృద్ధి కార్యక్రమాలు చేబట్టాలనే ఆలోచన చేస్తున్నారు. మొట్ట మొదట విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలి, వెనుకబడిన తరగతి వారి పిల్లలకు ప్రాథమిక స్థాయి ఇవ్వాలని యుద్ధ ప్రాతిపదికపైన 1987 హాస్టల్స్ మంజూరు చెట్టడం జరిగింది. ఇది ఎంతో హర్షించదగిన విషయమని మనవి చేస్తున్నాను, 1986-87 సంవత్సరంలో కేవలం 400 హాస్టల్స్ ఉంటే 1987-88వ సంవత్సరం ఎనాటికి దాదాపు 1287కు పెంచడం జరిగింది. అంటే 225./. పెంపుదల జరిగిందని మనవి చేస్తున్నాను. 1988-89వ సంవత్సరంలో ఈ హాస్టల్స్‌లో కేవలం 20 లక్షలమంది విద్యార్థినీ విద్యార్థులు ఉంటే ఈనాడు 82 వేల పైచిలుకుమంది ఉన్నారు. అంటే 350./. పెంపుదల జరిగిందని మనవి చేస్తున్నాను.

సా॥ 7.00

అధ్యక్షా. ఎంతోమంది గౌరవ సభ్యులు మాట్లాడారు. వారు హాస్టలు బిల్డింగ్సు గురించి చెప్పారు. గత ప్రభుత్వం 30 సంవత్సరాలు పరిపాలన చేసి మూడు హాస్టల్స్ ప్రారంభించితే ఈ తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన ఈ అయిదు సంవత్సరాలలో 400 బి. సి. హాస్టల్సు బిల్డింగ్సు చేపట్టడం అందులో 250 బిల్డింగ్సు విద్యార్థులకు, విద్యార్థినులకు పర్మనెంటు హాస్టల్సుగా తయారుచేసి వాటిని వారికి ఇవ్వడం జరిగింది. కొంతమంది సభ్యులు చెప్పారు హాస్టల్సులో అధ్వాన్న పరిస్థితులున్నాయని చెప్పారు. అది వాస్తవం అని నేను ఒప్పుకుంటున్నాను. అది ఒక ప్రభుత్వముదే బాధ్యత కాదు. ప్రజా ప్రతినిధులు మీరు కూడా బాధ్యత తీసుకోవాలి. తనిఖీ చేయవలసిన బాధ్యత మీ పైన

ఉంది. నేను ప్రత్యేకంగా గౌరవ సభ్యులందరికి ఈ విషయంలో ఉత్తరాలు వ్రాయడం జరిగింది. మీ నియోజకవర్గములో ఎవిధంగా హాస్టల్స్ నిర్వహించబడుచున్నాయనే విషయాలను మీరు తనిఖీ చేయాలని, వారి సమస్యలు గురించి ప్రభుత్వము దృష్టికి తీసుకొని వెళ్ళడంలో మీరు కూడా ఎప్పటికప్పుడు తెలియపరచాలని కోరడం జరిగింది. అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గంలో ఉన్న వసతి గృహాలను ప్రభుత్వ అధికారులతో తనిఖీ చేయడం జరిగింది. అందులో 13 వసతి గృహాలను సందర్శించడం జరిగింది. రాత్రి 10 గంటలకు హాస్టల్స్ సందర్శించడం జరిగింది. ముఖ్యంగా వసతి గృహాలలో ఉన్న సమస్యలు, ముఖ్యంగా మరుగుదొడ్లు, త్రాగునీరు, వంటశాల, వంటకు కావలసిన సామాగ్రి, ఇతర సమస్యలు గురించి తెలుసుకోవడం జరిగింది. ప్రత్యేకంగా రాజంపేట, బ్రహ్మంగారు మఠం, నందలూరు, రాజంపేట అర్బన్ వసతి గృహాలను సందర్శించడం జరిగింది. ఈ వసతి గృహాలలో ఉన్న సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్ళడం జరిగింది. ఈ వసతి గృహాలలో ఉన్న విద్యార్థులు ఎక్కువ శాతం ఎస్.సి., ఎస్.టి. మరియు బి.సి. విద్యార్థులు. ఈ వసతి గృహాలలో ఉన్న విద్యార్థులు ఎక్కువ శాతం పేద కుటుంబాలకు చెందిన వార

గురించి ఆరం లక్షల రూపాయలు కేటాయించాము. బి. సి. స్త్రీలు గురించి ప్రత్యేకంగా ట్రైనింగు యిచ్చి టైలరింగు నేర్పించి వారికి పత్తి వరంగా చేయూత నివ్వాలని ప్రత్యేకంగా కేటాయించడం జరిగింది. ఫిషర్‌మెన్ హాస్టల్సు 58 మొదలి పెట్టాము. అందులో 3400 మంది పిల్లలను ఆ హాస్టల్సులో ఉంచడం జరిగింది. చేపలు పట్టి వారు సముద్ర మురోకి వారం పది రోజులు పోయినప్పుడు ఆ పిల్లల బాధ్యతను ఈ హాస్టల్సు చేపడతాయని మీ ద్వారా గౌరవనీయులైన శాసన సభ్యులకు తెలియచేస్తున్నాను. యం ఫిల్, డాక్టరేట్ చేసిన వారికి ప్రభుత్వము వారి గురించి ఇన్సెంటివ్స్ కల్పించింది. వారి గురించి ఈ సంవత్సరము 25 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. ఒడ్డెర, గొల్ల కురాలువారు ప్రత్యేకంగా 22 హాస్టల్సు ఏర్పాటు చేయడం జరిగింది. వీరి గురించి 22 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. అదే విధంగా లాయర్సు గురించి వారికి ట్రైనివింగు యిచ్చి సమాజంలో వారు లాయరు ప్రాక్టీసు చేపట్టాలనే ఆశయంతో ఈ ప్రభుత్వం వెనుకబడ్డ తరగతుల న్యాయ శాస్త్రం చదివే విద్యార్థులకు మొదటి సంవత్సరము 300 రూపాయలు, రెండవ సంవత్సరము 350 రూపాయలు, మూడవ సంవత్సరము 400 రూపాయలు యీ విధంగా స్ట్రైఫండ్ వారికి యిచ్చుకుంటూ అదే కాకుండా కాలేజీ ఫీస్తకాలు గురించి కూడా వారికి 1000 రూపాయలు యిస్తూవడం జరుగుతున్నది. అదే విధంగా ఇంజనీరింగు, డాక్టరు కోర్సులు చదివే విద్యార్థులకు సమాజంలో వారికి చేయూత నిచ్చేందుకు వారికి ఇన్సెంటివ్స్ ఈ ప్రభుత్వము ఇస్తున్నదని తమ ద్వారా గౌరవ సభ్యులకు నేను తెలియచేస్తున్నాను. సోదర గౌరవ సభ్యులు చాలామంది మాట్లాడినారు. ప్రత్యేకంగా హరిజనుల గురించి, గిరిజనుల గురించి వారి వారి స్థితిగతులు గురించి వివరించారు. కొంతమందే వెనుకబడిన తరగతుల వారి యొక్క స్థితిగతులు తెలియపర్చడం ఒకవ దానినిబట్టి బి. సి. శాఖ చాలా చక్కగా ఉందనే అభిప్రాయం వారి కున్నందుకు నేను వారికి ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. ఎ. సి. హాస్టల్సు మండలాల వారీగా ఏర్పాటు చేయాలనే విషయంలో - పిండికొద్ది రొట్టె అని అంటారు. మన ఎనర్లు ఏవైతే ఉన్నాయో వాటిని ప్రతిపైసా కూడా దుర్వినియోగం కాకుండా క్రమక్రమంగా 301 మండలాలకు హాస్టల్సు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ప్రత్యేకంగా యిందాక చౌహాన్‌గారు చెప్పారు. యిది అంతా అంకెల గారడి అని వారు అన్నారు. నేను యిప్పుడే దానికి సమాధానం ఇవ్వడం జరిగింది. డిస్ట్రిక్ట్ ఆఫీసర్సు గురించి చెప్పుకోవడం జరిగింది. ప్రతి సంవత్సరము మనం వనర్లు చూసుకుని ఐదారు జిల్లాలకు ఏర్పాటు చేసుకుంటూ పోవడం జరుగుతాంది. హనుమంతుగారు పాకెట్ మనీ గురించి, మెస్ చార్జెస్ గురించి చెప్పారు. యిదివరకు 100 రూపాయలుంటే యిప్పుడు 120 రూపాయలకు పెంచాము. అంటే 20 శాతము పెంచామన్నమాట. యిప్పుడున్నటువంటి ఈ బి.సి. విద్యార్థి, విద్యార్థినులకు

సహాయ సహకారాలు ఈ ప్రభుత్వం అందచేస్తూ పనుల్ని చేకూర్చుకుంటూ వాటివి ఉపయోగించుకోవడం జరుగుతుందని మీ ద్వారా సోదర శాసనసభ్యులకు తెలియచేస్తున్నాను.

7-10 హాస్టల్స్ రెంట్స్ విషయం గురించి ఆవకతవకలు జరుగుతున్నాయని సోదర సభ్యులు చెప్పారు. దానికి అగ్రీ అవుతాను. ఆర్. ఎండ్ బి. దాని ఎస్టిమేట్స్ వేసి, రెంటల్ ఫిక్షేషన్ చేసి వాచ్ చేయడం జరుగుచున్నది. దానికి ప్రత్యేకంగా గౌరవ ముఖ్యమంత్రి గారు క్రమక్రమంగా అతి త్వరలో ఎస్.సి; ఎస్.టి; బి.సి.ల హాస్టళ్లంటికి పర్మనెంటుగా బిల్డింగ్స్ కట్టడానికి వారు సమ్మతిని తెలిబుచ్చారని మనవి చేస్తున్నాను. సోదర సభ్యులు జయరాంగారు సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ క్లాజ్ చేశారని అన్నారు. ప్రత్యేకంగా బి.సి. వెల్ఫేర్ హాస్టల్స్ ఎక్కడా క్లోజ్ కాలేదు. ఎక్కడయినా మీ నోటీసుకు క్లోజ్ చేసినట్లు వస్తే, దాన్ని ప్రభుత్వ దృష్టికి తెస్తే, చర్య తీసుకోవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

నిరుద్యోగులైన యూత్‌ను గురించి చెప్పారు. ఈనాడు బి, సి. ఫయినాన్స్ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగులైన ఎంతో మంది విద్యార్థులకు 20 శాతం ఫుడినాన్స్ మార్జిన్ మనీ ఇస్తున్నాము. గత సంవత్సరములో సుమారుగా 52,179 మందికి ఋణ సదుపాయాలు కల్గించాము. గౌరవ సభ్యులందరకు తెలుపవలసిన అవసరం వుంది కాబట్టి చెబుతున్నాను. ఈనాడు ప్రభుత్వ పరంగా 20 శాతం మార్జిన్ మనీ ఇవ్వడం జరుగుచున్నది, దురదృష్ట వశాత్తు ఎక్కడయితే నేషనలైజుడు బ్యాంకులున్నాయో, ఈనాడు ఆ బ్యాంకులన్నీ కేంద్ర ప్రభుత్వముయొక్క స్వాధీనంలో వున్నాయి. వారు ఏ విధంగా చెబితే ఆ విధంగా బ్యాంకులు పని చేస్తున్నాయి ... నేను 3 సంవత్సరాల క్రితము, ప్రత్యేకంగా 22 బ్యాంకుల రీజినల్ మేనేజర్సు అందరిని పిలిపించి, ఎంతో మంది నిరుద్యోగులైన వెనుకబడిన విద్యార్థులున్నారు. వారికి 20 శాతం మార్జిన్‌మనీ ప్రభుత్వ పరంగా ఇస్తాము, మీరు 70 శాతం ఇవ్వాలని చెప్పినప్పుడు, ఆ రీజినల్ మేనేజర్సు అగ్రీ అయ్యారు. తరువాత నేను ఎనౌన్స్‌మెంట్ చేసిన తరువాత, మన రాష్ట్రములో వున్న కేంద్ర మంత్రివర్యులు రిజర్వు బ్యాంకు నుండి ఫోన్ చేయించి, ఏదయితే బి,సి; ప్రోగ్రాము పెట్టామో, వాటిన్నిటికి తక్కువ చేయించారని మనవి చేస్తున్నాను. ఈ విధంగా కేంద్ర ప్రభుత్వము ఏ విధంగా నిర్లక్ష్య వైఖరి, ప్రదర్శిస్తూ, ఈ ప్రభుత్వము మీద ఏ విధంగా సవతితల్లి ప్రేమ చూపుతున్నదో గౌరవ సభ్యులకంద రకు మనవి చేస్తున్నాను. ఎంతో మంది సోదర సభ్యులు తమ అమూల్యమైన సలహాలిచ్చారు వాటన్నింటిని ప్రభుత్వము తప్పకుండా పరిశీలన చేస్తుంది. ప్రత్యేకంగా, నూరశీధర్ కమీషన్ గురించి ఓంకార్‌గారు చెప్పారు. దానిమీద కూడా మీ అందరికి తెలుసు. గతములో వెనుకబడిన తరగతుల వారికి ప్రభుత్వము చిత్త శుద్ధితో ఏన్. టి. రామారావుగారు ఉదార స్వభావముతో 25 శాతం నుండి 40 శాతం రిజర్వేషన్ చేసి నప్పుడు ఏ విధంగా ఆందోళన చేశారో, ఒకసారి గౌరవ సభ్యులు ఆత్మ పరిశీలన చేసు

కోవాలని కోరుతున్నాను, ఎప్పుడయినా ఒక మంచిపని చేస్తామని అనుకుంటామో, కొంత విమర్శలు రావడం సహజమే. ఏ విధంగా ఆ రోజు ప్రజలు స్పందించారో, ఏ విధంగా హైకోర్టు నుండి స్టాటస్కో మెయిన్‌టెయిన్ చేయాలని ఆస్సప్పుడు ప్రత్యేకంగా సోషియో ఎకనామిక్ సర్వే చేయడం జరుగుతున్నది. ఆ సర్వే సుమారుగా 15 జిల్లాలవి కన్‌సాలిడేట్ చేయడం జరిగింది. మిగతా జిల్లాలవి అన్ని అయిన తరువాత, గౌరవ ముఖ్యమంత్రిగారు ఆ విషయంలో ఒక నిర్ణయానికి రావడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

వార్డెన్స్ బాధ్యతల గురించి గౌరవ సభ్యులు చెప్పారు. బాధ్యతల గురించి ప్రత్యేకంగా వారికి సైం టేబుల్ యివ్వడం జరిగింది. ప్రొద్దున పిల్లలు స్కూలుకు పోయిన తరువాత, సాయంత్రము పచ్చిన తరువాత, ఒక గంట ఎక్సర్‌సైజ్, స్పోర్ట్స్ కార్యక్రమాలు, చెట్టునాటే కార్యక్రమాలు, ఆరు నుంచి 9 గంటల వరకు, ప్రత్యేకంగా వారు చదువుకోడానికి వార్డన్లు అందరికి ఈ విషయాలు తెలియజేయడం జరిగింది. ఈ విషయంలో ప్రభుత్వము శ్రద్ధ వహించి, తప్పకుండా దీన్ని అమలు చేయడానికి ప్రభుత్వము ఏ మాత్రం వెనుకంజ చేయదని మనవి చేస్తున్నాను, సోదర సభ్యులు నూకరాజుగారు ఎం రాజయ్యగారు వీరందరూ మాట్లాడారు. తప్పకుండా, వారిచ్చిన సూచనలను ప్రభుత్వము దృష్టిలో పెట్టుకొంటుందని మనవి చేస్తున్నాను. చివరిగా సోదరులు శ్రీకాకుళం నుండి శివాజిగారు మాట్లాడారు. ప్రత్యేకంగా వారికి తెలుసు. ఈనాడు రెసిడెన్షియల్ స్కూళ్లను విశాఖపట్టణంలో, సింహాచలంలో పెట్టడం జరిగింది. కాబట్టి ఈనాడు రెండు రెసిడెన్షియల్ స్కూలును ప్రత్యేకంగా నెల్లూరు జిల్లాలో పెట్టడం జరిగింది. ముఖ్యమంత్రిగారు ప్రతి మండలంలో రెసిడెన్షియల్ స్కూలును బి. పి. వాళ్ళకు పెట్టాలని, తప్పకుండా, క్రమ క్రమంగా ఆ సూచనలను ప్రభుత్వము పాటిస్తుందని మనవి చేస్తున్నాను.

కొంత మంది సోదరులు కట్‌మోషన్స్ ఇచ్చారు. గౌరవ సభ్యులు ఆ కట్ మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకొని, ఈ డిమాండ్సును ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతూ, వారికి నా హృదయపూర్వక నమస్కారములు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జి. రామారావు :— అధ్యక్షా, నేను గిరిజన సంక్షేమ శాఖ 25వ డిమాండు క్రింద రు. 72.05 కోట్లకు, 26వ డిమాండు క్రింద గిరిజన ప్రణాళికకు గాను రు. 54.76 కోట్లకు, 1988-89 సంవత్సరానికి ప్రతిపాదించడం జరిగింది. పై పద్దులకు 1986-87 సంవత్సరములో కొత్త మలుపు తిరిగింది. దీనికి కారణము మన గౌరవనీయ ముఖ్యమంత్రిగారు గిరిజన ప్రాంతాలలో పర్యటించినప్పుడు గిరిజనుల స్థితిగతులను ఇచ్చట 1987-88వ సంవత్సరము నుండి గిరిజన ప్రణాళికా పద్దులను చేరే ఒక డిమాండు క్రింద చూపాలని, గౌరవనీయ ముఖ్యమంత్రిగారు తీసుకొన్న నిర్ణయం, అతి

ముఖ్యమైన నిర్ణయాలలో ఒకటిని ఈ సందర్భంగా మరొకసారి గుర్తు చేస్తున్నాను. అంతేకాదు, రాష్ట్రములోని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలలో అంటే శ్రీకాకుళం జిల్లాలో సీతంపేట, విజయనగరం జిల్లాలో పార్వతీపురంలోను, విశాఖపట్టణం జిల్లాలో పాడేరులోను, తూర్పు గోదావరి జిల్లాలో రంపచోడవరంలోను, పశ్చిమ గోదావరి జిల్లాలో కోట రామచంద్రాపురంలోను, ఖమ్మం జిల్లాలో పాల్వంచలోను, వరంగల్ జిల్లాలో ఏటూరు నాగారంలోను, అదిలాబాదు జిల్లాలో ఉట్నూరులోను, గిరిజన జనాభా ఎక్కువగావున్న వాళ్ళకు ప్రయోజనాలు చేకూర్చడానికి, అక్కడ అన్ని ప్రభుత్వ సంస్థలకు ప్రాజెక్టు అధికారి పరిధిలో తీసుకొన్న నిర్ణయాలు చాలా ముఖ్యమయినవి. వై నిర్ణయాలవల్ల 1985-86 గిరిజన పద్దుల క్రింద కేటాయించబడిన మొత్తం 56.17 కోట్ల రూపాయలు వుండగా, 1988-89లో సంవత్సరానికి 72.01 కోట్లకు పెంచడం జరిగింది. అంతేకాకుండా, నిరుద్యోగులైన గిరిజన విద్యావంతులకు ఉపాధి కల్పించే నిమిత్తం, ఉప ప్రణాళికా ప్రాంతాల్లో 3315 ఉపాధ్యాయులను, బ్యాన్ సడలించి, నియమించడం జరిగింది. అంతేకాకుండా, ఉప ప్రణాళికా ప్రాంతాల్లో సుమారు అన్ని ప్రభుత్వ సంస్థల్లో క్రింది స్థాయి ఖాళీలను గిరిజనులకే ఉద్యోగ అవకాశాలు ప్రత్యేకంగా కల్పించడం జరిగింది. దీని మూలంగా 740 స్థానిక గిరిజనులు లాభము పొందిరి. ఉప ప్రణాళికా, ప్రణాళికేతర ప్రాంతాలలో వున్న గిరిజనులకు కూడ ని.టి.జి. పథకము క్రింద ప్రత్యేకంగా కేంద్రం సహాయంతోపాటు, రాష్ట్ర ప్రణాళిక క్రింద కూడా కేటాయింపు చేసి, అభివృద్ధి పథకాలను అమలు పరుస్తున్నాము. 45,661 గిరిజనులు సహాయం పొందారు. చెరువుల క్రింద గిరిజనులకు ఐఆర్‌డిపి: ఆర్.ఎల్.ఇ.జి.పి; మొదలైన కార్యక్రమాల ద్వారా కుటుంబ ప్రాతిపదిక మీద ఆర్థిక సహాయాన్ని, గృహ వసతి అందించడం జరుగుచున్నది. రాష్ట్ర ప్రణాళికా వనరులు వుండి, ప్రతి గ్రామంలో ఆశ్రమ పాఠశాలను స్థాపించి, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, దుస్తులు మొదలైన ప్రోత్సాహకాలను ప్రణాళికా ప్రాంతములోవలె వీరికి సమకూర్చడం జరుగుచున్నది. ఈ రెండు పద్దుల క్రింద 66 శాతం నిధులు విద్యాభివృద్ధికి కేటాయించి, ఏక్కువ ప్రాధాన్యత యివ్వబడింది. అట్లాగే గృహ వసతి, దారిద్ర్య నిర్మూలనమునకు పథకాలు అమలు వరచడానికి మిక్కిలి ప్రోత్సాహము యివ్వబడుతున్నది. దారిద్ర్య నిర్మూలన కార్యక్రమం క్రింద ఎక్కువ మంది గిరిజనులకు అమలు చేయడానికి సంస్థాగత రుణాలకు జోడించి, ఈ రుణాలు ట్రయికార్ నుండి మార్జిన్‌మనీ సహాయం అందజేస్తున్నాము. భూ వసతిగల షెడ్యూల్డు ప్రాంతములో భూమి బదలాయింపు నిషేధ చట్టాన్ని పటిష్ఠవ్యాపారం క్రింద క్రమబద్ధీకరణచేసి అమలు చేయడంద్వారా తగురక్షణ కలుగజేస్తున్నాము.ముఖ్యంగా భూమి చదువులేని పేద గిరిజనులకు పేకరించిన చిన్నతరహా అడవి ఉత్పత్తులకు తగు ధరలు చెల్లించడమే కాకుండా, నిత్యావసర వస్తువులను చౌక ధరలకు గిరిజనులకు, గిరిజన సహకార సంస్థ ద్వారా విక్రయించి వారికి ప్రభుత్వము సహాయ పడుతున్నది.

7.20 గిరిజన ప్రాంతాలలో నిర్మాణము పనులను వేరే డిపార్టుమెంటు చేపట్టడం వలన ఆ డిపార్టుమెంటు వారికి వేరే పనులు ఉండడంవల్ల నిర్మాణము ఎక్కువ జరుగుతూ ఉండేది కాదు అని ప్రత్యేక విభాగం గిరిజన శాఖలో 1988లో ప్రారంభించడం వలన ఈ నిర్మాణము పనులు ఇప్పుడు చురుకుగా సాగుతున్నాయి. గౌరవనీయ సభ్యులు శ్రీ ఎం. బి. చౌహాన్‌గారు మాట్లాడుతూ బోగస్ సర్టిఫికేట్ల మీద మాట్లాడారు. బోగస్ సర్టిఫికెట్ల మీద మేము ఎంక్వయిరీపెట్టి కోర్టులో పెండింగులో ఉన్నాయి. ఇంకా ఎన్నో విషయాలు చౌహాన్‌గారు మాట్లాడారు. 150 స్టూడెంట్లను 100కు తగ్గించి ఆర్డరు ఇచ్చారు అన్నారు. అది కూడా తప్పు అని మీ ద్వారా శాసన సభ్యులకు తెలియజేస్తున్నాను. అట్లనే శాస్త్రి గారిని ప్రమోషన్ ఇచ్చి పంపారు అని ఒక విషయం చెప్పారు, అట్లా పంపలేదు. ఆయన పని తీరును బట్టి ఆయనను చెంచు ప్రాజెక్టుకి పంపడం జరిగింది. అట్లాగే హనుమంతరావు మాట్లాడుతూ అడవి ఉత్పత్తుల మీద ఎక్కువ ధర రాయకుండా తక్కువ ధరతో గిరిజనులకు అన్యాయము చేస్తున్నారు. అది సత్యము కాదు. పోయిన సంవత్సరం కన్న ఈ సంవత్సరం అడవి ఉత్పత్తుల మీద ధరలు పెంచడం జరిగింది. అట్లాగే గోవిందనాయక్‌గారు కూడ మాట్లాడారు. ఓంకార్‌గారు మాట్లాడుతూ 20,25 పర్సంటు ట్రయిబల్ పాపులేషన్ ఉన్న విలేజస్‌కి డినోటిపై చేయాలి అని సెంటర్‌కి పంపిచారు అని ఓంకార్‌గారు అన్నారు. అది నిజం కాదు. ఎటువంటి ప్రతిపాదన మేము సెంట్రల్ గవర్నమెంటుకి పంపలేదు. కాని మేము 50 పర్సంటు ట్రయిబల్ పాపులేషన్ ఉన్న విలేజస్‌కి మాత్రము నోటిపై చేయాలని దీనికి ముందే ఆ కాంగ్రెస్ ప్రభుత్వము పంపింది. 1980-81లో. ఆ ప్రపోజలు ఇప్పుడు సెంట్రల్ గవర్నమెంటు నుంచి ఇక్కడికి వచ్చింది. తాలూకా వైజు లిస్టు పంపారు, ఇప్పుడు మన ఆంధ్ర ప్రదేశ్‌లో మండలాలు వచ్చాయి కనుక మండల వైజు లిస్టు పంపాలి అని ప్రపోజలు వచ్చింది, కొద్ది రోజులలో మండలవైజు లిస్టు సెంట్రల్ గవర్నమెంటుకి పంపిస్తున్నాము. ఇంకా 15, 16 మంది సభ్యులు తమ సూచనలు ఇచ్చినందుకు మంచి సూచనలు ఇచ్చినందుకు ధన్యవాదాలు చెబుతూ అన్ని సూచనలు పరిశీలించి తగు చర్య తీసుకుంటామని మీ ద్వారా వారికి తెలుపుతూ 25, 26 డిమాండులమీద వచ్చిన కోత తీర్మానాలను ఉపసంహరించుకొని రెండు పద్దులను ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. రాజేశంగౌడ్ :— అధ్యక్ష, ఈనాడు ప్రతి ఒక్క గౌరవ సభ్యులకి వారందరికి ప్రత్యేకించి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే చిన్న చిన్న విమర్శలు తప్ప పెద్ద విమర్శలు ఎవరూ ఏమీ చేయలేదు. విమర్శ చేసే అవకాశం ఈ గృహ నిర్మాణ కార్యక్రమంలో ఏమీ లేవు అన్నట్టు మేము భావిస్తున్నాము. అందుకే కృతజ్ఞత తెలియజేస్తున్నాను. మీ అందరికి తెలిసిన విషయం ఈనాడు 9 లక్షల 17 వేల ఇళ్ళు గత సంవత్సరం వరకు తీసుకోవడం జరిగింది. మరి ఈ సంవత్సరం లక్ష 45 వేల ఇల్లు కూడా తీసుకోవడం జరిగింది. 9 లక్షల 17 వేల ఇల్లు అంటే దాదాపు 600 కోట్ల

తోటి ఎస్టిమేట్ చేయడం జరిగింది. 525 కోట్ల రూపాయలు ఇప్పటివరకు ఖర్చు పెట్టడం జరిగింది. ఈ సంవత్సరం లక్ష 45 వేలు 122 కోట్లతో చేపట్టడం జరిగింది. జి. ఓ. ఇష్యూ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మీకు తెలిసినదే. భారతదేశం మొత్తంలో ఈ రాష్ట్రం మొట్టమొదటి స్థితిలో ఉంది, ఆసియాలో కూడా ఈ రాష్ట్రం ఎక్కువ ఇల్లు కట్టించిన ఘనత దక్కిందని కూడా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— వారు ఇచ్చిన పుస్తకములో టార్గెట్సు 9 లక్షల 17 వేలు అన్నారు. గాని ఎచివ్‌మెంట్సులో 7 లక్షలే అని దీంట్లో వ్రాసి ఉన్నాయి. అది కూడా పాత ఇళ్లతో కలుపుకుని అని.

శ్రీ జి. రాజేశంగౌడ్ ;— గౌరవ సభ్యులు సరిగా చూడలేదు అనుకుంటాను. గౌరవ అధ్యక్షులవారి నియోజకవర్గం కూడా మొట్టమొదటి కవరు పేజీలో ఉంది. ఎచివ్‌మెంట్సు, టార్గెట్సు కూడా పూర్తిగా ఎర్ర కలరు. పచ్చ కలరులలో ఇచ్చారు. దయచేసి చూడండి. ప్రతి జిల్లాలో ఇదివరకు చేపట్టినవి కంప్లీటెడ్ హవునెస్ కూడా ఇవ్వడం జరిగిందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:— టార్గెట్ 9 లక్షల 17 వేలు, దీనిలో వ్రాసి ఉంది. పూర్తి చేసినవి 7 లక్షలు చిల్లర అని వ్రాసి ఉంది. వారు ఎక్కడ చెబుతున్నారు. మా జిల్లాది ఒకటి లేదు. తప్పులు చెబితే ఎట్లా?

శ్రీ జి. రాజేశంగౌడ్ :— ఇంద్రసేనారెడ్డిగారు వారి నియోజకవర్గం ధ్యానలో పడ్డారు. 9 లక్షల 17 వేలు తీసుకోవడం జరిగింది. 7 లక్షల 70 వేలు పూర్తి చేయడం జరిగిందని చెప్పడం జరిగింది. నేను ఏమీ తప్పు చెప్పలేదు. ఈ సందర్భంగా, అధ్యక్ష వృత్తి కళాకారులు, చేనేత కార్మికులు వరదలు వచ్చినప్పుడు వరదల ప్రాంతంలో, ఫిషరీస్‌కి, జోగినులకి ఈ రకంగా అన్ని రకాల వర్గాల వారికి ధోబీలకి ఇళ్ళు కట్టాలని నిర్ణయించడం జరిగింది. హేండికాప్డికి రెండువేలు పైచిలుకు ధోబీస్‌కి 219 ఇళ్ళు కట్టడం జరిగింది. పని చేసుకునేవారికి, వృత్తి పని చేసుకునే వారికి కూడా ఇళ్ళు కట్టడం జరిగింది. స్పెషల్ హవుసింగు కూడా ఈ రకంగా చేపట్టడం జరిగింది. ఈవాడు మరి పట్టణ ప్రాంతంలో ఎక్కువగా తీసుకోవాలని ఉద్దేశం లక్ష్యంగా పెట్టుకున్నాము. పట్టణ ప్రాంతాలలో కూడా లే అవుట్ సరిగా ఉన్న విధంగా తప్పనిసరిగా ఎక్కడైనా ఇళ్లు తీసుకోడానికి ఎలాంటి ఇబ్బంది లేదు. కేవలం 10, 15 ఉన్నాగాని ఇవ్వడానికి జి. ఓ. కూడా ఇష్యూ చేయడం జరిగింది. హరిజనులకు దాదాపు 7 లక్షల 70 వేలు పూర్తి చేసిన వాటిలో సగము భాగము హరిజనులకు కేటాయించడం జరిగింది. రిజర్వేషన్సు పెట్టాము, 50 శాతము హరిజనులకు, బి. సి. లకు 30 శాతము, ఎస్. పి. లకు పది శాతము మిగతా వారికి ఆ విధంగా ఇవ్వడం జరిగింది. ఒకటి గర్వంగా చెప్పుకోవచ్చు. ఈనాడు గ్రామాలలో ఏదైనా ప్రత్యేకమైన కోలపీ చూసినప్పుడు అసలు ఒక గ్రామాన్నే

నిర్మించారా అన్నట్లుగా ఈ తెలుగుదేశం ప్రభుత్వంలో హవుసింగు కార్పొరేషన్ ఉండే దానిని వీకర్ సెక్షన్ హవుసింగు కార్పొరేషన్ చేపట్టిన తరువాత గ్రామాలలో పట్టణా లలో వివారు పట్టణాలు గాని కొత్త గ్రామాల సృష్టించిన ఘనత కేవలం తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కిందని మనవి చేస్తున్నాను. ఈనాడు మోడల్ హవుసింగు కాలనీలు తీసుకోవాలని ప్రతి జిల్లాకి రెండేసి మోడల్ హవుసింగు కాలనీలు తీసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. మోడల్ కాలనీలు అంటే ఈనాడు అధునాతన పద్ధతిలో జనరల్ బిల్డింగు రిసెర్చి ఇన్స్టిట్యూట్‌వారు శాస్త్ర వేత్తలువారు కొత్త కొత్త నిర్మా ణాలు, అంటే సైక్లోను ఎఫెక్టుకి తట్టుకునే విధంగా ఎండకు తట్టుకునే విధంగా అట్లా ఎక్కడ పరిస్థితికి అక్కడ తట్టుకునే విధంగా కొత్తగా లేబెస్టు టెక్నిక్కు ఎన్నో వచ్చాయి, శాస్త్రజ్ఞులు ఎన్నో తయారుచేశారు. వీటిని అమలు చేయవలసిన బాధ్యత ఉంది. అందుకోసం కాలనీలలో అక్కడ దొరికే కోకల్ మెటీరియర్సల్ల తయారు చేయించే ఆ కాలనీలలో అన్ని సౌకర్యాలు కుల మత పర్గ విభేదాలు లేకుండా ఒక కొత్త సిస్టమ్‌లో ఆ కాలనీలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఆ విధంగా మోడర్ హవు
సా॥7.30 సింగ్ కాలనీలో అన్ని సౌకర్యాలు కల్పించాలని లక్ష్యంతో ఉన్నామని మనవి చేస్తున్నాను. ఇంతవరకూ రెండు మూడు కాలనీలు అట్లాగ కట్టాము. ఈ కాలనీలలో బిల్డింగు మెటీ రియల్స్ తయారు చేయాలని గృహ నిర్మాణ పరికరాల ఉత్పత్తి కేంద్రం అనే పేరుతో ఇంతవరకూ విశాఖపట్నం, కృష్ణా, కడప, చరంగల్, ఆర్. ఆర్. డిస్ట్రిక్టు, గూడూరు గోదావరి, నెల్లూరుజిల్లాలలో మోడల్ కాలనీలలో ట్రయినింగు సెంటర్స్ ఏర్పాటు యిప్పటివరకూ చేసాము. ఆ జిల్లాలలో కలెక్టరు సూచించిన విధంగా దాదాపు 5 లక్షలు స్కీమ్‌లో 2 లక్షల రూపాయలు సబ్సిడీగా యిచ్చి తాపీమేస్త్రీలను మొదలైనవారికి ట్రయినింగు యివ్వాలని అనుకుంటున్నాము. వారు, గృహనిర్మాణానికి కావలసిన తలు పులు, కిటికీలు స్లాబ్స్ చేయడంలో తర్ఫీదు పొందుతారు. వారికి యిదివరకు పని రాదని కాదు. తాపీ మేస్త్రీలు నూతన పద్ధతిలో ఇళ్ల నిర్మాణం పూర్తిచేస్తే తక్కువ ధరలలో ఇళ్ళు పూర్తి చేయడానికి సావకాశం ఉంటుంది. 8 000 రూపాయల ఇళ్లును 7,000 రూపాయలకు కట్టగలిగితే మిగిలిన 1000 రూపాయలలో ఆ ఇంటికి కావలసిన చరండా యితర సౌకర్యాలు ఏర్పరచుకోవచ్చును. ఈ విధంగా వివిధ ప్రాంతాలలో ఉన్న కాలనీ లలో బిల్డింగు మెటీరియల్స్ సెంటర్స్ పెట్టాలని లక్ష్యంతో ముందుకు వెడుతున్నాము. వాస్తవంగా ఇళ్ళు కట్టడంలో ఆంధ్రప్రదేశ్ లక్ష్యాలను అధిగమించింది. 1983 సంవత్స రం నుంచి భారతదేశంలో కట్టబడిన యిళ్ళలో 35 శాతం యిళ్ళు ఆంధ్రప్రదేశ్‌లో కట్టబడినాయి. ఇంకా యీ నిష్పత్తిని అధిగమించాలని చూస్తున్నాము. కొందరు గౌరవ సభ్యులు నిరు పేదలైనవారికే యిళ్ళు కేటాయించాలని సూచించారు. దీనికి గాను ఒక బృహత్ ప్రణాళిక తయారు చేస్తున్నాము. ఎవరైతే నిలువనీడ లేకుండా ఉన్నారో వారందరికి యిళ్ళు కట్టించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చూస్తున్నది. ఇక ఇళ్లకు కట్టి

వలసిన రికవరీస్ విషయంలో ఎవరినీ కూడా యిబ్బంది పెట్టడంలేదు. ఇంతవరకూ దీని క్రింద వసూలు చేసినది 1 కోటి 20 లక్షల రూపాయలు మాత్రం ఉంది. ఈ రికవరీస్ వసూలు చేయడంలో యిక్కడ శాసన సభ్యులందరూ సహకరించాలని కోరుతున్నాము. ఈనాడు మన గృహనిర్మాణ పథకాల లక్ష్యాలు సాధించడానికి మనం ఎల్.ఐ.సి. నుంచి హడ్కో నుంచి తెచ్చిన డబ్బును చెల్లించడానికి యీ రికవరీస్ చేయాలి. ఇదివరకు కాంగ్రెసు ప్రభుత్వంలో నిర్మించిన గుడిసెలు మాదిరి యిప్పుడు యిళ్ళు కట్టడం కాకుండా బీద ప్రజలకు పక్కా యిళ్ళు కట్టించడం జరుగుతున్నది. 1987 సంవత్సరంలో ఇంటర్ నేషనల్ హవుసింగ్ యియర్‌గా యు. ఎన్. ఓ. వారు ప్రకటించినప్పటి నుంచి ఎక్కువ యిళ్ళు కట్టాలని మన రాష్ట్రంలోని శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు కోరుతున్నారు. కాని సెంట్రల్ గవర్నమెంటువారి నేషనల్ హవుసింగ్ ప్రోగ్రాము ప్రకారం పట్టణ ప్రాంతాలలోనే యిళ్ళు కట్టి యిచ్చే విధంగా పరిమితం చేసారు. దీని మీద అక్టోబరులో ఒక కాన్‌ఫరెన్సు ఉంది. పల్లెటూళ్లలో కూడా ఎక్కువ ఇళ్ళు కట్టించాలని సెంట్రల్ గవర్నమెంటువారిని కోరడం జరుగుతుంది. 6,000 యిళ్ళు కట్టడానికే కేంద్ర ప్రభుత్వం పర్మిషన్ యిచ్చారు. ఒక లక్ష యిళ్ళు కట్టాలనే మా లక్ష్యమును కేంద్ర ప్రభుత్వానికి ప్రాసినపుడు వారు జవాబు కూడా చెప్పడం లేదు. విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారం నిర్మించడానికి స్థలం సేకరించినపుడు గృహములు, స్థలములు కోల్పో యినవారికి 8,000 రూపాయల యిళ్ళు కట్టే స్కీము తీసుకున్నాము. ఈనాడు విశాఖ పట్నం తూర్పుగోదావరి జిల్లాలలో ఎక్కువ యిళ్ళు కట్టాము. అని ఒకటి రెండు స్తానా లలో ఇళ్ళు కట్టడంలో ఉన్నాయి. ఈ సంవత్సరం చిత్తూరు, వరంగల్ జిల్లాలలో ఎక్కువ ఇళ్ళు కట్టే దశలో ఉన్నాము, ఆ ఇళ్ళకు కావలసిన డబ్బు తప్పనిసరిగా కేటా యించడం జరుగుతుంది. ఇపుడు చౌహాన్‌గారు మాట్లాడుతూ ఎస్. టి., ఎస్. సి. లకు కట్టియిచ్చిన యిళ్లకు కూడా నిర్బంధంగా డబ్బు ఏసూలు చేస్తున్నారన్నారు. నిర్బంధంగా ఏమీ డబ్బు వసూలు చేయడం లేదు. ఎవరైనా కెపాసిటీ ఉన్నవారి దగ్గరనుంచి డబ్బు వసూలు చేస్తున్నాము. ఇపుడు యీ రికవరీ మాఫీ చేసే సమస్య లేదు. ఇంకా ఎళ్లకట్టాలంటే డబ్బు వసూలు చేయవలసిన అవసరం ఉంది. ఇప్పుడు ముఖ్య మంత్రిగారు ఆదిలాబాదు జిల్లాకు 7 వేల రూపాయల వక్కా యిళ్ల పథకాన్ని ఎనౌన్స్ చేసారు. గిరిజన మంత్రిగారు ఉన్న జిల్లాలో బీదప్రజలకు గిరిజనులకు ఎక్కువ ఇళ్ళు కట్టించాలని ఉద్దేశంతో ఆ విధంగా చేసారు. ఇపుడు పెమీ పెర్మనెంట్ యిళ్ళు కట్టించడం జరుగుతోంది. కొందరు పథ్యులు ఫ్రీగా యిళ్ల కట్టించమనే ఉద్దే శ్యంతో ఉన్నట్లు కనపడుతున్నది. కాని 8,000 రూపాయలు యిళ్ల కట్టించడానికి ఏమీ అభ్యంతరంలేదు. హనుమంతరావుగారు ఎన్.సి.లకు ఎక్కువ యిళ్ల కేటాయించడం లేదని అన్నారు. వారికి తక్కువగా యిళ్ల కేటాయించడంలేదు. వారికి యివ్వవలసిన

విస్తృత్తి ప్రకారం యిళ్లు కేటాయించడం జరుగుతున్నది. తరువాత కొంతమంది సభ్యులు పాత యిళ్ళ స్థానంలో కొత్త యిళ్ళు కట్టడానికి డబ్బు మంజూరు చేయాలని కోరారు. ఆ విధంగా పాత యిళ్ళ స్థానంలో కొత్త యిళ్ళు కట్టడం కోసం డబ్బు మంజూరు చేయడం కోసం జీ.ఓ. కూడా యిస్యూ చేయడం జరిగింది. వికలాంగులకు కూడా యిళ్ళు కేటాయిస్తున్నాము. గ్రామాలలో కమ్యూనిటీ హాల్స్, మరుగుదొడ్లు, రోడ్లు యివన్ని కూడా వేయడం జరుగుతున్నది. పొగరాని గొట్టం పొయ్యిలు యిస్తున్నాము. ఇపుడు జైపాల్‌గారు మాట్లాడుతూ పక్కా యిళ్ళు కట్టినపుడు రెండు గదులు కంటే ఎక్కువ వేసుకోవడానికి పర్మిషన్ యివ్వడంలేదని అన్నారు. ఇపుడు ఇళ్ళు కట్టడానికి హవుసింగు మరియు అర్బన్ డెవెలప్‌మెంటు కార్పొరేషన్ వారు డబ్బు అప్పుగా యిస్తున్నపుడు వారు రెండు గదులకంటే ఎక్కువ కట్టడానికి పర్మిషన్ యివ్వడం లేదు. దారిద్ర్యరేఖ క్రింద ఉన్నవారికి రెండు గదులకంటే ఎక్కువ అవసరం లేదని వారి ఉద్దేశ్యం; అంతే కాకుండా కాలనీలుగా కనిపించాలనే ఉద్దేశ్యంతో పై అంత
7-40 స్తులకు యీ హవుసింగు కాలనీలలోని యిళ్ళకు పర్మిషన్ యివ్వడంలేదు. ఇక నూజీవీడు నుంచి సైల్స్ తెస్తున్నారు అని అన్నారు. నేను ప్రక్క వాణ్ణే. నాకు ఎప్పుడూ చెప్పలేదు. వారు స్పెసిఫిక్‌గా కామెంట్‌చేశారు. హౌజింగ్ కార్పొరేషన్‌లో ఎవరైనా తప్పులు చేస్తే క్షమించడంలేదు. ఈ విషయమై స్పెసిఫిక్‌గా కంప్లెయింట్ ఇస్తే రిపోర్టు తెప్పించుకొని తప్పకుండా చర్య తీసుకొంటాం. ఇక సాంబయ్యగారు బేస్ మెంట్ లెవెల్ అని చెప్పారు. వారు నాకు సన్నిహితులు, పేదవారి గురించి ఎక్కువగా పట్టించుకొనేవారు. కాని ఈ విషయం గురించి ఇప్పుడే శాసన సభలో చెప్పారు. బేస్‌మెంట్ లెవెల్ వరకు ఇళ్లు కట్టుకొంటేనే మంజూరు ఇస్తామన్న నిబంధనలేదు. అయితే వారి వారి అనుకూలంగా ఎక్కడైనా జిల్లా కలెక్టర్లు ఏదైనా నిర్ణయం తీసుకొన్నారేమో తెలియదు.

(అంతరాయము)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ఆ జిల్లా వరకు తీసుకొన్నారు అంటే జిల్లా మంత్రివారు, మిగతా జిల్లాల విషయం చెప్పండి.

శ్రీ జి. రాజేశంగౌడ్ :— తాము తప్పు అర్థం చేసుకొన్నారు. సాంబయ్యగారు బేస్‌మెంట్ లెవెల్ అన్నారు. అలాంటి ఆర్డర్స్ ప్రభుత్వం ఇవ్వలేదు. ఇకపోతే సాంబయ్యగారు కరీంనగర్ జిల్లాకు తక్కువ ఇళ్ళు కేటాయించారని అన్నారు; ఆ జిల్లాకు తక్కువ ఇళ్ళు కేటాయించడం జరగలేదని మనవి చేస్తున్నాను. ఇక గోవిందనాయక్ గారు మాట్లాడుతూ గృహ నిర్మాణ కార్యక్రమం బాగానే జరుగుతున్నది కాని కొన్ని సమస్యలు పరిష్కరించాలన్నారు తప్పనిసరిగా ఆ సమస్యలు తీర్చడానికి కృషిచేయడం జరుగుతుంది. ఆదిలాబాద్‌లో 7 చేల సెమి పర్మినెంట్ ఇళ్ళు తీసుకొన్నారు, బాగానే

కడుతున్నారు. ఇంకో 10 వేల ఇళ్ళు కట్టాలని అన్నారు. గత సంవత్సరం 7 వేల ఇళ్ళు ఇస్తే అవి పూర్తిఅయ్యే దశలో ఉన్నాయి. కాబట్టి ఈ విషయం తరువాత పరిశీస్తాము తప్ప ఇప్పుడు హామీ ఇవ్వలేము. గిరిజన హౌజింగ్ కాలనీలో టీచర్లకు ఇళ్ళు కేటాయించాలన్నారు. సంవత్సరాదాయం ఆరు వేలకు మించని టీచర్స్‌కు కేటాయించడం జరుగుతుంది ఆరువేల ఆదాయం మించినవారికి కేటాయించడం జరగదు. కాలనీలో ఒక ఇంటిని కాలనీ వాసులకు అప్పజెపితే వారు స్కూల్‌కైనా వాడుకోవచ్చు, టీచర్‌కైనా ఇవ్వవచ్చు, ఆ విషయం కాలనీవాసులకే వదిలివేస్తామని మనవి చేస్తున్నాను ఇక టింబర్ గురించి మాట్లాడారు. ముద్దుకృష్ణమనాయుడుగారితో మీటింగ్ పెట్టడం జరిగింది. పేదవాడి గృహ నిర్మాణ కార్యక్రమం కోసం ఉపయోగించే కలపను తక్కువ రేటుపై ఇవ్వాలని చెపితే గత రెండు సంవత్సరాలుగా వున్న రేటును చూసుకొని నవ్వుతూ కలప ఇవ్వడానికి ఒప్పుకొన్నారని మనవిచేస్తున్నారు. వారికి 100 రూపాయల వరకు కాంట్రాక్టరుకు కేటాయిస్తాము, దొంగతనం చేయవలసిన అవసరం ఎవరికీ పుండకూడదని మా లక్ష్యం. అందువల్ల కాంట్రాక్టర్ చీఫ్‌లోనే వస్తుంది కాబట్టి వాళ్ళు ఇబ్బందిపడే అవసరంలేదు. ఆదిలాబాద్‌లో అసలు లేదు. ఇక కమ్యూనిటీ హాల్స్ వంటివి కూడా కట్టడం జరుగుతోంది. ఇకపోతే వీకర్ సెక్షన్స్ హౌజింగ్ కాలనీలలో 1,4 కంట్రిబ్యూషన్ కడితే రామాలయాలు నిర్మించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈనాడు సోషల్ వెల్ఫేర్ బడ్జెట్ అంటే కాంగ్రెస్‌వారు బాయ్‌కాట్ చేశారని గోవిందనాయక్‌గారు అన్నారు. అనాడు వారికి ఆ ఉద్దేశం వుండవచ్చు. కాని ఈనాడు దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఖర్చుపెట్టని నిధులు మన రాష్ట్రంలో సోషల్ వెల్ఫేర్ కార్యక్రమాలకు ఖర్చుచేయడం జరుగుతోంది రెండు రూపాయలకు కిలో బియ్యం పథకంగానీ, గృహ నిర్మాణ కార్యక్రమాలుగానీ ఇక్కడవున్న గౌరవసభ్యులందరూ మెచ్చుకొనే విధంగా ఉన్నాయి. వారికి కంటగింపుగా వుండవచ్చు ఇది. అందువల్లే వారు బాయ్‌కాట్ చేశారేమో మాకు తెలియదు. ఈ సందర్భంలో ఓంకార్‌గారు మాట్లాడుతూ హౌజింగ్ కార్యక్రమం ఉందా అన్నారు. అందులో ఏదైనా అనుమానం వస్తే తీర్చవచ్చు, కావి జి ఓ, జారీ చేయడం జరిగింది. జిల్లావైజ్‌గా ఎలాట్ చేయవలసిన అవసరం వుంది ఆది త్వరలో చేయడం జరుగుతుంది. ఇక నూకరాజుగారు మాట్లాడుతూ వున్న స్థలాలలోనే ఇళ్ళు కట్టుకొనే అవకాశం కల్పించాలన్నారు. అందుకు పర్మిషన్ ఇవ్వడం జరిగింది. అయితే కాలనీ అందంగా వుండాలి, చెట్లు వుండాలి, మంచి వాతావరణం వుండాలి, రోడ్లు సరిగా వుండాలి-కాబట్టి లే ఔట్ మాత్రం ఉండాలని చెప్పడం జరిగింది. హుడ్కో ఇవన్నీ చూస్తుంది. అయితే కనీసం 20 ఇళ్ళు వుంటే స్వంత స్థలాలలో ఇళ్ల కార్యక్రమం చేపట్టడానికి ఇబ్బందులు లేవు. ఇక మండలానికి 126 ఇళ్ళు ఇస్తున్నారనీ, అలాకాక జనాభా ప్రాతిపదికగా ఇళ్ళు ఇవ్వాలని అన్నారు. అదికూడా తప్పనిసరిగా పరిశీలిస్తాము.

ఇక హైబ్రిడ్ ఏరియాలలో ఆర్. ఎల్. ఇ. జి. పి హౌజెస్ 425 ఇచ్చారు. కేవలం ఇప్పటికే ఇళ్ళు వచ్చిపోయినవారికి, ఇళ్లు చిరదలలో కొట్టుకు పోయినవారికే ఇళ్ళు కట్టించాలన్న నిబంధన మేము పెట్టిందికాదు, ఇది సెంట్రల్ గవర్నమెంట్ వారు పెట్టిన నిబంధన. అసలే ఇళ్ళు కోల్పోయినవారు హరిజనులేకాదు, ఇతర కులాలవారు చాలా మంది ఇళ్ళు. హరిజనులు, గిరిజనులపై కేంద్ర ప్రభుత్వం అపారమైన ప్రేమ చూపిస్తోంది. ప్రభుత్వం ఇళ్ళు ఇస్తుంటే వారు రుణం ఇవ్వమని కాలయాపన చేస్తూకూర్చోరు కదా. అందుకే ఈ విషయమై ఒకసారి కేంద్ర ప్రభుత్వానికి లెటర్ వ్రాయవలసి జరుగుతుంది సంబంధిత మంత్రిగారిని ఇందుకు ఒప్పించవలసి కలిసి ఈ విషయమై మాట్లాడడం జరుగుతుంది. ఇక మేజర్ పంచాయతీలలో అప్పర్ కాలనీలు కట్టాలన్నారు. 1981 సెన్సెస్ ప్రకారం అప్పర్ ఏరియాస్ నిర్ణయించి చేయడం జరిగింది. ఈ విషయం గురించి పరిశీలించడం జరుగుతుంది. మున్సిపాలిటీలలో వారి నియోజక వర్గంలో చేనేత కార్మికులకు, ఫిషర్‌మెన్‌కు కాలనీలు కావాలన్నారు, ఆ విషయం పరిశీలించడం జరుగుతుంది. ఇక వి. రాజయ్యగారు 'మానవసేవే మాధవసేవ' హౌజెస్ ఎక్కువు కావాలన్నారు. అది కూడా తప్పనిసరిగా పరిశీలించడం జరుగుతుంది. అందులో యం ఎల్. ఏ. రాజయ్యగారు మాట్లాడుతూ 10 లక్షల హరిజన కుటుంబాలు వున్నాయన్నారు. అది వాస్తవం కాదు. గత 5 సంవత్సరాలలో 1 లక్షల పైచిలుకు బాకు గృహ నిర్మాణం పూర్తి చేశాము, హరిజనులకే కాదు, ఇతర కులాలవారికి కూడా తప్పనిసరిగా ఇళ్ళు నిర్మించడం జరుగుతుంది, ఒక ప్లాన్ వేస్తున్నాం. త్వరలో అది ప్రకటిస్తామని మనవి చేస్తున్నాను. ఇక సీతారామమ్మగారు మాట్లాడుతూ గిరిజనులకు ఇళ్ళు నిర్మించాలంటే ఇళ్ల స్థలాలులేవు, ఇళ్ళ స్థలాలు సేకరించాలంటే ఆ భూముల యజమానులు కోర్టుకు వెళ్ళి స్టే తెచ్చుకోవడం జరుగుతోంది అన్నారు. దాని గురించి ఎక్కువ మాట్లాడాలంటే ఇబ్బందికరంగా వుంటుంది అయితే స్వంత స్థలాలలో కూడా ఇళ్ళు సాంక్షన్ చేయడం జరుగుతుందని వారికి మనవి చేస్తున్నాను ఇక హరిజనులు బేస్‌మెంట్ లెవల్ వరకు కట్టుకొంటేనే ఇళ్ళు సాంక్షన్ చేయడం జరుగుతోందని అధికారులు అంటున్నారని, గుంటూరులో ఇలా జరుగుతోందని వారు అన్నారు. అలాంటి నిబంధన ఏమీలేదు. సంబంధిత అధికారులతో నేను మాట్లాడడం జరిగింది, అలాంటి నిబంధన పెట్టకూడదని చెప్పడం జరిగింది. ఇక గిరిజనులకు ఇళ్లు సాంక్షన్ చేయాలంటే 311 రూపాయలు కట్టాలంటున్నారని అన్నారు. 311 రూపాయలు కట్టలేనివారు ఇల్లు కట్టుకొంటారంటే ఇది ఇబ్బందికరమైన విషయం. కాబట్టి వాళ్ళను ఎంకరేజ్ చేసి ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నామని మనవి చేస్తున్నాను. సత్యనారాయణ గారు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్‌వారు నిర్మించిన ఇళ్ళకు 400 రూపాయల సబ్సిడీ ఇవ్వడం జరిగింది, ఆ ఇళ్ళు గాలికి కొట్టుకు పోయాయి. వారికి ఇచ్చిన డబ్బును మాఫీ చేయడం జరిగింది. సంబంధించిన అధికారులకు జీ. ఓ. కూడా ఇవ్వడం

జరిగింది. ఆ స్థానంలో మేడు ఇళ్ళు కూడా మంజూరుచేయడం జరుగుతుంది. గౌరవ సభ్యులు సూచించిన మేరకు ఇళ్ళు మంజూరు చేయడానికి జిల్లా ప్లానింగ్ బోర్డ్స్ ప్రపోజర్స్ పంపించాలని కూడా తెలపడం జరిగింది. సూకు తెలియకుండా ఇళ్ళ మంజూరీ జరుగుతోందని కొందరు అన్నారు, ఇకముందు అలా జరగదని మనవి చేస్తున్నాను. సూర్యారావుగారు తూర్పుగోదావరి జిల్లాలో గృహ నిర్మాణాలు ఎక్కువ చేయాలన్నారు, ఆచెన్నకేశవులుగారు సౌకర్యాలు ఎక్కువ చేయాలన్నారు. భానుమతిగారు వైజాగ్ గురించి చెప్పడం జరిగింది. వైజాగ్ జిల్లాలో ఎక్కువ ఇళ్ళు కేటాయించడం జరిగింది. ఈనాడు అర్బన్ ఏరియాలలో హౌజింగ్ కార్పొరేషన్‌వారు హైదరాబాదు విజయవాడలలోకన్నా విశాఖపట్టణంలో ఎక్కువ ఇళ్ళు కేటాయిస్తున్నారు. గత సంవత్సరం అక్కడ చీఫ్ యం. ఎల్. ఏ.లు అడిగినప్పుడు 5 వేల ఇళ్లు కూడా మంజూరు చేయడం జరిగింది. కాబట్టి అర్బన్ ఏరియాస్‌లో ఇళ్ళు మంజూరు చేయడానికి ఎలాంటి ఇబ్బందులు లేవు. నిధులు కూడా ఉన్నాయి. అందువల్ల మునిసిపల్ ప్రాంతాలలో ఏవైనా లేఔట్ 7.50 ప్రకారంచేస్తే తప్పనిసరిగా ఇళ్ళు మంజూరు చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. శివాజీగారు మాట్లాడుతూ మోడల్ హౌసింగును జిల్లా మొత్తంగా చేయాలన్నారు. అది కష్టము. ఎందుకంటే ఒక కాలనీ అంటే చుదురుతుందిగాని జిల్లా మొత్తంగా అంటే కుదరదు. అలాగే డబ్బు చాలడంలేదన్నారు, డబ్బుచాలే విధంగా కట్టుకోవచ్చు, వారు స్వయంగా అందులో ఇన్వాల్వ్ అయినప్పుడు తప్పనిసరిగా అవుతుంది. పాత కాలనీలో కొత్త కాలనీలు ఒకటి రెండు వచ్చినున్నారు, గౌరవ సభ్యులు సత్యనారాయణ గారు ప్రతిపాదన ఇచ్చినున్నారు, పొంతన లేకుంటే కష్టం. పాత కాలనీలో కొత్త కాలనీ అనేది గౌరవ సభ్యులు సూచించిన విధంగా మంజూరు చేయడం జరుగుతుంది. ఇక గృహనిర్మాణ పరికరాల కేంద్రాలు ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయాలని కూడా శివాజీ గారు చెప్పారు. తప్పనిసరిగా పరిశీలించడం జరుగుతుంది. ఈనాడు హడ్కో రెండు లక్షల గ్రాంటు యిస్తున్నది. కాబట్టి కన్సల్డ్ చేసి సాధ్యమైనంత వరకు ఫేజ్డ్‌వైజ్‌గా అయినా మన రాష్ట్రములో అన్ని ప్రాంతాలలో ఏర్పాటు చేసే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వుంది. చాలా సంతోషం, అందరు చిన్న చిన్న విషయాలు అడిగారు. వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను,

శ్రీ ఎన్. రామిరెడ్డి :— హాస్టలులో వున్నవారికి 20 రూపాయిల చొప్పున పెంచామని సోషల్ వెల్ఫేర్ మంత్రిగారు చెప్పారు. నేను అడుగుతున్నది - నాదన్న నాకుపెట్టు రాజన్న దేముడా - అన్నట్లుగా, పెంచకుండా పోయినా పర్వాలేదు, ఆ 20 రూపాయలు మానుకున్నా పర్వాలేదు, రు. 2.60 లకు కిలో బియ్యం వుంచితేచాలు 20 రూపాయలు పెంచి రు. 2.60ల కిలో బియ్యం తీసివేసినందున, బజార్లో 4 రూపాయలకు కిలో బియ్యం కొనుక్కోవలసి వస్తే, మీరు పెంచినట్లో దించినట్లో అర్థంకాక వస్తున్నాము. పూర్వములాగా బియ్యం యిప్పించే ప్రయత్నం చేస్తారా: రెండవది,

స్పెసిఫిక్‌గా వ్రాస్తే భూములు యిప్పిస్తామన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఏ ఏ హరిజనులకు ఎట్లా పట్టాలు యిచ్చిన విషయం, ఆ భూములు పెద్దవాండ్ల చేరిపోవున్న విషయము వివరంగా వ్రాసి చేతికి యిచ్చాము. దాని గురించి ఏమి చర్య తీసుకున్నారు? మూడవది, బి.పి. మంత్రిగారు బ్రహ్మాండంగా ఉపన్యాసం యిచ్చారు. గత సంవత్సరము స్కాలర్‌షిప్స్ యిప్పటిదాకా దిక్కులేదు, ఆ విషయం చెప్పలేదు. ఇండ్ల మంత్రిగారు ఆసలు బి.ఓ.లు తీసుకుపోయి కప్పుకోండి యిండ్లు అంటున్నారు ఈ సంవత్సరము జి.ఓ. తీసుకువెళ్ళి గుడిశెలు వేసుకోవాలా? గత సంవత్సరము దానికి యిప్పటి వరకు పైసలు లేవు. మొన్న ప్రశ్న అడిగినప్పుడు, అధ్యక్షా కట్టిన యిండ్లకే రెండు కోట్లు రావలసి వుంటే ఎంతవేసి రు. 60 లక్షలు అని వారు చెపితే లేదు అరగంట చర్చించడానికి అవకాశం యిస్తామన్నారు. పోయిన సంవత్సరంది యిస్తే చాలు. మొదటికి మోక్షములేదు కొడుకుపేరు సోమలింగం అన్నట్లుగా ఎప్పుడు యీ సంవత్సరానికి జీ.ఓ. యిచ్చామంటున్నారు. అందుకని పోయిన సంవత్సరము డబ్బు రిలీజు చేయండి. అసలు ఎప్పుడు మొదలుపెడుతారా, ఆరు మాసాలు మాత్రమే యీ సంవత్సరములో మిగిలి వుంది అందుకని యీ ఆరు మాసాలలో మీరు యిండ్లు యిచ్చేది ఎప్పుడు, మొదలుపెట్టేది ఎప్పుడు, యిప్పుడు యీ జీ. ఓ. యిస్తే పుపయోగం ఏమిటీ? పోయిన సంవత్సరము డబ్బు మొత్తం యిచ్చి ఆ తరువాత యీ సంవత్సరము జి.ఓ సంగతి మాట్లాడితే బాగుంటుంది.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— స్కాలర్‌షిప్ పెంచడం గురించి గౌరవ సభ్యులు చెప్పారు సివిల్ సప్లయిస్ రైస్ సప్లయి చేయడంలేదని వారు చెప్పారు. ఈ విషయం పరిశీలించడం జరుగుతుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించి ఒక కంప్లేంటు యిచ్చామని చెప్పారు. దాని మీద తప్పకుండా ఎంక్వయిరీ చేస్తాము. నర్రా రాఘవరెడ్డిగారు వాడే సామెత లన్నింటిని ఒక బుక్‌గా ప్రింట్ చేయిస్తే బాగుంటుందని నా సలహా.

డాక్టరు ఆల్లాడి పి. రాజకుమార్ :— గత సంవత్సరము స్కాలర్‌షిప్స్ యివ్వలేదని గౌరవ సభ్యులు చెప్పారు, కొంత జాప్యం జరిగింది, ఒప్పుకుంటాను, ఇప్పటి వరకు అన్ని స్కాలర్‌షిప్స్ యివ్వడం జరిగింది. ప్రత్యేకంగా అధికారులకు వారి సమక్షములోనే ఆదేశాలు యివ్వడం జరిగింది

శ్రీ జి. రాజేశంగౌడు :— రాఘవరెడ్డిగారికి మొన్న కాల్‌ఎటెన్షన్ సందర్భములో సవివరముగా చెప్పడం జరిగింది. గతములో జరిగినదాని గురించి వారు ఏమీ చెప్పడం లేదు, కాని యిప్పుడు జాప్యం జరిగిందని చెబుతున్నారు, ఈనాడు జీ.ఓ. యిచ్చి ఎవరో కప్పుకోవాలని చెప్పడం లేదు. ఖచ్చితంగా యిండ్లు కట్టిస్తాము. అందులో సందేహం లేదు. ఆ కాల్‌ఎటెన్షన్ రోజునే 12 కోట్లు రిలీజు చేస్తామని చెప్ప

డం జరిగింది. రిలీజు చేస్తాము. అదే సందర్భములో నల్లగొండ జిల్లాకు 50 లక్షల పైన యివ్వటం జరిగింది. రిక్విజిషన్ రాగానే ఎన్ని డబ్బులు అవసరమో అన్ని యివ్వడం జరుగుతుంది.

శ్రీ యం. బి. చౌహాన్ :— హాస్టల్స్‌లో ఎస్. సి, ఎస్. టి. విద్యార్థులకు సీట్లు దొరకడం లేదని జిల్లా అధికారులను అడిగితే, 150 నుండి 100 సీట్లకు తగ్గించు మని ఆర్డర్సు వచ్చాయి అన్నారు. ఆ లెటరు చూపించండి అంటే అది కాన్ఫిడెన్షియల్ అన్నారు. ఆ సందర్భముగా కాన్ఫిడెన్షియల్‌లో కాన్ఫిడెన్షో అని అన్నాను. దయ చేసి ఆ ఆర్డరును రద్దు చేయుమన్నాను. ఇక ఇండ్ల స్థలాలకు సంబంధించి, ఎస్. సి. ఎస్. టి. లకు ఆరు వేలలోపు ఆదాయం కలిగిన వారికి యివ్వుమని ఆదేశాలు యిచ్చారు. ఇప్పుడు ఆపండి అన్నారట, దాని గురించి చెప్పాలి. మూడవది, గర్భిణీ స్త్రీలకు మొత్తం మీద 120 రూపాయలు యిస్తామన్నారు నాలుగు నెలలకు - డెలివరికి ముందు రెండు నెలలు, డెలివరి తరువాత రెండు నెలలు - నెలకు ఎంత యిస్తారు? ఫ్రైబల్ వెల్ఫేరుకు సంబంధించి నేను ఒకటి క్లియరుగా చెప్పాను. ఖమ్మం జిల్లాలోని గుండాల గ్రామములో ఆశ్రమ స్కూల్ కొరకు ప్రభుత్వం 3 లక్షల 50 వేల నిధులు కేటాయించింది. అక్కడ డిప్యూటి ఇ. ఇ, ఎగ్జిక్యూట్ చేశాడు, బిల్డింగు నేలమట్టం అయిపోయింది. దాని మీద ఏమి చర్య తీసుకుంటారు? ఇక బోగస్ సర్టిఫికేట్సు గురించి నా వద్ద ఎవిడెన్సు వుంది. చూపిస్తాను. బోగస్ సర్టిఫికేట్సు చెల్లకుండా రద్దు చేసే బిల్లు డైరక్టరేట్ నుండి వచ్చింది. రెడీగా వుంది, 'యీ సభలో పెట్టమన్నాను ఇక శాస్త్రిగారి విషయం. వారు ఎఫిషియంట్ గాబట్టి పంపించామన్నారు. శాస్త్రి నాకు శత్రువుకాదు. వీరికంటే కూడ డైరక్టరేటులో 18, 19 ఏండ్ల సీనియారిటీ వున్న ఫ్రైబల్స్ వుంటే వారిని త్రోక్కపెట్టి, యీ శాస్త్రికి ఆ శాస్త్రి ఆ విధంగా యిచ్చాడని చెప్పాను. మీరు ఎవిలిటి వుంది అన్నారు. ఆ శాస్త్రిగారు పంపించిన రిపోర్టును
3.00 చదివారు. దాని గురించి చెబుతారా? పోతే బి.సి. వెల్ఫేరు గురించి ఒక విషయం. ఇక బి.సి.ల గురించి మరొక విషయం మనవిచేశాను. ఈనాడు తెలంగాణా, రాయల సీమలోని కొన్ని ప్రాంతాలలో కుంటలుకూడా ఎండిపోయి, కరువుకు గురియై ఆకలితో అల్లాడిపోతున్న ప్రాంతాలలోని విద్యార్థులకు విద్యా సంస్థలలోని సీట్లు ఇవ్వాలని అల్లాడి వారిని కోరాను. నాగార్జునసాగర్, గోదావరి అయకట్టు ప్రాంతాలలోని విద్యార్థులకు కూడా ప్రచారిటీ ప్రకారం సీట్లు ఇస్తామంటే బాగుండదు. కాబట్టి కరువు ప్రాంతాల లోని విద్యార్థులకు సీట్లు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీమతి కె, ప్రతిభా భారతి :— గౌరవ సభ్యులు ఏదో కాన్ఫిడెన్షియల్‌గా ఇన్ స్ట్రక్షన్స్ ఇచ్చామన్నారు. అలాంటి స్పెసిఫిక్ ఇనిస్ట్రక్షన్స్ ఏమీ ఇవ్వడం జరగలేదు. ఇక గర్భిణీ స్త్రీలకు నాలుగు నెలలపాటు స్టయిపెండ్ ఇవ్వాలని చెప్పారు, ప్రసవానికి

ముందు రెండు నెలలు, ప్రసవం తరువాత ఒక నెల మాత్రం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయనిశ్చయంతో ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. రామారావు :— అధ్యక్ష, బోగస్ సర్టిఫికేట్ల విషయం గురించి ముందే మనవిచేశాను. కొన్ని సర్టిఫికేట్ల కేసులు కోర్టులలో పెండింగులో వున్నాయి. మరి కొన్ని సర్టిఫికేట్ల గురించి డిపార్ట్‌మెంట్ ద్వారా ఎంక్వి రీ జరుగుతున్నది, ఇక గుంచాల ఆశ్రమ స్కూల్ విషయం చెప్పారు. దానిపై ఎంక్వయిరీ చేయించి తగు చర్య తీసుకొంటామని రెసియజేస్తున్నాను.

శ్రీ యం. ఏ, చౌహాన్ :— ఎలగోట్టిన అధికారిలో కట్టిస్తారా?

శ్రీ జి. రామారావు . . రప్పకుండా.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— హైదరాబాదు చుట్టుపుట్టు వున్న రంగారెడ్డి జిల్లాలో రజకులు బట్టలు ఉతకడానికి మిగతా గ్రామాలలో వున్నట్టుగా చెరువులుగానీ, కుంటలుగానీ లేవు. అందువల్ల రంగారెడ్డి జిల్లాలో దోబీఘాట్స్ నిర్మాణం ఎక్కువగా చేయాలని అడిగాము. దోబీఘాట్స్‌కై ఎంత డిమాండ్ వుందో అందులో కనీసం 25 శాతం కూడా దోబీఘాట్స్ నిర్మించడంలేదు. అదేవిధంగా ఇచ్చిన 5hl లలోనే కరెంటుకు అయ్యేది కూడా ఎడ్జెస్ట్ చేసుకోవాలంటే ఎలక్ట్రిసిటీ బోర్డువారు అలా కుదరదంటున్నారు. కరెంటు కనెక్షన్‌కు సపరేట్‌గా 15, 20 వేలు కిట్టాలంటున్నారు. దీని విషయమై పర్సనల్‌గా రిప్రజెంటేషన్ కూడా ఇచ్చాం. ఇంతవరకూ ఏమీచేయలేదు. దీని గురించి నీ ఓ. కారీచేసి చూసు రాఫీ నష్టము చేస్తారా? రంగారెడ్డి జిల్లాలో ఎన్ని దోబీఘాట్స్ అవసరం వున్నాయో అన్ని దోబీఘాట్స్‌ను నిర్మిస్తారా? ఇక మంత్రిగారు రామాలయాల విషయం చెప్పారు. రామాలయాలు నిర్మించాలంటే 1/4 కాంట్రిబ్యూషన్ కట్టాలన్నారు. ఎంతకు 1/4? ఇంతకు ముందు వున్న మంత్రిగారు వెయ్యి రూపాయలు కడితే హరిజనవాడలో ఆలయాన్ని సాంక్షన్ చేస్తామన్నారు. వీరు 1/4 కట్టమంటున్నారు. లక్షకు 1/4 నా లేక 10 వేల రూపాయలకు 1/4 నా? 10 వేలలో నిర్మాణం కాదు ఆందువల్ల దానిని 16, 20 వేలదాకా పెంచుతామని అప్పటి మంత్రిగారు రెండు, మూడు, సార్లు ఇదే సభలో చెప్పారు. అది రీజనబుల్. ఇక డబ్బు కట్టగానే ఎన్ని రోజులలోపల దేవాలయాలు నిర్మిస్తారు?

డాక్టర్ అల్లాడి వి. రాజ్‌కుమార్ :— దోబీఘాట్స్‌కు ప్రత్యేకంగా 1988-89లో 60 లక్షల రూపాయలు కెటాయించడం జరిగింది. గతంలో రంగారెడ్డి జిల్లాలో ప్రత్యేకంగా కొన్ని దోబీఘాట్స్ ఇవ్వడం జరిగింది. కాని దురదృష్టవశాత్తూ హైదరాబాదు సిటీ చుట్టుప్రక్కల వున్న ఏరియాలలో కొన్ని ఏరియాలలో మునిసిపల్ కార్పొరేషన్లు రావడంతో కోర్టులలో స్టేలు తేవడం జరిగింది. అందువల్ల కొంత జాప్యం జరిగింది.

అదేవిధంగా కరెంటు విషయం చెప్పారు. ఈ విషయమై ప్రత్యేకంగా విద్యుచ్ఛక్తి శాఖామాత్యులకు వ్రాయడం జరిగింది. ఎరుపగా కరుపు పరిస్థితులు పుండడంవల్ల. కొంత పవర్ షార్టేజ్‌వల్ల దోబీగాట్స్‌కు పవర్ ఇవ్వడానికి కొంత జాప్యం జరిగింది. తప్పకుండా వారి సూచనలను దృష్టిలో పెట్టుకొని మరొకసారి విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి గారితో మాట్లాడడం జరుగుతుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— మాకు దోబీగాట్స్ సాంక్షన్ చేయలేదు అవి అంతే సాంక్షన్ చేసినా కోర్టులలో కేసులు పెండింగులో వున్నాయంటున్నారు. ఇక కరెంటు పోల్స్ చేయడానికి డబ్బు కట్టమంటున్నారని మేము చెపితే ఇంకేదో చెపుతున్నారు. ఈ రెంటికీ లింక్ ఎక్కడ?

శ్రీ పి.హెచ్, విద్యాసాగర్‌రావు :— గత సమావేశాలలో ముఖ్యమంత్రిగారివి ఈ ప్రశ్న అడగడం జరిగింది. ఎలక్ట్రిసిటీ బోర్డువారు ఎలక్ట్రిసిటీ కనెక్షన్ ఇవ్వడానికి దోబీగాట్స్‌ను ఇండస్ట్రీగా ట్రీట్‌చేసి 10, 15 వేల రూపాయలు కట్టమని అడుగుతున్నారు. ఎలా కాకుండా జనరల్ కనెక్షన్స్ ఇవ్వాలని జీ.ఓ. జారీ చేయబడింది.

శ్రీ ఎన్, ఇంద్రసేనారెడ్డి :— జీ. ఓ. ఇష్యూ అయిందని గౌరవ సభ్యులు చెపుతున్నారు. మంత్రిగారేమో చేస్తున్నామని చెపుతున్నారు. జీ. ఓ. ఇష్యూ అయిన సంగతి మంత్రిగారి దృష్టికి వచ్చిందా లేదా?

డాక్టర్ అల్లాడి పి. రాజ్‌కుమార్ :— ఈ విషయమై గౌరవనీయులైన విద్యుచ్ఛక్తి శాఖా మంత్రిగారికి వ్రాయడం జరిగింది. అతి తొందరలో ఈ సమస్యకు పరిష్కరించడానికి ప్రయత్నిస్తాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్ష, మీరు అర్థమైందా మాకు ట్రాన్స్‌లేట్ చేసి చెప్పండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—(మంత్రిగారిని ఉద్దేశించి) జీ.ఓ. ఇష్యూ అయిందా లేదా?

శ్రీ డాక్టర్ అల్లాడి పి. రాజ్‌కుమార్:— వారు అయిందని చెపుతున్నారు. వాస్తవానికి నాకు తెలియదు. ఆ విషయం కనుక్కొని గౌరవ సభ్యులకు తెలియజేస్తాను.

శ్రీ జి. రాజేశంగౌడ్ :— ధోబీగాట్స్ గురించి జీ. ఓ. ఇష్యూ అయింది.

డాక్టర్ అల్లాడి పి. రాజ్‌కుమార్ :— రంగారెడ్డి జిల్లాకు మొత్తం 47 దోబీ గాట్స్ సాంక్షన్ చేయడం జరిగింది, 14 కంప్లీట్ అయినాయి, మిగతావి వివిధ దశలలో ఉన్నాయి. ప్రత్యేకంగా ఆ జిల్లాకు సుమారు 10 లక్షలు సైనికులకు ఆ జిల్లా బి. పి.

ఆఫీసరు దగ్గర వుంది కాబట్టి మీరు అది యుటిలైజ్ చేసుకొనడానికి జిల్లా ప్రజాపరిషత్ మీటింగ్‌లో అడగండి. అక్కడ అడగడానికి మీకు స్వేచ్ఛ ఉంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— అడిగినవాటి గురించే చెప్పడంలేదు. ఇంకా కావాలని అడిగాము. ఇచ్చినవాటికే డబ్బులేదని పెండింగులో పెడుతున్నారు, ఈ సంవత్సరం రంగారెడ్డి జిల్లాలో అదనంగా దోబీఘాట్స్ సాంక్షన్ చేస్తామని చెప్పండి.

డాక్టర్ అల్లాడి ఫి. రాజ్‌కుమార్ :— ఈ సంవత్సరంలో అంటే 1988-89లో రు. 60 లక్షలు ప్రత్యేకంగా కేటాయించడం జరిగింది. ఒకవేళ అదనంగా కావాలని డిమాండ్ వుంటే ఇంకా నిధులు కేటాయించడం జరుగుతుంది.

శ్రీ జి. రాజేశంగౌడ్ :— అధ్యక్ష, గౌరవ సభ్యులు అడిగిన విషయంలో సవరేట్‌గా డిటేయిల్స్ వారి ఇంటికి పంపబడతాయి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ప్రాబ్లెం లేకుండా అసెంబ్లీని మా ఇంటికి షిఫ్ట్ చేస్తారా?

(నవ్వులు)

శ్రీ జి. రాజేశంగౌడ్:— అసెంబ్లీ వారి ఇంటికి తెచ్చే ప్రశ్నలేదు. డిటెయిల్స్ వారి ఇంటికి పంపుతాము. ఇక వీకర్ సెక్షన్స్ హౌసింగ్ కాలనీలలో రామాలయాలు కట్టబడతాయి.

మిస్టరు డిప్యూటి స్పీకరు:— వారు అడిగింది టోటల్ ఎస్టిమేటు ఎంత? ఎంతలో
పా॥8-10 నాలుగవ వంతు అని.

శ్రీ జి. రాజేశంగౌడు :— దేవాలయ శాఖ నుండి మేము డబ్బు తీసుకోవాలి. 20 వేలా 15 వేలా అంటే పరిస్థితినిబట్టి బహుశ: 20 వేల వరకు ఎస్టిమేటు వేసే అవకాశాలు ఉన్నవి. బలహీనవర్గాలవారి నుండి వీలైనంతవరకు తక్కువ కంట్రిబ్యూషను డిపైడ్ చేయాలనే ఆలోచన వుంది. పూర్తి నిర్ణయం అయిన తరువాత గౌరవ సభ్యులకు తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ఇదివరకే పే చేసిన వారి సంగతి ఏమిటీ?

శ్రీ జి. రాజేశంగౌడు :— రామాలయాలు, వీకరు సెక్షన్సు కాలనీలలో యివ్వడానికి అభ్యంతరం లేదు. నిధులు కూడ వున్నవి. కట్టిన వారికి తప్పనిసరిగా యివ్వడం జరుగుతుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ఎప్పుడూ డబ్బు పే చేసి నాలుగు సంవత్సరాలు అయింది. యింతవరకు లేదు. ప్రతిసారి యీ దే సమస్య వస్తున్నది.

శ్రీ జి. రాజేశంగౌడు :— పూర్తిగా చర్చించి తప్పనిసరిగా నిర్ణయాలు తీసుకోబడుతాయి.

శ్రీ యు. సాంబయ్య :— రెసిడెన్సియల్ స్కూల్స్‌లో 74 పర్సంటు రిజల్ట్ వస్తుంది. హరిజనుల కొరకు రెసిడెన్సియల్ స్కూల్స్ పెంచే ప్రతిపాదన వుందా? ప్రైవేటు యింజనీరింగు కాలేజీలలో గత సంవత్సరము నుండి చదువుతున్న హరిజన విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్ సప్లయి చేయబడలేదు. నేను స్పెసిఫిక్‌గా చెబుతున్నాను. కోనేరు లక్ష్మయ్య ఇంజనీరింగు కాలేజి, గుంటూరు గురించి చెప్పాను. అది యిన్వెస్టిగేటు చేయించండి. రెండవది, బోగస్ సర్టిఫికెట్సు గురించి గతములో చెప్పాను. కూనవులి వారు కాల్పులవారము అని ఎస్. టి. సర్టిఫికెట్సు తెచ్చి-కూనవులి అనే వారు బి.సి. ఆ క్రింద వస్తారు-21 మంది కరీంనగరము జిల్లాలో పని చేస్తున్నారు. వారికి యిప్పుడు డిప్యూటి కలక్టరు ప్రమోషను వచ్చే పరిస్థితి ఉంది. దాని గురించి ఎంక్వయిరి చేయిస్తామని పోయిన సంవత్సరము మంత్రిగారు హామీ యిచ్చారు. దానిపైన ఏమి చర్య తీసుకున్నారు? పోతే హౌసింగుశాఖ మంత్రిగారు బి.సి.కి చెందినవారు, వారు మంచి మిత్రులు వారి మీద అభిమానం వుంది. కాని వారు అవాస్తవం మాట్లాడుతారని ఎప్పుడూ అనుకోలేదు వారు మా జిల్లా ప్లానింగు బోర్డు చైర్మన్. బేస్‌మెంటువరకు యిండ్ల నిర్మాణం జరిగితేనే మేము సాంక్షను యిస్తాము లేకపోతే సాంక్షను యివ్వము అని అక్కడ చెబుతున్నారు, యిక్కడ అసెంబ్లీలో బేస్‌మెంటు లెవలు అనేది మాకు తెలియనే తెలియదు అని చెబుతున్నారు. ఆ విషయమై కలక్టర్లకు ఆదేశాలు యిస్తామని సభాముఖంగా చెబుతారా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి:— నా రిప్లయిలో తెలియజేశాను. హాస్టల్స్‌వల్ల ఆనుకున్నంత ప్రగతి సాధించలేదని రెసిడెన్సియల్ స్కూల్స్ ఏర్పాటు చేయడం జరుగుతున్నది. మొట్టమొదటి సంవత్సరము ఒకటి బాలురకు, ఒకటి బాలికలకు ఒక్కొక్క జిల్లాలో యివ్వడం జరిగింది. ఇంకా దాన్ని రెసిడెన్సియల్ స్కూల్స్ యిచ్చాము. రాష్ట్రములో మొత్తము 88 రెసిడెన్సియల్ స్కూల్స్ వున్నవి. గౌరవ సభ్యులు కాస్ట్ సర్టిఫికెట్సు ఏ విధంగా యిస్తున్నారని అడిగారు. తప్పుడు సర్టిఫికెట్సు యిస్తున్నారనే వుద్దేశముతో 1987లో ఒక బిల్లును తీసుకురావడం జరిగింది. అయితే స్పెసిఫిక్ కంప్లేంటు గౌరవ సభ్యులు తెలియజేశారు. వెంటనే చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ యు. సాంబయ్య:—నేను లాస్టయియర్ యిచ్చాను. కూనవులివారు కాల్పులవారము అని సర్టిఫికెట్సు తెచ్చుకొని అక్కడ మా కరీంనగరము జిల్లాలో పని చేస్తున్నారు. దాని మీద చర్య తీసుకున్నారు. ఆప్పుడు యీ మంత్రిగారు వున్నారు మంత్రి వర్గంలోగారు వున్నారు.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— నాకు యిచ్చినట్లుగా గుర్తులేదు. ఏది ఏమైనప్పటికీ మంత్రివర్యులకు యిచ్చారు గాబట్టి తప్పకుండా ఎంక్వయిరీ జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. రాజేశంగౌడు :— బేస్‌మెంటు లెవలు వరకు ఆని కంట్రక్టర్లను ఆర్డర్సు యివ్వలేదు. గుంటూరు సంగతి సీతారామమ్మగారు చెప్పారు. బేస్‌మెంటు నిబంధన పెట్టడం జరుగదని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ డి. చినమల్లయ్య:— మన రాష్ట్రంలో మహిళలపైన అనేక అత్యాచారాలు, అగాయిత్యాలు, అక్రమాలు, అన్యాయాలు జరుగుతున్న విషయము మొన్నటి సమావేశంలో చర్చకు వచ్చింది. ఆ రోజు అడిగాను, ఎప్పుడు అడుగుతున్నాను. మహిళలపైన అత్యాచారాలు జరిగినప్పుడు, వారికి కోర్టు ద్వారా న్యాయం జరిపించడంలో, లేకపోతే వున్న జి. ఓ. లను అమలు చేయడములో సహకరించవలసిన అవసరం వుంది. అటువంటి దాని గురించి మొన్న ఒకటి స్పెసిఫిక్‌గా చెప్పాను. ఇప్పుడు కూడ అడుగుతున్నాను. దానికైన తీర్పు కాపీని మీ ద్వారా మంత్రిగారికి అందించి న్యాయం చేకూర్చవలసిందిగా కోరుతున్నాను. ఒక భార్య వుండగా, ఒక యింజనీరు కె. రామమోహన రావు, యిరిగేషను డిపార్టుమెంటులో ఎ, ఇ, ఇ. గా పని చేస్తున్నారు. ఎ. ఇ.గా పని చేస్తున్న ఆమెను మోసం చేసి రెండవ భార్యగా చేసుకున్నాడు, కోర్టుపోతే డిపార్టుమెంటు యాక్షను తీసుకుంటుంది అని చెప్పింది. డిపార్టుమెంటునుండి ఒక తీర్పు వచ్చింది. ఏమిటీ? ఆయనను ప్రమోషను యిస్తూ హాస్టల్‌లో పెడతామని. ఇది న్యాయమైన తీర్పా? ఇది స్త్రీ జాతికే అవమానము. ఇటువంటి అవమానం జరగకుండా పెండ్లి దానికి కోర్టు ద్వారా గాని డిపార్టుమెంటు ద్వారా గాని న్యాయ సహాయ సహకారాలు అందించడానికి తగిన ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం పూనుకుంటుందా? రెండవది, ఒక్కొక్క జిల్లాలో అనేక మందికి పెన్షన్స్ సాంక్షను యిచ్చారు. కరీంనగరము జిల్లాలో 25 వేల మందికి మంజూరు యిచ్చారు. కాని డబ్బులు మాత్రము నామ మాత్రంగా ఇస్తున్నారు. రు. 22.1/2 లక్షలు రావలసిన చోట రు. 14 లక్షలు యిచ్చి మూడు విడతలుగా యివ్వడంవల్ల తొమ్మిది నెలలకు ఒకసారి పెన్షన్ పడుతుంది. 80 రూపాయల చొప్పున. అట్లాగాకుండా ప్రతినెలా వారికి యిప్పించడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుందా? అంతేగాకుండా అనేక పెన్షన్స్ 87 మార్చి నుండి పెండింగ్‌లో వున్నవి. ఆ డబ్బును వెంటనే పంపించి వారికి పెన్షన్ బాకీ లేకుండా చేయడానికి ప్రభుత్వం తగిన చర్య తీసుకుంటుందా? ఇకపోతే ఇండ్ల స్థలాల గురించి మంత్రిగారు చాలా చేశారు, బాగా చేస్తున్నాము, ఆసియాలో మొదటిది అంటున్నారు. నిజమే కావచ్చు. అన్ని రాష్ట్రాల కంటే యిక్కడ యితోధికంగా కట్టిస్తున్నారనడములో సందేహం లేదు. ఇండ్ల స్థలాల మంజూరు యిచ్చే విషయములో ఒక వుదాహరణ చెబుతాను. మా కరీం

నగరము జిల్లాలో యిండ్ల స్థలాలు తీసుకున్నవాటికి మంజూరు చేసిన వాటికి యివ్వవలసిన డబ్బు రు. 2 కోట్ల 20 లక్షలు. కాని వారు యిప్పుడు యిస్తున్నది 30 లక్షలు. ఇది పరకటి వాటికే యివ్వడానికి పది సంవత్సరాలు పడుతుంది. ఈవారు 60 లక్షల యిండ్లు అవసరము. వారు యిస్తున్నది లక్ష 45 వేలు. మండలానికి 100 యిండ్లు మంజూరు యిస్తున్నారు. వంద గాకుండా ఆదనంగా రెండు మూడు వందలు యిచ్చేట్లు ప్రభుత్వం చర్య తీసుకుంటుందా? డబ్బు అదనంగా మంజూరు చేస్తుందా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— గౌరవ సభ్యులు మహిళలపైన జరుగుతున్న ఎట్రాసిటీస్ గురించి తెలియజేశారు. ఇంతకుముందు యీ విషయమై సుదీర్ఘమైన చర్చ చేయడం జరిగింది. గౌరవ సభ్యులు యిందాక చెప్పిన కేసు విషయము ఆ రోజు కూడ చెప్పడం జరిగింది. నేను కూడ వున్నాను ఆ రోజు వారు ప్రస్తావన చేసినప్పుడు హోం మినిష్టరుగారు నోటు చేసుకున్నారు. గౌరవ సభ్యులు ఆ విషయమై నాకు వివరాలు అంద జేస్తే హోం మినిస్టరు గారికి, పోలీసు డిపార్టుమెంటుకు రెఫర్ చేస్తాను. పెన్షన్స్ గురించి తప్పకుండా చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. రాజేశంగౌడ్:— మండలానికి వంద అదనంగా ఇవ్వాలన్నారు. ఈసారి తప్పనిసరిగా పరిశీలించి ఎక్కువ ఇవ్వటానికి ప్రయత్నిస్తాము. ఇండ్ల స్థలాల గురించి చెప్పారు. రు. 30 లక్షలు ఇవ్వడం వాస్తవమే. అయినా ఎక్కువ చేయటానికి ప్రయత్నిస్తాము. స్వంత స్థలాలు వుంటే ఇండ్లు ఇస్తున్నాము కనుక అటువంటివారిని ఎంకరేజ్ చేయాలని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు :— ఒక బోర్డర్‌కు 20 రూపాయలు పెంచినప్పటికీ అది సరిపోవడం లేదు. ప్రభుత్వం హాస్టల్స్‌కు ముందుగా డబ్బు ఎలాట్‌మెంట్ చేయడం లేదు. వార్డెన్స్ దుకాణంలో ఖాతా పెట్టి తెచ్చి తరువాత రిఎంబర్స్ చేస్తున్నారు. కనుక ప్రభుత్వమే హాస్టల్స్‌కు కావలసిన అన్ని కమ్మొడినిన్ నేరుగా పంపిస్తుందా? ఇక, పెన్షన్స్‌కు సంబంధించి కొత్తవారికి మంజూరు చేయకపోవచ్చు కాని మంజూరు చేసిన వారికి బకాయి లేకుండా ప్రతి నెలా సక్రమంగా అందేట్లు చూస్తారా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— పెన్షన్స్ విషయం ఇదివరకే చెప్పాను. ఇంతకు ముందు రైస్ సివిల్ సప్లయిస్‌వారి ద్వారా అందచేసేవారు. ఆ విధంగానే ఇవ్వవలసిందని కోరడం జరిగింది. అది పరిశీలిస్తాము.

శ్రీ కె. ఎర్రన్నాయుడు :— వాషర్‌మెన్‌కు వాషర్‌మెన్ కోపరేటివ్ సొసైటీలు వున్నందువల్ల వారికి కావలసిన పనిముట్లు కొనుక్కొంటున్నారు. అలాగే నాయీ బ్రాహ్మణులకు కూడా ఒక కోపరేటివ్ సెలూన్ పెట్టి వారి ఆర్థికస్థోమత పెంచటానికి పూను

కుంటారా మెడికల్స్‌వారికి సంబంధించి ఆ హాస్టల్స్‌కు కమిటి వేశారు. అలాగే మిగిలిన హాస్టల్స్‌ను కూడా స్ట్రీమ్ లైన్ చేయటానికి మండల స్థాయిలో అన్ని పార్టీలవారిలో కమిటీలు వేస్తారా స్టూడెంట్స్ మేనేజ్డ్ హాస్టల్స్‌కు ప్రభుత్వం కోట్లరూపాయలు ఇస్తున్నా అది సక్రమంగా ఉపయోగపడటం లేదు. కాలేజీలలోవున్న స్టూడెంట్స్ మేనేజ్డ్ హాస్టల్స్‌ను అక్కడ ఎవరు భోజనం చేస్తున్నారో వారికి ఇస్తే ఆ దబ్బు స్వదినియోగం అవుతుంది. అక్కడే పుండి, అక్కడే వంట చేసుకుని, అక్కడే భోజనం చేసేవారికే ఇస్తారా ఇక హౌసింగ్ మంత్రిగారిని ఒక ప్రశ్న వేస్తాను. ప్రతి కాలనీని విద్యుద్దీకరణ చేయాలనేది ప్రభుత్వ ఉద్దేశం కాని కొండ ప్రాంతాలలో కాలనీస్ కట్టిన చోట ఆరు సంవత్సరాల వరకూ విద్యుద్దీకరణ జరగడం లేదు, కాలనీ కట్టగానే విద్యుద్దీకరణ జరిగే టట్లు వుండాలి, ఎలక్ట్రిసిటిబోర్డు వారితో మీటింగ్ జరుపుకుని రెండు పనులూ ఎట్ ఎ టైమ్ చేసేట్లుగా చర్యలు తీసుకుంటారా సబ్‌ప్లాన్ ఏరియా ఐ. టి. డి. ఎ. ప్రాంతంలో వుండే గిరిజనులకు సకల సౌకర్యాలు దొరుకుతున్నాయి కాని సబ్ ప్లాన్ ఏరియా కాకుండా నాన్ ప్లాన్‌లో వుండే మిగిలిన గిరిజనులకు ఏ సౌకర్యాలూ దొరకిడం లేదు. ప్లాన్ ఏరియాలో గిరిజనులకు ఏ సౌకర్యాలు కలుగచేస్తున్నారో మిగిలిన ప్రాంతాలలో వున్న గిరిజనులకు కూడా అటువంటి సౌకర్యాలు కల్గించటానికి చర్యలు తీసుకుంటారా

శ్రీ అల్లాడి పి. రాజకుమార్ :— ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ కోపరేటివ్ ఫెడరేషన్‌ను ప్రభుత్వం ఆమోదించి ఈ సంవత్సరం 6 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. హాస్టల్స్‌కు స్ట్రీమ్‌లైన్ చేయటానికి మండల ప్రజా పరిషత్‌లో అయిదుగురు సభ్యులతో కమిటి వేయడం జరిగింది. మండలప్రజా పరిషత్ చైర్‌మన్ అధ్యక్షుడిగా తల్లిదండ్రులరిప్రజెంటేషన్ ఇద్దరు, స్కూల్ హెడ్ మాస్టర్, ఒక సోషల్ వర్కర్ వీరిలో కమిటి ఏర్పాటు చేయడం జరిగింది. స్టూడెంట్స్ మేనేజ్డ్ హాస్టల్స్‌లో అవకతవకలు జరుగుతున్నాయని ప్రభుత్వ దృష్టికి వచ్చింది. ప్రిన్సిపాల్స్‌కు అడేశాలు ఇవ్వబడ్డాయి, ఎక్కడైనా సరిగా లేవని స్పెసిపిక్‌గా చెబితే స్ట్రీమ్ లైన్ చేయటానికి ప్రభుత్వం పూనుకుంటుంది.

శ్రీ జి. రాజేశంగౌడ్ :— కట్టిన కాలనీలలో దాదాపు 20 పర్శంటు వరకూ విద్యుచ్ఛక్తి ఇవ్వడం జరిగింది. వీకర్ సెక్షన్స్ హౌసింగ్ కాలనీలు అన్నిటికి విద్యుత్తు ఇవ్వాలనే ప్రతిపాదన వుంది. ఇదివరకది మంత్రి నర్సింలుగారితో, ఇప్పటి మంత్రి రాజిరెడ్డిగారితో సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది. వాదు కూడా సానుభూతితో వున్నారు కాని ఎలక్ట్రిసిటి బోర్డువారు డబ్బు కడితేనే ఇస్తామని అంటున్నారు. వీకర్ సెక్షన్ హౌసింగ్ కార్పొరేషన్ డబ్బు కట్టలేదు. సబ్ కమిటి చైర్‌మన్‌గా మీ వియోజకపర్గాలలో వున్న కోటాలో మీరు ప్రయత్నించచ్చునని సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ దా॥ ఎం. వి. కృష్ణారావు (ఇచ్ఛాపురం) :— విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో సామంతులు అనే ఒరియా తెగవారు వున్నారు, విశాఖజిల్లాలో వారికి ఎస్. టి. సర్టిఫికెట్స్ ఇస్తున్నారు కాని శ్రీకాకుళం జిల్లాలో ఇవ్వడం లేదు. అలాగే శ్రీకాకుళం జిల్లాలో చెంతురియా వారికి ఎస్. టి. సర్టిఫికెట్స్ ఇవ్వటానికి రెవెన్యూవారు అంత రాయం కలిగిస్తున్నారు. ఈ రెండు తెగల వారికి ఎస్. టి. సర్టిఫికెట్స్ ఇచ్చే ఏర్పాటు చేస్తారా?

శ్రీ జి రామారావు:— ఆధ్యక్షె, బెల్తోరియా కాస్టు షెడ్యూల్డ్ క్రైబ్స్ లిస్టులో ఇదివరకు లేదు. కాబట్టి దానిని పరిశీలించి మేము తగు చర్య తీసుకుంటామని తెలియజేస్తున్నాను. సామంతులు కూడా ఇదివరకు షెడ్యూల్డు ట్రైబ్స్ లిస్టులో లేరు. కాబట్టి మేము వారికి ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నాము.

శ్రీమతి ప్రత్తిమల్లెమ్మ (పెనుగొండ) .— ఎస్. సి. లకు, ఎ. సి. లకు ఎలా నైతే కమిటీలు వేశారో ఆ పద్ధతిలో మహిళలకు కూడా కమిటీలు వేసి మహిళలకు న్యాయం చేకూరుస్తారా? బి. సి. లకు ఎస్. సి లకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు మరి అన్ని విలాలలోను నిరుపేదగా ఉన్నవారికి కనీసం సిటు లేకుండా పోతున్నది. 4 పర్సంటు 5 పర్సంటు అని నలుగురికో ముగ్గురికో ఇస్తున్నారు. దీనివి ఏమైన పెంచే యోచన ఉందా? తరువాత గృహ నిర్మాణం విషయంలో చక్కగా జరుగుతున్నాయిగాని కొన్ని అక్రమాలు మాత్రం జరుగుతున్నాయి. మెటీరియల్ వాళ్లకే ఇచ్చినట్లు అవుతే వాళ్ళు కట్టుకునేందుకు ఆ విధానం బాగా ఉంటుందేమో అనుకుంటాను. కమిటీలు వేసి కమిటీలమీద గ్రామ పెద్దలు పెత్తనం చేసి ఇళ్లను నీరస స్థితిలో పెడుతున్నారు. ఇళ్ళందులు కూడా కల్పిస్తున్నారు. దీనికి న్యాయం చేకూర్చే పద్ధతిలో గృహ నిర్మాణ శాఖా మాత్యులు తగుచర్య తీసుకోవాలి.

శ్రీమతి కె. ప్రతిభా భారతి .— 30 పర్సంటు మహిళలకు కేటాయించే విషయంలో అన్యాయం జరుగుతోంది అనడం సత్యదూరము. కమిటీ వేయమని అన్నారు. ప్రత్యేకమైన కమిటీలు ఏమీ లేవు గాని మహిళలకు సంబంధించి స్టేటు లెవెలులో ఒక కమిటీ ఉంది. చీఫ్ సెక్రటరీగారు దానికి చైర్మన్. వారి ఆధ్వర్యంలో ఈ కమిటీ ఇప్పటికి ఐదు సిటింగులు అయ్యాయని మనవి చేస్తున్నాను.

శ్రీ డా. అల్లాడి పి. రాజకుమార్ :— ప్రతి ఒక్క హాస్టలులోను పూర్తిగా అన్ని వర్గాలవారికి ప్రాధాన్యత కల్పించడం జరుగుతుంది, ప్రత్యేకంగా 5 పర్సంటు అంటే యింకా పెంచడానికి ప్రస్తుతానికి అటువంటి ప్రతిపాదన ఏమీ లేదని మనవి చేస్తున్నాను.

Mr. Dr. SPEAKER :— The Question is.

To reduce the allotment of Rs. 3,15,83,56,000/- for Social Welfare by Rs. 100/-

హ్యాపీసాయ కూలీలందరికి వ్యద్దాప్య పెన్షన్‌లు ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 3,15,83,56,000/- for Social Welfare by Rs. 100/-

For failure to provide House to Harijans of Ramayapalli Village of Hanumanthanipadu Mandal.

To reduce the allotment of Rs. 3,15,83,56,000/- for Social Welfare by. Rs. 100/-

కొల్వారం పుందలంలో రాంపూర్ గ్రామములో 8 మంది హరిజనులకు ఇళ్ళ స్థలములు ఇవ్వటంలో జాప్యం చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 3,15,83,56,000/- for Social Welfare by. Rs 100/-

For failure to settle the lakhs of pending applications of poor people for house sites and distribute house sites to the poor.

To reduce the allotment of Rs. 3,15,83,56,000/- for Social Welfare by. Rs. 00/-

For failure to settle lakhs of pending applications for old-age Agriculture labourers, Physically handicapped and widow pensions and pay pensions to them.

To reduce the allotment of Rs. 3,15,83,56,000/- for Social Welfare by. Rs. 100/-

For improper construction of Residential School for girls in Parkal, Warangal District as given in the estimation. The entire building is having leakages.

To reduce the allotment of Rs. 3,15,83,56,000 - for Social Welfare by. Rs. 100/-

ఎస్.సి; ఎస్.టి. హాస్టల్స్ యొక్క పరిశుభ్రతగాని హాస్టల్స్‌లో ఉంటున్న విద్యార్థుల స్థితిగతులు సరైనవిగా లేనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 3,15,83,56,000/- for Social Welfare by. Rs. 100/-

రాష్ట్రంలో హరిజనులపై జరుగుతున్న అత్యాచారాలను ఆపటంలో విఫలమైనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 3,15,83,56,000/- for Social Welfare by. Rs.

పదిర నియోజక వర్గంలోని తల్లాడ మండలంనకు చెందిన తల్లాడు గూడూరు, (వెంగన్నపేట) పదిర మండలంలోని మల్లవరం వరద బాధితుల మరియు ఎర్రుపాలెం మండలం ఇనగాల గ్రామాలలో పట్టేదారులు అంగీకరించిన చోట్లగూడ అన్ని ఫార్మాలిటీస్ పూర్తిచేయబడి నాలుగు సంవత్సరాల నుండి ఎస్. సి. ఎ. సి. లకు ఇండ్ల స్థలాలు మంజూరు కాబడి, ఇంతవరకు ఇండ్ల స్థలములు పంచిపెట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 3,15,83,56,000/- for Social Welfare by. Rs. 100/-

భద్రాచలం నియోజక వర్గంలో అనేక గ్రామాలలో వృద్ధాప్య పెన్షన్లు మంజూరు కాబడి, కొంత కాలం ఇచ్చి ఆగిపోవడం వలన అనేకం వున్నవి ఉదా:— ఎర్రుపాలెం మండలం వరసింహాపురం గ్రామంలో చెల్పుల సుశీల అనే ఆమెకు 1987 మార్చి తరువాత నుండి ఇప్పటి వరకు అనేక పర్యాయములు చరణాస్తు పెట్టుకొన్నప్పటికీ ఇప్పటి వరకు ఇవ్వక ఇబ్బంది పెడుతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 3,15,83,56,000/- for Social Welfare by Rs. 100/-

అలంపూర్ పట్టణంలో ఎస్సీ బాయ్స్ హాస్టల్, హాస్టల్ వర్ కిషర్‌మెన్. ప్రారంభించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 3,15,83,56,000/- for Social Welfare by Rs. 100/-

అలంపూర్ నియోజక వర్గములో మానోపాడు, ఇంటిక్యాల, ఫిట్నెర్ మండలంలో ఎస్.సి, హాస్టల్స్ ఓపెన్ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 3,15,83,56,000/- for Social Welfare by Rs. 100/-

పెద్దేముల్ ఎస్సీ కాలనీలో గృహ నిర్మాణముల గురించి స్థలాల కేటాయింపులో మండలానికి రెండు గ్రామాలు మాత్రమే వుండాలానికి 106 ఇండ్ల నిర్మాణము మాత్రమే అని ఆంక్షలు విధించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 3,15,83,46,000/- for Social Welfare by. Rs. 100/-

గృహ నిర్మాణమునకు సరిపడే డబ్బులు ఇవ్వనందున మొదలే బేస్‌మెంట్ నిర్మించుకో కలిగిన 816 రూ.లు చెల్లించ గలిగిన వారికే ఇండ్ల మంజూరి చేస్తామని నిర్ణయించేవందున పూర్తి పేదవానికి ఇల్లు దొరుకకుండాపోయే ప్రమాదమున్నందున ఇట్టి కార్యక్రమం వెంటనే ఆపుటకు నిరసనగా.

To reduce the allotment of Rs. 3,15,83,56,000/- for Social Welfare by. Rs. 100/-

విద్యార్థులకు పక్క-బట్టలు, డ్రెస్సులు, గ్లాస్‌లు, స్టీలు గిన్నెలు, పుస్తకాలు సరిగా అందించలేనందుకు విరసనగా.

To reduce the allotment of Rs. 3,15,83,56,000/- for Social Welfare by. Rs. 100/-

బొమ్మనపల్లి గ్రామంలో యాదవ, బడ్జెర రాళ్ళు కొట్టేవాళ్లు లెనుగు కులాల పిల్లల గురించి ఆశ్రమ పాఠశాల లేదా రెసిడెన్షియల్ పాఠశాల మంజూరి ఇవ్వలేనందుకు విరసనగా,

To reduce the allotment of Rs. 3,15,83,56,000/- for Social Welfare by. Rs. 100/-

కరీంనగర్ జిల్లాలో 25,000 వృద్ధాప్య పెన్షన్లకు 25 లక్షల పై చిల్లరడబ్బు ఇచ్చే బ్యాంక్ 14 లక్షలు అదే విధంగా భూమిలేని వారి పెన్షన్ల వ్యవసాయ కార్మికుల పెన్షనర్ల డబ్బులో సగానికి తక్కువ పంపుచున్నందువల్ల 6, 7 మాసాల ఒకసారి పెన్షన్ పొందుచున్న దానికి విరసనగా.

To reduce the allotment of Rs. 3,15,83,56,000/- for Social Welfare by. Rs. 100/-

భూమిలేని హరిజనులకు భూమికిని ఇచ్చే పథకము నామ మాత్రముగానైనా కొహెడ, చిగురు మండలాలో కొని ఇవ్వనందుకు విరసనగా.

To reduce the allotment of Rs. 3,15,83,56,000/- for Social Welfere by. Rs. 100/-

ముల్కనూర్‌లో ఎస్. సి. ఇండ్ల స్థలాలు పీచుపల్లిలో రేకొండ సీతారాంపురంలో గాగిల్లా పురంలో బి. సి. లకు బస్వాపురం బి. సి. లకు ఇండ్ల స్థలాలు ఇవ్వలేనందుకు విరసనగా.

To reduce the allotment of Rs. 3,15,83,56,000/- for Social Welfare by. Rs. 100/-

కనీసం బడ్డెర వాండ్లకు రొత్తు కొట్టుకు బ్రతికేవారికి ఇండ్ల నిర్మాణం చేపట్ట లేనందుకు విరసనగా.

To reduce the allotment of Rs. 3,15,83,56,000/- for Social Welfare by. Rs. 100/-

ఎస్.పి; బి.సి; ఎస్.టి.ల వారలకు ఇండ్లకు ఒక్కొ ప్లాట్సులకు కరంటు మంజూరి ఎస్.ఎల్.పి చార్జీలు డొమెస్టిక్ చార్జీలు ఏసూలు చేసే పద్దతికి విరసనగా.

To reduce the allotment of Rs. 3,15,83,56,000/- for Social Welfare by. Rs. 100/-

కులాంతర, పర్ణాంతర వివాహాలు చేసుకొనిన వారికి రక్షణగా ఆర్థికంగా 5,000 రూపాయలు తప్పనిసరి ఒకరికి ఉద్యోగము ఇప్పించగల ఆలోచన లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 3,15,83,56,000/- for Social Welfare by. Rs. 100/-

ఇందూర్తి నియోజక వర్గము సెంటర్ ఇందూర్తిలో బాలుర హాస్టల్ ఇవ్వమని కోరితిని, బస్వపురం గ్రామంలో రామవరం గ్రామంలో ఎస్. టి.లు ఉన్న స్వంతం ఎస్. టి. హాస్టలు ఇవ్వమని కోరితిని, కోహెడ మండలం సెంటర్ ఒక హాస్టల్ కూడ లేదు బి. సి. మరియు ఎస్. సి. హాస్టల్ ఇవ్వాలి చిగురుమామిడి సెంటర్‌లో ఒకే ఒక బి సి. ఉండి ఎస్. సి. కూడ ఇవ్వమని కోరిన హాస్టల్ మంజూరి ఇవ్వనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 3,15,83,56,000/- for Social Welfare by. Rs. 100/-

సరూర్‌నగర్ మరియు హయత్‌నగర్ మండలంలోని బలహీన వర్గాల వారికి ఇండ్ల స్థలాలు కేటాయింపు చేయనందుకు నిరసనగా.

DEMAND No. XXV – TRIBAL WELFARE Rs. 72,05,34,000/-

To reduce the allotment of Rs. 72,05,31,000/- for Tribal Welfare by. Rs. 100/-

ఎస్. టి. లకు అక్కన్నపేటలో రెసిడెన్షియల్ స్కూలు మంజూరి ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 72,05,34,000/- for Tribal Welfare by. Rs. 100/-

ఎస్. టి.లు గండిపల్లి, రామవరం, అక్కన్నపేట ప్రాంతాలలోని వారి పాత బకాయిలను రద్దు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 72,05,34,000/- for Tribal Welfare by. Rs. 100/-

For failure to prevent exploitation of the Tribal people.

DEMAND No. XXVI – TRIBAL SUB-PLAN Rs. 54,75,86,000/-

To reduce the allotment of Rs. 54,75,86,000/- for Tribal Sub-Plan by. Rs. 100/-

For failure to execute the Plans and achieve the targets.

To reduce the allotment of Rs. 54,75,86,000/- for Tribal Sub-Plan by. Rs. 100/-

ప్రైబర్స్‌కు కేటా ంచిన బడ్జెటు సరైన విధంగా ఉపయోగపడటం లే ందులకు నిరసనగా.

DEMAND No XXVII - WOMEN AND CHILD WELFARE

Rs. 40,6",57,000/-

To reduce the allotment of Rs 40,67,57,000/- for Women and Child Welfare by. Rs 100/-

For failure of the Government in curbing the dowry deaths in the State

To reduce the allotment of Rs. 40,67,57,000/- for Women and Child Welfare by. Rs. 100/-

గర్భిణీ స్త్రీలకు బలవర్ధక పోషక పదార్థాలు సరఫరా చేయటంలో, మరుగుదొడ్డి నిర్మాణంలో వైఫల్యం చెందినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 406757000/- for Women and Child Welfare by. Rs. 100/-

పిల్లల కేర్ సంస్థలకు, చిల్లల సామానులకు డబ్బు ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 40,6",57,000 - for Women and Child Welfare by. Rs. 100/-

రోజు రోజుకి ఆడబదుచులపై పెరుగుతున్న అత్యాచారాలకు నిరసనగా.

Mr. Deputy Speaker — The cut Motions were negatived.

The question is :

1. "that the Government be granted a sum not exceeding Rs. 40,67,57,000 under Demand No. XXVIII – Women and Child Welfare."
2. "that the Government be granted a sum not exceeding Rs. 72,05,34;000 under Demand No. XXV – Tribal Wellfare."

"that the Government be granted a sum not exceeding Rs. 54, 75, 86, 000 uuder Demand No. XXVI — Tribal Sub–plan.

3. "that the Government be granted a sum not exceeding Rs. 315,83,56,000 under Demand No. XXIV–Social Welfare."

(Pause)

MR DEPUTY SPEAKER :— The Motions were adopted and the Demands were granted.

(The House now stands adjourned to meet again tomorrow at 8-30 A. M.

(The House then adjourned at 8–30 P. M. The 8–30 A. M. on Friday, 26 th August, 1988)